ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం  fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-9-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 224, పేజీలు : 10+4 వెల : 6.50





సూపర్ ఫోర్‌లో పాక్‌పై భారత్ ఘనవిజయం 2లో



సోమవారం న్యూఢిల్లీలో సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్‌తో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ప్రధాని మోడీ

## భారత్, సౌదీ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం

### ప్రధాని మోడీతో సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ భేటీ

### జి-20 సక్సెస్‌తో గొప్ప భవిష్యత్తులోకి: సల్మాన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ప్రాంతీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థిరత్వం సంక్షేమంలో భారత్ సౌదీ అరేబియాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఎంతోకీలకమని ప్రధానిమోడీ పేర్కొన్నారు. సౌదీయువరాజు ప్రధాని మహ్మద్ బిన్ సల్మాన్‌తో భేటీ సందర్భంగా మాట్లాడిన మోడీ భారత్‌కు అత్యంత వ్యూహాత్మకభాగస్వాముల్లో సౌదీఅరేబియా ఒకటని అన్నారు.
మారుతున్న కాలానికి అనుగుణంగా ఇరుదేశాలు కొత్త ≫2

# చంద్రబాబు 'గృహ ఖైదు'పై తీర్పు నేడు

### ఎసిబి కోర్టు న్యాయమూర్తి వెల్లడి

### పిటిషన్‌పై పోటాపోటీగా సుదీర్ఘ వాదనలు

### చంద్రబాబు న్యాయవాదికి తీవ్రస్థాయిలో కౌంటరిచ్చిన సిఐడి


### జైలులో చంద్రబాబుకు ప్రమాదముందన్న లాయర్లు

### ఒక కేసు విచారణ జరుగుతుండగానే ఇన్ని పిటిషన్లు ఏమిటి?: న్యాయమూర్తి



ఎసిబి కోర్టు న్యాయమూర్తి హిమబిందు

**విజయవాడ.సెప్టెంబరు11, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన టిడిపి అధినేత చంద్రబాబు రిమాండ్ పిటిషన్ తీర్పు మంగళవారానికి వాయిదాపడింది. సుదీర్ఘవాదనల అనంతరం రిమాండ్ పిటిషన్‌పై తీర్పును రేపు వెల్లడిస్తామని న్యాయమూర్తి తెలిపారు. చంద్రబాబుకు గృహఖైదు (హౌస్‌రిమాండ్) అంశంపై విజయవాడ ఎసిబి న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. దీనిపై న్యాయమూర్తి హిమబిందు విచారణ నిర్వహించారు. ఈ విచారణ వాడివేడిగాను, సుదీర్ఘకాలం పాటు జరిగింది. ఈ విచారణ సందర్భంలో ఒక అంశంపై విచారణ జరుగుతుంటే చంద్రబాబు న్యాయవాదులు సిఐడి చంద్రబాబుపై చూపిన నేరాభియోగాలుపై ఆధారాలు, డాక్యుమెంట్లు కావాలంటూ వరుస 207 సీఆర్పీ సెక్షన్ ఉటంకిస్తూ పిటిషన్‌లు వేసారు. దీంతో న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.
ఇదేనా మీకు తెలిసిన న్యాయపరిజ్ఞానం, ఒక పిటిషన్‌పై విచారణ జరుగుతుంటే ఇలా చేస్తారా? పిటిషన్లు 12 లోపువేయాలని, నిబంధనలు పాటించారా అంటూ వారిని ప్రశ్నించారు. దాంతో ఆమెకు చంద్రబాబు తరపున వాధిస్తున్న సుప్రీంకోర్టు న్యాయవాది సిద్దార్ధా లూథ్రా ఆమెకు నచ్చచెప్పే ప్రయత్నం చేసారు. ఇది సరికాదని న్యాయమూర్తి ఆయనకు తీవ్రంగా బదులిచ్చారు. ఇక చంద్రబాబును హౌస్ రిమాండ్‌చేసే అంశంలె సీఐడీ తరపున అదనపు ఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. చంద్రబాబుకు ఇంట్లోకన్నా జైలులో సెక్యూరిటీ ఉంటుందని కోర్టుకు వివరించారు. ఆయన ఆరోగ్యం బాగానే ఉందని, జైలులో పూర్తి స్థాయి భద్రత కల్పించామని తెలిపారు. జైల్లోనే కాకుండా పరిసర ప్రాంతాల్లోను పోలీసు భద్రత ఉన్నట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్లారు. అక్కడి జైలులో 24గంటలు ≫2



ఆదివారం రాత్రి జైల్లోకి వెళుతున్న చంద్రబాబు



నంద్యాలలో పోలీసు గస్తీ దృశ్యం



అమలాపురంలో నిర్మానుష్యంగా ఉన్న రోడ్లు

## చెదురుమదురు ఘటనలు మినహా టిడిపి బంద్ ప్రశాంతం

### నేతల గృహానిర్బంధాలు, అరెస్టులు

### పలుచోట్ల మూతపడిన వ్యాపార సంస్థలు

### మధ్యాహ్నం నుంచి కొనసాగిన ఆర్టీసి బస్సులు

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అరెస్ట్, రిమాండ్‌కు నిరసనగా రాష్ట్రం అంతటా బంద్ జరిగింది. కీలకనగరాలో టిడిపి, జనసేన, సిపిఐ కార్యకర్తలు సంయుక్తంగా బంద్‌కు మద్దతుగా ర్యాలీలు నిర్వహించారు. అక్కడక్కడ తప్పించి పెద్దగా అవాంఛనీయ పరిస్థితులు చోటు చేసుకోలేదు, గుంటూరులోని ఆరండల్‌పేటలో మేయర్, ఎమ్మెల్యేకు జనసేన కార్యకర్తల నడుమ వాగ్వాదం చోటు చేసుకుంది. గుంటూరు మేయర్, ఎమ్మెల్యేలు నగర వీధుల్లో ర్యాలీగా రావడంతో మూసిన దుకాణాలు తెరిచారు. ఈ దశలో ≫2




విజయనగరంలో ధర్నాచేస్తున్న జనసేన, టిడిపి కార్యకర్తలు

## ఇక టిడిపిలో బాలకృష్ణ క్రియాశీలకం!



**విజయవాడ,సెప్టెంబరు11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి రాజకీయాల్లో నందమూరి బాలకృష్ణ వ్యూహాత్మకంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. టిడిపి అధినేత చంద్రబాబు ప్రస్తుతం అవినీతి ఆరోపణలతో రాజమహేంద్రవరం జైలులో ఉన్నారు. ఆయనకు ఎసిబి కోర్టునుంచి గృహఖైదు, బెయిల్ కోసం టిడిపి న్యాయవాదులు, సుప్రీంకోర్టు న్యాయవాది థాక్రే ప్రయత్నిస్తున్నారు. మరో పక్క చంద్రబాబు కేసులపై టిడిపి న్యాయవాదులు హైకోర్టులో స్క్వాష్ పిటిషన్ వేయనున్నారు. ఈ కేసులు తమకు అనుకూల రీతిలో ఉంటాయని టిడిపి కీలక నాయకులు భావిస్తూ వచ్చారు. చంద్రబాబు మూడు నాలుగు రోజులకు మించి ≫2



సోమవారం విశాఖలో గవర్నర్ నజీర్‌ను కలుసుకుని వినతిపత్రం అందజేస్తున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, గంటా శ్రీనివాసరావు తదితరులు

## అసూయ, అక్కసుతోనే చంద్రబాబుపై కేసులు

### గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి నేతలు

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు అరెస్ట్, తద్వారా అక్రమ రిమాండ్‌పై ప్రభుత్వ విధానం సరికాదంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసారు. సోమవారం వారు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకున్నారు. ఆయనకు రాష్ట్రంలో తమ పార్టీ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని వివరించారు. తమ నాయకుడు చంద్రబాబు వస్తున్న జనాదరణను చూసి ప్రభుత్వం అక్కసుతో వ్యవహరిస్తోందన్నారు. తమ నేత కార్యక్రమాలపై దాడు చేసిందని తెలిపారు. లోకేష్ యువగళాన్ని అడ్డుకుంటున్నారన్నారు.
ఆ మేరకు ఆయనకు ఫిర్యాదు పత్రం అందించారు. అనంతరం మీడియాతో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తమ ఫిర్యాదుపై సానుకూలరీతిలో స్పందించారని తెలిపారు. చంద్రబాబు అరెస్ట్ ద్వారా జగన్ తన గోతిని తానే తవ్వుకున్నారని వ్యాఖ్యానించారు.

## చంద్రబాబు అరెస్టుకు నా వాంగ్మూలం ఆధారం కాదు

### విశ్రాంత ఐఎఎస్ అధికారి పివి రమేశ్



**హైదరాబాద్, సెప్టెంబరు11 (ప్రభాతవార్త) :** స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వ్యవహారంలో తన స్టేట్‌మెంట్ ఆధారంగా కేసులు పెట్టడం, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేసినట్లు ప్రచారం జరగడం ఆశ్చర్యకరమని విశ్రాంత ఐఎఎస్ అధికారి పివి రమేష్ అన్నారు. గతంలో ఏపీ ప్రభుత్వంలో రమేష్ ఆర్థిక శాఖా ముఖ్యకార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ కేసుపై గతంలో ఆయన సిఐడీకి లిఖితపూర్వక సమాధానాలను ఇచ్చారు. ఈ కేసులో ప్రస్తుతం చంద్రబాబునాయుడును అరెస్ట్ చేసిన తరువాత తన పేరు ప్రస్తావనకు రావడంతో రమేష్ స్పంధించారు. ఈ కేసు పెట్టడానికి. అరెస్టలు జరగడానికి తాను ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో ఎటువంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. తాను ఈ వ్యవహారంలో అప్రూవర్‌గా మారినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆయన ఖండించారు. తనకు ఈ వ్యవహారంలో తెలిసినంత వరకు ఆర్థిక శాఖ ఎటువంటి తప్పు చేయలేదని ఆయన స్పష్టం చేశారు. తాను చెప్పిన అంశాలను సిఐడీ అధికారులు తమకు అనుకూలంగా మార్చుకున్నట్లు భావిస్తున్నానని, ఇందులో సిఐడి తీరుపై అనుమానం కలుగుతోందని అన్నారు. నిధులు విడుదల చేసిన వారిలో కొందరి పేర్లు కేసులో లేవని ఆయన అన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు అంశంలో ఆ సంస్థ ఎండీ, కార్యదర్శి పాత్ర కీలకంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. సిఎం హోదాలోఉన్న వ్యక్తులపరిధి చాలాఎక్కువగాఉంటుందని, కొన్ని వందలఅంశాలను పర్యవేక్షి ≫2

## స్కామ్‌ల నుంచి చంద్రబాబు తప్పించుకోలేరు

### మాజీ మంత్రి పేర్నినాని



**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు ఎప్పటికప్పుడు వ్యవస్థలను మేనేజ్ చేసుకుంటూ అవినీతి, కుంభకోణాలనుంచి తప్పించుకుంటూ వచ్చారని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు. ఇక ఎత్తులు, జిత్తులకు కాలం చెల్లిందన్నారు. స్కిల్ స్కామ్ నుంచి తప్పించుకోలేనన్న భయంతోనే తాను రెండు రోజుల్లో అరెస్ట్ అవుతానని చెప్పుకున్నారన్నారు. ఆ విధంగా ప్రజలను రెచ్చగొట్టాలని చూసారన్నారు. పేర్నినాని మీడియాతోమాట్లాడుతూ చంద్రబాబు స్కాముల ≫2

## చంద్రబాబుది జాతీయ ఖ్యాతి

### న్యాయ పోరాటం చేస్తా.. నేను ఏ ఒక్కరినీ వదిలిపెట్టను..

### నా అన్నగా భావించే పవన్ అండగా నిలబడతారు

### రాజమండ్రిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



ఆదివారం రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతున్న లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** దేశ రాజకీయాల్లో గుర్తింపు పొందిన వ్యక్తి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. రాజమండ్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో లోకేష్ మాట్లాడారు. ప్రతీక్షణం అభివృద్ధి గురించి ఆలోచించే వ్యక్తి చంద్రబాబు అని ఆయన అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం చేపట్టిన బంద్‌ను విజయవంతం చేసిన కార్యకర్తలకు, మద్దతు తెలిపిన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.
జగన్ కోడి కత్తి కేసులో ఎంత అబద్ధం ఉందో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కూడా అంతే అబద్ధం ఉందన్నారు. చంద్రబాబుపై అవినీతి మరక వేసే ప్రయత్నం చేసినా అవినీతిఅనేది చంద్రబాబు రక్తంలోనేలేదన్నారు. బాబాయ్ హత్యకేసులో అవినాష రెడ్డిని అరెస్ట్ చేయడానికి సిబిఐ అధికారులు వస్తే కర్నూలులో పోలీసులకు అడ్డుపెట్టి సైకో జగన్ అడ్డుకున్నాడని విమర్శించారు. ≫2

## రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మహిళలు మృతి

### తమిళనాడు నాట్రంపల్లి వద్ద దుర్ఘటన

**కుప్పంరూరల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** కుప్పంకు సుమారు నలభై కి.మీ.ల దూరంలో ఉన్న తమిళనాడురాష్ట్రం తిరుపత్తూరు జిల్లా నాట్రంపల్లి వద్ద సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈసంఘటనలో ఏడుమంది మహిళలు మృత్యువాత పడ్డారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. పుణ్యక్షేత్రానికి వెళ్లితిరిగి వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి తమిళనాడు పోలీసుల కథనం మేరకువివరాలిలా..తమిళనాడు రాష్ట్రం పేర్నంపేట్ సమీపం ఒనగుట్టైకు చెందిన మీరా (50), దేవయాని (32), శెట్టు (55), దేవకి (50), సావిత్రి (42), కళావతి (50), గీతాంజలి తో పాటు పలువురు కర్ణాటకరాష్ట్రం ధర్మస్థల పుణ్యక్షేత్రానికి రెండు వ్యాన్లలో ఈనెల ఎనిమిదో తేది బయలుదేరి తిరిగి వస్తున్నారు. మార్గమధ్యంలో సోమవారం ఉదయం నాట్రంపల్లి సమీపంలో ఓ వాహన చక్రం రిపేరు కాగా వ్యాన్లను ఆపి మహిళలు వాహనాల పక్కనే గల రోడ్డు సమీపంలో నిలుచుకుని ఉన్నారు. ఇదే సమయంలో అటువైపుగా వేగంగా వచ్చిన లారీ మహిళలను ఢీకొందన్నారు. దీంతో ఏడుమంది మహిళలు మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ అరుణాచల (34), శివతురి (23'), రవి (48), సతీష్‌కుమార్ (42), ధంచేయన్ (57), వైష్ణవి (29), శ్యామల (50), సత్య (33)లు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న తమిళనాడు సిఎం స్టాలిన్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## అయ్యప్ప దీక్ష తీసుకున్న కేరళ చర్చి ఫాదర్ 5లో



సోమవారం న్యూఢిల్లీలో సౌదీ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్‌తో రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

# చంద్రబాబుది జాతీయ ఖ్యాతి

≫ జగన్ దృష్టిలో అధికారం అంటే కక్ష సాధింపు లేని అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రతిపక్షాలపై కేసులు పెట్టడానికే జగన్ ఎక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారని దుయ్యబట్టారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో 42 సెంటర్లు ప్రారంభించి 2.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు అనుమతించింది అజయ్ కల్లాంరెడ్డి అని కానీ వారిపై కేసులు పెట్టలేదన్నారు. ప్రభుత్వం గత రెండేళ్లలో ఒక్క చార్జిషీట్ వేయలేకపోయిందని చంద్రబాబుకు డబ్బు ఎక్కడ నుంచి వచ్చిందో నిరూపించలేదని అని లోకేష్ ప్రశ్నించారు. జగన్‌కు అధికారం అంటే ఏమిటో తెలియదన్నారు. చంద్రబాబు డబ్బులు తీసుకున్నట్లు ఎక్కడా నిరూపితం కాలేదన్నారు. తప్పు జరగలేదు కాబట్టే నిరూపించలేకపోయారన్నారు. విపక్షాలపై జగన్ దొంగ కేసులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. జగన్‌కు భూలో మూల్యం చెల్లించుకోక తప్పదని నా పోరాటం ఆగదు.. ఎన్ని కేసులైనా పెట్టుకోండి అంటూ లోకేష్ జగన్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. నేను రాజమండ్రిలోనే ఉన్నా.. ఎక్కడికీ పారిపోలేదు.. నన్ను అరెస్టు చేయాలనుకుంటే వచ్చిచేసుకోండి.. నేను ఏ ఒక్కరిని వదిలి పెట్టను.. ప్రజల్లోకివెళ్తా నేను ఈ ప్రభుత్వాన్ని వెంటాడతానని లోకేష్ ఘాటుగా వ్యాఖ్యానించారు. పాముకు తలలోనే విషం ఉంటుంది.. జగన్‌కు ఒళ్లంతా విషమేనన్నారు. నేను అన్నగా భావించే పవన్‌కల్యాణ్ నాకు అండగా నిలబడతారని సైకో ప్రభుత్వంపై ప్రజలు మద్దతుతో పోరాటం చేస్తామన్నారు. నాపైన్న కార్యకర్తలు, నాయకులు అండగా నిలబడతారని, జగన్‌పై 10 సిబిఐ, 7 ఈడీ కేసులు, 21 ఇతర కేసులు ఉన్నాయని అన్నారు. వాటిని పదేళ్లుగా ట్రయల్‌కు కూడా రాకుండా వ్యవస్థలను ఎంతగా మేనేజ్ చేస్తున్నారో అర్థం అవుతోందన్నారు. దేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అందరికి తెలిసిన వ్యక్తి చంద్రబాబు అని చంద్రబాబు అంటే ఓ బ్రాండ్ అని బిల్‌గేట్స్, క్లింటన్, ఫార్చ్యూన్ సిఇఒలు చెబుతుంటారన్నారు. అలాంటి వ్యక్తిపై దొంగకేసు పెట్టి జైలుకు పంపింది సైకో జగన్ ప్రభుత్వం పోలీసులకు చెడ్డపేరు వచ్చేలా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. శాంతియుతంగా నిరసనలు చేస్తుంటే అడ్డుకుంటారా అని ప్రశ్నించారు. పోలీసులు కూడా ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమండ్రి శాసనసభ్యులు ఆదిరెడ్డి భవానీ వాసు, ఎమ్మెల్సీ వివి చౌదరి, ఎమ్మెల్యేలు వేగుళ్ళ జోగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, బండారు సత్యానందరావు, ఎస్వీఎస్ఎన్ వర్మ, ఆరుమిల్లి రాధాకృష్ణ, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# తీర్పు నేడు

≫ పోలీసులు విధుల్లోనే ఉంటున్నారన్నారు. అత్యవసరపరిస్థితులు ఎదురైతే వైద్య సదుపాయం కూడా ఏర్పాటు చేసామన్నారు. రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో 50 అడుగుల ఎత్తైన గోడలు ఉన్నాయని అదనపు ఏజీ కోర్టుకు తెలిపారు. ఆర్థిక నేరాల్లో సాక్ష్యాలను ప్రభావం చేసే అవకాశం ఉండటం వల్ల చంద్రబాబు హౌస్ రిమాండ్ తప్పని సరన్నారు. చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు న్యాయవాది సిద్ధార్ధ లూథ్రా వాదనలు విన్పించారు. చంద్రబాబుకు జైలులో ప్రమాదం ఉందన్నారు, గతంలో చంద్రబాబు సిఎంగా ఉన్న సందర్భంలో అలిపిరి దగ్గర మావోయిస్టులు హత్యాయత్నం చేసారన్నారు. ఇప్పటికీ తీవ్రవాదుల నుంచి ప్రమాదం పొంచి ఉందన్నారు. అటువంటి శక్తులు రాజమహేంద్రవరం జైలులో ఉన్నందున పరిస్థితులు చంద్రబాబుకు ప్రతికూలంగానే ఉండవచ్చన్నారు. ఆయుధాలు వాడిన కరుడుగట్టిన నేరస్తులు అదే జైల్లో ఉన్నారన్నారు. చంద్రబాబుకు ముప్పు ఉన్న నేపథ్యంలోనే ఎస్ఎస్.ఈ భద్రత కల్పించారని లూథ్రా కోర్టుకు తెలిపారు. కేంద్రం కల్పించిన సెక్యూరిటీకి సంబంధించిన అంశంపై ఏపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేందుకు అవకాశం లేదని కోర్టుకు విన్నవించారు. హౌస్‌రిమాండ్‌కి సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును లూథ్రా వివరించారు. ఇందుకు గౌతంనవలఖా కేసును ఉదహరించారు. వాదనలు విన్న న్యాయస్థానం తీర్పు ఇచ్చేందుకు చంద్రబాబు న్యాయవాదులు మరో పిటిషన్ ఇచ్చేందుకు ప్రయత్నించడంతో తీర్పుకు సిద్ధమవుతున్న సమయంలో ఇది సరికాదని ఆగ్రహించారు. పిటిషన్లపై ఎప్పుడు విచారించాల్సి ఉంటుందని వెల్లడిస్తామని తెల్పిచెప్పారు తీర్పు వెల్లడి కొద్ది సమయంలోనే ప్రకటిస్తామని ఆమె తెలిపారు. అయితే ఆమె నిర్ణయం ప్రకటించడంలో జాప్యం కావడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. చంద్రబాబు రాజధాని రింగ్‌రోడ్డు వ్యవహారంలో నిందితునిగా ఉన్నందున ఆ దిశలో విచారించాలని, కస్టడీకి అనుమతించాలని సిఐడి విచారణ ఆరంభంలోనే పిటిషన్ దాఖలు చేసింది. ఈ అంశంపై న్యాయమూర్తి ఏలా స్పందిస్తారనే అంశంపై సస్పెన్స్ కొనసాగింది. అయితే కొంత విరామం తరువాత ఏసిబి కోర్టు న్యాయమూర్తి తీర్పు వెల్లడించపోతుండగా చంద్రబాబు న్యాయవాది లూథ్రా మళ్లీవాదనలు విన్పించారు. సిఐడి న్యాయవాదులు అందుకు గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. సీఆర్పీసీలో హౌస్ అరెస్ట్ అనేదే లేదన్నారు. మరో రెండు కేసుల్లోను నిందితుడిగా ఉన్నారు. ఇక కోర్టులో చంద్రబాబు న్యాయవాదుల ప్రవర్తన పట్ల న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ఈ క్రమంలో కోర్టు సాధారణ నిర్దేశిత గడువు ముగియడంతో తీర్పు అంశాన్ని రేపటికి వాయిదా వేసినట్లు న్యాయమూర్తి ప్రకటించి, తన క్యాబిన్‌లోకి వెళ్లిపోయారు.

# క్రియాశీలకం!

≫ జైలు ఉండరనే అభిప్రాయంతో వారున్నారు, ఈ క్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది సిద్దార్ధ లూథ్రా ఈ విషయంలో అలసత్వ వైఖరికి పనిరాదని, చంద్రబాబు బెయిల్ అనుకున్నంత తేలికకాదని చెబుతున్నారు. ఈ క్రమంలో నారా లోకేష్ పాదయాత్రను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ నేతలతో యువగళం బస్సులోనే రాజకీయ భవిష్యత్తుపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన మార్గదర్శకాలు సీనియర్ నేతలు అంగీకరించలేదంటున్నారు.

ఈ క్రమంలో యనమల విజ్ఞప్తి మేరకు బాలకృష్ణ సోమవారం సాయంత్రాని టిడిపి కేంద్ర కార్యాలయానికి చేరుకున్నారు. లోకేష్‌కు అండగా ఆయన కలిసి ఉండాలని నిర్ణ యించుకున్నారంటున్నారు. చంద్రబాబు వ్యవహారం తెలేలోపుగా రాష్ట్రంలో కీలక ప్రాంతాల్లో ఆయన పర్యటిస్తారు. అయితే పార్టీతో పాటు జనసేన నేత, క్యాడర్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తే తాను తట్టుకోలేనని ఆయన స్పష్టం చేసారంటున్నారు. ఈ విషయంలో ఆయనను నాయకులు కాంప్రమైజ్ చేసారంటున్నారు.

# భాగస్వామ్యం

≫ అంశాలతో తమ సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటున్నాయన్నారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో మోడీ, మహ్మద్ బిన్ సల్మాన్‌లు ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై విశ్లేషణ జరిపారు. ఈ సందర్భంగాప్రధానిమోడీ మాట్లాడుతూ ఇరుదేశాల సన్నిహిత భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు అనేక మార్గాలను అన్వేషించామన్నారు. ఇక సౌదీ యువరాజు వమ్మద్ బిన్ సల్మాన్ మాట్లాడుతూ భారత్‌లో పర్యటించడం సంతోషంగా ఉందన్నారు. జి20 సదస్సును నిర్వహించినందుకు గాను భారత్‌ను అభినందిస్తున్నానని, ఈసదస్సు వల్ల యావత్‌ప్రపంచం ఎంతో ప్రయోజనం పొందుతుందనిఆశాభావం వ్యక్తంచేసారు. ఇరుదేశాల గొప్ప భవిష్యత్తుకోసం రెండుదేశాలు కలిసి పనిచేస్తాయని అన్నారు. కాగా భారత్‌లో మహ్మద్ బిన్ పర్యటించడం ఇది రెండోసారి. భారత్‌కు వ్యూహాత్మక భాగస్వాముల్లోసౌదీ అరేబియా కీలకదేశంగా ఉంది. కొన్నేళ్లుగా తీసుకుంటున్న చర్యలతో ఇరుదేశాల సంబంధాలు ఉన్నతస్థాయికి చేరుకున్నాయి. ముఖ్యంగా రక్షణ భద్రతను బలోపేతంచేసేందుకు రెండుదేశాలు కృషిచేస్తున్నాయి. ఈక్రమంలోనే భారత్ సౌదీ వ్యూహాత్మక భాగస్వామ్య మండలిని 2019లోప్రకటించారు.



# సూపర్‌ఫోర్‌లో పాక్‌పై
# భారత్ విజయభేరి
## 228 పరుగులకే కుప్పకూలిన పాకిస్థాన్

**కొలంబో:** ఆసియాకప్ 2023 సూపర్‌ఫోర్ మ్యాచ్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. భారీ తేడాతో ఈసారి పాక్‌పై భారత్‌జట్టు విజయకేతనం ఎగురవేసింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన భారత్ టీమ్ రెండు వికెట్ల నష్టానికి 356 పరుగులుచేసింది. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన పాకిస్థాన్ జట్టు పేలవంగా తేలిపోయింది. 128 పరుగులకే ఆలౌట్ అయింది. కేవలం 32.50 ఓవర్లలోనే మొత్తం జట్టుసభ్యులు పెవిలియన్‌కు చేరుకున్నారు. దీనితో 228 పరుగుల తేడాతో భారత్ గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ టీమ్‌లో విరాట్‌కోహ్లీ 122, కెఎల్‌రాహుల్ 111 పరుగులుచేసి ఇద్దరూ శతకాలు సాధించిఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. మూడో వికెట్‌కు ఆసియాకప్‌లోనే అత్యధికంగా 233 పరుగులుజోడించారు. దీనితో తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 356 పరుగులుచేసింది. కెప్టెన్ రోహిత్‌శర్మ 56, శుభ్‌మన్‌గిల్‌లు58 పరుగులచేసి అర్థశతకాలుకూడాసాధించారు. పాకిస్తాన్ జట్టుపై భారత్‌కు ఇది అత్యుత్తమ భారీ స్కోరు కావడంవిశేషం. అనంతరం బ్యాటింగ్‌చేపట్టిన పాక్‌జట్టును బౌలర్లు ఆడుకున్నారు. కుల్దీప్ యాదవ్ ఏకంగా ఐదు వికెట్లుకూల్చాడు. చివరిగావచ్చిన బ్యాటర్లు నసీమ్‌షా, హారిస్ రవూఫ్‌లు గాయాలతో బ్యాటింగ్‌కు దిగలేదు. దీనితో పాక్‌ను ఆలౌట్‌గా పరిగణించడంతో భారత్ గెలుపును ప్రకటించారు. లక్ష్యఛేదనలో పాకిస్తాన్‌ను భారత బౌలర్లు వణికించారు. జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌లు పాకిస్థాన్ ఓపెనర్లను హడలెత్తించారు. ఏడాదిన్నర తర్వాత తొలిసారి వన్డే మ్యాచ్ బౌలింగ్‌చేసిన బుమ్రా బంతిని స్వింగ్‌చేస్తూ పాకిస్తాన్ ఓపెనర్లను ఒక ఆటఆడుకున్నాడు. పాక్‌బౌలర్లను ఉతికారేసిన పిచ్‌పై భారత్ బౌలర్లతో బాబర్‌సేన ఆడలేకపోయింది. ఇమాముల్‌హక్ తొమ్మిది, బాబర్ ఆజమ్ 10, రిజ్వాన్ రెండు, షాదాబ్‌ఖాన్ ఆరు పరుగులతో ఇలా వచ్చి ఆలా వెళ్లిపోయారు. ఫకర్‌జమాన్ టెస్టుబ్యాటింగ్ దాడాడు. సల్మాన్ 23, ఇఫ్తికర్ అహ్మద్ 23 కాసేపు వికెట్లను అడ్డుకోగలిగారు. కుల్దీప్ యాదవ్ ఎంట్రీతో పాకిస్తాన్ పేకమేడలా కూలింది.

# తప్పించుకోలేరు

≫ న్నింటిని అధికారులు పక్కా ఆధారాలతో బయటపెడుతున్నారన్నారు. వీటి నుంచి ఆయన తప్పించుకోలేదన్నారు. ఇప్పటి వరకు చాలా కేసుల్లో స్టేలు తెచ్చుకుంటూ మేనేజ్ చేసాడన్నారు. పాపం, ఎల్లకాలం నిలబడదన్నారు. అన్ని రోజులు న్యాయస్థానాన్ని ఏమార్చలేరన్నారు. ఇన్నాళ్లకు న్యాయం, ధర్మం గెలిచిందని ప్రజలు అనుకుంటున్నారన్నారు. చట్ట ప్రకారమే చంద్రబాబును అరెస్ట్ చేసారు. ఆయన బాబు, వస్తే జాబు వస్తుందని యువతను నమ్మించాడన్నారు. యువతకు నైపుణ్యం పేరుతో రూ.కొట్లాది దోచుకున్నారన్నారు. చట్ట ప్రకారమే చంద్రబాబును అరెస్ట్ చేసారు. సీఐడీ అధికారులు చట్ట ప్రకారమే వ్యవహరించారన్నారు. దర్యాప్తు జరిగే కొద్ది అన్ని పేర్లు బయటకు వస్తాయని అన్నారు.

## వారం - వర్జ్యం

**12-9-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, కృష్ణ పక్షం
త్రయోదశి: రా.2.21; ఆశ్లేష రా.11.01
వర్జ్యం: ఉ.10.25-12.13
దుర్ముహూర్తం: ఉ.8.23-9.12
మరల రా.10.53-11.40
శుభ సమయం: ఉ.6.00-6.50
రాహుకాలం: మ.3.00-4.30 వరకు

# నా వాంగ్మూలం ఆధారం కాదు

≫ స్తుంటారని ఆయన వివరించారు. ఆయా శాఖలలో జరిగే వ్యవహారాలకు అధికారులే ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుందున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రతి బ్యాంకు అకౌంట్‌లో ఏం జరుగుతుందో ముఖ్యమంత్రికి తెలిసే అవకాశం ఉండదని, అధికారులపై వత్తిడి తీసుకువచ్చి నిధులు మంజూరు చేయించడం అన్నది జరగదని ఆయన అన్నారు. అప్పట్లో స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో తీసుకున్న కీలకమైన ఫైల్స్ పరిశీలిస్తే వివరాలు స్పష్టంగా తెలుస్తాయని ఆయన వివరించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పై రాసిన నోట్ ఫైల్స్ ఏమయ్యాయయని, తప్పు చేసిన అధికారులను కాకుండా మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయడం సరికాదని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కాగా రమేష్ ప్రకటనపై సిఐడి అధికారులు స్పందిస్తూ కేవలం ఆయన ఇచ్చిన కేవలం ఒక్క స్టేట్‌మెంట్ ఆధారంగా కేసు దర్యాప్తు గాని, అరెస్ట్‌లు గాని జరగడం లేదని స్పష్టం చేశారు. దర్యాప్తు ప్రక్రియలో పీవీ రమేష్ స్టేట్‌మెంట్ ఒక భాగం మాత్రమేనని, ఈ కేసులో ఆరోపణలకు సంబంధించి అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు. అధికార దుర్వినియోగం సహా నిధుల మళ్లింపునకు సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పారు. కేసు కోర్టు పరిధిలో ఉండగా పీవీ రమేష్ వ్యాఖ్యలు చేయడం అయోమయానికి గురిచేసే ప్రయత్నంగా కనిపిస్తోందని, ఇది దర్యాప్తు, విచారణలపై ప్రభావం చేయడమేనని పేర్కొన్నారు. ఈ కేసులో అనేక అంశాలు దర్యాప్తు పరిధిలో పరిశీలించడం జరిగిందని, రమేష్ భావిస్తున్నట్లు కేవలం ఒక్క స్టేట్‌మెంట్‌పై ఆధారపడి పేలవంగా కేసును పెట్టలేదని వారు స్పష్టం చేశారు.

# టిడిపి బంద్ ప్రశాంతం

≫ విషయం తెలిసి ఆయనను జనసేన కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ పరిస్థితి నగరంలోని ఆరండల్‌పేటలో ఏర్పడింది. పరిస్థితి ఉద్రిక్తత చోటు చేసుకుంటున్న దశలో పోలీసులు వారిని అదుపు చేసారు. విజయవాడలో బుద్దావెంకన్నను పోలీసులు అదుపులోకి తీసుకుంటున్న సందర్భంలో కొంత ఉద్రిక్తత జరిగింది. పలు ప్రాంతాల్లో టిడిపి కార్యకర్తలకు వ్యతిరేకంగా వైఎస్సార్సీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. అయితే పోలీసులు అదుపు తప్పకుండా చర్యలు తీసుకున్నారు. ఇక బంద్ సందర్భంగా రాష్ట్రమంతటా స్వచ్ఛంధంగా విద్యాసంస్థలు మూసివేసారు. వాణిజ్య, వ్యాపార సంస్థలు సాయంత్రం నాలుగుగంటల వరకు తెరవలేదు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు డిపోలకే ఆర్టీసీ బస్సులు నిలిపివేసారు. తరువాత వాహన రాకపోకలు యధావిధిగా కొనసాగాయి.

**నెల్లూరు జిల్లాలో..**

చంద్రబాబునాయుడుని ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్టు చేయడం, 14 రిమాండ్ విధిస్తూ కోర్టు తీర్పును ఇవ్వడం చూస్తుంటే జగన్ ప్రజాస్వామ్యాన్ని సైతం ఖూనీ చేస్తున్నాడని టీడీపీ నేతలు మండిపడ్డారు. టీడీపీ బంద్‌లో భాగంగా ర్యాలీలు, ధర్నాలు చేపట్టారు. నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్‌పార్కు సమీపంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర బంద్‌లో భాగంగా సోమవారం నగరంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద శాంతియుతంగా నిర్వహిస్తున్న జిల్లా అధికార ప్రతినిధి సాబిర్‌ఖాన్‌ను 1వ టౌన్ పరిధిలో అరెస్టు చేసి 3వ పట్టణ పోలీసుస్టేషన్‌కి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, నెల్లూరు పార్లమెంటు కార్యదర్శి కనపర్తి గంగాధర్, గాలాజు శివాచారీలను పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేసి 5వ పట్టణ పోలీసుస్టేషన్‌కి తరలించారు. ఆర్టీసీ బస్టాండు వద్ద ధర్నా చేస్తున్న టీడీపీ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, ఊరందూరు సురేంద్రబాబులను అరెస్టు చేసి 1వ పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. జిల్లావ్యాప్తంగా రోడ్డు మీదకు వచ్చిన టీడీపీ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టుచేశారు.

**కర్నూలులో..**

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శాంతియుత బంద్‌కు పిలుపునివ్వగా నగరంలోని కొత్తబస్టాండ్ దగ్గర టిడిపి బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు శాంతియువత నిరసన తెలియజేస్తుండగా టిడిపి నాయకులను, కార్యకర్తలను అరెస్టుచేసి నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్ తరలించారు. ఈసందర్భంగా వై నాగేశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో టిడిపి గెలుపును అపలేవని సైకో ముఖ్యమంత్రి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, ఉపాధి అవకాశాలు కల్పించకుండా శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులను అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్యలు అన్నారు.

**విజయనగరంలో..**

చంద్రబాబు నాయుడి అరెస్ట్ నేపథ్యంలో ఆ పార్టీ ఇచ్చిన బంద్‌కు విజయనగరం జిల్లాలో స్పందన కరువైంది. బంద్‌ను విజయవంతం చేయడంలో ఆ పార్టీ నేతలు పూర్తిగా విఫలమయ్యారు. సోమవారం ఉదయం తెలుగుదేశం పార్టీ నేతలు, జనసేన పార్టీ నేతలు కొద్ది సేపు స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వారిని పోలీసులు వేర్వేరు పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఆ తర్వాత కొద్ది సేపటికే ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కాయి. ఉదయం 9 గంటల తర్వాత వ్యాపార, వాణిజ్య సంస్థలు కూడా యధావిధిగా ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంలో బంద్ ప్రభావం ఎక్కడా కనిపించలేదు. బొబ్బిలిలో టిడిపి నాయకుడు బేబీ నాయన, చీపురుపల్లిలో ఆ పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో చేసిన ఆందోళన, నిరసన వలన బంద్ ప్రభావం కొంత మేరకు కనిపించింది.

## వార్తాఫలం

**మేషం:** బ్యాంక్ లావాదేవీల పైన ప్రత్యేక దృష్టి సారిస్తారు. దూర ప్రాంత విషయాలు సానుకూల దిశలో ఉంటాయి.

**వృషభం:** నిందారోపణలకు గురి అవుతారు. సంస్థా పరంగా విస్తరించడానికి నిర్ణయాలు తీసుకుంటారు.

**మిథునం:** వ్యాపారస్తులకు అనుకూలం. ఉద్యోగులు నిపుణతను నిరూపించుకుంటారు.

**కర్కాటకం:** ఆత్మస్థైర్యం కొండంత అండగా నిలుస్తుంది. ఆర్థిక పరమైన లావాదేవీలను పూర్తి స్థాయిలో అందుకుంటారు.

**సింహం:** స్వయంకృతాపరాధాలు చోటు చేసుకుంటాయి. చెల్లించాల్సిన ఇన్‌స్టాల్‌మెంట్లను వాయిదా వేస్తారు.

**కన్య:** మిత్రుల సలహా మేరకు వైద్యుణ్ణి మార్పు చేయాలన్న ప్రయత్నాలు చేస్తారు. కుటుంబ వాతావరణం అనుకూలం.

**తుల:** మీరంటే గిట్టనివారు మిమ్మల్ని ఇరుకున పెడతారు. అయితే ఆ ప్రయత్నాలేవీ ఫలించవు.

**వృశ్చికం:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. అన్య భాషలు నేర్చుకోవడానికి ఉత్సాహం చూపిస్తారు.

**ధనుస్సు:** మహోన్నత వ్యక్తులుగా భావించినవారి అసలు స్వరూపం తెలుస్తుంది. కాలయాపన చేయకండి.

**మకరం:** పెట్టుబడులు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. రహస్య ప్రయాణాలు, చర్చలు సాగిస్తారు.

**కుంభం:** కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు. ఆప్తుల నుండి ఆనంద కరమైన సమాచారం తెలుసుకుంటారు.

**మీనం:** కష్టం మీద పనులు సానుకూల పడతాయి. అసమర్థవంతమైన సన్నిహిత వర్గం వల్ల చికాకులు ఎదురవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:11/09/23

| DAY - SINGAM SERIES Dr No:204 | DAY - KUIL SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.100000/- 984570 | 1st Prize Rs.100000/- 766400 |
| 2nd Prize Rs.7000/- 68531 | 2nd Prize Rs.7000/- 80079 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04601 07084 12924 26754 39890 | 37244 42649 48445 49498 52212 |
| 51484 59332 78365 82033 91514 | 52896 60433 61165 61383 79919 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0293 1403 2328 4434 4846 5997 8712 | 2405 4860 5151 5155 5880 6420 6917 |
| 8924 9345 9588 | 7738 8459 8681 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0960 1886 3177 3380 4332 4672 6898 | 1469 2080 2344 2562 3995 4827 7856 |
| 7899 7992 9125 | 8529 8820 9000 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0464 1841 3311 5168 6874 7839 9284 | 0065 1751 3093 4621 6427 7323 8849 |
| 0582 2000 3328 5206 6900 7853 9297 | 0096 1794 3109 4652 6461 7335 8924 |
| 0629 2035 3349 5301 6943 7965 9353 | 0174 1805 3294 4895 6667 7418 9012 |
| 0643 2096 3416 5332 6967 7968 9509 | 0175 1980 3378 4982 6682 7444 9181 |
| 0775 2161 3457 5385 7008 8002 9550 | 0300 2032 3411 5137 6772 7680 9299 |
| 0788 2171 3566 5538 7072 8126 9596 | 0934 2105 3420 5296 6814 7868 9567 |
| 0948 2181 3595 6176 7262 8130 9826 | 0973 2262 3486 5467 7063 7897 9609 |
| 1005 2389 3607 6201 7264 8198 9931 | 1060 2329 3694 5613 7084 7913 9624 |
| 1067 2435 3776 6304 7291 8245 9933 | 1075 2449 3800 5667 7098 7962 9653 |
| 1107 2574 3811 6354 7295 8273 9955 | 1375 2453 3841 5706 7136 7965 9771 |
| 1189 2612 3907 6412 7327 8332 | 1464 2561 3869 5828 7209 7972 |
| 1369 2833 4189 6417 7381 8532 | 1472 2769 3905 6007 7232 8190 |
| 1584 3055 4525 6608 7386 8757 | 1535 2846 4087 6190 7266 8301 |
| 1648 3206 5018 6663 7475 9012 | 1540 2891 4318 6358 7284 8398 |
| 1753 3228 5023 6793 7722 9188 | 1571 2930 4450 6423 7293 8795 |

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:11/09/23

| DAY - ROSA SERIES Dr No:204 | DAY - DEAR SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.100000/- 417251 | 1st Prize Rs.100000/- 158714 |
| 2nd Prize Rs.7000/- 43457 | 2nd Prize Rs.7000/- 70888 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01331 06967 14869 33477 41032 | 08446 11813 20970 21043 33131 |
| 53136 63949 73904 86002 87077 | 42543 78361 83966 84401 90968 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0065 1910 2438 2649 3510 5401 7289 | 1078 2073 2494 2805 3051 5716 6003 |
| 7969 9231 9669 | 8276 9867 9924 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0572 0633 1970 2710 4711 5605 5995 | 0271 0814 1170 2743 4998 7469 8088 |
| 6226 8293 8783 | 8435 8566 9623 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0336 2291 3406 4291 5599 7874 9111 | 0027 1310 3074 4452 6536 7812 9010 |
| 0466 2316 3409 4326 5858 7881 9157 | 0068 1512 3118 4606 6697 7945 9116 |
| 0580 2372 3511 4346 5882 7955 9247 | 0074 1612 3129 4637 6781 8046 9322 |
| 0675 2394 3655 4512 6309 8021 9290 | 0116 1637 3163 4661 6901 8056 9503 |
| 0893 2430 3664 4560 6497 8171 9375 | 0191 1999 3235 4865 6915 8105 9522 |
| 0938 2490 3667 4569 6509 8182 9385 | 0400 2051 3279 4895 6963 8163 9582 |
| 1102 2522 3709 4581 6712 8223 9487 | 0439 2241 3316 4935 6991 8249 9676 |
| 1132 2596 3766 4600 7003 8311 9511 | 0457 2459 3530 5054 7412 8441 9777 |
| 1346 2756 3793 4987 7092 8559 9583 | 0527 2489 3590 5101 7444 8486 9918 |
| 1760 2879 4024 5130 7210 8645 9850 | 0773 2516 3669 5115 7588 8505 9994 |
| 1865 2901 4025 5179 7508 8656 | 0805 2523 3673 5155 7654 8648 |
| 2054 3008 4101 5182 7618 8774 | 0891 2531 3794 5433 7697 8777 |
| 2107 3090 4162 5192 7715 8785 | 0894 2707 3824 5614 7731 8861 |
| 2132 3171 4204 5453 7761 8955 | 0974 2878 4079 5685 7742 8939 |
| 2256 3235 4258 5506 7765 9089 | 1155 2997 4260 6185 7765 8964 |

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:11/09/23

| DAY - THANGAM SERIES Dr No:204 | DAY - VAIRAM SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.100000/- 665300 | 1st Prize Rs.50000/- 532399 |
| 2nd Prize Rs.7000/- 42508 | 2nd Prize Rs.7000/- 31953 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10524 15223 46782 51569 61876 | 01550 02327 19842 21750 28143 |
| 69168 70612 73683 81332 92437 | 52312 54652 57598 68287 97182 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1243 1630 4730 5171 6344 7079 8093 | 0523 0847 2031 2033 2540 2855 6145 |
| 8853 8894 9946 | 6167 7064 8588 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1279 1813 2765 4806 5646 7126 9182 | 0071 0115 0410 1512 4401 4583 6257 |
| 9442 9556 9722 | 7206 8701 9863 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0004 1638 2873 4352 5821 7521 8885 | 0094 1702 3476 5091 6314 7469 9352 |
| 0054 1672 2901 4451 5965 7620 8942 | 0133 1730 3480 5181 6332 7506 9462 |
| 0093 1843 3125 4465 5989 7871 8989 | 0185 1914 3582 5207 6362 7623 9512 |
| 0177 1927 3161 4474 6074 7886 9176 | 0195 1951 3835 5277 6401 7802 9538 |
| 0383 1945 3206 4562 6173 7907 9532 | 0593 2107 3858 5295 6567 7837 9643 |
| 0479 1993 3650 4638 6225 8032 9582 | 0664 2181 3874 5318 6580 7853 9690 |
| 0680 2192 3830 4677 6387 8204 9618 | 0750 2293 3889 5343 6726 8029 9740 |
| 0719 2200 3966 4861 6623 8264 9674 | 1039 2301 4236 5370 6751 8151 9786 |
| 0815 2204 4067 5017 6625 8305 9723 | 1050 2471 4262 5440 6843 8247 9881 |
| 0887 2374 4158 5098 6861 8400 9961 | 1229 2619 4264 5882 6928 8318 9909 |
| 0896 2426 4290 5287 6903 8486 | 1297 2739 4335 6010 7069 8443 |
| 0920 2517 4295 5348 7004 8570 | 1342 3267 4627 6018 7116 8628 |
| 0927 2523 4303 5357 7021 8681 | 1462 3281 4739 6058 7277 8657 |
| 0979 2677 4308 5369 7179 8700 | 1497 3349 4868 6060 7396 8813 |
| 1400 2786 4326 5667 7310 8761 | 1603 3375 4911 6125 7455 9159 |

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:11/09/23

| DAY - NALLANERAM SERIES Dr No:204 | DAY - MANI SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.50000/- 157333 | 1st Prize Rs.50000/- 657763 |
| 2nd Prize Rs.7000/- 47548 | 2nd Prize Rs.7000/- 70241 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12605 16288 18427 30679 44635 | 00805 21812 66925 67740 75908 |
| 44828 56324 75768 92980 98426 | 83128 84518 86879 90867 99130 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0474 0565 0896 1177 1477 3718 4392 | 0081 0242 0506 0799 1362 2898 4254 |
| 6347 7502 9376 | 7907 8605 9888 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0188 1116 3314 3622 4395 5179 6815 | 0207 3366 6515 7107 7442 7790 7840 |
| 7977 8979 9154 | 7948 8327 9219 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0008 1642 2899 4999 6670 7793 9204 | 0005 1740 2625 3850 6076 7825 8946 |
| 0047 1683 2934 5048 6688 7804 9234 | 0155 1755 2629 3866 6118 7836 9391 |
| 0076 1741 2963 5106 6785 7989 9322 | 0329 1947 2654 3881 6160 7857 9473 |
| 0143 1837 3100 5201 6983 8171 9427 | 0467 1961 2730 4097 6257 8070 9561 |
| 0390 1928 3293 5484 6999 8243 9598 | 0824 2036 2734 4149 6497 8177 9636 |
| 0472 1959 3384 5638 7050 8250 9636 | 0859 2088 2742 4386 6568 8195 9707 |
| 0510 2064 3606 5725 7379 8414 9888 | 1157 2115 2758 4554 6887 8200 9778 |
| 0606 2067 3867 5974 7391 8707 9893 | 1296 2204 2992 4729 6893 8253 9872 |
| 0900 2073 4132 6197 7400 8736 9908 | 1388 2213 3105 5160 7186 8347 9889 |
| 0940 2075 4350 6202 7543 8749 9952 | 1485 2246 3115 5419 7190 8491 9899 |
| 1274 2200 4438 6205 7615 8858 | 1556 2311 3438 5452 7387 8516 |
| 1426 2225 4469 6307 7679 8912 | 1569 2425 3530 5556 7471 8606 |
| 1493 2309 4601 6404 7681 9006 | 1582 2435 3549 5691 7761 8609 |
| 1623 2402 4892 6424 7684 9060 | 1639 2609 3652 5808 7767 8858 |
| 1625 2818 4930 6526 7764 9147 | 1723 2620 3783 5964 7791 8879 |

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:11/09/23

| DAY - KUMARAN SERIES Dr No:204 | DAY - VISHNU SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.50000/- 329138 | 1st Prize Rs.50000/- 167602 |
| 2nd Prize Rs.7000/- 25964 | 2nd Prize Rs.7000/- 54142 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00397 12359 23068 51364 52579 | 10397 19849 20613 21794 22998 |
| 63072 64752 76754 86572 94072 | 30253 44356 58458 71013 80569 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3846 5241 8610 8663 8747 9055 9106 | 0867 3923 4986 6249 6271 6520 7723 |
| 9477 9502 9702 | 7993 9318 9348 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0970 1603 2254 3835 6453 7707 7740 | 1575 1622 1715 2362 3129 4266 5576 |
| 8398 8916 9132 | 7798 8543 8975 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0008 1061 2789 4933 6236 7802 8961 | 0005 1196 2948 4151 5897 7151 8404 |
| 0095 1234 3055 4987 6282 7888 9031 | 0118 1252 3096 4334 6181 7254 8718 |
| 0154 1487 3099 5060 6351 7907 9167 | 0129 1395 3157 4438 6313 7257 8876 |
| 0168 1548 3200 5106 6405 7935 9565 | 0211 1668 3289 4648 6393 7302 9063 |
| 0224 1724 3333 5174 6497 7982 9602 | 0236 1713 3290 4669 6407 7408 9440 |
| 0312 1894 3399 5222 6656 8025 9657 | 0491 2065 3369 4915 6468 7608 9524 |
| 0319 2106 3444 5424 6701 8088 9773 | 0530 2306 3484 4929 6555 7609 9684 |
| 0349 2141 3544 5625 6745 8515 9811 | 0761 2320 3503 5032 6640 7635 9759 |
| 0373 2214 3633 5712 6779 8538 9966 | 0821 2380 3505 5182 6697 7680 9764 |
| 0384 2250 3909 5733 6951 8553 9997 | 0863 2393 3519 5294 6742 7701 9874 |
| 0416 2258 4062 5799 7207 8613 | 0892 2519 3566 5367 6744 7955 |
| 0490 2342 4189 5802 7480 8641 | 1019 2697 3788 5481 6845 7998 |
| 0555 2408 4335 5910 7695 8756 | 1037 2780 3837 5692 6863 8072 |
| 0630 2612 4478 5965 7701 8797 | 1043 2786 3954 5710 6964 8344 |
| 0745 2691 4600 5974 7702 8947 | 1115 2891 4117 5888 7063 8399 |

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:11/09/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:204 | DAY - LION SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.50000/- 468181 | 1st Prize Rs.50000/- 745725 |
| 2nd Prize Rs.7000/- 35713 | 2nd Prize Rs.7000/- 56301 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13133 24201 35449 46740 57316 | 12237 12898 23625 34829 45384 |
| 68611 79531 81419 81804 92912 | 56867 67714 78416 89711 91375 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0246 0471 1363 1931 3339 3371 5878 | 1340 4255 4702 5250 6213 6246 6382 |
| 6606 9357 9761 | 6428 8347 9498 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1620 2096 4025 4128 4193 4432 5056 | 0735 1614 2013 3702 4433 6782 7244 |
| 7119 7786 8069 | 7864 9137 9649 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0020 1162 2990 4980 6941 8070 9319 | 0422 2311 3755 4997 5895 7970 8882 |
| 0207 1246 3037 5480 6979 8205 9392 | 0442 2386 3761 5084 5925 8023 9134 |
| 0216 1264 3205 5494 7004 8243 9432 | 0630 2506 3882 5167 6167 8041 9302 |
| 0295 1391 3284 5571 7045 8257 9459 | 0721 2516 3961 5200 6539 8092 9433 |
| 0319 1586 3305 5617 7294 8299 9574 | 0771 2662 4261 5206 6571 8235 9475 |
| 0503 1587 3500 5813 7337 8325 9631 | 1014 2702 4263 5213 6737 8248 9536 |
| 0550 1664 3549 5855 7362 8573 9675 | 1238 2772 4307 5218 6780 8359 9666 |
| 0569 1671 3833 5864 7427 8639 9729 | 1415 2856 4314 5307 6794 8398 9903 |
| 0603 1898 3928 5987 7469 8742 9919 | 1458 2899 4539 5376 6988 8434 9978 |
| 0633 1989 3952 6046 7597 8765 9988 | 1789 3005 4577 5428 7622 8559 9988 |
| 0843 2032 4171 6466 7712 8979 | 1975 3083 4597 5551 7658 8560 |
| 0881 2076 4468 6475 7757 9239 | 2033 3092 4674 5616 7659 8629 |
| 0893 2498 4637 6589 7857 9283 | 2188 3099 4769 5730 7728 8656 |
| 1118 2598 4677 6595 7870 9290 | 2260 3123 4777 5766 7766 8689 |
| 1122 2670 4913 6731 8000 9309 | 2283 3402 4859 5872 7870 8702 |

# చంద్రబాబు సొంత జిల్లాలో ఉద్రిక్తంగా మారిన బంద్



## రోడ్డుపైకి రానీయకుండా నేతల గృహనిర్బంధం

## ఆందోళన చేసిన కేడర్ బలవంతపు అరెస్టులు

**తిరుపతి, సెప్టెంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సిఎం, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సిఐడి అరెస్టు చేసి, రాజమండ్రి కేంద్ర కారాగారానికి తరలించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి చేపట్టిన బంద్ సోమవారం ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ఉద్రిక్తంగా మారింది. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ పిలుపునిచ్చిన బంద్‌లో టిడిపి, జనసేన పార్టీలు నేతలు కూడా ఐక్యంగా పాల్గొన్నారు. చంద్రబాబు సొంతజిల్లాలోని తిరుపతి, కుప్పం నియోజకవర్గాలు ప్రాధాన్యత ఉండటంతో ఇక్కడ పోలీసు అధికారులు మరింత గట్టి భద్రతాచర్యలు తీసుకున్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో 144సెక్షన్ అమలు చేయడంతో ఉదయం 5గంటలకు తిరుపతితోబాటు చంద్రగిరి, చిత్తూరు, పలమనేరు, కుప్పం, శ్రీకాళహస్తి, నగరి, పుత్తూరు నియోజకవర్గాల్లో ముఖ్యనేతలను గృహనిర్బంధం చేశారు. పార్టీశ్రేణులు కొందరు ముందుగానే రోడ్లపైకి చేరుకుని అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ శాంతియుత నిరసనలకు దిగారు. తిరుపతిలో ఓ దశలో ఆర్టీసి బస్టాండుకు సమీపం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద తిరుపతికి చెందిన టిడిపి నాయకులు పుష్పావతియాదవ్, కుమారమ్మ, ఆర్‌సి మునికృష్ణ, వట్టికుంట చిన్నబాబు, బుల్లెట్‌రమణ పలువురు మహిళా నేతలు తదితరులు శాంతియుతంగా చేతుల్లో పార్టీ జెండాలు పట్టుకుని నిరసన తెలిపారు.
ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే జనసేన పార్టీ నాయకులు రాజారెడ్డి తదితరులు కూడా నిరసనలో పాల్గొనడంతో సమాచారం అందుకున్న తిరుపతి పోలీసులు భారీగా చేరుకుని ఆందోళనకారులను అరెస్టుచేశారు. తిరుపతి ఈస్టుపోలీసుస్టేషన్‌కు తరలించారు. దాదాపు ఉమ్మడి చిత్తూరుజిల్లా వ్యాప్తంగా టిడిపి నేతలను గృహనిర్బంధంలో ఉంచారు. దీంతో బంద్ నామమాత్రంగా జరిగింది.
ఉదయం నుండి పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టడంతో యధావిధిగా ఆర్టీసి బస్సులు, వాహనాలు నడిచాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు పనిచేశాయి.
పలమనేరు జాతీయ రహదారిపై ఆందోళనకారులు బైఠాయించారు. కుప్పం నియోజకవర్గంలో ఆర్టీసి బస్సు అద్దాలు ఆందోళనకారులు పగలగొట్టారు. చిన్నచిన్న సంఘటనలు మినహా బంద్‌ను పోలీసులు నిర్వీర్యం చేశారు. తిరుపతిలో ఇన్‌ఛార్జి సుగుణమ్మ, నరసింహయాదవ్, సూరాసుధాకర్ రెడ్డి, ఎన్‌బి సుధాకర్‌రెడ్డి, మబ్బుదేవనారాయణరెడ్డి తదితర నేతలను గృహనిర్బంధంలో ఉంచారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మొత్తంమీద టిడిపి బంద్ 144 సెక్షన్‌తో నిర్వీర్యమైంది.



## చంద్రబాబు అరెస్టుపై తెలుగు తమ్ముళ్ల ఆగ్రహం

### అమలాపురం రూరల్ మండలంలో వ్యాపార సంస్థలు, పాఠశాలలు బంద్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అమలాపురం రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుపై తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు అమలాపురం రూరల్ మండలంలో టిడిపి శ్రేణులు అడుగడుగునా ఆందోళనలు చేపట్టారు. వ్యాపార సంస్థలు, పాఠశాలలను మూయించి వేశారు. అన్యాయంగా అరెస్టు చేసిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏపిఎస్ ఆర్టీసీ అమలాపురం డిపో ఎదుట ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేశారు. డిపో నుండి ఆర్టీసీ బస్సులు బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఆందోళన చేస్తున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పోలమూరి ధర్మపాల్, పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, రూరల్ అధ్యక్షులు మల్లుల పోలయ్య, అధికారి బాబ్జితో పాటు పలువురిని అరెస్టులు చేశారు. వీరందరినీ ఉప్పలగుప్తం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అదేవిధంగా మాజీ జట్పిటిసి చింతా శంకరమూర్తి ఆధ్వర్యంలో బండారు లంకలో టిడిపి శ్రేణులు ధర్నా చేశారు. బట్టల షాపులు, బ్యాంక్స్, స్కూల్స్‌ను బంద్ చేయించారు. వైఎస్సార్సీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ శంకరమూర్తి ఇంటిపై భారీ నల్లజెండాను ఎగుర వేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి రాజులపూడి భీముడు ఆధ్వర్యంలో కామనగరువులో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనలు చేశారు. ఆ ప్రాంతంలోని అన్ని షాపులను బంద్ చేశారు. అంతేకాకుండా ఆయా పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి స్కూల్స్‌ను కూడా క్లోజ్ చేయించారు. అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. సైకో జగన్ పోవాలి.. చంద్రబాబు అధికారంలోకి రావాలంటూ గర్జించారు. అదేవిధంగా పేరూరు, వన్నె చింతలపూడి, సమనస, రోళ్లపాలెం తదితర గ్రామాల్లో తెలుగు తమ్ముళ్లు రోడ్లపైకొచ్చి షాపులు పాఠశాలలు మూయించి నిరసన తెలిపారు.

## నంద్యాలలో బంద్ పాక్షికం

**నంద్యాల, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాలలో టిడిపి పార్టీ తలపెట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది. బంద్‌లో టిడిపి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, ఎన్‌ఎండి ఫిరోజ్, మంచాల విజయభాస్కర్‌రెడ్డి, మాబు వలి, బిసి గోవిందనాయుడు, ఎన్‌ఎండి ఫరూక్, ఎవి సుబ్బారెడ్డిల అధ్వర్యంలో పట్టణంలో బంద్ నిర్వహించారు. ఉదయం 6 గంటలకు ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణం వెళ్లి బస్సులను అపివేశారు. పట్టణంలోని పలు దుకాణాలను కొంతమంది స్వచ్ఛందంగా షాపులను మూసివేయించారు. మండల కేంద్రంలోను టిడిపి నాయకులు బంద్ నిర్వహించారు. బంద్ నిర్వహిస్తున్న టిడిపి నాయకులకు పోలీసులు వారిని స్టేషన్లకు తరలించారు. మాజీ ముఖ్యమంత్రిని అక్రమంగా అరెస్టు చేయించి రిమాండ్‌కు పంపడంపై టిడిపి కార్యకర్తలు రెచ్చిపోయారు. రోడ్లపై టైర్లను కాల్చి రాకపోకలను నిలిపివేశారు. బంద్ సంపూర్ణంగా మధ్యాహ్నం వరకు జరిగింది. అనంతరం పోలీసుల జోక్యంతో దుకాణాలు తెరిచారు. ఆర్టీసి బస్సులు తిరిగాయి.

# అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయటంలో జగన్ చొరవ చూపరేం?

## హైదరాబాద్‌లో లోటస్‌పాండ్, బెంగళూరులో 29 ఎకరాల్లో ప్యాలెస్ ఎక్కడివి? అవినీతి సొమ్ముకాదా?

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



**అమరావతి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** 16నెలలు చెంచల్‌గూడ జైల్లో ఉన్న జగన్ 16 రోజులైనా బాబును జైల్లో ఉంచాలని జగన్ ఆకాంక్ష అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. ఆయన ఆకాంక్షకు అనుగుణంగానే చంద్రబాబును జైలుకుపంపి చూపారని అన్నారు. సోమవారం ఆయన ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాలకులు అవినీతి పరులైతే నీతిమంతులు జైల్లో ఉంటారని ఫిడెల్ క్యాస్ట్రో చెప్పిన మాటలు నేడు అక్షర సత్యాలయ్యాయని అన్నారు. జగన్ మన రాష్ట్ర పాలకుడు (సిఎం) అవినీతి పరుడిగా ముద్రపడిన వ్యక్తి అన్నారు. అవినీతిపరుడు అధికారంలో ఉన్నాడు కాబట్టి నీతిమంతులు జైలు కెళ్లాలని, అందులో భాగంగానే చంద్రబాబు జైలుకు వెళ్లటం జరిగిందన్నారు.. జగన్ కబంధ హస్తాల నుంచి చంద్రబాబును కాపాడాలని చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కనకదుర్గమ్మను వేడుకుంటే..ఓ మహిళా మంత్రి వ్యంగ్యంగా మాట్లాడటం సిగ్గుపడాలనటం సిగ్గే సిగ్గుపడేలా ఉన్నాయన్నారు.రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం చంద్రబాబు ఆహోరాత్రులు కృషిచేశారన్నారు..సిఐడి చీఫ్ సంజయ్ తన తాహతును దిగజార్చుకుని సమాజంలో అభాసుపాలయ్యారని అన్నారు. జగన్ ఆడిన ఈ చదరంగంలో అనేకమంది పావులుగా మారారని అన్నారు. చంద్రబాబును అరెస్టు చేయటంలో చూపిన చొరవ అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయటంలో జగన్ ఎందుకు చూపలేదన్నారు.

**వైఎస్సార్సీ నాయకులు, మంత్రులకు ప్రజలే త్వరలో సమాధానం చెబుతారు:** చంద్రబాబు అరెస్టుతో సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్సీ నాయకులు, మంత్రులకు ప్రజలే త్వరలో సమాధానం చెబుతారని అన్నారు ఏం తప్పు చేశారని చంద్రబాబును రాజమండ్రి సెంట్రల్ జైలులో పెట్టారు? అని ప్రశ్నించారు. కోర్టులను కూడ తప్పుదారి పట్టించారని, తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కోర్టుకు సమర్పించారని అన్నారు.. జగన్‌ను అరెస్టు చేయటంలో పకడ్బందీగా వ్యవహరించారని, అధికారం ఉంది కదా అని చంద్రబాబును అంత ఇబ్బందులు పాలుచేస్తారా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎంతో మంది యువతను అమెరికా పంపి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.. ఇదే స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వేలాది మంది బిడ్డల జీవితాలను సెటిల్ చేశారన్నారు.

## చంద్రబాబు చట్టాన్ని తప్పించుకోలేరు

### ఎంపి విజయసాయిరెడ్డి



**విజయవాడ,సెప్టెంబరు11, ప్రభాతవార్త ప్రతినిధి:** చట్టాన్ని తప్పించుకుని చంద్రబాబు బయటపడలేరని వైకాంగ్రెస్‌పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి స్పష్టం చేసారు. ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్‌లోను,మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో విజయసాయి రెడ్డి చంద్రబాబును కేంద్రీకరించి తీవ్ర ఆరోపణలు చేసారు. చంద్రబాబుకు రాజకీయం 2023నే చివరిదని వ్యాఖ్యానించారు, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయిన చంద్రబాబు చేసిన పాపాలకు తగినట్లుగాను, ఆయన రాజకీయ జీవితాన్ని సూచించినట్లుగా ఖైదీ నెంబరు కేటాయించారన్నారు. చంద్రబాబుకు 7691ను కేటాయించారన్నారు. న్యూమరికలగ్ ఈ నెంబరు గురించి విజయసాయిరెడ్డి వివరిస్తూ చంద్రబాబుపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.చంద్రబాబుకు ఇచ్చిన ఖైదీ నెంబరు కూడితే 23 వస్తుందన్నారు.అంటే బాబుకు 2023 చివరి ఏడాదన్న మాటంటూ వివరించారు.2024 నుంచి రాజకీయంలో ఆయన కనిపించరని అన్నారు. దివంగత ఎన్టీఆర్ ఎంతో మనోవేదన చెందారో ఇప్పుడు మీకు అర్థం అయి ఉంటుందన్నారు. ఏ కుట్ర చేసినా వ్యవస్థలను మేనేజ్ చేసి తప్పించుకోవచ్చనే భావనలో చంద్రబాబు ఉన్నాడని చట్టాని, ఎవ్వరు అతీతులు కారన్న విషయం ఎసిబి కోర్టు ఆదేశాలతో అర్థమై ఉంటుందన్నారు. చట్టానికి అందరు లోబడి పని చేయవలసి ఉంటుందన్నారు. చంద్రబాబు మీద ఒక్క కేసు కాదు ఇంకా ఏడు కేసులు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు ఎలాగోలా వ్యవస్థలను మేనేజ్ చేసాడు,ఇక ఇప్పుడు కుదరదని ఈకేసులో చంద్రబాబుకు తప్పకుండా పది సంవత్సరాలు జైలు శిక్షపడుతుందన్నారు. ఆయనకు అనుకూలరీతిలో వ్యవహరించే మాధ్యమాల నిర్వాహకులకు జైలుశిక్ష తప్పదన్నారు.తమకు చంద్రబాబుపై ఎటువంటి రాజకీయ కక్ష లేదని అవినీతి చేసాడుకాబట్టే కోర్టు రిమాండ్‌విధించిందని ధర్మాన్ని కాపాడే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకొందన్నారు.

## మంత్రి రోజా సంబరాలు సిగ్గుచేటు

### టిడిపి నేత బొజ్జల సుధీర్‌రెడ్డి

**అమరావతి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** నిజాయితీకి నిలువెత్తు రూపం అయిన చంద్రబాబును జైలు పాలుచేసిన ఘనత దొంగ జగన్ రెడ్డికే దక్కిందని తెదేపా నేత బొజ్జల సుధీర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు..చంద్రబాబు జైలుకెళ్లారని మంత్రి రోజా సంబరాలు చేసుకోవటం సిగ్గుచేటన్నారు.. రోజా వ్యవహరిస్తున్న తీరు అసహ్యకరంగా ఉందన్నారు. స్కిల్ అంటే ఏంటో తెలియని మంత్రి రోజా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. లక్ష కోట్ల అవినీతి చేసి16 నెలలు జైలులో ఉన్న జగన్‌రెడ్డి రోజాకు నీతిమంతుడిగా కన్పిస్తున్నారా? అని అన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ద్వారా చంద్రబాబు 72 వేల ఉద్యోగాలు ఇస్తే జగన్ రెడ్డి రాజకీయ కక్ష ఆయన్ని ఇరికించారన్నారు. రాజారెడ్డి, వైఎస్, జగన్‌రెడ్డి అందిరిదీ ఫ్యాక్షన్ చరిత్రే అన్నారు.. సిమెన్స్ కంపెనీ పనిచేసిన 8 రాష్ట్రాల్లోనూ ఇలాగే అరెస్టు చేశారా? అన్నారు. ప్రపంచంలో పేరొందిన కంపెనీలుతెచ్చి యువతకు ఉద్యోగాలు ఇవ్వటమేనా చంద్రబాబు చేసిన తప్పు అని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపిదే గెలుపు అని అన్నారు.

# ఫలించిన టిడిపి, జెఎస్పీల ఉమ్మడి కార్యాచరణ



ఆమరణ దీక్ష చేపట్టిన సుబ్బారావుకు సంఘీబావం తెలుపుతున్న జనసైనికులు

## సహకరించిన ప్రజలు,వ్యాపార,వాణిజ్య సంస్థలు

### పి.గన్నవరం నియోజకవర్గంలో సంపూర్ణ బంద్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అంబాజీపేట,సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పి.గన్నవరం నియోజకవర్గంలో సోమవారం చేపట్టిన బంద్ సంపూర్ణంగా జరిగింది.టీడీపీ చేపట్టిన బంద్‌కు జనసేనపార్టీ మద్దతు ప్రకటించడంతో ఇరు పక్షాలు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి బంద్‌ను విజయవంతం చేసారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం నాలుగు మండలాలలోని పలు గ్రామాల్లో సోమవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కరిసినా లెక్క చేయకుండా టిడిపి శ్రేణులు,జనసైనికులు చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. వ్యాపార, వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక,ఉన్నత పాఠశాలలు, కళాశాలు, బ్యాంక్‌లు, తపాలా కార్యాలయాలు, హోటల్లు మూసివేసారు. టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆయా వ్యాపార, వాణిజ్య సంస్థల వద్దకు వెళ్లి బంద్‌కు సహకరించాలని కోరడంతో మూసివేసారు. నియోజకవర్గంలో అంబాజీపేట, పి.గన్నవరం, అయినవిల్లి, మామిడికుదురు మండలాల టిడిపి, జనసేన పార్టీల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఆర్టీసీ బస్‌లు,లారీలు,ఆటోలు యధావిధిగా తిరిగాయి.నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆయా మండలాల పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అంబాజీపేట మండలంలో టిడిపి, జనసేనపార్టీల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌కు సంపూర్ణ మద్దతు లభించింది. ఇరు పార్టీల అధిష్టానాల ఆదేశాల మేరకు చేపట్టిన ఉమ్మడి కార్యాచరణ ఫలించిందని హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి,సేఎస్పీ మండలశాఖల అధ్యక్షులు దంతులూరి శ్రీనురాజు, దొమ్మేటి సాయికృష్ణ, ఉమ్మడి తూర్పుజిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు,నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ,గణపతి వీరరాఘవులు,బొంతు గంగాధరరావు,జల్లి బాలరాజు,చిన్నం బాల విజయారావు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, మైపాల తాతాజీ, అరిగెల సూరిబాబు, పితాని రామకృష్ణ, కత్తుల బాబులు, చకినాల కొండలరావు,కొప్పినీడి ఈశ్వరరావు,మంద రాజేష్,దొమ్మేటి శ్యామ్,యర్రంశెట్టి వీరభద్రరావు,కమిడి అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

**రెండవ రోజుకు చేరిన సుబ్బారావు ఆమరణ దీక్ష :** మామిడికుదురు మండలం నగరం టిడిపి గ్రామశాఖ అధ్యక్షుడు జాలెం సుబ్బారావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండవ రోజుకు చేరుకుంది. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష చంద్రబాబుకు బెయిల్ వచ్చే వరకు కొనసాగుతుందని సుబ్బారావు తెలిపారు.ఒక ప్రక్క భారీ వర్షంపడుతూ తోమతో ఉన్న వాతావరణం వలన చలి వనికిస్తున్నప్పటికీ దీక్షను కొనసాగించడం విశేషం.మారుతున్న వాతావరణ పరిస్తితుల దృష్యా దీక్షను విరమించాలని స్థానిక పోలీసులు చూసించినప్పటికీ సుబ్బారావు అంగీకరించలేదని తెలిపారు.మామిడికుదురు మండల టిడిపి నాయకులతోపాటు జనసైనికులు సుబ్బారావుకు మద్దతుగా నిలిచారు.

## వైఎస్సార్సీ తనగొయ్యి తానే తవ్వుకున్నట్టయ్యింది

### టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



**అమరావతి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో జగన్‌రెడ్డి, వైఎస్సార్సీ తనగొయ్యి తానేతవ్వుకున్నట్టు అయ్యిందని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. సోమవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు..151 సీట్లున్న అధికార పార్టీ అహంకారంతో 151 అడుగుల గొయ్యిలో పడనుందని అన్నారు. చరిత్ర ముగిసిందని తెలిసినా వైఎస్సార్సీ నేతలు, మంత్రులు ఇంకా ప్రగల్బాలు పలుకుతున్నారని అన్నారు.. బహిరంగ చర్చకు రమ్మంటే రాని వైఎస్సార్సీ నేతలు, మంత్రులు సోషల్‌మీడియా ఉందని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు.. ఆంధ్రరాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ప్రస్తుత కాలాన్ని చీకటి రోజులుగా పరిగణిస్తున్నారని అన్నారు.. వైఎస్సార్సీ నేతలు. మంత్రులు చంద్రబాబును ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు.. పోలవరంకు ఎన్ని గేట్లు ఉంటాయో తెలియని అంబటి, ప్రాజెక్టును 72శాతం పూర్తిచేయించిన చంద్రబాబుని అనటం సిగ్గుచేటని అన్నారు.చేతకాని దద్దమ్మ అంబటి రాంబాబు నోరు అదుపులోపెట్టుకోవాలన్నారు. అమరావతిలో ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరగలేదని హైకోర్టు చెప్పినా అంబటి న్యాయవ్యవస్థను అగౌరవపర్చేలా మాట్లాడుతున్నారని అన్నారు. కోర్టుల్లో విచారణకు హాజరుకాకుండా తప్పించుకోవటానికి ఇప్పటి వరకు జగన్‌రెడ్డి వేసిన పిటిషన్లు 320 ఉంటే, స్టే పిటిషన్లు18 వరకుఉంటే11 ఏళ్ల నుంచి దర్జాగా బయట ఎలా తిరుగుతున్నారో ప్రజలకు తెలుసని అన్నారు. తనపై 38 కేసులుంటే చంద్రబాబుపై ఒక్కటి కూడ పెట్టకపోతే ఎలాగనే జగన్‌రెడ్డి దుస్సాహసానికి ఒడిగట్టారన్నారు. చంద్రన్న కడిగిన ముత్యంలా బయటకు రావటం, మళ్లీ సిఎం కావటం ఖాయం అని అన్నారు.

## మాజీ మంత్రి కాలవకు అస్వస్థత

### పరామర్శించిన సిపిఐ రామకృష్ణ



**అనంతపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో :** టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు సోమవారం అస్వస్థతకు గురయ్యారు. ఉదయం ఛాతీలో నొప్పిరావడంతో వ్యక్తిగత సిబ్బంది విజయవాడ రమేష్ ఆసుపత్రిలో చేర్చారు. ప్రాథమిక పరీక్షలఅనంతరం యాంజియోసిటీ నిర్వహించారు. ప్రమాదమేమిలేదని మందులు వాడుతూ, కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని కాలువకు చికిత్స అందిస్తున్న డాక్టర్ రమేష్ బృందం సూచించింది. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సోమవారం సాయంత్రం ఆసుపత్రిలో కాలవను పరామర్శించారు. ఆయన ఆరోగ్యంపై రామకృష్ణ డాక్టర్లతో మాట్లాడారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పలువురు తెలుగు దేశం నాయకులు కాలవ శ్రీనివాసులును ఫోన్‌లో పరామర్శించారు. గత మూడు రోజులుగా నిద్రాహా రాలు సరిగా లేకపోవడంతో పటు పార్టీ అధినేత చంద్రబాబు వెంటనే ఉండడం వల్ల తీవ్ర ఒత్తిడికి గురై ఉంటారని, అందువల్లే ఛాతిలో చిన్నపాటి సమస్య వచ్చి ఉంటుందని వైద్యులు అభిప్రాయ పడ్డారు.

# చంద్రబాబు విడుదలయ్యే వరకు ఉద్యమాలు ఆపే ప్రసక్తే లేదు




నిరసన తెలియజేస్తున్న టిడిపి సీనియర్ నేత పిజెఆర్, టిడిపి నేతలు

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు..

### టిడిపి సీనియర్ నేత పిజెఆర్

**అనంతపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై పసుపుదళం చేస్తున్న ఉద్యమాలను అక్రమ అరెస్టులతో ఆపలేరని గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం పట్టణంలోని జీవానందరెడ్డి స్వగృహం వద్ద మూడవ టౌన్ పోలీస్ అధికారులు పెరుమాళ్ల జీవానందరెడ్డిని సోమవారం అరెస్టు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్టేషన్లలోనే నిర్బంధించిన పోలీసులు, జీవానందరెడ్డి మాట్లాడుతూ.. అరెస్టులతో మా ఉద్యమాన్ని ఆపలేరని కడిగిన ఆణిముత్యం నారా చంద్రబాబునాయుడు అని త్వరలోనే సైకో సీఎం జగన్‌కి బుద్ధి చెప్తామన్నారు. మా అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు రిమాండ్‌పై తెలుగు తమ్ముళ్లు రాజ్యాంగం హక్కుప్రకారం నిరసనలు చేస్తుంటే, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా ప్రజా ప్రతినిధుల మాటలు విని పోలీసు వారు అక్రమ అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించడం ఏంటన్నారు. పసుపు సైన్యం కదిలితే స్టేషన్లు కూడా పట్టవన్నారు. మా అధినేత బాబుని విడుదల చేసే వరకు ఉద్యమాలు ఆపే ప్రసక్తే లేదన్నారు. నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి వైపు అడుగులు వేశారన్నారు.
రాష్ట్ర అభివృద్ధిని మరిచిన జగన్ మాత్రం తెదేపా నాయకులపై అక్రమ అరెస్టులు చేసే పనిలోనే ఉన్నారన్నారు. పగతో చేసిన జగన్‌రెడ్డికి పతనం ఎప్పుడో మొదలైంది అన్నారు. పోలీస్‌స్టేషన్‌లో సిపిఐ, సిపిఎం, జనసేన పార్టీ నాయకులు సంఘీభావం తెలపడానికి వస్తే వారిని కూడా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లోనే నిర్బంధించారన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఎం నాయకులు, సిపిఐ నాయకులు జగదీష్, ఆయన బృందం జనసేన పార్టీ నాయకులు పిజెఆర్ సైన్యం పాల్గొన్నారు.

## న్యాయస్థానం నిర్ధారించిన తరువాతకూడా చంద్రబాబు సచ్ఛీలుడా?

### చంద్రబాబు ఆర్థిక నేరాల్లో పవన్‌కు వాటా ఉందేమో: మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

**విజయవాడ,సెప్టెంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయస్దానం చంద్రబాబును ప్రాథమికంగా దోషిగా నిర్ధారించామని నిర్ధారించిందని వ్యవసాయశాఖా మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేసారు. న్యాయస్దానం ఆయన నేరస్తుడని నమ్మినా కుడా టిడిపి నేతలు సచ్ఛీలుడంటారా? అని ప్రశ్నించారు. సోమవారం చంద్రబాబు అరెస్ట్‌పై కాకాని మీడియాతో మాట్లాడుతూ తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసారు.14 ఏళ్లు ముఖ్యమంత్రి పని చేసిన వ్యక్తిని స్కిల్ డెవలప్మెంట్ కేసులో నిందితుడిగా న్యాయస్థానం నిర్దారించిందన్నారు.ఆయన అరెస్ట్‌కు నిరసనగా బంద్‌కు పిలుపు ఇస్తే ఏదీ ప్రజా స్పందన అన్నారు.చంద్రబాబును అవినీతిపరుడుగా ప్రజలు నమ్ముతున్నారన్నారు. అందుకే ఎవ్వరు బయటకు రాలేదన్నారు.
లోకేష్ తన ఎర్ర పుస్తకంలో ప్రధానంగా చంద్రబాబు పేరు రాసుకోవాలన్నారు.కేసులో అవినీతికి పాల్పడలేదని విచారణ సందర్భంగా చెప్పలేదన్నారు. తాను తప్పు చేయలేదని చంద్రబాబు చెప్పలేదని మంత్రి వెల్లడించారు.కేబినెట్ నిర్ణయమని, తనకు సంబంధం లేదని తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అప్పట్లో జగన్‌కు సంబంధం లేకపోయినా కేసుల్లో ఇరికించారన్నారు. అప్పుడు కుడా కేబినేట్ నిర్ణయాలే కదా, అప్పుడు జగన్ ఏ హోదాలోను లేరని స్పష్టం చేసారు.
గతంలో కమ్యూనిస్టులు చంద్రబాబును అవినీతి పరుడన్నారు.ఇప్పుడు అరెస్ట్ చేస్తే అక్రమం అంటున్నారన్నారు. అన్ని పథకాల్లో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారు. పిల్లలకు ఇచ్చే శిక్షణలో రూ.370 కోట్ల మేర నిధులు మింగేశారన్నారు. 10గంటలు వాదనలు విని న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. పవన్ కల్యాణ్ వచ్చి రోడ్డు మీద పడుకున్నారు. ఇద్దరు ప్యాకేజీలు పంచుకున్నారు.స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో పవన్‌కు కుడా వాటాలు వచ్చాయి. ప్యాకేజీ గిట్టినందు వల్లనే రోడ్డుపై పవన్ పడుకున్నాడన్నారు.రాజధాని పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించారు. ఓటుకు నోటు కేసులో కుడా చంద్రబాబు ముద్దాయి.పేదలకు చెందిన భూములను కొట్టేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. నేరపూరిత ఆలోచన విధానాలతో వ్యవహరించే చంద్రబాబుకు ప్రజలకు గట్టిగానే బుద్ధి చెబుతారన్నారు.

వార్త


స్వర్గాన్ని నరకంగా, నరకాన్ని స్వర్గంగా మార్చగలది మనసు ఒక్కటే.

-జాన్ మిల్టన్

# కష్టాల కారడవుల్లో గిరిపుత్రులు

గిరిజన సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరొక పక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్ధాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వైద్యసదుపాయాల మాట అటుంచి కడుపునిండా తిండిలేక, పౌష్టికాహారం లోపించి వేలాది మంది గిరిపుత్రులు రకరకాల వ్యాధుల బారినపడుతున్నారు. అన్నింటికంటే మించి భావిభారత పౌరులుగా ఎదగాల్సిన వేలాదిమంది ఆదివాసి బాలలు రేచీకటి, గ్లోకోమా, కాటరాక్ట్, విటమిన్ ఎ లోపంతో క్రమేణా అంధులుగా మారుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి క్రమేణా అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు ఆ కుటుంబం పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు.స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ వారికి కనీస వైద్య సదుపాయాలు లేవనే చెప్పాలి. వీటన్నింటి కంటే మించి రోడ్డు సౌకర్యం లేకపోవడం వారిపాలిట శాపంగా పరిణమిస్తున్నది. ఇప్పటికూడా అత్యవసర పరిస్థితుల్లో డోలి కట్టి మనుషులు రోగులను మోసుకురావాల్సిన దుస్థితి నుంచి ఇంకా బయటపడలేదు.గతవారంలో నిండుగర్భిణీ అయిన ఒక స్త్రీ ప్రసవసమయం ముందుగా రావడంతో మరోదారిలేక వైద్యసదుపాయం అందే అవకాశంలేక డోలి కట్టి వాగులు, వంకలు దాటుకుంటూ అడవి మార్గంలో తీసుకురావాల్సిన పరిస్థితి.ప్రాణాలకు తెగించి యువకులు ఆ మహిళను మోసుకుంటూవచ్చి సకాలంలో ఆస్పత్రికి చేర్చడంతో వైద్యసదుపాయం అంది గండంనుంచిబయటపడింది.వైద్యసదుపాయం అందక ప్రాణాలు కోల్పోయిన వారెందరో ఉన్నారు.భారతదేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడ చూసినా ఆదివాసుల జీవన విధానంలో సారూప్యత కన్పిస్తుంది భూమి,వనరులపైనే వారి జీవనం ఆధారపడి ఉంటుంది. సంప్రదాయ, సంస్కృతి తమ చుట్టూ ఉన్న అడవి, వనరులతోనే వారి జీవనం పెనవేసుకుపోయి ఉంటుంది.2001 జనాభా లెక్కలప్రకారం మన దేశంలో దాదాపు ఎనిమిదిన్నరశాతంపైగా ఆదివాసి జనాభా ఉంది. మొత్తం ఆ జనాభాలో నలభైఆరు రకాల ఆదివాసి తెగలుండగా ఇందులో 92శాతంపైగా అటవీ ప్రాంతాల్లోనే వ్యవసాయం, అటవీ ఉత్పత్తులపైనే జీవిస్తున్నారు. మిగతా దేశాలతో పోలిస్తే ప్రపంచంలోని ఆదివాసుల జనాభా మనదేశంలోనే ఎక్కువగాఉంది. రాజ్యాంగం పదవ భాగంలోని ఐదు,ఆరు షెడ్యూల్లో ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల సంరక్షణకోసం నిర్దేశించబడ్డాయి. ఐదో షెడ్యూల్డ్‌లో తెలుగు రాష్ట్రాలతోపాటు బీహార్, హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్‌లోనే గిరిజనులు అధికంగా నివసించే ప్రాంతాలు ఉన్నాయి.మేఘాలయ, మిజోరం, త్రిపుర, నాగాలాండ్ ఈశాన్య రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాలు ఆరో షెడ్యూల్డ్‌లో ఉన్నాయి. గిరిజనులకు పూర్వంనుంచి ఉన్న సంప్రదాయ హక్కులను భవిష్యత్‌లో స్వేచ్ఛగా అనుభవించేలా చూడటానికి షెడ్యూల్డ్ తెగలునివసించే ప్రాంతాలను అభివృద్ధిచేసి గిరిజనుల ఆర్థిక,విద్య,సామాజికప్రగతిపై ప్రత్యేక శ్రద్ధచూపడానికి ఈ ప్రాంతాలను షెడ్యూల్డ్ ప్రాంతాలుగా ప్రకటించారు. ప్రత్యేక పాలన వ్యవస్థతో పటిష్టమైన చట్టాలతో ఆదివాసులను దోపిడీనుంచి కాపాడేందుకు ఈ షెడ్యూల్డ్ ఉపయోగ పడతాయని రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు.వాటి ఆధారంగానే దేశంలో ఆదివాసుల సామాజిక అభివృద్ధికిప్రత్యేక చట్టాలను ప్రవేశపెట్టారు. కానీ అవి త్రికరణశుద్ధిగా ఆచరణకు నోచుకోకుండా పోయాయి.ఇతర విషయాలు ఎలావున్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలను నిర్లక్ష్యంచేయడం మాత్రం క్షమార్హంకాదు. వైద్య,విద్యవిషయాల్లో చివరకు వారికి కేటాయించిన నిధులు అందేలా చూడడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి గిరిజనులకు కేటాయించిన నిధులు అక్రమార్గం పట్టకుండా ఉండేందుకు 1970లో సాంఘిక సంక్షేమశాఖ నుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖను ఏర్పాటుచేశారు.ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాంబీమ్‌రావును గిరిజనశాఖామంత్రిగా నియమించారు.ఆయన మంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టగానే ఎంతోకాలంగా మూలన పడిఉన్న హేమండర్స్ నివేదికలోని సిఫార్సులను అమలు చేసేందుకు నడుం బిగించారు.అప్పుడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏలను ఏర్పాటుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది ఐటి డిఏలద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించడం ఆరంభించారు.భవనాలను నిర్మించారు. ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు.డాక్టర్లను, కిందిస్థాయి ఉద్యోగులను నియమి స్తున్నారు. కానీ వారిని అక్కడికి పంపడంలో నేటికీ శ్రద్ధ చూపడం లేదనేచెప్పొచ్చు. ఆదివాసులకు అందుబాటులో ఉంచలేకపోతున్నారు. దీనికి తోడు సరఫరా అవుతున్న మందులుకూడా నాణ్యతలేనివి కావడంతో రోగాలు తగ్గక,నమ్మకం సన్నగిల్లి గిరిపుత్రులు నాటువైద్యంవైపు మొగ్గు చూపుతున్నారు.పసర్లతో, వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారు. ఇప్పటికీ వారికి కేటాయిస్తున్న నిధులు,వివిధ గ్రాంట్లద్వారా వస్తున్న పథ కాలు అంతగా అమలుకు నోచుకోవడం లేదు. పాలకులు వెచ్చిస్తున్న వేలాదికోట్ల రూపాయల్లో నాలుగోవంతువారికి చేరినా ఈపరిస్థితి దాపురించే అవకాశాలు లేవు. రాజకీ యాలకు అతీతంగా వారి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా విద్య,వైద్యం వంటి కనీస సదుపాయాలు అం దించాల్సిన బాధ్యత నేతలపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టి మనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.



మహాత్మాగాంధీ

బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా, మనసులో మాలిన్యంగల వ్యక్తుల వల్లే జాతికి ప్రమాదం.



డా॥ రాధాకృష్ణన్

## ప్రజావాక్కు



### విస్తరిస్తున్న డెంగ్యూ

హైదరాబాద్ నగరంలో దాదాపు ఒక కోటినలభై లక్షల జనాభా ఉంది.ఇందులో చాలాచోట్ల మూసినదితీరంలో ఎక్కువ మురికివాడల్లో అతి నిరుపేదలు జీవిస్తున్నారు. ఈ మధ్య అకాల వర్షాల కారణంగా పరిసర ప్రాంతాల్లో వరద నీరు చేరడం, డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రజలు డెంగ్యూవ్యాధి బారినపడుతున్నారు.ఎయిర్‌కూలర్స్,వాష్‌బేసిన్,సింకులు అపరిశుభ్రంగా ఉండటంవలన డెంగ్యూ దోమలకు నిలయమవుతున్నాయి. ప్రతిరోజు ఆస్పత్రుల్లో డెంగ్యూ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతోంది.సహజంగా పగటిపూట కుట్టే దోమలతో డెంగ్యూ వ్యాధివస్తుంది.డెంగ్యూవలన విపరీత జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు,రక్తంలో ప్లేట్‌లెట్స్ తగ్గడం జరుగుతుంది. ఒక్కొక్క సారిబిపితగ్గి రక్తస్రావం జరిగేప్రమాదముంది. కావున డెంగ్యూ లక్షణాలుఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. డెంగ్యూ నివారణకు ఇంట్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి. చికిత్సకన్నా నివారణమేలు అనే సూత్రాన్ని పాటిస్తూ దోమలు ఇంట్లోకి రాకుండా చూడాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### మట్టి విగ్రహాలను పూజిద్దాం

వినాయక చవితి పండుగకు ఊరూవాడ సిద్ధమవుతోంది. పండుగ సందర్భంగా మట్టిగణపతి విగ్రహాలనే వాడాలని హైకోర్టు వ్యాఖ్యానించినా, పలు స్వచ్ఛంద సంస్థలు ఎంతగా ప్రచారం చేస్తున్నా ఉత్సవ కమిటీ సభ్యులు ఆ దిశగా ఆలోచించడం లేదు. పర్యావరణంతోపాటు నీటి వనరులను కలుషితం చేసే ప్లాస్టర్ ఆఫ్‌పారిస్‌తో తయారీ చేయబడి రసాయన రంగులతో అందంగా కనిపించే గణేష్ విగ్రహాల ఏర్పాటువైపే మొగ్గు చూపుతున్నారు. ఈరకమైన విగ్రహాలను నీటివనరుల్లో నిమజ్జనం చేస్తే జలం కలుషితంకావడం, జలచరాలు మృత్యువాతపడటమే కాక వాటిపై ఆధారపడిన ప్రజలకు రోగాలు వస్తున్నాయి. మట్టిగణపతి విగ్రహాల వాడకం అవశ్యకతపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ప్రచారం చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పర్యాటక కేంద్రంగా మార్చాలి

ప్రకాశం జిల్లాలో ఉన్న కంభం చెరువును మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. చెరువులో నీళ్లున్న సమయంలో బోటింగ్ సౌకర్యాన్ని కల్పించాలి. చెరువు ప్రాంతంలో చిన్నపిల్లలు ఆడుకునే వస్తువులను సమకూర్చాలి. మానవ నిర్మిత చెరువు అవశ్యకతను ప్రభుత్వం గుర్తించి ఈ చెరువు మరింత అభివృద్ధి చెందడానికి నిధులు విడుదల చేయాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### డిఎస్సి పోస్టులు పెంచాలి

ఇటీవల తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సి 2023 ప్రకటన నిరుద్యోగులకు తీవ్ర నిరాశను కలిగించింది. ఎంతోకాలం నుండి వేచి చూస్తున్న శిక్షణ పొందిన అభ్యర్థులు ఎన్నోడబ్బులు వెచ్చించి కోచింగ్‌సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారు. తమకు ఉద్యోగం రాదనే సంఘర్షణలో ఉన్నారు. ఇంతకు ముందు ప్రభుత్వం 13వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తాననిచెప్పింది. ప్రస్తుతం నోటిఫికేషన్లో మాత్రం కేవలం ఆరువేల పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటన ఇచ్చింది. ఇది ముమ్మాటికీ నిరుద్యోగులకు అన్యాయమే.నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మొత్తం ఖాళీలతో డిఎస్సి నిర్వహించాలి. అంతేకాకుండా డిఎస్సి పరీక్ష రాబోయే అభ్యర్థులకు ఒక్కొక్కపోస్టుకు రుసుము వెయ్యిరూపాయలుగా నిర్ణయించడం మరీ దారుణం.విద్యాశాఖ వెంటనే స్పందించి రుసుమను తగ్గించాలి. నిరుద్యోగులపట్ల సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలి.

-వై.చంద్రకాంత్‌గౌడ్, సిద్దిపేట

### 'కారు' వెలుగులు మరోసారి విరజిమ్మేనా?

ఒకప్పుడు అర్థాకలితో పేదరికంతో అలమటించిన తెలంగాణ నేడు ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో రాష్ట్రంలో సంక్షేమ వెలుగులు విరజిమ్ముతున్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం రాజ్యం అనగా ప్రభుత్వ శ్రేయోరాజ్య భావనను కలిగి ఉండాలి. ఆ మేరకు పేర్కొన్న సూత్రాలను అక్షరాల అమలు చేస్తోన్న ప్రభుత్వంగా గులాబీ సర్కారు ఉంటోంది. చరిత్రను మలుపు తిప్పడంతోపాటు చరిత్రలో తనకుంటూ కొన్ని పేజీలు లిఖించుకున్న నిండైన మనసు, గుండె ధైర్యం ఉన్న నాయకుడిగా సిఎం కెసిఆర్ ఉంటారు. విద్య,వైద్య, సాగు, తాగు నీటి రంగంలోనే కాదు ప్రతి రంగంలోనూ దాదాపుగా ప్రగతి సాధించారు. ఈ క్రమంలోనే సిఎం కెసిఆర్ రాజకీయంగా సంచలనాలు సృష్టించడంలోనూ ముందుంటారు.

-కె.బాపురావు, హైదరాబాద్

### చట్టం దృష్టిలో అందరూ సమానమే

స్కిల్ కుంభకోణం కేసులో ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు అరెస్టు కావడం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనానికి దారితీసింది.40ఏళ్ల ఆంధ్రప్రదేశ్ రాజకీయాలనుశాసించిన ప్రతిపక్ష నాయకుడు,మాజీ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు రూ. 371కోట్ల ప్రజాధనాన్ని నిబంధనలకు విరుద్ధంగా షెల్ కంపెనీలకు తరలించారని కమిషన్లు పోను తిరిగి 241 కోట్లు ఆయనకే చేరాయని,అందుకు స్పష్టమైన ఆధారాలు దొరికినందునే ఆయనను అరెస్టు చేశామని సిబిఐ వారు తేల్చి చెప్పారు.

-బి.మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇండియా- భారత్ పేర్లు ఒక దేశానివే!

*రాజ్యాంగం ప్రకారం ఇంగ్లీషులో 'ఇండియా' హిందీలో 'భారత్' వాడుకలో ఉందన్న సంగతి గుర్తించాలి. ఈ వాడుక ఇంటర్నల్, ఇంటర్ నేషనల్ డాక్యుమెంట్ల విషయంలో జరుగుతున్నదనేది వాస్తవం. ఇంగ్లీషులో ప్రచురించే గెజెట్‌ను(గెజెట్ ఆఫ్ ఇండియా –హిందీలో 'భారత్ కా రాజ్‌పత్ర' అని అంటారు. ఇంగ్లీషులో 'ఇండియా' హిందీలో 'భారత్' అనే సంప్రదాయాన్ని దేశం ఎందుకు కాదనాలి? ఇది రాజ్యాంగపరంగా తెలివైన నిర్ణయంగా గుర్తించాలి. ఇప్పుడు మార్పుకోరుకోవాల్సిన అవసరం ఉందా అన్నది విజ్ఞులు ఆలోచించాలి. ప్రధానమంత్రి మోడీ సావధానంగా ఆలోచించి నిర్ణయంతీసుకొనే విషయం సార్వత్రిక ఎన్నికల తర్వాత వచ్చేప్రభుత్వానికి వదిలేయడం సముచితం! మళ్లీ ప్రధానమంత్రిగా మోడీయే రావచ్చు. ఎన్డీయే ఆ విశ్వాసాన్ని ఉంచుకోవాలి.*



రావులపాటి సీతారాంరావు

ఎన్నికలు దగ్గరపడితే రాజకీయ నాయకులకు సమస్యలు ఎక్కడి నుంచో పుట్టుకొస్తాయి. బలాబలాలు తేల్చుకొనే సందర్భం దొరుకుతుంది. ఓటర్లకు చేరువకావడానికి అవకాశాలు ఆ విధంగా లభిస్తాయి అని అనుకుంటారు. హఠాత్తుగా పుట్టిన సమస్య. అందుకే ఎన్నికల తర్వాత చడీచప్పుడు లేకుండా కనుమరుగవుతుంది. ఇండియా పేరు ఉండాలా, భారత్ అని పిలవాలా అన్నది అలాంటి సమస్యగా భావించాల్సిన అవసరం లేదేమో! ఎన్నికల నేపథ్యంలో విశ్లేషకులు ఆ విధంగా వార్తలను పత్రికల ద్వారా, సోషల్ మీడియా ద్వారా వ్యాపింపచేస్తున్నారనే అభాండం ఎప్పటి మాదిరి వారిమీద వేసే అవకాశం లేదు. భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం అధికారికంగా ఇండియాను భారత్ అని ప్రభుత్వపరంగా విడుదల చేసే ఆహ్వానాలలో, ప్రకటనలలో, డాక్యుమెంట్లలో వాడాలని నిర్ణయించటంతో ఈ సమస్య కాని సమస్య వెలుగు చూసింది. ఇండియా అన్న పేరుతో విపక్షపార్టీలు తమ కూటమిని పిలవాలని నిర్ణయించిన తర్వాత 'ఇండియా వద్దు భారత్ ముద్దు' అనే విధానంలో త్వరితగతిన అధికారిక కమ్యూనికేషన్లు విడుదల కావడంతో రాజకీయ వేడి ఈ పేర్ల మీద తారాస్థాయికి చేరుకుంది. మా కూటమికి ఆ పేరు పెట్టడంతో ఇండియా పేరును భారత్‌గా జనంలోకి ఎన్నికల వేళ తీసుకొని వెళ్లి, పైచేయి సాధించి మా కూటమి పేరును సోదిలో లేకుండా చేయాలని అధికార పక్షం భావిస్తున్నదని విపక్ష నాయకుల వాదన! అదేంలేదు. భారత దేశాన్ని 'భారత్‌గా పిలవటంతో తప్పేమిటి? ఇండియా దటీజ్ భారత్' అని రాజ్యాంగం మొదట్లోనే ఉందిగా! ఇండియా ఇంగ్లీషు పేరును ధ్వనింప చేస్తున్నది. 'భారత్' స్వచ్ఛమైన హిందూ దేశాన్ని తలపించే విధంగా ఉందని ప్రజల నమ్మకం అని బిజెపి అధికార పక్షంగా భావిస్తున్నది. నిజానికి భారత్ అనే పేరుదేశంలో మారుమూల్లాలోనే కాదు దేదీప్యమానంగా, ఉజ్వలంగా భారతీయుల గుండెల్లో కూడా ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. ఆ సందేహం ఎవరూ పడనవసరం లేదు. రాజ్యాంగం 'ఇండియా దటీజ్ భారత్' అన్న పేరునే నమోదు చేసి సందర్భాన్ని బట్టి ఏది అవసరమనుకుంటే ఆ పేరుతో పిలవడటానికి దేశ ప్రజలు అలవాటు పడ్డారు. ఇండియా–భారత్ రెండూ ఒకే వరలో ఇమడలేవు అన్న తీరును భారతీయ జనతాపార్టీ ఎందుకు భావిస్తున్నదో చాలా మందికి మింగుడు పడటం లేదు. ఇండియా అన్న పేరును విదేశీయులు మన దేశం మీద రుద్దారు కాబట్టి అది భారతీయ సంస్కృతికీ, గౌరవానికీ భంగం కలిగిస్తున్నది. అందువల్ల మన దేశానికి ఆ పేరు సరిపోదు. అదే 'భారత్' అన్న పేరుతో పిలవటం అలవర్చుకుంటే మన ప్రాచీన, సనాతన సంస్కృతికి ముడిపడిన తీరును ఆ పేరు ప్రతిబింబించడంతోపాటు ఆధునిక, భౌగోళిక, ఆధ్యాత్మిక పరిస్థితులకు అద్దంపడ్తుంది అనే వాదనను కొత్తగా తెరమీదకు తెస్తున్నారు. నిజానికి భారత్ అన్నా, ఇండియా అన్నా నిర్మాణం, ఆధునిక ప్రయాణం చేస్తున్న దేశాన్ని గుర్తు తెచ్చేవే! అలాంటి పరిస్థితుల్లో ఇండియాను విడదీసి 'భారత్'ను చూపించడం వల్ల భిన్నత్వంలో ఏకత్వం ప్రతిబింబించే మన ప్రజల భవితవ్యానికి అనవసరపు అడ్డంకులు సృష్టించడం అవుతుందా అన్నది కూడా ప్రభుత్వంతోపాటు విపక్షాలు ఆలోచించాల్సిన సందర్భంగా గమనించకతప్పదు. పేరులో పెన్నిధి ఎప్పుడు ఉంటుందంటే దేశం భోగభాగ్యాలతో తులతూగుతూ, పేదరికం రూపుమాపి ప్రతి




వ్యక్తి జీవితం గౌరవప్రద జీవితంతో విరాజిల్లేట్లు చేసినప్పుడే! రాజకీయ పార్టీలు ఆ పనిలో నిమగ్నమవుతే బాగుంటుందేమో! ఇండియా పేరు గౌరవాన్ని తుడిచిపెట్టదు. భారత్ పేరు కొత్తగా కిరీటంతో శోభాయమానంగా వికసింపచేయదు. ఇండియా పేరుకు కిరీటం తీసేసినా భారత్ పేరుకు కొత్తగా కిరీటం పెట్టినా, సామాన్యుని స్థితిగతులు, జీవన సరళిలో మార్పు లేకుండా ఈ పేరు ఉంటే గౌరవ భంగం ఆపేరు వుంటే గౌరవప్రదం అని ఒకరినొకరు కలహాల కాపురం చేస్తే ఏ పేరుకైనా ఏమున్నది గర్వకారణం? చాలా సంవత్సరాల నుంచి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 'భారత్' అన్న పేరుతో దేశాన్ని పిలవాలని కోరుతూనే ఉంది. దాన్ని విపక్షాలు ఇండియా పేరు కూటమికి పెట్టి విభేదించడమే పనిగా పెట్టుకోవడంతో బిజెపి భారత్ పేరు విషయంలో తొందరపడుతుందా అన్న భావన కూడా చాలా మంది విజ్ఞులకు కలుగుతున్నది.ప్రభుత్వం పేరు విషయం కాకుండా దేశ ప్రగతి సాధించిన ఆధునిక విజ్ఞానం, పారిశ్రామికంగా ముందు వరుస దేశాల్లో ఉన్నతీరు, చంద్రయాన్‌– త్రీ లాంటి విషయాల్లో ప్రదర్శించిన సాంకేతికతను ప్రభుత్వపరంగా ముందుకు తెచ్చి విపక్షాల బలహీనతను ప్రజల ముందుకు తీసుకొని వస్తే ప్రభుత్వం హుందాతనం గొప్పగా ఉండేది. ఇండియా పేరు విపక్షాల కూటమి పెట్టుకున్నంత మాత్రాన వారు రాజ్యంలోకి వస్తారనుకోవడం ఊహాజనితమే! ప్రజలు బిజెపి ప్రభుత్వం మీద విముఖత ప్రదర్శిస్తేనే అలాంటి ఊహలకు రెక్కలువచ్చేవి. కేవలం కర్ణాటకలో గెల్చినంత మాత్రాన కాంగ్రెస్ అన్నివిపక్షాలను కూడగట్టి రాజ్యాధికారం దిశగా వెళ్లే స్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు నమ్మటం లేదు. ఒకవేళ సమన్వయం చేసుకొని, విపక్షాలను ఇండియా పేరుతో ఏర్పడిన కూటమికి నాయకత్వం వహించి విజయాన్ని సాధించడానికి అవకాశాలు ఉన్నవనుకోటంలో తప్పులేదు.కాని పూర్తిగా(ఎన్డీయే) బిజెపిని ఓడించే స్థితికి చేరిందని ఎవరూ ప్రస్తుతం విశ్వసించడం లేదు. బిజెపి అందుకే ఈ సమస్యను ముందుకు తీసుకొని వచ్చి బలహీనతను ప్రదర్శించుకోవాల్సిన అవసరం లేనేలేదని దృఢంగా ఉంది. ఈ వ్యవహారం ఇంతవరకుదేశ శ్రేయస్సు దృష్ట్యా బిజెపి పార్టీగా తీసుకొని రాకుండా ఉంటే బాగుండేది. ఒకవేళ పేరును 'భారత్'గా స్థిరపర్చదల్చుకున్నట్లయితే దేశ ప్రజలను మానసికంగా సిద్ధపరిచి ఆ పేరువల్ల రాబోయే ప్రయోజనాలను బలంగా చెప్పిన తర్వాతనే ప్రభుత్వం అలాంటి నిర్ణయానికి ప్రజామోదం పొందినట్లయితే ప్రజాస్వామ్య విలువలకు పేరుమార్పు సమకూర్చే ప్రయోజనానికి హుందాతనం అబ్బేది. భారతదేశం అవతల కూడా భారతీయులు చాలా దేశాల్లో ఉన్నారు. వారు కూడా దేశప్రగతిని మనసా వాచా కోరుతున్నారు.'ఇండియా దటీజ్ భారత్' అనిరాజ్యాంగం స్పష్టంగా నిర్వచించిన తర్వాత రాబోయే ఎలక్షన్లలో కాకపోయినా తర్వాత వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పేర్లమార్పిడే సమస్యగా మారుతుందేమోనని అనవసర సందేహాలు ఏర్పడుతున్నాయి. అవకాశం రాజకీయులు మనసారా కల్పిస్తే ఇండియా–భారత్ రెండు పేర్లూ భారతీయులు ఉంచుకోవడం సమంజసం అని చాలామంది భావిస్తున్నారు. రాజ్యాంగం 58వ సవరణ ప్రకారం హిందీ వెర్షన్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఈ సవరణ 1987లో ప్రవేశపెట్టారు. రాజ్యాంగం ఆర్టికల్ 1 (1) 'ఇండియా దటీజ్ భారత్ షల్ బి ఏ యూనియన్ ఆఫ్ స్టేట్స్' అని చెప్పింది. ఇంగ్లీషు భాషతోపాటు 'భారత్ కా సంవిధాన్' అని హిందీ వెర్షన్ కూడా పొందుపర్చటం జరిగింది. 'భారత్ అర్థాత్ ఇండియా రాజ్యోంకా సంఘ్' అర్థాత్ అంటే ఇంగ్లీషులో 'ద టీజ్'. హిందీ వర్షన్‌లో 'భారత్'కు ప్రాధాన్యత ఇచ్చారు. దీనివల్ల రాజ్యాంగం ప్రకారం ఇంగ్లీషులో 'ఇండియా' హిందీలో 'భారత్' వాడుకలో ఉందన్న సంగతి గుర్తించాలి. ఈ వాడుక ఇంటర్నల్, ఇంటర్ నేషనల్ డాక్యుమెంట్ల విషయంలో జరుగుతున్నదనేది వాస్తవం.ఇంగ్లీషులో ప్రచురించే గెజెట్‌ను(గెజెట్ ఆఫ్ ఇండియా –హిందీలో 'భారత్ కా రాజ్‌పత్ర' అని అంటారు. ఇంగ్లీషులో 'ఇండియా' హిందీలో 'భారత్' అనే సంప్రదాయాన్ని దేశం ఎందుకు కాదనాలి?ఇది రాజ్యాంగపరంగా తెలివైన నిర్ణయంగా గుర్తించాలి. ఇప్పుడు మార్పుకోరుకోవాల్సిన అవసరం ఉందా అన్నది విజ్ఞులు ఆలోచించాలి. ప్రధానమంత్రి మోడీ సావధానంగా ఆలోచించి నిర్ణయంతీసుకొనే విషయం సార్వత్రిక ఎన్నికల తర్వాత వచ్చేప్రభుత్వానికి వదిలేయడం సముచితం! మళ్లీ ప్రధానమంత్రిగా మోడీయే రావచ్చు. ఎన్డీయే ఆ విశ్వాసాన్ని ఉంచుకోవాలి. ●

# సేంద్రియ వ్యవసాయమే సేద్యానికి రక్ష!


**గడీల సుధాకర్‌రెడ్డి**

పంతొమ్మిదివందల తొంభైకిముందు అధికశాతం వ్యవసాయం దాదాపు నూటికి నూరుశాతం సేంద్రీయ వ్యవసాయమే. అప్పుడు సేద్యకుల ఆత్మహత్యలు అరుదు. దాదాపు లేనేలేవు. గ్రామగ్రామాన ప్రతిరైతు పెరటి తోటలు పెంచడం ఆనవాయితీగా ఉండేది. పెరటి తోటలో ప్రధాన పంట అల్లం, పసుపుతోపాటు అన్నిరకాల తీగజాతి కూరగాయలు ఇతర కూరగాయలు ఆకు కూరలు మొదలగునవి కాకుండా దుంపజాతి కూరగాయలు విరివిగా సేంద్రియ పద్ధతి ప్రకారం పండించేవాళ్లు. అంటే రసాయన ఎరువులు, పురుగుమందులు, కలుపు మందులు లేకుండా నాటు విత్తనాలతో పంటలు పండించేవాళ్లు. సేంద్రియ సేద్యం ద్వారా పండించిన పంటలతో కమ్మని వంటకాల ద్వారా రైతులు, ఇతరులు ఆరోగ్యంగా బతికేవాళ్లు. రైతు కుటుంబాలతోపాటు ఇతర వృత్తి కుటుంబాలలోనూ ఇంటిల్లిపాది ఏదో ఒక శ్రమ చేసేవారు. రోగరహితంగా ఆరోగ్యకర జీవన విధానం వాళ్లది. ఇప్పుడు రసాయన పూరిత వరి పంట, రసాయన పూరిత వాణిజ్యపంట అయిన పత్తి పంట కొండచిలువలుగా మారి అన్ని పంటలను అమాంతం మింగేస్తున్నవి. అప్పుడు మోట బావుల ద్వారా, చెరువుల్లో, కుంటల్లో నీటిని గూడేయడం, ఏతాం ద్వారా పెరటి పంటలకు నీళ్లు అందించేవాళ్లు. ప్రధాన పంట అయిన మొక్కజొన్నలో అంతర్పంటలుగా తెల్లజొన్నలు, పచ్చజొన్నలు, రాగులు సజ్జలు కొర్రలు నువ్వులు లాంటి తృణధాన్యాలు, చిరుధాన్యాలు పండించి నేలసారాన్ని కాపాడుకోవడంతోపాటు ఆయా పంటలను ఆహారంగా తీసుకునేవారు. ఆరోగ్యంగా బలిష్టంగా ఉండేవాళ్లు. ఎలాంటి రోగాలు నొప్పులు ఉండేవి కాదు. శనగలు, అనుములు, పెసర్లు, వేరుశెనగలు అధికశాతం రైతులు పండించేవాళ్లు.తీరొక్కధాన్యం, కూరగాయలూ, ఆకుకూరలు ప్రతిచిన్నసన్నకారురైతుల ద్వారా సమాజానికి చేర్చడం వల్ల సమాజం ఆరోగ్యంగా రోగరహితంగా ఉండేది. తమ పంటబావుల చుట్టూ మొరం గడ్డలు ఉండేవి. మొరం గడ్డల చుట్టూ ఇతర ప్రాంతాల్లో అనేకరకాల పండ్ల చెట్లు ప్రతిరైతు వ్యవసాయ క్షేత్రంలో ఉండేవి. అప్పుడు వ్యవసాయం వ్యాపారీకరణ రియల్ ఎస్టేట్ కోరలకు బలికాలేదు కావున ప్రజలందరికీ మంచి బలవర్ధకమైన ఆహారం లభించేది. కొనుక్కోవడం అరుదు. పండించుకోవడమే జరిగేది. జీవన శైలిలో శ్రమతత్వం అందుకే ఎలాంటి రోగాలులేకుండా అధికశాతం మంది 80 సంవత్సరాలు దాటినా ఒక్కసారి కూడా ఆస్పత్రి పాలైన దాఖలాలు లేవు. బావుల్లో, చెరువుల్లో, కుంటల్లో అనేక రకాల చేపలు పెరిగేవి. వీటికితోడు కల్తీలేని ఈతకల్లు, తాటి కల్లు ఎంత మధురమో. అలాంటి జీవన శైలి మూడు దశాబ్దాల్లోనే మరుగవ్వడం ఈ శతాబ్ది విషాదంగా పేర్కొనవచ్చు. ఇంటింటికి పశువులు ఉండేవి. వాటిని మేపడానికి బంజరు భూములు ఉండేవి. కంచెలు ఉండేవి. అప్పుడు నీటి కాలుష్యం లేకపోవడం వల్ల బావుల నీరే తాగేనీరు. ప్రాసెస్ట్ నీళ్లు అంటే తెలియని కాలం. పొలాల్లో పశువుల, కోళ్ల ఎరువుతోపాటు వివిధ రకాల ఆకులలమలు భూమిలో కుళ్లింప చేసి భూమిని సారవంతం చేసేవారు. చెరువు కుంటల్లోని మట్టిని వేసవికాలంలో ఎడ్లబండ్ల ద్వారా తమ మెట్టభూములకు చేర్చేవారు. అప్పుడంతా సేంద్రీయమే. రైతులంతా సహకారభావంతో ఒకరికి ఒకరు వ్యవసాయ పనుల్లో తోడు ఉండేవారు. చక్కటి మానవ సంబంధాలు ఉండేవి. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ ఆర్థిక సరళీకరణ విధానాలు మానవజాతిని అంతా స్వార్థపూరితం గావించడం వలన మానవ సంబంధాలు శకలాలై అంతా వ్యాపార సంబంధాలే. వ్యవసాయాన్ని మెల్లమెల్లగా రసాయనాల అసేంద్రియ వ్యవసాయ పంటలద్వారా మానవజాతిని రోగగ్రస్తులుగా మారుస్తుంది. అప్పుడులేనటువంటి ఆస్పత్రులు, మందుల షాపులు మనిషి శరీర అవయవాలు ఎన్ని ఉన్నవో అందరు స్పెషలిస్టు డాక్టర్లు, ఫార్మా కంపెనీలు ఇప్పుడు చెలరేగిపోతున్నవి. ఏదో ఒక రోగం లేని మనిషినేడు అరుదు. గుండెపోట్లు, రక్తపోటులు సర్వసాధారణమైపోతున్నవి. కేన్సర్,కిడ్నీ, ఫెయిల్యూర్ లాంటి ప్రాణాంతక వ్యాధులుమనిషి మనిషిపై దాడి చేసే గడ్డురోజులు ఇవి. అప్పుడు టాబ్లెట్స్,ఇంజెక్షన్లు తీసుకున్నవారు అరుదు. అప్పుడు అం దరు శ్రమించేవారు. వ్యవసాయ క్షేత్రాల్లో పనిచేయడం నామూషి అనే భావన కలిగిన కుహనా యువత తెలంగాణ గ్రామాల్లో ఉండడంవలన బీహార్ రాష్ట్రానికి చెందినపురుషులు గుంపులుగా ఏర్పడి తెలంగాణ రైతుల వరి పొలాల్లో నాట్లు వేస్తూ లేబర్ షార్టేజిని లేకుండా చేస్తున్నారు.బూకటపు ఫర్టిలైజర్స్ విత్తనాలు,పురుగుమందులపై అధిక పెట్టుబడి పెడుతూ రసాయన వ్యవసాయానికి అలవాటుపడ్డ రైతాంగంఅప్పుల బాధలతో ఆత్మహత్యలకు గురికావడమే కాకుండా జనానికి రోగాలను పంచుతున్నారు.పర్యావరణాన్ని విషపూరితంచేస్తున్నారు. నేలను నిస్సారంగా మారుస్తున్నారు.ఇన్ని అవలక్షణాలు ఉన్న వ్యవసాయానికిస్వస్తిచెప్పి మళ్లీ మన పూర్వీకులలాంటి సేంద్రియ సేద్యానికి నాంది పలికితేనే తక్కువ పెట్టుబడితో నాణ్యమైన పంటల ద్వారా మళ్లీ మానవజాతికి మేలు చేసిన వారవుతారు. ●

# ఉక్రెయిన్, రష్యా దేశాల్లో క్షీణిస్తున్న ఆర్థిక వృద్ధి!

**బి.లలితానందప్రసాద్**

దాదాపు ఒకటిన్నర సంవత్సరాలపైగా జరుగుతున్నఉక్రెయిన్, రష్యా దాడి ముగియలేదు. పశ్చిమ దేశాల మీడియా ఆశించినట్లు ఏమీ జరగడం లేదు. వసంతంలో ఉక్రెయిన్ కోల్పోయిన భూభాగాన్ని తిరిగి పొందగలదని ఆశించారు. కానీ పరిస్థితులలో ఆశించిన మార్పులు ఏవి లేవు. ఉక్రెయిన్ తన పోరాటంలో తిరిగి పొందిన ప్రాంతాలు అంత క్రియాశీలకమైనవి కావు. అక్టోబరులో వర్షాలు ముమ్మరం అయ్యేలోపు ఏమైనా జరగాలి. యుద్ధానికి కారణాలు ఏమైనా, ఎన్నైనా, ఎవరైనా అవస్థలు మాత్రం ఇరుదేశాల పౌరులతోపాటు ప్రపంచమంతా ఏదో రూపంలో అనుభవిస్తున్నారు అనేది కఠిన వాస్తవం. దీనికి ఎంత త్వరగా ముగింపు జరిగితే అంత మంచిది. రష్యా సేనలు ఉక్రెయిన్ దళాలని నిలువరించగలిగాయి. ఉక్రెయిన్, రష్యా మోహరించిన శక్తిమంత యుద్ధ దళాలను తొలగించి చొచ్చుకుపోలేకొన్నది. రష్యాతో పోలిస్తే ఉక్రెయిన్ సైన్యం పరిమితం. వారిని కోల్పోతే పరిస్థితి మరింత అధ్వానం అవుతుంది. అందువలన ఆచితూచి వ్యవహరిస్తోంది. లేకుంటే అధిక ప్రాణహాని ఉంటుంది. ఇంతలా పరిస్థితి ఉన్నప్పటికీ పశ్చిమ దేశాల రిపోర్టులు మాత్రం ఆశావహంతో రష్యాన్ని హెచ్చరిస్తూనే ఉన్నాయి. ఈపాక్షిక వ్యవహారశైలి ఒక యుద్ధానికే పరిమితం కాదు. ఇదే రీతిలో రష్యా ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోతుందని అక్కడ మేధావులు అంచనాలు వేశారు. ఉక్రెయిన్‌పై దాడి అనంతరం రష్యాపై పశ్చిమ దేశాలు ఆర్థిక ఆంక్షలు విధించాయి. ఈ ఆంక్షల కారణంగా రష్యా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది.ఖజానా ఖాళీఅవుతుంది.పుతిన్ ఎందుకు దాడి చేశానా అని పశ్చాత్తాప పడతాడని భావించారు. అక్కడ వారి నిపుణుల అంచనాల్లో రష్యా జిడిపి 2022లో 15 శాతం పడిపోతుంది అన్నారు. అలాగే ఈ తరుగుదల 11 శాతం అని ప్రపంచ బ్యాంకు 8.5 శాతం అని అంతర్జాతీయ ద్రవ్య సంస్థ వెల్లడించాయనీ పశ్చిమ దేశాల మీడియా ప్రకటించింది.కానీ వాస్తవానికి జరిగింది అందుకు పూర్తిగా భిన్నం. రష్యా జిడిపి తగ్గింది. 2022లో 2.2శాతం మాత్రమే. అనంతరం 2023 తొలి త్రైమాసికంలో 1.9 శాతం. నిజానికి రెండో త్రైమాసికంలో 4.9 శాతం పెరిగింది.కఠిన ఆంక్షల నేపథ్య కారణంగా రష్యా విదేశీమారక నిల్వలు స్తంభించిపోయాయి. స్విఫ్ట్ నుండి ఎలాంటి నగదు బదలీ చేయకుండా వారి ఆంక్షలతో బహిష్కరించారు. పశ్చిమ దేశాల పెట్టుబడులు అక్కడ నిలిచిపోయాయి. దాదాపు



3,600పైగా రష్యాసంస్థలు అమెరికా ఆంక్షలు ఎదుర్కొంటున్నాయి. అలాగే 1800పైగా సంస్థలు యూరోపియన్ ఆంక్షలు ఎదుర్కొంటున్నాయి. అయినా రష్యా స్థిరంగా ఉండగలిగింది. అమెరికా, ఆస్ట్రేలియాలు రష్యా ఇంధన దిగుమతులు నిషేధించాయి. యూరోపియన్ యూనియన్ దేశాలు అధికంగా రష్యా చమురు గ్యాస్లపై దీర్ఘకాలంగా ఆధారపడి ఉన్నాయి. అవి కొనుగోళ్లు సాగించక తప్పని పరిస్థితులు అక్కడ నెలకొన్నాయి. ఇండియా ఇతర తృతీయశ్రేణి దేశాలకు పెరిగిన పెట్రోల్ ధరలు శరాఘాతమయ్యాయి. అయితే వారికి రష్యా చౌక ఇంధనం అంది వచ్చిన అవకాశంగా తక్కువ ధరలతో లభ్యమవుతుంది. అదే రీతిలో చైనాకు, ఇతరులకు, రష్యా విదేశీ వాణిజ్యం మిగులుతో సాగుతుంది. ఆర్థిక ఆంక్షలతో తొలినాళ్లలో పతనమైన రూబుల్ క్రమేపీ యధాస్థితికి వచ్చింది. ఇంత జరుగుతున్నా పశ్చిమ మీడియా రష్యా ఆర్థిక కష్టాల గురించి వార్తలు వంటివార్చి వడ్డిస్తూనే ఉంది. ఈసంవత్సరం తొలినాళ్ల నుండి యూరోపియన్ యూనియన్‌రష్యా నుండి పైప్లైన్ల ద్వారా వచ్చే గ్యాస్‌ను ఆపేసింది. కానీ వారికి ఇది ఏమంత సమస్య కాలేదు.కారణం ఏమంటే రికార్డుస్థాయిలో రష్యా లిక్విడ్ ఫైడ్ నాచురల్ గ్యాస్‌ను రికార్డుస్థాయిలో దిగుమతి చేసుకుంటున్నాయి. కాకుంటే పైప్‌లైన్ల బదులు కంటైనర్ నౌకల ద్వారా కానీ పశ్చిమ మీడియాలో చెప్పేది రష్యన్లు డేటాను, సామర్థ్యాలను ఎక్కువచేసి అతిశయంగా చెప్తుంటారు అని.బ్యాంక్ ఆఫ్ రష్యా ప్రకారం 2023లో జిడిపి పతనం అంచనా 1.1 శాతం ప్రపంచ బ్యాంకు మోర్గాన్ స్టాన్లీలు అత్యంత సాధారణ తగ్గుదలను సూచించాయి. నిజానికి అంతర్జాతీయ ద్రవ్య సంస్థ రష్యా సానుకూల వృద్ధిరేటు 0.7 శాతంగా రివైజ్డ్ అంచనా వేసింది. అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ 2023లో రష్యావృద్ధిరేటు యూరోపియన్ యూనియన్ అగ్రదేశాల కన్నా మించి ఉంటుందని అంచనా వేస్తుంది. దాని అంచనా ప్రకారం ఇదే సంవత్సరంలో జర్మన్ జిడిపి 0.1 శాతం, బ్రిటన్ జిడిపిలో 0.3శాతం తగ్గుతుంది. అదే సమయంలో రష్యావృద్ధి 0.8శాతం తక్కువ బేస్ ఉన్నప్పటికీ ఇక్కడ వైరుధ్యం ఎన్నెన్నో అమెరికా, ఐరోపా ఆంక్షల శిక్షల నడుమ కూడా రష్యా ఈవిధంగా అనేక ఆర్థికసమస్యలను ఎదుర్కొనివృద్ధి సాధించడం, ఇతర ఐరోపాదేశాల అధ్వానస్థితి కన్నా మిన్నగా ఉండటం గమనార్హం. రాబోవు సంవత్సరంలో కూడా గోల్డ్‌మెన్‌సాసెచ్, జెపి మోర్గాన్ అంచనాలప్రకారం రష్యా జిడిపి 1.8 శాతం పెరుగుతుంది. నిజానికి ఇది రష్యా అంచనా 1.5 శాతం కన్నా కూడా ఎక్కువ. అయినా పశ్చిమ దేశాల్లోని మీడియా కథనాలు అల్లుతూనే ఉంది. వారి ఆర్థిక అవస్థలను ఏకరువు పెడుతూనే ఉంది. ఈ యుద్ధం కారణంగా అక్కడ విషమ సమస్యలు లేకపోలేదు. వాటి ప్రభావం వృద్ధిపై ఏదోరూపంలో పడకుండాపోవడం లేదు. అయినా అక్కడ ప్రజలత్యాగాలు, పోరాట పటిమతో వీటిని అధిగమించగలరని నిరూపిస్తూనే ఉన్నారు. ●

# భారత్‌లో చొరబడేందుకు 200 మంది ఉగ్రవాదులు

## ఉత్తరకమాండ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది



**లేహ్(లడక్), సెప్టెంబరు 11:** సరిహద్దుల్లో ఎలాంటి సంక్లిష్టపరిస్థితులనైనా ఎదుర్కొనడానికి సైన్యం సిద్ధంగా ఉందని ఉత్తరకమాండ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది వ్యాఖ్యానించారు. జమ్ము ఐఐటిలో నిర్వహించిన నార్త్ టెక్నో సింపోజియం 2023లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్వివేది మాట్లాడుతూ పాకిస్తాన్, చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఎప్పుడైనా తలెత్తినా ఎదుర్కొనడానికి మనసైన్యం సర్వసిద్ధంగా ఉందన్నారు. అక్రమంగా చొరబడేందుకు యత్నిస్తున్న ఉగ్రమూకలను సమర్థవంతంగా తిప్పికొడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం లడక్‌లో సాధారణపరిస్థితి కొనసాగుతోందని అంతా సక్రమంగానే ఉందన్నారు. ఉత్తరకమాండ్ ఛీఫ్‌గా దేశ రక్షణ బాధ్యతలునిర్వహిస్తున్న తాను ఏ ఒక్కరినీ అక్రమంగా భారత్‌లోకి అడుగుపెట్టనివ్వ ప్రకటించారు. రాష్ట్రీయ రైఫిల్ దళాలు ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నాయన్నారు. భారత్‌లో చొరబాటుకోసం పాక్‌వైపునుంచి 200 మంది ఉగ్రవాదులు వేచిచూస్తున్నారని ద్వివేది ఆరోపించారు. భారత భద్రతా దళాల అప్రమత్తత కారణంగా వారి ఆటలు సాగడంలేదన్నారు. గత 9 నెలల్లో 46 మంది ఉగ్రవాదులను హతమార్చామన్నారు. వీరిలో 37 మంది విదేశీయులుకాగా, తొమ్మిది మంది స్థానికులని గుర్తించామన్నారు. ఆర్థికసంక్షోభం, ఇతర సమస్యలతో సతమతం అవుతున్న పాక్ భారత్‌లో శాంతికి విఘాతం కలిగించేందుకు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. సరిహద్దుల్లోని రాజౌరి, పూంఛ్ జిల్లాల్లో ఉగ్రవాదాన్ని ఎగదోస్తోందని ఆయన ధ్వజమెత్తారు. విధ్వంసాలకు డ్రోన్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు కౌంటర్‌డ్రోన్ టెక్నాలజీతో ఆక్రమణలపాలకు చెక్‌పెడుతున్నామని వివరించారు. మరోవైపు లడక్ లెఫ్టినెంట్ గవర్నర్ బిడి మిశ్రా మాట్లాడుతూ భారత భూమిలో ఒక్కఅంగుళం కూడా చైనా ఆక్రమించలేదనే అంశం వాస్తవమన్నారు. కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీ లడక్‌లో తొమ్మిదిరోజులు పర్యటించారు. లడక్‌లో చైనా ఆక్రమణలు కొనసాగుతున్నా ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉందని ఆరోపించారు. ఈనేపథ్యంలో ఎల్జీ చేసిన వ్యాఖ్యలుప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రాహుల్ వ్యాఖ్యలపై తాను మాట్లాడటంలేదని చెప్పిన మిశ్రా క్షేత్రస్థాయి పరిస్థితులను చూసిన తర్వాతనే ఈ వ్యాఖ్యలు చేసానన్నారు.

## మేం పెట్టిన పేరు చిరాకు పుట్టిస్తోందేమో?
## కేంద్రానికి రాహుల్ కౌంటర్



**పారిస్, సెప్టెంబరు 11:** కేంద్రం 'ఇండియా' పేరును మారుస్తుందంటూ వస్తున్న ఊహాగానాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రతిపక్షాల కూటమికి ఇండియా' పేరు పెట్టడం వల్ల ప్రభుత్వం చిరాకుపడి ఉండొచ్చని వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఐరోపా పర్యటనలో ఉన్న ఆయన ఫ్రాన్స్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. రాజ్యాంగం రెండు పేర్లను వాడు తోంది. అందులో ఇండియా, భారత్ అని ఉంటుంది. ఈ పేర్ల విషయంలో ఎలాంటి సమస్యా లేదు. ఆ రెండు పేర్లు ఆమోదయోగ్యమైనవి. అయితే మా కూటమికి ఇండియా పేరు పెట్టి, మేం ప్రభుత్వాన్ని చిరాకు గురిచేసి ఉండొచ్చు. అదే పేరు మార్పునకు వారి నిర్ణయానికి దారి తీసి ఉండొచ్చు' అంటూ రాహుల్ వివరణ ఇచ్చారు. శని, ఆదివారాలు భారత్ జీ20 శిఖరాగ్ర సదస్సుకు అధ్యక్షత వహించింది. దానితో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. అతిథులకు పంపిన ఆహ్వానంపై 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా' అని బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రించడంతో ఈ పేరు మార్పు అంశంపై చర్చ మొదలైంది. అలాగే జీ20 సదస్సులోనూ కేంద్రం భారత్‌పేరునే ఉపయోగించింది. ఈ సమావేశంలో మోదీ కూర్చున్న స్థానం వద్ద ఫలకంపై మన దేశం పేరును 'భారత్'గానే పేర్కొన్నారు. అంతేకాకుండా సదస్సును ప్రారంభిస్తూ, ప్రధాని మోదీ కూడా భారత్ మీకు స్వాగతం పలుకుతోంది అని వ్యాఖ్యానించారు.

# ఇప్పుడు రాహుల్, ఉద్ధవ్ నోరు మెదపరేం!
## కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** సనాతన ధర్మాన్ని అవమానించిన సమయంలో కాంగ్రెస్, శివసేన (యుబిటి) అగ్రనేతలు మౌనం వహించడాన్ని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తప్పుపట్టారు. ఉపనిషత్తులు, భగవద్గీత చదివినట్లు రాహుల్ గాంధీ ఇటీవల ప్రకటించడంతో పాటు ఇతర అంశాలపై కొందరు విలేకర్లు మంత్రి స్పందన కోరారు. దీనిపై అనురాగ్ మాట్లాడుతూ' సనాతన ధర్మానికి జరిగిన అవమానంపై ప్రతిపక్షాలు మౌనాన్ని వీడాలి. వారు కేవలం సనాతన ధర్మాన్ని అవమానించడానికే పరిమితం అవుతున్నారు. తాజాగా జరిగిన వరుస ఘటనలు కూడా ఈ విషయాన్ని చెబుతున్నాయి. ఇక శివసేన వ్యవస్థాపకులు ఇప్పుడు ఉంటే ఎలా ఆలోచించేవరో చెప్పలేను కానీ, ప్రస్తుతం ఉద్ధవ్ మాత్రం కేవలం అధికార దాహంతో వ్యవహరిస్తున్నారు. సనాతన ధర్మానికి అవమానం జరిగినప్పుడు రాహుల్, ఉద్ధవ్ ఒక్క మాట కూడా మాట్లాడేలేదు' అని కేంద్ర మంత్రి విమర్శించారు. భారత్-ఇండియా వివాదంలో రాహుల్ గాంధీ అబద్ధాలు చెప్పి ప్రజల్లో భయాలను, గందరగోళాన్ని పెంచుతున్నారని ఆరోపించారు. అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవం సందర్భంగా గోధ్రా వంటి ఘటనలు చోటు చేసుకుంటాయని శివసేన అధినేత ఉద్ధవ్‌ఠాక్రే వ్యాఖ్యానించడాన్ని కూడా అనురాగ్ తప్పు పట్టారు. అధికారదాహంతోనే ఆయన మాట్లాడు తున్నారన్నారు. ఇక శనివారం రాహుల్ గాంధీ పారిస్‌లో ఓ యూనివర్సిటీలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డారు. ఈ సందర్భంగా హిందుత్వ జాతీయవాదులపై అడిగిన ఓ ప్రశ్నకుసమాధానం ఇస్తూ,' నేను భగవద్గీత సహా చాలా ఉపనిషత్తులు చదివాను. వాటిల్లో ఎక్కడా బిజెపి చెబుతున్న హిందుత్వంలేదు. ప్రజలను భయ భ్రాంతులను చేయాలని, తన కన్నా బలహీనులకు కీడు చేయాలని ఏ హిందూ గ్రంథం చెప్పలేదు. వారు హిం దూ జాతీయ వాదులుకాదు. హిందూయిజంతో వారికి ఎలాంటి సంబంధంలేదు. ఎంతటి మూల్యమైనా చెల్లించి అధికారం చేజిక్కించుకోవడానికి వారు ఇక్కడ ఉన్నారు. అందుకోసం ఎంతకైనా తెగిస్తారు' అని రాహుల్ తెలిపారు.

# బిజెపి ఓ 'విష సర్పం'

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన డిఎంకె నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోసారి తన నోటికి పని చెప్పారు. ఈ సారి ఆయన బిజెపిను విషసర్పంతో పోల్చారు. తమిళనాడులోని నైవేలీలో డిఎంకె ఎమ్మెల్యే సభా రాజేంద్రన్ ఇంట జరిగిన ఓ వివాహ వేడుకలో పాల్గొన్న సమయంలో ఈ వ్యాఖ్యలుచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిపక్ష అన్నాడిఎంకే పాములకు ఆశ్రయమిచ్చే పార్టీగా మారిందని అభివర్ణించారు. ఇటీవల డిఎంకె నేత మాజీ కేంద్రమంత్రి ఎ.రాజా మాట్లాడుతూ ప్రధాని మోడీని పాముగా అభివర్ణించారు. ఈ నేపథ్యంలో ఉదయనిధి వ్యాఖ్యలు చేయడం విశేషం. 'విష సర్పం మీ ఇంట్లోకి వస్తే, దానిని తీసి బయట పడేస్తే కుదరదు. అది మీ ఇంటి చుట్టుచక్కల చెత్తలో దాక్కొంటుంది. ఆ చెత్తను తీసేసే వరకూ అది మీ ఇంట్లోకి వస్తూనే ఉంటుంది. ఈ సన్నివేశంతో ప్రస్తుత పరిస్థితి పోలిస్తే,



### మరోసారి ఉదయనిధి వివాదాస్పద వ్యాఖ్యలు

తమిళనాడు మన ఇల్లు. బిజెపి ఓ విష సర్పం. అన్నా డిఎంకె మన ఇంటి వద్ద ఉన్న చెత్తలాంటిది. మనం చెత్తను తీసే వరకు విష సర్పం దూరం కాదు. బిజెపి నుంచి విముక్తి పొం దాలంటే, అన్నా డిఎంకెను తొలగించాలి' అని ఉదయ నిధి వ్యాఖ్యానిం చారు. ఇటీవల ' తమిళ నాడు ప్రొగ్రెసివ్ రైటర్స్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్' నిర్వహించిన' సనాతన నిర్మూలన' అనే సదస్సులో ఉదయనిధి మాట్లాడుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. సనాతనాన్ని కేవలం వ్యతిరేకించడమే కాదని, పూర్తిగా తొలగించాలని వ్యాఖ్యానించారు. ఇది రాజకీయ దుమారానికి దారితీసింది.

# బెంగళూరు బంద్ ఉపసంహారణ

## రవాణామంత్రితో సమాఖ్య చర్చలు
## 30 డిమాండ్లలో 27 పరిష్కారం



**బెంగళూరు, సెప్టెంబరు 11:** కర్ణాటక రాష్ట్ర ప్రైవేటు వాహన యజమానుల సంఘం చేస్తున్న రవాణా బంద్‌ను విరమించారు. రాష్ట్ర రవాణా మంత్రి రామలింగారెడ్డి యూనియన్ నాయకులతో ఫ్రీడమ్ పార్కులో సమావేశం అయ్యారు. మొత్తం సంఘం చేస్తున్న 30 డిమాండ్లలో 27వరకూ పరిష్కారం అయ్యాయని మిగిలిన మూడు డిమాండ్ల సాధనకోసం ఒక ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళుతున్నట్లు వెల్లడించారు. ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్లు శక్తిస్కీం వల్ల తమ లాభాలు కరిగిపోతున్నాయని చెపుతున్నారు. కర్ణాటక ప్రైవేటు బస్సు యజమానుల సంఘంలో మొత్తం 32 ప్రైవేటు రవాణా సంఘాలున్నాయి. బంద్‌కారణంగా ఈ ప్రైవేటు వాహనాలన్నీ బంద్ అయ్యాయి. బెంగళూరు ఎయిర్‌పోర్టు అథారిటీ కూడా ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసకుని ఎయిర్‌పోర్టుకు రావాలని కోరారు. ప్రైవేటు యూనియన్లు అన్నీ కూడా ఆదివారం అర్థరాత్రినుంచే అన్నింటినీ నిలిపివేయాలని డిమాండ్‌చేసారు. బెంగళూరు ట్రాఫిక్‌పోలీసులు ప్రత్యామ్నాయ ట్రాఫిక్ మార్గాలను సూచించారు. బైక్ ట్యాక్సీలను రద్దుచేయాలని, ప్రభుత్వం శక్తి స్కీంను ప్రైవేటుబస్సులకు కూడా వర్తింపచేయాలని వారి డిమాండ్లలో ఒకటిగా పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా మంత్రి రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు ట్రాన్స్‌పోర్టుయూనియన్ వెయ్యికోట్ల పరిహారం కోరుతోందని, కొన్ని అంశాలు హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో ఉన్నాయని, పరిష్కారం తనస్థాయిలో అయ్యేవాటిని తప్పకుండా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ల కొన్ని డిమాండ్‌లు ఆచరణసాధ్యం కానివ న్నారు. రవాణామంత్రి ఇప్పటికే వారితో చర్చించారని, సాధ్యం కాని డిమాండ్లు పెడితే వీలుకాదని ఆయన చెప్పారు. శక్తిస్కీంను ప్రభుత్వ రవాణా బస్సులకు మాత్రమే పరిమితం చేసాయని, ఈస్కీం వల్ల తమకు సమస్యలు వస్తున్నా యన్నారు. మహిళలు ప్రైవేటు బస్సుల్లోకి రావడంలేదని చెపుతున్నారని, అందువల్ల వారు ఈ నష్టాన్ని ప్రభుత్వమే భరించాలని కోరుతున్నారని, అదెలాసాధ్యమవు తుందన్నారు. ఆచరణసాధ్యంకాని డిమాండ్లుపెడితే పరిష్కరించలేమన్నారు. మహిళల ప్రయోజనాలకోసం ఈస్కీం ప్రవేశపె ట్టామన్నారు. బంద్‌కారణంగా బిఎంటిసి అనేక బస్సు లను రంగంలోకి దించిందన్నారు. స్కూలు విద్యార్థులు, ఉద్యోగులకోసం మరిన్ని బస్సులు నడుపుతున్నామని ఆసుపత్రులకు వెళ్లేవారి కోసం కూడా బస్సులు నడిపా మన్నారు. బిఎంటిసి సుమారు 500కిపైగా అదనపు బస్సులు నడిపినట్లు తెలిపారు. బంద్‌పిలుపుతో ఏడు నుంచి పదిలక్షల వాహనాలు నిలిచి పోయాయి. ఆటోలు, ట్యాక్సీలు, ఎయిర్‌పోర్టు ట్యాక్సీలు, మాక్సీ క్యాబ్‌లు, గూడ్స్ వాహనాలు, స్కూలు బస్సులు, స్టేజ్ క్యారియర్లు, కాంట్రాక్టు క్యారియర్లు, కార్పొరేట్ సంస్థల బస్సులు మొత్తం నిలిచిపోయినట్లు సమాఖ్య అధ్యక్షుడు నటరాజ్ శర్మ తెలిపారు.

# అట్లాస్ పర్వతాలను వీడుతున్న భూకంప బాధితులు!



**మొరాకో, సెప్టెంబరు 11:** మొరాకో భూకంపంలో శిథిలాల కింద చిక్కుకొన్న బాధితులు సజీవంగా బయటకు వస్తారన్న ఆశలు క్రమంగా కనుమరుగైపోతున్నాయి. ఇప్పటికే భూకంపం వచ్చి 48 గంటలు దాటిపోవడంతో సహాయక బృందాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కొండల్లో, మారుమూల గ్రామాల్లో ఇళ్లు కూలిపోవడంతో సహాయక బృందాల కోసం అక్కడి వారు ఇంకా వేచి చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. భూకంప కేంద్ర స్థానమైన అట్లాస్ పర్వతాలకు కేవలం కిలోమీటరు దూరంలో ఉన్న కుగ్రామం తిఖ్త్ మొత్తం నేలమట్టమైపోయింది. ఇక్కడ శిథిలాల వెలికితీత ఇంకా కొనసాగుతోంది. ఇక్కడి ప్రజలు పూర్తిగా కట్టుబట్టలతో మిగిలిపోయారు. భూకంపంలో మృతుల సంఖ్య 2,100ను దాటేసింది. వీరిలో నలుగురు ఫ్రెంచి వాసులున్నారు. మొరాకోలో భూకంప బాధితులకు సాయంచేసేందుకు విదేశీ బృందాలు ఇప్పుడిప్పుడే ఆ దేశానికి చేరుకొంటున్నాయి. ఇప్పటికే ఇక్కడి ప్రభుత్వం యుకె, ఖతర్, యుఎఇ, ఫ్రాన్స్, అమెరికా వంటి దేశాల నుంచి సాయాన్ని అంగీకరించింది. పొరుగున ఉన్న స్పెయిన్‌కు చెందిన రెండు బృందాల్లో 86 మంది నిపుణులు జాగిలాలతో అక్కడికి చేరుకొన్నారు. యుకె నుంచి మరో 60 మంది సిబ్బంది, రెండు సైనిక రవాణా హెలికాప్టర్లు, వైద్య బృందాలు బయల్దేరాయి. సాయం ప్రకటించిన దేశాలకు మొరాకో రాజు మహమ్మద్-6 ధన్యవాదాలు తెలిపారు. అట్లాస్ పర్వత ప్రాంతాలను వీడి చాలా మంది ప్రజలు ఇతర ప్రదేశాలకు వలస పోతున్నారు. 120యేళ్లలో వచ్చిన అతి శక్తిమంతమైన భూకంపంతో ఇక్కడ గ్రామాలకు గ్రామాలు దెబ్బతిన్నాయి. మౌల్యాబ్రహిమ్ అనే గ్రామంలో 25 మంది చనిపోయారు. మరో ముగ్గురి జాడ కనిపించడంలేదు. కఠిన అట్లాస్ పర్వత శ్రేణుల్లోని గ్రామాలకు చేరుకోవడం సహాయక బృందాలకు ఇబ్బందిగా మారింది. ఇక్కడ కనీసం రోడ్లు కూడా లేవు. దీంతో ప్రజలే ఆ గ్రామాలను వీడుతున్నారు.

# రవాణా బంద్‌తో బిఎంటిసి బస్సులో కుంబ్లే ప్రయాణం



**బెంగళూరు, సెప్టెంబరు 11:** బెంగళూరులో అన్ని రవాణా సంస్థల ఆపరేటర్లు సమ్మెలోకి వెళ్లడంతో ప్రయాణీకుల కష్టాలు పెరిగిపోయాయి. మాజీ క్రికెటర్ అనిల్‌కుంబ్లే తన అనుభవాన్ని ఎక్స్ ఖాతాలో ట్వీట్‌చేసారు. 52 ఏళ్ల మాజీ లెగ్‌స్పిన్నర్ తాను ఒక బస్సులో ప్రయాణిస్తున్న ఫోటోను కూడా షేర్‌చేసారు. ఎయిర్‌పోర్టునుంచి తన ఇంటికి వెళ్లేందుకుగాను ఆయన బిఎంటిసి ట్రిప్‌బస్సులో వచ్చారు. కుంబ్లే ఎయిర్‌కండిషన్డ్ వోల్వోబస్‌లో ప్రయాణించారు. పట్టుకోసం ఆయన బస్సులో ఒక హ్యాండిల్‌ను పట్టుకుని నిలుచున్నారు. ఈ ఫోటో షేర్‌చేసిన కొన్ని గంటలకే 13,200 లైకకులు వచ్చాయి. ప్రభుత్వ రవాణాను ప్రోత్సహిస్తున్నారని కొందరు నెటిజన్లే ప్రశంసించారు. ఎయిర్‌పోర్టుకువెళ్లాలంటే మంచి ప్రయాణం బిఎంటిసియే మంచిదని ఒక యూజర్ చెప్పాడు. బిఎంటిసి బస్సులు దేశంలోని మంచి బస్సులని ఒక యూజర్ రాసాడు. సమాజంలో ఉన్నతస్థాయి వ్యక్తులు ప్రభుత్వ రవాణాలను వినియోగించడంచూస్తుంటే సమాజానికి ఎంతో మేలుచేసినవారవుతారన్నారు. కుంబ్లే బంగారం లాంటివాడని కొందరు పేర్కొన్నారు. ప్రభుత్వ రవాణాకు ప్రోత్సాహకరంగా తరచూ ఇలాంటి ప్రకటనలు అవసరమని కూడా కొందరుపేర్కొన్నారు. లక్షలాదిప్రైవేటు వాహనాలు, ఆటోలు, ట్యాక్సీలు, మ్యాక్సీ క్యాబ్‌లు, గూడ్స్ వాహనాలు, కార్పొరేట్ బస్సులు సోమవారం బంద్‌పాటించాయి. స్కూలు విద్యార్థులు, ఆఫీసుకువెళ్లే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. కర్ణాటక రాష్ట్ర ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ బంద్‌కు పిలుపు ఇవ్వడంతో మొత్తం నిలిచిపోయింది. బైక్ ట్యాక్సీలపై నిషేధం విధించాలని సమాఖ్య డిమాండ్ చేస్తోంది. శక్తిస్కీంను పొడిగించాలని, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని ప్రైవేటు బస్సులకు కూడా వర్తింప చేయడాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# హైరైజ్ అపార్ట్‌మెంట్స్‌లో కుప్పకూలిన లిఫ్ట్..
## ఏడుగురు కార్మికుల మృతి..



**ముంబై, సెప్టెంబరు 11:** మహారాష్ట్రలోని థానేలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ హైరైజ్ అపార్ట్‌మెంట్‌లో నిర్మాణంలో ఉన్న లిఫ్ట్ కూలి ఏడుగురు కూలీలు మృత్యువాతపడ్డారు. టెర్రస్ నుంచి కిందకు వస్తుండగా లిఫ్ట్ ఒక్కసారిగా కుప్పకూలడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈ మేరకు థానే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలి పారు. కాగా థానేలోని ఘోడ్‌బందర్ రోడ్‌లో 40 అంతస్థుల భవనం నిర్మాణం లో ఉంది. ఆదివారం బిల్డింగ్ టెర్రస్‌పై వాటర్‌ప్రూఫింగ్ పనులు జరిగాయి. సాయంత్రం పనులు ముగించుకున్న కార్మికులు 5.30 గంటల సమయంలో పై నుంచి కిందకు వస్తుండగా లిఫ్ట్‌లోని సపోర్టింగ్ కేబుల్స్‌లో ఒకటి తెగిపోవ డంతో లిఫ్ట్ అమాంతం కిందకు పడింది. ఈ ఘటనలో ఐదుగురు కార్మికులు అక్కడికక్కడే మరణించగా, మరో ఇద్దరు తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసుల కు, అగ్నిమాపకశాఖకు సమాచారం అందించారు. సహాయక చర్యలు చేపట్టా రు. లిఫ్ట్ కూలిపోవడానికి గల కారణాలపై అధికా రులు ఆరా తీస్తున్నారు. మృతులను మహేంద్ర చౌపల్ (32), రూపేష్ కుమార్ దాస్ (21), హారున్ షేక్ (47), మిత్లేష్ (35), కారిదాస్ (38)తో సహా మరో ఇద్దరిని గుర్తించాల్సి ఉంది. ప్రమాదంపై థానే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెల్ అధికారి యాసిన్ తాడ్వి మాట్లాడుతూఐ, ఇది నిర్మాణ లిఫ్ట్ అని, సాధారణ ఎలివేటర్ కాదని తెలిపారు. 40వ అంతస్తు నుంచి కుప్పకూలి పి3 వద్ద పడిందని పేర్కొన్నారు.

# జి-20 విందుకు ఆమె వెళ్లకపోయుంటే..

## ఆకాశమేమీ ఊడిపడేది కాదుగా:
## అధీర్ రంజన్ చౌధరి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** కాంగ్రెస్ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌధరి పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నిర్వహించిన జీ-20 విందుకు మమతా హాజరుకావడంపై ఆయన అభ్యంతరం వ్యక్తంచేశారు. ఇండియా కూటమిలో కీలక నేత అయిన ఆమె, ఈ విందుకు హాజరుకావడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ' జి20 విందుకు ఆమె వెళ్లకపోయుంటే.. ఆకాశమేమీ ఊడి పడేది కాదుగా' అంటూ మమతా బెనర్జీ హాజరు కావడాన్ని ఆయన వ్యతిరేకించారు. ఆమె ఈ విందులో పాల్గొనడానికి ఇంకేమైనా కారణం ఉందా? అని ఆశ్చర్యాన్ని వ్యక్తంచేశారు. డిన్నర్ టేబుల్ వరుసలో ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్ర హోం మంత్రి అమిత్ సా పక్కన మమతా బెనర్జీ కుర్చీ ఉండడంపై ఆయన విమర్శలు గుప్పించారు. పలువురు విపక్ష నేతలు, ముఖ్యమంత్రులు ఈ విందు కార్యక్రమంలో పాల్గొనడం మానుకున్నారని, అయితే మమతా బెనర్జీ విందుకు ముందుగానే ఢిల్లీ చేరుకున్నారని ఆయన పేర్కొన్నారు. విందు శనివారం అయితే బెనర్జీ శుక్రవారమే ఢిల్లీకి వచ్చారు. ప్రణాళిక ప్రకారం ఆమె శనివారం ఢిల్లీకి రావాలి. అయితే ఢిల్లీలో విమాన కార్యకలాపాల నిబంధనల కారణంగా ఆమె ప్రయాణించాల్సిన విమానం శుక్రవారం మధ్యాహ్నానికి రీషెడ్యూల్ చేశారని మీడియా తెలిపింది. అధీర్ రంజన్ చౌధరి వ్యాఖ్యలకు టిఎంసి రాజ్యసభ ఎంపి శాంతాను సేన్ స్పందిస్తూ, ' పశ్చిమ బెంగాల్ సిఎం ఎప్పుడు వెళ్లాలనేది మీరు నిర్ణయించరు. ఆమె ఇండియా కూటమిలో ఒకరని అందరికి తెలుసు. ఆమె ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రోటోకాల్‌ను అనుసరించారు. దాని గురించి ఆమెకు ఉపన్యాసం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆమె నిబద్ధతను ఎవరూ ప్రశ్నించలేరు' అని అధీర్ రంజన్ చౌధరి వ్యాఖ్యలను సేన్ తిప్పికొట్టారు. ఈ విందు కార్యక్రమానికి బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఝూర్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ హాజరుకాగా, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, ఒడిశా, ముఖ్యమంత్రులు హాజరుకాలేదు.

# చంద్రబాబు అరెస్టు కక్షసాధింపు చర్యల్లో భాగమే
## పశ్చిమబెంగాల్‌సీఎం మమతా బెనర్జీ

**కోల్‌కత్తా, సెప్టెంబరు 11:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు కేవలం ప్రతీకార చర్యల్లో భాగంగానే జరిగిందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఐదేళ్ల తర్వాత విదేశీ పర్యటనకు వెళుతున్న సందర్భంగా పలు అంశాలపై దీదీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వతీరుపై ఆగ్రహం వ్యక్తంచేసారు. ఐదేళ్ల తర్వాత విదేశాలకు వెళుతున్నాను. విదేశాలనుంచి గతంలో ఎన్నో ఆహ్వానాలు వచ్చినప్పటికీ ఇక్కడ అనుమతి ఇవ్వలేదు. ఢిల్లీపోలీసులు మాకు శత్రువులు కాదు. కానీ రాజకీయంగా ఆందోళనలకు పిలుపునిచ్చినందున అక్కడకు వెళ్లేందుకు అనుమతించలేదు. అయినప్పటికీ రాజ్‌ఘాట్‌కువెళ్లి నివాళి అర్పిస్తాం. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు కక్షసాధింపు చర్యగానే ఉందని మమతా బెనర్జీ అన్నారు. ఇక ఆమె అల్లుడు తృణమూల్‌నేత అభిషేక్ బెనర్జీకి ఇడి నోటీసులు పంపించడాన్ని దీదీ ఖండించారు. ఓ యువనాయకుడిని అణిచివేసేందుకు కేంద్రం ఈతరహా చర్యలకు దిగుతోందని దుయ్యబట్టారు. పశ్చిమబెంగాల్‌కు ఎన్ఆర్ఇజిఎ నిధులను మంజూరు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఢిల్లీలో ఆందోళన చేపట్టేందుకు టిఎంసి సిద్ధం అయింది. రాజ్‌ఘాట్‌తో సహా మూడుచోట్ల అక్టోబరు 2న ఆందోళనలు చేపట్టాలని యత్నిస్తోంది. ఇదిలా ఉంటే విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకుగాను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దుబాయ్, స్పెయిన్‌లలో పర్యటిస్తున్నారు.

# ఆర్భాటంకోసం ప్రభుత్వ ధనం వృధా వ్యయం

## వెండి, బంగారుపాత్రల వినియోగంపై ఎన్సీపీ అధినేత శరద్‌పవార్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** దేశ రాజధాని ఢిల్లీలో భారత్‌ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జీ20 శిఖరాగ్రసదస్సుకు వచ్చిన విదేశాధినేతల గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో వెండి బంగారుపూత పూసిన పాత్రలను వినియోగించడంపై ఎన్సీపీ అధ్యక్షుడు శరద్‌పవార్ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. దక్షిణముంబయిలో పవార్ విలేకరులతోమాట్లాడుతూ భారత్‌కు వచ్చే ప్రపంచ అగ్రనేతలను గౌరవించాల్సిన అవసరం ఉంది అందుకునేను అంగీకరిస్తున్నాను. దేశానికి ఎంతోముఖ్యంకూడా అయితే గతంలో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నపుడు మనదేశంలో ఇలాంటి కార్యక్రమాలు జరిగాయి. కానీ వెండి, బంగారుపూత పూసిన పాత్రలను అతిథుల విందుకు ఉపయోగించినట్లు నేను ఎప్పుడూ వినలేదు. దేశాధినేతలతోప్రజాప్రయోజనాలకు సంబంధించి చర్చించాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి ఆర్భాటాలవల్ల ముఖ్యమైన సమస్యలను పక్కదారిపట్టించినట్లే. కొంతమంది వ్యక్తుల స్థాయిని పెంచడానికి టువంటి కార్యక్రమాలను దుర్వినియోగంచేయడం తగదని పవార్ కేంద్రంపై విమర్శలు సంధించారు. అలాగే వెండి బంగారుపాత్రల వినియోగంపై ఇప్పటికే ఎక్స్ వేదికగా పలువురు ట్వీట్లుచేసారు. ఐశ్వర్యాన్నిప్రదర్శించడంకోసం ప్రజాధనాన్ని విపరీతంగా ఖర్చుచేయడం అర్థరహితం అంటూ ఆగ్రహం వ్యక్తంచేసారు. తాజాగా శరద్‌పవార్ దీనిపై విమర్శలుచేసారు. సాధారణంగా విదేశాల్లో జరిగే సమావేశాల్లో గ్లాస్, పింగాణీ పాత్రల్లో వడ్డిస్తారు. అయితే భారతీయ సంప్రదాయాలు, హుందాతనం ఉట్టిపడేలా ఈవిధంగా బంగారం వెండికోటింగ్‌తోపాత్రలు సిద్ధంచేసినట్లు విదేశాల్లో ఎక్కడా లేదన్నారు.

## హిందూ జాతీయవాదం అన్న పదమే తప్పు: పారిస్ వర్సిటీ విద్యార్థుల ఇష్టాగోష్టిలో రాహుల్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** బిజెపి, ఆర్ఎస్ఎస్‌లపై మరోసారి ఎఐసిసి మాజీ అధ్యక్షుడు ఎంపి రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. హిందూత్వంతో ఏమీచేయలేరని బిజెపి చేస్తున్న హిందూత్వవాదంవల్ల ఒరిగిందేమీలేదన్నారు. ఫ్రాన్స్ పర్యటనలో ఆయన ఒక కార్యగోష్టిలో మాట్లాడుతూ తాను భగవద్గీత కూడా చదివానని, హిందూ ఉపనిషత్తులు కూడా చదివానని, అనేక హిందూ పుస్తకాలు కూడా చదివిన తనకు హిందూత్వంపట్ల ద్వేషం ఏమీలేదన్నారు. తాను చదివిన హిందూ పుస్తకాల్లో ఎక్కడా ప్రజలను ప్రేరేపించాలని, లేదా ప్రజలకు హానిచేయడంద్వారా నీకంటే తక్కువ చేసేందుకు హింసావాదం అవలంభించాలని ఏపుస్తకంలోనూ లేదని, అలాగే తనకు ఏ ఒక్క హిందూనేత కూడా ప్రబోధించలేదని రాహుల్ పేర్కొన్నారు. హిందూ జాతీయ వాది అన్న పదప్రయోగమే తప్పని వారంతా హిందూ జాతీయ వాదులు కాదని, హిందూతత్వంతో వారేమీ చేయలేరని గాంధీ పేర్కొన్నారు. పారిస్ సైన్స్ పిఎ యూనివర్సిటీలో విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన రాహుల్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేతల వాణిని కావాలనే అణగదొక్కుతున్నదని, తద్వారా మళ్లీ అధికారంలోకి రావాలని కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు.

## ఉగ్రనియామకస్థావరం గుర్తింపు: ముగ్గురు ఉగ్రవాదుల అరెస్టు

**శ్రీనగర్, సెప్టెంబరు 11:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదసంస్థల్లోకి యువత నియామకాలుచేస్తున్న ప్రక్రియను భద్రతా దళాలు గుర్తించి ఛేదించాయి. జమ్ముకాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో అత్యంత గోప్యంగా ఉగ్రనియా మకాలు జరుగుతుండటంతో భద్రతా దళాలు జరిపిన ముట్టడిలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. అనుమానాస్పదంగా తిరుగు తున్న వీరిని అదుపులోకి తీసుకోవడంతోపాటు వారినుంచి మూడు గ్రేనేడ్లు, 30 ఎకె రౌండ్ల బుల్లెట్లను కూడా స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. క్రీరీప్రాంతంలోని ఛక్ తప్పర్‌ప్రాంతంలో ఒక మొబైల్ చెక్‌పోస్టును కూడా నిర్వహిస్తున్నారు. అరెస్టుచేసిన ముగ్గురినీ లతీఫ్ అహ్మద్‌దర్, షౌకత్ అహ్మద్ లోనే, ఇష్రాత్ రసూల్‌లుగా గుర్తించారు. ఈ ముగ్గురు కూడా లష్కరే తాయిబా ముఠాకోసం పని చేస్తున్నట్లు అంగీకరించారని ఆర్మీ అధికారులు వెల్లడించారు. తదుపరి విచారణలో ముగ్గురు నిందితులు నలుగురు యువతను క్రీరీ ప్రాంతంలో ఉగ్రవాద సంస్థల్లోకి నియమిస్తు న్నట్లు చెప్పారన్నారు. ఈ నియామకాలకు ఈ ముగ్గురే మాస్టర్‌మైండ్‌లుగాపనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మిలిటెన్సీలో చురుకుగా ఉన్న ఉమర్‌లోనే, ఇతర విదేశీ ఉగ్రవాది ఉస్మాన్‌తో టచ్‌లోనే ఉన్నట్లు తెలిపారు.





# అయ్యప్ప దీక్ష తీసుకున్న కేరళ చర్చి ఫాదర్..

**తిరువనంతపురం, సెప్టెంబరు 11:** కేరళలో ఓ చర్చి ఫాదర్ అయ్యప్పస్వామి భక్తుడిగా మారారు. ఇందుకోసం ఆయన తన సేవకుడి లైసెన్స్‌ను కూడా వదులుకున్నారు. అంతేకాకుండా 41 రోజుల అయ్యప్ప దీక్ష తీసుకున్న ఆయన, త్వరలోనే అయ్యప్పను దర్శించుకోనున్నారు. తిరువనంతపురంలోని ఆంగ్లికాన్ చర్చ్ ఆఫ్ ఇండియా మతాధికారి అయిన రెవరెండ్ మనోజ్ ప్రస్తుతం అయ్యప్ప దీక్షలో ఉన్నారరు. ఈనెల 20న స్వామిని దర్శించుకోనున్నారు. విషయం తెలిసిన చర్చ్ అధికారులు ఇది తగదని, వివరణ ఇవ్వాలని మనోజ్‌ను ఆదేశిం చారు. దానికి ఆయన దీటుగా స్పందించారు. వివరణ ఇవ్వకుండా తన ఐడి కార్డు, ప్రీస్ట్‌హుడ్ తీసుకున్నప్పుడు ఇచ్చిన లైసెన్స్‌ను తిరిగి ఇచ్చేశారు. అంతేకా కుండా అంగ్లికన్ చర్చ్ ఆఫ్‌ఇండియా సిద్ధాంతాలు, నియమాలకు వ్యతిరేకంగా ప్రవర్తించినట్లు అంగీకరించారు. దేవుడు ప్రతిఒక్కరినీ కులమత విశ్వాసాలతో సంబంధం లేకుండా ప్రేమించమన్నాడని, కాబట్టి మీరు చర్చిసిద్ధాంతాన్ని అనుసరిస్తారా?లేదంటే దేవుడి సిద్ధాంతాన్ని అనుసరించాలా? అనేది నిర్ణయించుకోవచ్చని పేర్కొన్నారు. తన దీక్షపై వస్తున్న విమర్శలకు మనోజ్ ఫేస్‌బుక్‌లో వీడియో ద్వారా స్పందించారు. మీరు ప్రేమించేది చర్చినా? దేవు డినా? అన్నది మీరు నిర్ణయించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రీస్ట్‌హుడ్ తీసుకోవ డానికి ముందు మనోజ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. అయ్యప్పస్వామి దీక్ష తీసుకున్న మనోజ్‌నల్లదుస్తులు ధరించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# నేటి నుంచి రాష్ట్రంలో పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో జరుగుతున్న రైల్వే భద్రతాపనుల కారణంగా విజయవాడ-విశాఖ పట్నం- విజయవాడ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రాజమండ్రి-విశాఖపట్నం-రాజమండ్రిల మధ్య తిరిగే నెంబర్ 07466/67 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులతోపాటు, గుంటూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 17 వరకు రద్దు చేశారు. అలాగే విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను నేటి నుంచి (ఈనెల 12) 18 వరకు, విశాఖపట్నం-విజయవాడ-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 22701/01 ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 12, 13, 15, 16 తేదీల్లో రద్దు చేశారు.

# కళలను ప్రోత్సహించాలనే జాతీయ నృత్యోత్సవాలు

## రాయలసీమరంగస్థలి చైర్మన్ గోపీనాధరెడ్డి



**తిరుపతి, సెప్టెంబర్ 11ప్రభాత వార్తప్రతినిధి:** సమాజంలో కనుమరుగై పోతున్న కళలకు ఊపిరిపోసి ,కళాకారులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతోనే ప్రతి ఏటా కృష్ణదేవరాయ జాతీయ సంగీత,నృత్య కళోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని రాయలసీమ రంగస్థలి కళాసంస్థ చైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి తెలిపారు. మూడురోజుల పాటు తిరుపతి మహతి కళాక్షేత్రంలో జరిగిన కృష్ణదేవరాయ 33వజాతీయ సంగీత నృత్యోత్సవాలు సోమవారం సాయంత్రం వైభవంగా ముగిశాయి.ఈ సందర్భంగా చివరిరోజు తెలుగురాష్ట్రాలతోబాటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి చిన్నారి కళాకారులు, నృత్యకళాకారులు పాల్గొని తమ నైపుణ్యాలనుప్రదర్శించారు.చివరగా 67మంది కళాకారులకు సర్టిఫికెట్లు, మెమొం టోలు, నగదు బహుమతులు ప్రదానంచేశారు. కళాకారుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసి వారిలోఉత్సాహంనింపేలా ఉత్సవాలు దోహదపడుతాయన్నారు.



ఊరందూరు గ్రామంలో నీలకంఠేశ్వరస్వామి ధ్వజస్థంభం ఏర్పాటుకు పూజలు

# నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభం ఏర్పాటుకు భూమి పూజలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాల అభివృద్ధికి దేవస్థానం కట్టుబడి ఉందని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు.సోమవారం ఆలయానికి అనుబంధంగా ఉన్న ఊరందూరులోని అన్నపూర్ణ సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్వగ్రామంలో దేవాలయాలను కూడా బాగు చేసుకోలేని దుస్థితి అన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఊరందూరులోని అన్నపూర్ణసమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో పురాతన కాలం నాటి ధ్వజస్థం భాన్ని తొలగించి కొత్త ధ్వజస్థంభం ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకున్నామన్నారు. పంచనామ కార్యక్రమాలను ఏర్పాటు చేసామని ఈ కార్యక్రమాలకు శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కె.యస్.రామారావు హాజరయ్యారు. ధ్వజస్థంభం తొలగింపు కార్యక్రమాలను భవిష్యత్తులు ఎలాంటి విమర్శలకు అవకాశం లేకుండా ఆర్‌డిఓ సారధ్యంలో పంచనామ నిర్వహించామన్నారు.ఈ నెల 15న శాంతి పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 17 లేదా 19న కుంబాభిషేకం నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.ఈ కార్యక్రమాల్లో డెప్యూటీ ఇఓ జె.వెంకటసుబ్బయ్య,ఇఇ నూకారత్నం, ఎఇఓ లోకేష్‌రెడ్డి, ఆలయ అర్చకులు జనార్ధన్‌శర్మ పాల్గొన్నారు.



ఇంద్రకీలాద్రి దిగువన విరిగిపడ్డ కొండ చరియలు

# ఇంద్రకీలాద్రి దిగువన విరిగిపడ్డ కొండ చరియలు

## ఘాట్ రోడ్డుపై వాహనాల రాకపోకలు బంద్

**విజయవాడ,సెప్టెంబర్11, ప్రభాతవార్తప్రతినిధి:** ఇంద్రకీలాద్రి(కనకదుర్గమ్మకొండ) దిగువన కొండ చరియలు విరిగిపడ్డాయి.కొండపైకి వెళ్ళే ఘాట్ సమీపంలోని కేశఖండనశాల దగ్గరలో గత రెండు రోజులగా కురుస్తున్న వర్షాలు ప్రభావంతో కొండచరియలు విరిగిపడ్డాయి.ఆ సమయంలో భక్తులు ఎవ్వరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కొండచరియలు పడిన ప్రదేశంలో నాలుగు ద్విచక్రవాహనాలు ధ్వంసం అయ్యాయి.కొండ చరియలు విరిగిపడే సమయంలో అక్కడే తూర్పుగోదావరి జిల్లాకు చెందిన సురేష్ అనే భక్తులు నిమిషాల వ్యవధిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు,10గంటలకు బైక్ పార్కింగ్ చేసి తనతో పాటు వచ్చిన వారితో కేశఖండనశాలకు సురేష్ వెళ్ళే క్రమంలో 5 నిమిషాల వ్యవధిలో పెద్ద శబ్దంతో కొండ చరియలు విరిగిపడ్డాయి.కొంచెంలో ప్రమాదం నుంచి తప్పించుకున్నానని సురేష్ తెలిపాడు.కొండ చరియలను తొలిగించేందుకు యుద్ధప్రతిపాదికన అధికారులు చర్యలను మొదట పెట్టారు.సహాయక చర్యలను దగ్గరుండి ఈవో భ్రమరాంబ పర్యవేక్షిస్తున్నారు.ఆలయం ముందు నుంచి వెళ్ళే కుమ్మరిపాలెం-రథంసెంటర్ మధ్యరోడ్డు మూసివేసారు.వర్షాలు కొనసాగు తుండ టంతో ఘాట్‌రోడ్డు తాత్కాలికంగా మూసివేసారు.

# చంద్రబాబు నిర్దోషి : ఆధారాలు లేకుండా అక్రమ అరెస్టు

## సిఐడి ఇచ్చిన రిమాండ్ రిపోర్టే చెబుతోంది..

## బహిరంగ చర్చకు మంత్రులు సిద్ధమేనా?

## టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్



**అమరావతి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు నిర్దోషి అని,సిఐడి రిమాండ్ రిపోర్టులో ఎక్కడా చంద్రబాబు తప్పుచేశారని చెప్పే ఆధారాలు, సాక్ష్యాలులేవని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రిమాండ్ రిపోర్టులోని పేజీ 21 పేరాగ్రాఫ్-10లో చాలా స్పష్టంగా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో జరిగిదంటున్న అవినీతికి సంబంధించి, చంద్రబాబుకి డబ్బు అందినట్టు ఇంకా తాము నిర్ధారణకు రాలేదని, ఆ డబ్బుఎవరికి చేరింది కూడా తమకు తెలియదని సిఐడి స్పష్టంగా పేర్కొందన్నారు. అలాగే అవినీతిసొమ్ము ఇంతని కూడ చెప్పలేదని పేజీ నెం16లో ఒక పేరాలో రూ.145.37 కోట్లని, మరో పేరాలోరూ.279కోట్లు అని, పేజీ నెం 21లో అసలు ఈ సొమ్మంతా ఎటుపోయిందో, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తెలియదని సిఐడి పేర్కొనటం జరిగిందన్నారు.డబ్బు ఎంతో తెలియకుండా, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తేలకుండా, చంద్రబాబు తప్పుచేశారని ఎలా అంటారన్నారు. రిమాండ్‌రిపోర్టులోని పేజీనె 20 పేరాగ్రాఫ్ 8 ,పాయింట్ నెంబ 2లో ఇన్ కంటాక్ విభాగం చంద్రబాబుకి ఇచ్చింది అంటున్న నోటీసు కాపీ తమ వద్దలేదని డిపార్ట్‌మెంట్‌వారు తమకు పొందుపరచలేదని సిఐడి పేర్కొందని, ఐటి నోటీసు కాపీ లేనపుడుదానిలోని సమాచారంపై అవగాహన లేనపుడు అటువంటి నోటీసు ఆధారంగా కేసు ఎలా పెడతారో, రిమాండ్ రిపోర్టులో ఎలా అసత్యాలురాశారో సిఐడి అధికారులు సమాధానం చెప్పాలన్నారు.

# అనంతపురం బంద్ ప్రశాంతం.. పాక్షికం

## యధావిధిగా తిరిగిన ఆర్టీసి బస్సులు

## పనిచేసిన ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు

## ముందస్తుగా టీడీపీ నేతల హౌస్ అరెస్టులు

## క్లాక్ టవర్ వద్ద బస్సు అద్దాలపై రాళ్లు

## ఆర్టీసి బస్టాండ్ వద్ద టిడిపి మహిళా నాయకుల రాస్తారోకోలు

## శాంతి భద్రతలను పర్యవేక్షించిన డిఐజి అమ్మిరెడ్డి





అనంతపురం, గార్లదిన్నె వద్ద జాతీయ రహదారిపై నిరసలు తెలియజేస్తున్న టీడీపీ నేతలు

**అనంతపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో** తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును అరెస్టు చేసి జైలుకు పంపడాన్ని నిరసిస్తూ.. టీడీపీ రాష్ట్రశాఖ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో బంద్ ప్రశాంతం.. పాక్షికంగా జరిగింది. ముందస్తుగా తేదేపా జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులను పోలీసులు హౌస్ అరెస్టులు చేసి ఉక్కుపాదం మోపడంతో టీడీపీ కార్యకర్తలు పెద్దగా బయటికి రాలేదు. ఓ మోస్తారుగానే నిరసన కార్యక్రమాలు జరిగాయి. జనజీవనానికి ఇబ్బంది లేకుండా ఆర్టిసి బస్సులు యదావిధిగా నడిచాయి. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ఇతర వాణిజ్య సముదాయాలు యదావిధిగా పని చేశాయి. జిల్లా బంద్ పలుపు నేపథ్యంలో ఉదయం పూట వాణిజ్య సముదాయాలను స్వచ్ఛందంగా మూసివేసినా ఆదోళన కారులు ఎవరూ రాకపోవడంతో పలు చోట్ల వాణిజ్య సముదాయాలు తెరుచుకున్నాయి. కళ్యాణదుర్గం, ధర్మవరం, కదిరి, గుత్తి, గార్లదిన్నె, అనంతపురం, పుట్టపర్తి, పెనుకొండ లాంటి ప్రాంతాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ధర్మవరంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ఇతర నాయకులను బంద్ పర్యవేక్షించేందుకు బయటకు రాగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతపురం అర్బన్ టిడిపి ఇన్‌చార్జ్, మడకశిర టిడిపినేత గుండుమల తిప్పేస్వామి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి, కదిరిటిడిపి ఇన్‌చార్జ్‌కందికుంట వెంకటప్రసాద్, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ తదితరులను హౌస్ అరెస్టులు చేశారు. గుంతకల్లు టీడీపీ సీనియర్ నాయకుడు పెరుమాళ్ల జీవానందరెడ్డి, అనంతపురం నుంచి నిరసన కార్యక్రమాలకు బయల్దేరగా పోలీసులు అరెస్టు చేసి అనంతపురం స్టేషన్‌కు తరలించారు. అనంతపురం మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ ఆదినారాయణ, అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ జెవల్ మురళీ తదితరులు జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమాలు చేస్తుండగా పోలీసులు అరెస్టులు చేసి స్టేషన్‌కు తరలించారు. గార్లదిన్నె దగ్గర శింగనమల టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి, బుక్కరాయ సముద్రం మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి తదితరులు రోడ్లపై నిరసన కార్యక్రమాలు నిర్వహించగా పోలీసులు అరసెట్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో పోలీస్ యంత్రాంగం 144 సెక్షన్ విధించి టిడిపి నేతలను ఎక్కడికక్కడ కట్టడి చేయడంతో బంద్‌ప్రభావం పాక్షికంగా, ప్రశాంతంగా ముగిసింది. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని టీడీపీ నేతలు ద్విసభ్య కమిటీ సభ్యులు అనంతపురంలోని టిడిపి కార్యాలయంలో సమావేశమై భవిష్యత్తు కార్యక్రమాల గురించి చర్చించనున్నారు.

**బందు ప్రభావం నిల్ : డిఐజి అమ్మిరెడ్డి**

టీడీపీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అనంతపురం రేంజ్‌లోని నాలుగు జిల్లాల్లో బంద్‌ప్రభావం నిల్ అని ఆర్టిసి బస్సులు యదావిధిగా నడిచాయని, దుకాణాలు, మార్కెట్‌లు యదావిధిగా నడిచాయని, అనంతపురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డి విలేకర్లకు తెలిపారు. ఆర్టిసి బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్ల వద్ద ముందస్తుగా పికెట్లు ఏర్పాటు చేశామన్నారు. అనంతపురం రేంజ్ పరిధిలోని నాలుగు జిల్లాల్లో వెయ్యి మంది టీడీపీ వర్గీయులను అదుపులోకి తీసుకోవడం, హౌస్ అరెస్టు లాంటివి చేసి శాంతి భద్రతలను పర్యవేక్షించినట్లు ఆయన తెలిపారు. అనంతపురంలో క్లాక్ టవర్ వద్ద ఒక బస్సుపై రాల్లు వేయడం, ఒక చోట ఖాళీ టైర్లను కాల్చడం లాంటి చిన్నచిన్న సంఘటనలు మినహా ఎలాంటి చర్యలు జరగలేదని అక్కడక్కడ టిడిపి కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు నిర్వహించినట్లు డిఐజి అమ్మిరెడ్డి తెలిపారు. అనంతపురం నగరంలో డిఐజి అమ్మిరెడ్డి, ఎస్‌పి శ్రీనివాసులు, అనంతపురం డిఎస్పీ ప్రసాద్‌రెడ్డిల నేతృత్వంలో పోలీసు అధికారులు శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

### కొత్తపేట నియోజకవర్గంలో బంద్ విజయవంతం

### టిడిపి, జనసేన ఆధ్వర్యంలో నిరసనలు

**రావులపాలెం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా సోమవారం రాష్ట్ర బంద్‌కు టిడిపి పిలుపునిచ్చిన నేపథ్యంలో కొత్తపేట నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాల్లో బంద్ పాటించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు సూచనల మేరకు పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వాణిజ్య సంస్థలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ రంగ కార్యాలయాలు, బ్యాంకులు స్వచ్ఛందంగా మూసివేశారు. రావులపాలెంలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు సంయుక్తంగా ర్యాలీ చేపట్టారు. భారీ వర్షంలోనూ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు శ్రీనివాసరావు, టిడిపి యువనేత బండారు సంజీవ్ ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి బంద్‌కు సహకరించాలని వ్యాపారులను కోరారు. కొత్తపేటలో మండల పార్టీ అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. అలాగే రావులపాలెం మండలం లక్ష్మీ పోలవరం, పొడగట్లపల్లి గ్రామాల్లో కూడా తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు బంద్ చేపట్టి, నిరసన ర్యాలీలు నిర్వహించారు.

**ఆలమూరులో పూర్తిస్థాయిలో బంద్.** రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు బంద్‌కు పిలుపు ఇవ్వడంతో కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండల వ్యాప్తంగా బంద్ స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నారు. పలుచోట్ల టిడిపి శ్రేణులు వాణిజ్య సంస్థలను మూయించి వేయడం, మరికొన్నిచోట్ల స్వచ్ఛందంగానే వ్యాపార సంస్థలను మూసివేస్తున్నారు. మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు రోడ్డెక్కారు. ఆలమూరులో అన్ని వాణిజ్య వ్యాపార ప్రభుత్వ బ్యాంకులను టిడిపి శ్రేణులు మూయించారు. అలాగే అన్ని విద్యాసంస్థలు మూతపడ్డాయి. ప్రస్తుతం ఆలమూరు మండలంలో బంద్ పూర్తి స్థాయిలో జరిగింది.

### పుణ్యక్షేత్రంలో దేశం బంద్ ప్రభావం నిల్

### దేశం నాయకుల అరెస్టులు,గృహనిర్బంధాలు

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సోమవారం తెలుగుదేశం అధినేత నారాచంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా పార్టీ అధిష్టానం ఇచ్చిన బంద్ పిలుపు విఫలమైంది. తెలుగుదేశం నాయకులను ఎక్కడికక్కడ గృహనిర్బంధాలు చేయటం, అరెస్టు చేయటం తో బంద్ అమలు చేయటానికి ఎవ్వరూ లేక పోయారు. తెలుగుదేశం పార్టీ తరపున ఆందోళనకు సమాయత్తమైన మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడును మూడు రోజుల నుంచి గృహనిర్బంధం చేసారు. ఇంటి నుంచి బయటకు రానివ్వకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేసారు.సిఐ అంజూ యాదవ్ వారి సిబ్బంది ఓ 20 మందితో ఆయన ఇంటిచుట్టూ చుట్టుముట్టారు.

**బంద్ ప్రభావం నిల్:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో తెలుగుదేశం బంద్ పిలుపు ప్రభావం నిల్ అని చెప్పవచ్చు. ఆదివారం రాత్రే బంద్ పిలుపును తెలుగుదేశం పార్టీ ఇవ్వటంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ముందు జాగ్రత్తగా పాఠశాలలకు సెలవు ప్రకటించారు. సోమవారం ప్రభుత్వ పాఠశాలలు యథావిధిగా జరిగాయి.కాగా ఆర్‌టిసి బస్సులు యథావిధిగా నడిచాయి. ఓ వైపు పట్టణ సిఐ అంజూయాదవ్, మరో వైపు టూటౌన్ సిఐ మల్లికార్జున్ వారి సిబ్బంది పట్టణంలో చుట్టుముట్టారు. పట్టణంలోని తెలుగుదేశం నాయకులందరిని అదుపులో తీసుకొని టూటౌన్‌లో 16 మందిపై నాన్‌బెయిల్‌బుల్ కేసులు నమోదు చేసారు.

**మాట్లాడటానికి కూడా అనుమతించని పోలీసులు:**

గృహనిర్బంధంలో ఉంచిన నాయకులను పోలీసులు కట్టడి చేసారు. ఇటు ఎస్‌సివి నాయుడు,అటు జనసేన నాయకురాలు వినూత కోటలను మీడియా వారితో కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వలేదు. వినూత ఇంటి వద్దకు ఎస్ఐ మహేష్‌బాబు వారి సిబ్బందితో కలసి ఇంటి గేట్లు మూసివేసారు. వినూత మీడియా వారితో మాట్లాడాలన్నా మాట్లాడటానికి లేదంటూ ఎస్ఐ ఇంటి గేట్లు మూసివేసారు.నాయకులందరిని గృహనిర్బంధం,అరెస్టులు చేయటంతో బంద్ ప్రభావం కనబడలేదు.

**కడప జిల్లాలో బంద్ ప్రశాంతం**

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** కడప, అన్నమయ్య జిల్లాల్లో టీడీపీ నాయకులు సోమవారం తెల్లవారుజాము నుంచే బంద్‌లో పాల్గొని నిరసనలు తెలిపారు. కడపనగరంలో టీడీపీ నాయకులు తెల్లవారు జాము కోటిరెడ్డి సర్కిల్‌లో బంద్‌కు పిలుపునిచ్చారు.



కొత్తపేట నియోజకవర్గంలో బంద్‌పాటిస్తున్న టిడిపి నాయకులు



శ్రీకాళహస్తి ఆర్టీసి బస్టాండులో బస్సులు సిద్దంగా ఉన్న దృశ్యం

వారిని పోలీసులు అరెస్టు చేసి వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన టీడీపీ నేతలు మాట్లాడుతూ ఆంక్షలు విధించడం టీడీపీ నేతలను హౌస్ అరెస్టులు చేయడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా చేస్తున్నారనీ, మీడియాతో మాట్లాడకుండా అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని పోలీసులపై మండిపడ్డారు. అన్నమయ్య జిలల్లాలో టీడీపీ నేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ సీనియర్ నాయకుడు అక్రమరన్ నిరసనగా టీడీపీ సీనియర్ నేత ప్రముఖ విద్యావేత్త జగన్ రాజు ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రొద్దుటూరులో చంద్రబాబును రిమాండ్ విధించడంతో ప్రవీన్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్త బంద్‌లో భాగంగా పోలీసులకు, టీడీపీ నాయకులకు మధ్య తోపులాటలు జరిగాయి. సీఎం డౌన్ డౌన్ అంటూ టీడీపీ నాయకులు నినాదాలు చేశారు. దీంతో వారిని పోలీసులు అరెస్టు చేసి అనంతరం విడుదల చేశారు. చెదురుముదురు సంఘటనలు మినహా బంద్ ప్రశాంతంగా సాగింది.





కడప, అన్నమయ్య జిల్లాల్లో బంద్‌లో పాల్గొన్న టిడిపి నేతలు

### జగ్గయ్యపేటలో టిడిపి బంద్ ప్రశాంతం

### -నిరసన ప్రద్రర్శన ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** స్కిల్ డెవలప్‌మెంట్ పథకంలో భారీ కుంభకోణం జరిగిందనే నేరంపై మాజీ సిఎం, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును పోలీసులు అరెస్ట్ చేయటంపట్ల నిరసన వ్యక్తంచేస్తూ తెలుగుదేశం పార్టీ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో సోమవారం బంద్ ప్రశాంతంగా జరిగింది. పార్టీ శ్రేణులు బంగారం కొట్ల కూడలి నుండి నిరసన ర్యాలీని పురవీధుల్లో నిర్వహించేందుకు పెద్ద సంఖ్యలో ముందుకు రాగా పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీకి అనుమతి లేదని చట్టప్రకారం కేసు నమోదు చేయవలసి వస్తుందని వారించారు. అయితే తొలుత పట్టణ పార్టీ నాయకులు టిడిపి జెండాలతో ప్రధాన రహదారుల్లో పాదయాత్రచేస్తూ దుకాణాలు మూయించారు. స్వచ్ఛందంగా దుకాణాలు మూతపడగా కొన్ని దుకాణాలు తెరిచి ఉండటం, ఎల్‌ఐసి, బ్యాంక్‌లు కూడా తెరుస్తుండటాన్ని గమనించి బంద్‌లో భాగస్వాములు కావాలని పార్టీ నాయకులు కోరటంతో వాటిని కూడా మూసివేశారు. బంద్ కార్యక్రమానికి మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నాయకత్వం వహించారు. కార్యక్రమాల్లో టిడిపి నాయకులు శ్రీరాం ధనుంజయ, సాయిప్రసాదు, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, యలమంచిలి రాఘవేంద్ర, గట్టిడి దుర్గాప్రసాదు, నూకల కుమారరాజ, కంచేటి గీతారాణి, క్రి చిన్నా తదితరులు పాల్గొన్నారు.





జగ్గయ్యపేట బంద్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు. మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్.

# జీవన గమనానికి యూనివర్సిటీలే వేదికలు

## ఎఎన్‌యు విద్యార్థులు గ్లోబల్ లీడర్లుగా ఎదగాలి: వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవంలో సజ్జల రామకృష్ణారెడ్డి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు11, ప్రభాతవార్త:** యూనివర్సిటీ విద్య తరువాత జీవితంలో స్థిరపడతారని, ఇక్కడ తీసుకునే నిర్ణయాలు జీవన గమనానికి దారులు వేస్తాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యవహారాల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 46, 47వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సోమవారం ఇక్కడి డైక్మన్ ఆడిటోరియంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈవేడుకలను జ్యోతి వెలిగించి ప్రారంభించిన సజ్జల ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ 40ఏళ్ళ క్రితంతో పోల్చుకుంటే విద్యా రంగంలో సమూల మార్పులు వచ్చాయన్నారు. గడిచిన 4ఏళ్ళగా రాష్ట్రంలో విదా ్యరంగం బలోపేతం అయ్యిందని వివరించారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి నూతన ప్రణాళికలతో విద్యను ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఎల్‌కెజి నుండి పీజి వరకు గతంతో పోల్చుకుంటే అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రపంచంలో ఉన్న ఉత్తమ యూనివర్సిటీలలో చదువుకునే రాష్ట్ర విద్యార్థుల కోసం రూ.కోటి వరకు ఖర్చు చేస్తున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యను అనుసందానం చేసి అందరికి అందుబాటులోకి తెచ్చారన్నారు. ఎన్ఇపి



జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభిస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి

అమలుచేసి 3వ తరగతికే సబ్జెక్ట్‌ను బోదించే టీచర్లను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రమశిక్షణగల వర్సిటీగా నిలుస్తుందని వీసి ఆచార్య రాజశేఖర్, ఇతర పాలనాధికారులను అభినందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధిలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేగంగా ముందుకుసాగ తుందన్నారు. ఒకే కళాశాల నుంచి నేడు 6కళాశాలలుగా మారి గ్రామీణస్థాయిని మించి గ్లోబల్ స్థాయికి ఎదుగుతుందన్నారు. 47ఏళ్ళలో బోదన, పరిశోధనా, సమాజ సేవ రంగాలలో విద్యార్థులు ఉన్నతులుగా ఎదుగుతున్నారన్నారు.

ఈ ఏడాది ద వీక్ అనే పత్రిక అందించిన ర్యాంకుల్లో ఇండియాలోనే 15వ స్థానంలో నిలిచిందన్నారు. ఇన్నోవేషన్ ఆఫ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీరైట్స్ కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటుచేసి ఆధునిక సమాజహిత పరిశోధనలు చేసే అధ్యాపకులకు ఒక్కొక్కరికి రూ.2లక్షలు చొప్పున సీడ్‌మనీ కేటాయించినట్లు పేర్కొన్నారు.

ఈక్రమంలో పలు రంగాల్లో నిష్ణాతులైన వారిని గుర్తించి వారి ప్రతిభకు పురస్కారం అందిస్తున్నామన్నారు. పురస్కార గ్రహీతలు వర్సిటీకి, సమాజానికి సాంస్కృతిక వారధులుగా నిలవాలని ఆకాంక్షించారు. మాజీ వీసి ఆచార్య వి.బాలమోహన్ దాస్ మాట్లాడుతూ తాను 13వ వీసిగా ఉన్నప్పుడు ప్రతిభాపురస్కారాలు అందించే స ంప్రదాయం ప్రారంభించామని, దీనిని కొనసాగించడం సంతోషంగా ఉందన్నారు. పురస్కార గ్రహీతలు వర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్‌లుగా నిలవాలని సూచించారు. ఈ ఈ వేడకల్లో వర్సిటీ నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు చేసిన అధ్యాపకులకు బహుమతులు అందించారు.

రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, సిడిఇ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, ఓఎస్‌డి ఆచార్య కె.సునీత, కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్స్, అధా ్యపకులు పాల్గొన్నారు.

## విషసంస్కృతికి తెరతీసిన జగన్: ధూళిపాళ్ల నరేంద్ర



**అమరావతి,సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి సిఎం అయిన నాటి నుంచిరాష్ట్రంలో విష సంస్కృతికి తెరలేపాంని, ప్రజావ్యతిరేక ప్రభుత్వవిధానాలపై పోరాడే నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని తెదేపా సీనియర్ నేత దూళిపాళ్ల నరేంద్రకుమార్ విమర్శించారు. సోమ వారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా పాటుపడిన చంద్రబాబుపై అక్రమ కేసులు దుర్మార్గం అన్నారు. యువతకుఉపాధి అవకాశాలు కల్పించాలని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయటం చంద్రబాబు చేసిన తప్పా అని ప్రశ్నించారు. మానవ వనరుల అభివృద్ధికి సీమెన్స్ ప్రాజెక్టుకు రూపకల్పన చేశామని, తెదేపా ప్రభుత్వ 2014 నుంచి 2019 మధ్య 2.13 లక్షల మందికి శిక్షణ ఇస్తే. జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇదే ప్రాజెక్టును ఉపయోగించు కుని 21 వేల మందికి శిక్షణ ఇచ్చిందన్నారు.12 సిబిఐ, ఈడీ కేసులుండి 52 వారాలుగాకేసులు నడవకుండా తప్పించుకుని జగన్‌రెడ్డి తిరుగుతున్నాడని అన్నారు. వ్యవస్థలను ఆయన మ్యానేజ్ చేస్తున్నారా? మేం మ్యానేజ్ చేస్తున్నామా అని అన్నారు.

## నేరం బయటపడినా, చంద్రబాబు సిగ్గులేకుండా వ్యవహారిస్తున్నారు: సజ్జల



**విజయవాడ,సెప్టెంబరు11, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ స్కామ్‌లో నేరం బయటపడినా ,చంద్రబాబు సిగ్గులేకుండా వ్యవహారిస్తున్నారని ఏపీ ప్రభుత్వ సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.ఈ కుంభకోణానికి రూపకర్త, నిర్మాత, దర్శకత్వం అన్ని చంద్రబాబేనన్నారు. మీడియాతో సజ్జల మాట్లాడుతూ ఈ కేసులో చంద్రబాబు బలమైన సాక్ష్యాధారాలున్నందునే ఏసీబీ కోర్టు రిమాండ్ విధించారన్నారు,ఈ కేసులో ఏడాదిన్నర కిందట ఈ కేసు దర్యాప్తు మొదైలందన్నారు.తీగ లాగితే దొంక కదలిందన్నారు.చేసిన నేరానికి సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా చంద్రబాబు కుమారుడు,దత్తపుత్రుడు వ్యవహా రించారని సజ్జల విమరి ్శంచారు.ఇవాళ చంద్రబాబును రిమాండ్‌కు పంపడంమ పెద్ద విషయంగా మేము భావించడం లేదన్నారు.దర్యాప్తు ప్రక్రియలో అదొక భాగమన్నారు. ఇందులో రుజువు చేయాల్సి ఉందన్నారు.ఆధారాలు బలీయంగా ఉన్నాయి.కాబట్టి నేరారోపణ రుజువుతుందన్నారు.అరెస్ట్ట సమయంలో ఏదో జరుగబోతుందని టీడీపి వాళ్ళు డ్రామాలు చేసారన్నారు.రూ.370 కోట్లు ప్రభుత్వ సొమ్మును నేరుగా షెల్ కంపెనీలకు పంపించారన్నారు.ఆ సొమ్ము అక్కడ్నించి మళ్ళీ చంద్రబాబు వద్దకు చేరిందన్నారు.స్కిల్ వ్యవహారంలో చంద్రబాబు పూర్తిగా తన కిందనే పెట్టుకున్నాడు. సీఎస్,ఆర్థిక కార్యదర్శి తదితర అధికారులు కుడా అప్పటి సీఎం చం ద్రబాబు చెబుతేనే చేసామని స్పష్టం చెప్పారు. ఇంత భారీ కుంభకోణం ఎక్కడా జరుగలేదన్నారు.ఇదంతా బహిరంగ సత్యమని,ఈ విషయంలో చంద్రబాబు నోటీసు ఇచ్చారా లేదా అనే విషయం తెలియకుండా సీపీఐ.బిజెపీ నేతలు వ్యాఖ్యానించడం సరికాదన్నారు.

## చంద్రబాబుకు భయం...పతనం ప్రారంభం

### టిడిపి బంద్ ప్రకటిస్తే...హెరిటేజ్ కూడా మూతపడలేదు

### చంద్రబాబు జైలుకు వెళ్ళితే ఎల్లో బ్యాచ్ విలవిలాడిపోతుంది

### -రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**తిరుపతిరూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** చంద్రబాబునాయుడికి భయం...పతనం ప్రారంభమైనాయని, బాబు ఆరోగ్యంగా ఉండి మరెన్నో కేసులు ఎదుర్కోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆకాంక్షించారు. సోమవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు చేసిన స్కామ్‌లన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తాయని, టిడిపి బంద్‌కు పిలుపునిస్తే కేవలం హెరిటేజ్ కూడా మూతపడలేదని ఏద్దేవ చేసారు. బాబు కాంగ్రెస్‌తో కుమ్మక్కై జగన్మోహన్‌రెడ్డిని 16 నెలలు పాటు అన్యాయంగా జైలులో పెట్టిన సంగతిని గుర్తు చేసారు. చంద్రబాబు అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతికి పాల్పడి కోర్టులో స్టే తీసుకుంటే అది సక్రమం...పక్కాగా స్కాం చేసి ఇరుక్కుంటే మాత్రం అది అక్రమం అని ఎల్లో మీడియా ఉదరకోడుతుందన్నారు. ఎన్.టి.ఆర్.కు వెన్నుపోటు పొడవడం, ఓటుకు నోటు కేసులో అనేక మీడియా సంస్థలు మద్దతు పలికాయ, స్కిల్ స్కాంలో పక్కా ఎవిడెన్స్‌తోనే సిఐడి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఏపి.ఫైబర్ గ్రిడ్‌పై కూడా విచారణ జరుగుతుందన్నారు. బిజెపి అధ్యక్షరాలు పురంధేశ్వరి కూడా చంద్రబాబు టీమ్‌లో చేరారన్నారు. బెయిల్, హౌస్ అరెస్ట్ లాంటివి అనేక ఫిటిషన్లు వేసారని, భగవంతుడు వీరి పాపాలు పండేలా చూసాడన్నారు. చంద్రబాబుకు భయం అంటే ఎమిటో..పతనం అంటే ఎమిటో సి.యం. జగన్ రుచి చూపించాడన్నారు.

## దేశంలో అతిపెద్ద ఆర్థిక ఉగ్రవాది చంద్రబాబు

### చంద్రబాబు జీవితకాలం జైల్లో ఉండేలా తప్పులు చేసారు: మంత్రి ఆర్కే రోజా



**తిరుపతిరూరల్, సెప్టెంబర్11 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేశంలోనే అతిపెద్ద ఆర్థిక ఉగ్రవాదని, ప్రజాధనాన్ని దోచుకున్న ఘనత బాబుకే దక్కుతుందని రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా ఆరోపించారు. సోమవారం మీడియా సమా వేశంలో మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు పూర్తిగా అవినీతిలో కూరుకుపోయాడని... ఆయన చేసిన తప్పులకు జీవితకాలం జైల్లో ఉన్నా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. రూ.241 కోట్ల రుపాయాల స్కిమ్ స్కామ్‌లో పాత్రధారి, సూత్రధారి చంద్రబాబే అన్నారు.చంద్రబాబు అవినీతిపై దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్, ఉత్తపుత్రుడు లోకేష్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పవన్‌కు పోత్తు కోసం బిజెపి కావాలి....ఫ్యాకేజి కోసం టిడిపి కావాలని దుయ్యబట్టారు. ప్రశ్నించాడానికే పార్టీ పెట్టానని చెప్పే దత్తపుత్రుడికి చంద్రబాబు అవినీతిపై ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. జనసేన పార్టీని చంద్రసేనగా మార్చేసాడన్నారు. బిజెపి బంద్‌కు సపోర్టు చేయకున్న పవన్ ఎందుకు మద్దతు ఇచ్చారని ప్రశ్నించారు. సీనియర్ నేత ముద్రగడ పద్మనాభంను ఇబ్బంది పెట్టిన సమయంలో పవన్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. మీ అన్నయ్య చిరంజీవిని ఎయిర్ పోర్టులో అడ్డుకున్న సమయంలో రోడ్డుపై దొర్లని పవన్, చంద్రబాబు అరెస్ట్ చేస్తే రోడ్డు దొర్లుతూ నానా హంగామా చేయడం ప్రజలందరూ నిశితం గమనిస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి బంద్‌కు ప్రజల నుండి ఎలాంటి మద్దతు లభించలేదని...బంద్ కాదు బొంద అని ఏద్దేవ చేసారు. స్కిల్ స్కాంలో అచ్చెనాయుడు, లోకేష్ కూడా అరెస్ట్ కావడం తథ్యమని మంత్రి రోజా అన్నారు. తమ పార్టీకి న్యాయ వ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందన్నారు. ఖైదీ నెంబర్ 7691 చంద్రబాబునాయుడు అరెస్ట్ చేసి పోలీసు, న్యాయ వ్యవస్థలు భావి తరానికి సందేశాన్ని ఇచ్చాయన్నారు. తప్పు చేస్తే ఎవరైన జైలుకు వెళ్ళాల్సిందే అనే విషయాన్ని గుర్తు చేసాయన్నారు. చంద్రబాబునాయుడు తప్పులని ఒక్కొక్కటిగా వెలికితీస్తే జీవిత కాలం జైల్లోనే ఉండే పరిస్థితి ఉందన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం కఠిన చట్టాలు

### యువత పక్కదోవపట్టకుండా వారికి ఉపాధి,ఉద్యోగాల కల్పన, మాదక ద్రవ్య విమోచన కేంద్రాలపై విస్తృత ప్రచారం చేయాలి: సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు11, ప్రభాతవార్త ప్రతినిధి:** మాదక ద్రవ్యాలు,మత్తు పదార్ధాలపట్ల యువత ప్రభావితం కాకుండా అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలని సీఎం జగన్ ఆదేశించారు.ఈ విషయంలో ఎలర్ట్‌గా వ్యవహరించాలన్నారు.ఈ క్రమంలోనే రాష్ట్రంలో మత్తు పదార్ధాలు,మాదక ద్రవ్యాల నియంత్రణ దిశలో సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ఏపీ ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుంది.ఇందు కోసం ప్రత్యేక చట్టాలను అమలులోకి తీసుకుని వస్తోంది.గంజాయి పెంపక ప్రదేశాల్లో మెరుపుదాడులను నిర్వహించి వాటిని తొలిగిస్తోంది.అంతే కాకుండా లిక్విడ్ గంజాయి తయారీ కేంద్రాలను తొలిగించేందుకు చర్యలు చేపట్టింది.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలకాదేశాలను అనుసరించి విశ్వవిద్యాలయాలు,ఇంజినీరింగ్,ఇతర సాంకేతిక కళాశాలల దగ్గర ప్రత్యేకంగా నిఘాను పెట్టారు.మత్తు,మాదక ద్రవ్యాలకు యువత బానిసలు కాకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన విమోచన కేంద్రాలను కచ్చితంగా పనిచేసే దిశలో చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.రాష్ట్రాన్ని మత్తు పదార్ధాల ఉత్పాదక,రవాణా కేంద్రంగా విపక్షాలు చేస్తున్న విషప్రచారాలను తిప్పికొట్టండి సమాచారశాఖ అధికారుల నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి పలు మార్గదర్శకాలు జారీ చేసారు.గంజాయి.మాదక ద్రవ్యాలకు సంబంధించి ఎవ్వరిని ఉపేక్షించవద్దని ఆదేశించారు. రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, పాడేరు, రాజమండ్రి,కాకినాడ, విజయవాడ,గుంటూరు, ఒంగోలు,నెల్లూరు,కడప, కర్నూలు,అనంతపురం,ఏలూరు తిరుపతిల్లోని జీజీహెచ్‌లో వీటిని ఏర్పాటు చేసారు.ప్రజలకు ప్రభుత్వం విద్యా,వైద్యాలను ఉచితంగా అందించడం ద్వారా మంచి వ్యవస్థను నిర్మాణం చేయగలుగుతుందని అధికారులతో సీఎం జగన్ వ్యాఖ్యానించారు.మాదక ద్రవాృలకు అలవాటు పడిన వారిని సాధారణ జీవన విధానంలోకి తీసుకునిరావాలన్నారు.ఈ క్రమంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను క్రియాశీలకంగా అమలు చేయాలని అధికారులకు సీఎం జగన్ మార్గదర్శనం చేసారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన 15 మాదక ద్రవ్య విమోచనా కేం ద్రాలు సాధిస్తున్న ఫలితాలపై సంబంధింత అధికారుల అప్డేట్ సమాచారాన్ని తనకు అందించాలన్నారు.గంజాయి,మత్తు వంటివాటికి అలవాటైన యువతను గురి_స్తే,వారికి మార్గదర్శనం చేసి వెంటనే వారి



పరిస్థితిని బట్టి మాదక ద్రవ్యాల విమోచక కేంద్రాలకు తీసుకుని వెళ్ళారన్నారు.గంజాయి సేవించే వారిని గుర్తించే ప్రాంతాల్లో పూర్తి నిఘా ఉంచాలన్నారు.ఎక్కడక్కడా విషయంలో అలసత ్వం సరికాదన్నారు.ఆయా ప్రాంతాల్లో అనుమానితులను తీసుకుని,వారికి కౌన్సిలింగ్ ఇవ్వాల న్నారు. ఎన్నిసార్లు కేసులు పెట్టినా గంజాయి వ్యాపారాన్ని మానని వారి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అవసరమైన వారికి ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలన్నారు.మాదక ద్రవ్య విమోచన కేంద్రాలపై విస్తృత ప్రచారం జరగాలనా ్నరు.రాష్టంలో మాదక ద్రవ్యాల రవాణను నియం త్రించడంతో పాటు,వీటికి ఆకర్షితులైన యువతను సామాన్యజీవితంలోకి తీసుకుని రావాలనా ్నరు.అందుకు అనుగుణంగా వారికి తగిన వైద ్యం,అవగాహన కల్పించడం అవసరమన్నారు. మత్తు పదార్ధాలు,మాదక ద్రవ్యాల విమోచకచర్యల విషయంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాల న్నారు. మత్తు పద్దార్ధాల ఉత్పత్తి,రవాణా తదితరంశాలను తీవ్రంగా పరిగణించాలన్నారు.మాదక ద్రవ్యాల అక్రమ రవాణా.విక్రయంపై పోలీసులు,ఎక్సైజ్‌శాఖ పూర్తి స్ధాయిలో నిఘాను అమలు చేయాలన్నారు.యువత మత్తు పదార్ధాలు,,మాదక ద్రవ్యాలకు బారిన పడుతున్న పరిస్ధితులపై అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయా శాఖల ఆదేశించారు.మాదక ద్రవ్యాలకు సంబంధించిన అంశాలపై పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏదైనా విద్యాసంస్ధలో డ్రగ్స్ వాడకం సమాచారం వస్తే స్పందించాలన్నారు.వెంటనే ఆ కాలేజి,విశ్వవిద్యాలయాన్ని మ్యాపింగ్ చేయాలన్నారు.విద్యాసంస్ధల్లో మాదక ద్రవా ్యల ఆనవాళ ్ళ ఉండకూడదన్నారు,పోలీసులు ఈ విషయాన్ని సవాల్‌గా స్వీకరించాలన్నారు.

# 2024లో గెలుపు మనదే: అందరూ సమష్టిగా పనిచేయండి

### పార్టీనేతలకు రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి దిశానిర్దేశం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** అందరూ సమిష్టిగా పనిచేసి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ దక్షిణ కోస్తా జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా పార్టీ సమీక్ష సమావేశంలో భాగంగా సోమవారం ఒంగోలులో పార్టీ నాయకులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం పార్టీ నియోజకవర్గ స్థాయి వ్యవహారాలు తదితర అంశాలపై వారితో చర్చించారు. జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. ప్రకాశం జిల్లాలో పార్టీ బలంగా ఉంది. జిల్లాలో కొండపి నియోజకవర్గంతో సహా మళ్లీ అన్ని నియోజకవర్గాల్లో పార్టీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ కోలుకునే పరిస్థితి లేదని, 2024 ఎన్నికల్లో వైసీపీ మళ్లీ అధికారం లోకి వస్తుందని వారికి వివరించారు. నియోజకవర్గాల్లో ద్వితీయ, తృతీయ స్థాయి నాయకులతో ఎప్పటికప్పుడు



సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయండి, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందిం చాల్సి న బాధ్యత ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల పార్టీ ఇన్‌ఛార్జ్‌ల మీద ఉందన్నారు. వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, ఈ మూడు వ్యవస్థలను సమన్వయం చేసుకుంటూ అర్హులన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చాల్సిన బాధ్యత ఎమ్మెల్యేల మీదనే ఉందని, వారికి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నారని, రాజకీయంగా పదువులను కల్పించారని అన్నారు. దొంగ ఓటర్ల విషయంలో జాగ్రత్త వహించాలని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలని, తన స్థాయిలో పరిష్కారానికి కృషి చేస్తానని లేని పక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. పార్టీ గెలుపు కోసం పలు అంశాలపై వారికి దిశా నిర్ధేశం చేశారు. సోమవారం ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్, దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, తదితరులు సమావేశం అయ్యారు.

# అసలు ఆర్థిక నేరస్థుడు జగనే

### రూ.5వేల కోట్లను ఇడీ అలాచ్ చేసిన సంగతి ప్రజలు మర్చిపోలేదు

### ప్రజాస్వామ్య రక్షణ జరగకపోతే రాష్టానికి విముక్తి ఉండదు

### లండన్ నుంచి వస్తున్న జగన్‌కు రిటర్న్‌గిఫ్ట్‌గానే చంద్రబాబు అరెస్టు

### స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏవిధమైన పసలేదు

### -మీడియా సమావేశంలో టిడిపి నేత యనమల' ఆరోపణ

**అమరావతి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** అసలు ఆర్థిక నేరస్థుడు జగన్‌రెడ్డి అని,ఎలాంటి ఆధారాలులేకుండా ఫ్యాబ్రికేటెడ్ రిపోర్టులతో చంద్రబాబును అక్రమంగా అరెస్టు



చేశారని శాసన మండలి పక్షనేత, సీనియర్ తెదేపా నాయకులు యనమల రామకృష్ణుడు అన్నారు. చంద్రబాబును ఒక్కరోజైనా జైలులో పెట్టాలనే ఆత్రుత తప్ప కేసులో పసలేదన్నారు. సోమవారం పార్టీ జాతీయ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. చంద్రబాబును ఆర్థిక నేరస్థుడిగా చిత్రీకరించేందుకు వైకాపా యత్నిస్తోందని అన్నారు.. అసలు ఆర్థిక నేరస్థులు ఎవరు? 16 నెలలు జైలులో ఉండి, బినామీ ట్రాన్సాక్షన్స్ చేసుకుని లక్ష కోట్ల అవినీతికి జగన్‌రెడ్డి పాల్పడ్డారన్నారు.. మేం పెట్టిన అభియోగాల్లో జగన్‌రెడ్డి రూ.43 వేల కోట్ల అవినీతి చేశారని సిబిఐ తేల్చిందన్నారు.. ఇవన్నీ ఆర్థిక నేరాలే అన్నారు.. క్విడ్ ప్రోకో ద్వారా రాష్ట్ర సంపదను దోచేసిన వ్యక్తి ఆర్థిక నేరస్థుడా? లేక నిజాయితీగా 14 ఏళ్లు సిఎంగా పనిచేసి, ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తా? అని ప్రశ్నించారు. చంద్రబాబుపై ఎలాంటి మచ్చలేదన్నారు.. ఆర్థిక నేరస్థులు హత్య చేసిన వారికంటే ప్రమాదకరమని జగన్‌రెడ్డి విషయం సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని అన్నారు. ఇలాంటి వారి కేసుల విషయ ఏడాదిలోనే తేల్చి శిక్షిచాలని సుప్రీం చెప్పిందన్నారు. ఇపుడు కేసులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయో అర్థం కావటం లేదనానరు.. ఏ పదవి లేకుండానే తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని లక్ష కోట్లు దోచేసిన జగన్‌రెడ్డి జీవిత చరిత్ర అంతా అవినీతిమయమే అన్నారు.. ఆయన అఫిడవిట్ చూస్తేనే ఎంత ఆస్తిపెరిగిందో అర్థమవుతుందన్నారు.. దీనిపై ఎందుక సమాధానం చెపరు? అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డికి సంబంధించిన రూ.5వేల కోట్లను ఈడీ అలాచ్ చేసిందన్నారు.ఇంత ఆస్తి ఎలా సంపాదించారో వైకాపా నేతలు, 'సజ్జల' చెప్పాలన్నారు. 2019లో జగన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఈ నాలుగున్నర ఏళ్లలో దాదాపు రూ.2.50 లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని అన్నారు ఈ డబ్బు ఎక్కడుందో జగన్‌రెడ్డి చెప్పాలన్నారు. ఆర్థిక నేరస్థుడు ఎవరో సిబిఐ, ఇతర విచారణ సంస్థలు చాలా స్పష్టంగా చెప్పాయన్నారు. దీనికి సజ్జల, వైకాపా నేతలు సమాధానం చెప్పాలన్నారు. 16 నెలలు జైలులో ఉండటంతో చంద్రబాబును కూడ ఒక్కరోజైనా జైలులో పెట్టాలనే ఆత్రుత తప్ప స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏవిధమైన పసలేదన్నారు.. కేసు కావాలని ఫ్యాబ్రికేట్ చేశారన్నారు.. సిఐడి ఇచ్చిన రిపోర్టు ఫ్యాబ్రికేటెడ్ అన్నారు. సిఐడిని జేబుసంస్థగా మార్చుకుని అరెస్టు చేశారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ యాక్టివిటీకి, ప్రభుత్వ యాక్టివిటీకి సంబంధం లేదనానరు.. కార్పొరేషన్‌కుఏమైనా డబ్బు కావాలంటే ఇస్తుందని, యాక్టివిటీస్ ఉంటే కార్పొరేషన్‌కు, సీమెన్స్‌కు సంబంధం ఉంటుందన్నారు. అంతే తప్ప చంద్రబాబు సిఎంగా ఉన్నారు కాబట్టి కార్పొరేషన్ యాక్టివిటీస్ మొత్తం చంద్రబాబు చేయించారనే విధంగా రిమాండ్ రిపోర్టు రాశారన్నారు. ఇది ఏవిధంగా సస్టైన్ కాదన్నారు. జగన్‌రెడ్డి లండన్ ఎందుకు వెళ్లారు? సోమవారం తిరిగొస్తున్న ఆయనకు రిటర్న్‌గిఫ్ట్‌గా చంద్రబాబును అరెస్టుచేశారు తప్ప ఇందులో ఎలాంటి ఆధారాలు లేదన్నారు. 73 ఏళ్లఉన్న వ్యక్తి, జాతీయస్థాయిలో గుర్తింపు పొందినవ్యక్తి రాష్టాభివృద్ధిని కోరే వ్యక్తి పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జగన్‌రెడ్డి బినామీ ట్రాన్సక్షన్స్ తనవద్ద ఉన్నాయని సందర్భం వచ్చినపుడు బయటపెడతామన్నారు. 12 సిబిఐ కేసుల్లో నిందితుడిగా ఉన్న జగన్‌రెడ్డి తరపున సజ్జల మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని, తెదేపా అధికారంలోకి రాగానే అందరి భరతం పడతామన్నారు. ప్రజాస్వామ్య రక్షణ జరగకపోతే రాష్టానికి విముక్తి ఉండదని ప్రజలు గ్రహించాలన్నారు. రాష్ట్రబంద్‌ను విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు. జగన్‌రెడ్డి ఇంటికి వెళ్లటం ఖాయం అని అన్నారు.

# కుప్పంలో ఉద్రిక్తతల నడుమ బంద్ ..

### ఆర్టీసీ బస్సుల అద్దాలు ధ్వంసం

### రోడ్డుపై పడుకుని ఎమ్మెల్సీ డా॥ కంచర్ల నిరసన..

### బంద్‌కు జనసేన మద్దతు

### రహదారుల్లో భారీగా చెట్లు కూల్చివేత !!

**కుప్పం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంలో సోమవారం తలపెట్టిన బంద్ కార్యక్రమం ఉద్రిక్తతల మధ్య ముగిసింది. కుప్పం డిపో నుంచి ఆర్టీసీ బస్సులు బయటకు రాగా గుర్తు తెలియని వ్యక్తులు బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. మరో పక్క ఎమ్మెల్సీ, కుప్పం కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఆర్టీసీ అధికారుల తీరుకు నిరసనగా రోడ్డుపై పడుకుని నిరసన తెలిపారు. ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు తెరచుకోలేదు. కాగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన బంద్‌కు జనసేన నేతలు కూడా మద్దతు పలికి బంద్‌లో పాల్గొన్నారు. సిఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. కుప్పంలో చాలావరకు దుకాణదారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. పలు ప్రభుత్వ కార్యాలయాలను సైతం నాయకులు దగ్గరుండి మూయించారు. కాగా పలువురు తెదేపా నేతలను ఉదయమే పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడ ం, మరికొందర్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బంద్‌లో భాగంగా జాతీయ రహదారులపై గుర్తు తెలియని వ్యక్తులు భారీగా చెట్లను కూల్చివేశారు. అర్బన్ సిఐ శ్రీధర్ కుప్పం సమీపంలో రోడ్డుపై పడ్డ వృక్షాలను తొలగించి ట్రాఫిక్ క్లియర్ సాయంత్రం వరకు బంద్ విజయవంతంగా కొనసాగింది. అలాగే మండలంలోని మల్లానూరులో సైతం దేశం నేతలు పెద్ద ఎత్తున బంద్ చేపట్టారు. పలువురు దుకాణదారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసేశారు.



రోడ్డుపై పడుకుని నిరసన తెలుపుతున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, బంద్‌తో బోసిపోయిన జాతీయ రహదారి

## బిర్యాని తినడానికి వెళ్తే.. కొట్టి చంపేశారు


### పంజాగుట్ట మెరీడియన్ రెస్టారెంట్‌లో దారుణం

### ఎక్స్‌ట్రా పెరుగు అడిగినందుకు వినియోగదారుడిపై దాడి

### ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాధితుడి మృతి



**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** నగరంలోని పంజాగుట్టలో దారుణం చోటు చేసుకుంది. ఎక్స్‌ట్రా పెరుగు ఓయువకుడి ప్రాణం తీసింది.హోటల్‌లో బిర్యానీ తినేందుకు వెళ్ళిన యువకుడు సిబ్బందిని ఎక్స్‌ట్రా పెరుగు అడగటం తో వివాదం మొదలైంది. ఆ తర్వాత హోటల్ సిబ్బంది దాడి చేయడంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు,. వివరాల్లోకి వెళ్తే ..పాతబస్తీ చాంద్రాయణగుట్టకు చెందిన లియాకత్ అనే యువకుడు పంజాగుట్ట మెరిడియన్ హోటల్‌లో ఆదివారం రాత్రి బిర్యాని తినేందుకు వెళ్ళాడు. బిర్యానీ అర్డర్ ఇవ్వగా..హోటల్ సిబ్బంది తెచ్చి ఇచ్చారు. ఆతర్వాత అతడు ఎక్స్‌ట్రా పెరుగుతీసుకురావాలని హోటల్‌సిబ్బందిని అడిగాడు. ఈక్రమంలో హోటల్ సిబ్బందికి, లియాకత్ మధ్య గొడవ మొదలైంది. దీంతో లియాకత్‌పై సిబ్బంది విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న పంజాగుట్ట పోలీసులు హోటల్‌కు చేరుకున్నారు. లియాకత్‌తోపాటు మెరిడియన్ హోటల్ సిబ్బందిని స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతుండానే లియాకత్ ఉన్నట్లుండి స్పృహతప్పి పడిపోయాడు. వెంటనే స్థానికంగా ఉన్న డెక్కన్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మరణించాడు. దీంతో పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. విషయం తెలుసుకున్న మృతుడి బంధువులు డెక్కన్ హాస్పిటల్ దగ్గరికి చేరుకుని ఆందోళనకు దిగారు. దాడి జరిగిన వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లకుండా పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లడంతోనే లియాకత్ మృతి చెందాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రెహమత్‌బేగ్ పోలీసులతో మాట్లాడి యువకుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కేసు నమోదు చేసుకున్న పంజాగుట్ట పోలీసులు మెరిడియన్ హోటల్ సిబ్బందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



# ఆగస్టు 15న పుష్ప2 ...

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం పుష్ప దిరైజ్..ఎంతటి సంచలన విజయం సాధించిందోతెలిసిందే.. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. అల్లు అర్జున్‌కెరీర్‌లోనేఅతిపెదనద హిట్‌గా నిలిచింది.. తనకు జాతీయ అవార్డు తెచ్చిపెట్టింది కూడ. దీనికి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న పుష్ప2 ద రూల్ చిత్రంపై భారీ అంచనాలుఏర్పడ్డాయి... ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. యూనిట్ సోమవారం గుడ్ న్యూస్ చెప్పింది.. పుష్ప2 చిత్రం 2024 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు.. వరల్డ్‌వైడ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే వేర్ ఇన్ పుష్ప వీడియో సినిమాపై అంచనాలు పెంచేసింది.




## నందమూరి కళ్యాణ్‌రామ్ 'డెవిల్' లో 'నైషధ'గా సంయుక్త

టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగానటిస్తున్న తాజా చిత్రం డెవిల్.. ఈ మూవీలో ఆయనకు జోడీగా సంయుక్తనటిస్తోంది.. సోమవారం ఆమెపుట్టిన రోజు సందర్భంగా ఆమె పోషించిన పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు.. కొబ్బరికాయ, పువ్వులు అన్నింటినీ తీసుకుని గుడిలో పూజకు వెళుతున్న అమ్మాయిగా మంచి లుక్‌లో ఆకట్టుకుంటోంఇ.. పాన్ ఈచిత్రం తెలుగు, కన్నడ, తమిళ, హిందీ, భాషల్లో విడుదలకానుంది.దేవాన్ష్ నామా సమర్పకుడిగా ఉన్నారు. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక,నిర్మాతగా ఈసినిమాను రూపొందిస్తున్నారు

# శ్రీలంక షెడ్యూల్ స్టార్ట్

విక్టరీ వెంకటేష్ 75వ చిత్రం సైంధవ్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి.. హిట్ వర్స్ ఫేమ్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకట్ బోయనపల్లి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రం కీలక షూటింగ్ షెడ్యూల్‌ను శ్రీలంకలో ప్రారంభించారు. ఇందులో టీమ్‌ముఖ్యమైన టాకీ భాగాన్ని ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్‌లతో పాటు ఒక



పాట కోసం కొన్ని మాంటేజ్‌లును చిత్రీకరిస్తున్నారు. వెంకటేష్‌తో పాటు సినిమాలోని నటీనటులు షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ప్రమోషన్స్ లోభాగంగా వెంకటేష్,నవాజుద్దీన్ సిద్ధిఖీ , ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా , సారా, జయప్రకాష్ క్యారెక్టర్ పోస్టర్లను గతంలోనే విడుదల చేశారు.. ఈసినిమా కథ పూర్తిగా 8 పాత్రల చుట్టూనే తిరుగుతుంటుంది.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. పాన్‌ఇండియా మూవీ సైంధవ్‌అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న విడుదల కానుంది.

# పాలిక్ దర్శకత్వంలో పీరియాడిక్ చిత్రం

టాలెంటెడ్ దర్శకుడు పాలిక్ ..తాజాగా తన దర్శకత్వంలో బిఎస్ఆర్‌కె క్రియేషన్స్, రావుల రమేష్ క్రియేషన్స్ , పాలిక్ స్టూడియోస్ సంయుక్తంగా ప్రొడక్షన్ నెం2 చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బోగి సుధాకర్, రావుల రమేష్ నిర్మాతలు. ఈచిత్రం సోమవారం ఫిలింనగర్‌లో దైవసన్నిధానంలో పూజా



కార్యక్రమాలతో ప్రారంభమైంది.. ముఖ్యఅతిథులుగా నిర్మాత దామోదర్‌ప్రసాద్ తొలిసన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. తెలుగు ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. తుమ్మలపల్లి రామసత్యనారాయణ స్క్రిప్టును అందించారు.. గూడ రామకృష్ణ గౌరవ దర్శకత్వం వహించారు.. నిర్మాత మాట్లాడుతూ, అక్టోబర్ నెలలో రిలీజ్ చేయటానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు.. మంచి పీరియాడికల్ మూవీ అన్నారు.. మిత్రుడు సుధాకర్‌గారితో కలిసి నిర్మిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో మరో నిర్మాత భోగి సుధాకర్, తోటపల్లి సాయినాథ్, సినిమాటోగ్రాఫర్ వెంకట్, గబ్బర్‌సింగ్ బ్యాచ్, హీరోయిన్ అనుశ్రీ మాట్లాడారు.

# 'చాంగురే బంగారు రాజా' ను ఎంజాయ్ చేస్తారు

మాస్ మహారాజా రవితేజ ప్రొడక్షన్ బ్యానర్ ఆర్‌టి టీమ్ వర్క్స్ మరో కాన్సెప్ట్ బేస్డ్ చిత్రం చాంగురే బంగారు రాజాతో రాబోతోంది.. సతీష్ వర్మ దర్శకత్వంవహిస్తున్నారు.. ఫ్రైమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి రవితేజ నిర్మిస్తున్నారు. రత్నం హీరోగా నటిస్తున్నారు.. గోల్డీ నిస్సీ హీరోయిన్‌గా నటిస్తోంది. రవిబాబు, సత్య ప్రధాన తారాగణం.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. సెప్టెంబర్ 15న విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. రవితేజ మాట్లాడుతూ, టైటిల్ బాగా నచ్చిందన్నారు.. సతీష్ కథ చెప్పగానే పాత వంశీగారు గుర్తుకొచ్చారన్నారు. కార్యక్రమంలో హరీష్ శంకర్, శ్రీవిష్ణు,కార్తీక్ రత్నం, వివేక్ కూచిబొట్ల,అనుదీప్, ఎస్కేయన్, సందీప్‌రాజ్, శరత్ మరార్, వెంకటేష్ మహా, సినిమా దర్శకుడు సతీష్‌వర్మ, గోల్డీ నిస్సీ తదితరులుమాట్లాడారు.



# సూపర్‌స్టార్‌చే 'జిగర్ తండా డబుల్ ఎక్స్' టీజర్

దర్శక, నిర్మాత కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో స్టోన్ బెంచ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై కార్తికేయన్ నిర్మించిన చిత్రం జిగర్ తండా డబుల్ ఎక్స్. రాఘవ లారెన్స్,సూర్య ఎస్‌జె ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు..సోమవారం ఈసినిమా టీజర్‌ను సూపర్‌స్టార్ మహేష్‌బాబు విడుదల చేశారు.





తెలుగు టీజర్‌ను మహేష్ విడుదల చేయగా, తమిళ టీజర్‌ను ధనుష్, కన్నడ టీజర్‌ను రక్షిత్‌శెట్టి, మలయాళ టీజర్‌ను దుల్కర్‌సల్మాన్ విడుదల చేశారు. చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. దీపావళికి ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది..నిర్మాత మాట్లాడుతూ, భారీఎత్తున నిర్మించామన్నారు.. దీపావళికి విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ తదితరులు మాట్లాడారు.

# పెదకాపు-1 విజయం సాధించాలి: వివి వినాయక్

శ్రీకాంత్ అడ్డాల తన తాజా చిత్రం పెదకాపు 1 ప్రధాన పాత్రలో విరాట్ కర్ణ ప్రధానపాత్రలో నటిస్తున్నారు.. సాధారణయూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌కాదని తెలిపారు. న్యూఏజ్ పొలిటికల్ స్టోరీ



అన్నారు. ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ , నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ ట్రైలర్ లాంచ్ చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, మైత్రీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్‌రెడ్డి అతిథులుగా పాల్గొన్నారు.

# అందరికీ నచ్చేలా ఉంటుంది:

విశాల్ హీరోగా, రీతూవర్మ హీరోయిన్‌గా నటించినచిత్రం మార్క్ ఆంటోనీ.. పాన్‌ఇండియా మూవీగా రూపొందుతోంది.. మినీస్టూడియో బ్యానర్‌పై అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో వినోద్‌కుమార్ నిర్మించారు.. ఈచిత్రంలోమరో పాపులర్ నటుడు ఎస్‌జె సూర్య కీరోల్‌లో నటిస్తున్నారు.. విశాల్ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయంచేస్తున్నారు.. తెలుగు నటుడు సునీల్, తమిళ దర్శకుడు సెల్వ



రాఘవన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. సెప్టెంబర్ 15న రిలీజ్‌కాబోతోంది.. ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. నితిన్ మాట్లాడూత, టీజర్ బాగుందన్నారు. సినిమా కచ్చితంగా హిట్ అవుతుందన్నారు.. అధిక్ అద్భుతంగా తీశారన్నారు. సూర్యగారు నటుడిగా, దర్శకుడు నాకు చాలా ఇష్టం అన్నారు ఆయన నటించిన సినిమాలన్నీ హిట్ అవ్వాలని అనుకుంటానని అన్నారు... ఈ మూవీతో ఆయన మరో స్థాయికి వెళ్లాలన్నారు. సెప్టెంబర్ 15న రాబతోందని అన్నారు. కార్యక్రమంలో హీరో విశాల్, అధిక్ రవిచంద్రన్, సునీల్, ఎస్‌జెసూర్య, బెక్కెం వేణుగోపాల్ మాట్లాడారు.

# 'మంత్ ఆఫ్ మధు'లో నిజాన్ని నిర్భయంగా చెప్పాం

డిఫరెంట్ చిత్రాలతో బిజీగా ఉన్న నవీన్ చంద్ర, మంచి సినిమాల ఎంపికలో పేరొందిన స్వాతిరెడ్డి, మంత్ ఆఫ్ మధులో కలిసి నటిస్తున్నారు.. భానుమతి అండ్ రామకృష్ణ చిత్రాన్ని అందించిన దర్శకుడు శ్రీకాంత్ నాగోతి ఈచిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. యశ్వంత్ ములుకుట్ల క్రిషవ్‌ప్రొడక్షన్స్ హ్యాండ్ పెక్ట్‌స్టోరీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.. సుమంత్ దామ సహనిర్మాత.. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఉంటుందన్నారు..నవీన్‌చంద్ర, స్వాతిల ఇంటెన్స్ పెర్ఫామెన్స్ హైలెట్‌గా ఉంటుందన్నారు. టీజర్, సాంగ్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు.. కాగా విడుదల తేదీని మేకర్స్ విడుదలచేశారు.. అక్టోబర్ 6న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుందని తెలిపారు.. స్వాతిరెడ్డి మాట్లాడుతూ, మాకు తెలిసిన నిజాన్ని నిర్భయంగా ఈచిత్రంలోచెప్పామని అందరినీ నచ్చుతుందన్నారు. దర్శకుడే ఈ కథను రాశారన్నారు..ఇదిఫిమేల్ సెంట్రిక్ సినిమా కాదని, అలాగే



బాధ పడేసినిమా కూడ కాదన్నారు. ధైర్యం ఇచ్చే సినిమా అన్నారు అక్టోబర్ 6న ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శ్రీకాంత్ నాగోని, యశ్వంత్ మాట్లాడారు.



మిస్‌శెట్టి-మిస్టర్ పోలిశెట్టి సక్సెస్‌మీట్ మేకర్స్

## పోలీసులతో ఘర్షణ పడుతున్న పార్లమెంట్ అధ్యక్షులు బుద్ద నాగజగదీష్

అనకాపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ బంద్ లో పాల్గొనడానికి తన ఇంటి నుంచి బయలుదేరుతుండగా దిశా పోలీస్ స్టేషన్ డిఎస్పి సర్కిల్ ఇన్స్పెక్టర్ సబ్ ఇనె స్పెక్టర్ పదిమంది పోలీసులు ఇంటిని చుట్టూ ముట్టి బయటకు వెళ్లడానికి వీల్లేదని అరెస్టు చేస్తున్నామని నోటీసు జారీ చేశారని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు నాగజగదీష్ కు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పై జగన్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా అన్యాయంగా అధికార మందంతో అధికారులు అండదండలతో 30గంటల పాటు హింసించి వేధించి భోజనం లేకుండా చేసి జైలుకు తరలించినందుకు నిరసనగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా బంద్ లో భాగంగా అనకాపల్లి పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణంలో ప్రజలకు వ్యాపారులకు విద్యాసంస్థలకు బ్యాంకులు ప్రభుత్వం కార్యాలయాలను చిరువ్యాపారులను బంద్ కు సహకరించవలసిందిగా నెహ్రూ చౌక్ జంక్షన్ నుంచి పరమేశ్వరి పార్క్ జంక్షన్ వద్ద వరకు జగన్‌రెడ్డి నియంత్రపాలన నశించాలని చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమ అన్యాయం ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తున్న జగన్‌రెడ్డి నశించాలని అనే నినాదాలు చేస్తూ సొంత రాజ్యాంగాన్ని జగన్‌రెడ్డి అమలు చేస్తూన్నారన్న నినాదాలు చేస్తూ పోలీసులకు అడ్డంకులు కల్పించిన అధికార పార్టీ వారు బెదరింపులు చేసిన లెక్కచేయకుండా దార్శికుడుగా మ్గాదర్శికుడిగా రాష్ట్ర అభివృద్ధి పనిచేసిన చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆందోళన చేశారని స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు జనసేన అన్ని వర్గాలు సహకరించి బంద్ ను జయప్రదం చేసినందుకు వారందరికీ కూడా పార్లమెంట్ అధ్యక్షులు బుద్ద నాగజగదీష్ కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో బోడి వెంకట్రావు కోట్ని రామకృష్ణ బొడ్డేడ మురళి దూలం ప్రసాద్ మల్ల గణేష్ మల్ల శివన్నారాయణ, అండిబోయిన శేషు, బుద్ధ భువనేశ్వరరావు, పుట్ట పెంటారావు, ఈశ్వరరావు, విల్లూరి రమణబాబు, బుద్ధ నూకరాజు, కర్రి మల్లేశ్వరరావు, పొలిమేర నాయుడు, పెంటకోట శివరాంచందరం శివ అప్పారావు, బుద్ధ లక్ష్మిఅ ప్పారావు, దాడి జగన్నాధరావు, నారాయణ , సూరిశెట్టి బల్లమ్మ బుద్ధ మహాలక్ష్మీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఆహా క్యాంటీన్ ప్రారంభించిన కె కె రాజు

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 53వ వార్డు ఎన్‌హెచ్-16 ఆర్ అండ్ బి జంక్షన బస్‌స్టాఫ్ శ్రీరామ్ నగర్ కాలనీ వద్ద మెప్మా ఆధ్వర్యంలో ఆహా క్యాంటీన్‌ను విశాఖ ఉత్తరనియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల నుంచి పనుల మీద పట్టణానికి వచ్చే పేదల కోసమం ఆహా క్యాంటీన్ ను ప్రభుత్వంఏర్పాటు చేసిందని, ఈ క్యాంటీన్ ద్వారా మినిమీల్ స రూపంలో వెజ్, కరేపాకు సాంబారు, లెమన్ ఆవకాయరైస్, పెరుగన్నంను తక్కువ ధరకే అందిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీస్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరావు, 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, పిఓ శ్రీలక్ష్మి,ఏపిడి పద్మావతి, టిపిఆర్ఓ శైలజ, పైడి శ్రీను, షేక్ బాబ్జి సందరం జ్ఞానేశ్, పైడి ప్రతాప్, నబి, సుజాత, భాను, సంపత్ ఆలి, వల్లి, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు



విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం లో 33రోజులకు 9వ తేదీ ఆగస్టు నుంచి 11వ తారీఖు సెప్టెంబర్ 23 వరకు హుండీలో వచ్చిన నగదు,బంగారం వెండి మొదలగు కానుకలు సోమవారం లెక్కించారు. హుండీలో వచ్చిన కానుకలు నగదు హుండి రూ.24లక్షల 63వేల 152రూపాయలుగాను, బంగారం 63గ్రాముల 450మిల్లిగ్రాములు, వెండి 850గ్రాముల 100మిల్లి గ్రాములుగా ఫారన్ కరెన్సీ యూనైటెడ్ స్టేట్ ఆఫ్ అమెరికా 92డాలర్లు, సింగపూర్ 12డాలర్లుగాను, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ 230ఫౌండ్సగాను, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమెన్ 10రియాల్సగాను, యుఏఈ 10ద్రినామ్స కానుకలు భక్తులు సమర్పించారు. ఈకార్యక్రమంలో ఉపకమీషనర్ కార్యనిర్వహాణాధికారి కె శిరీష, ధర్మకర్తల మండల చైర్మన్ కె సింహాచలం, ధర్మకర్తలు బొడిలపాటి సత్యరూపవాణి, బి అనురాధ, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, సహాయకార్యనిర్వహాణాధికారి కె రాజేం ద్ర కుమార్ టి. రాజ్‌గోపాల్, కార్యనిర్వహాణాధికారి జగన్నా ధస్వామి వారి దేవస్థానం కొత్త రోడ్డు, విశాఖ హరిసేవ సంఘం సభ్యులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహాయ మేనేజర్ టి ప్రసాంత్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందన ఆర్జీలను వేగంగా పరిష్కరించండి

### -జిల్లా కలెక్టర్ రవిపట్ట శెట్టి

అనకాపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



స్పందన అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమానికి 146అర్జీలు వచ్చాయి. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి దయానిధి దరఖాస్తులను స్వీకరించారు ఈకార్యక్రమంలో అందరు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం



### -జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ

అనకాపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిస్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. స్పందన ఫిరా ్యదులచే తీసికున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించిన జిల్లా ఎస్పీ నేటి పోలీస్ స్పందన కార్యక్రమానికి 22ఫిర్యాదు లలో ఆస్తి తగాదాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎసీప నేరుగా ఫిర్యాదు దారుల నుంచి ఆర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యలను క్షుణంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులు సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా ఎస్పీ సానుకూలంగా స్పందించి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని బాధితులకు చట్ట పరిదిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ (క్రైమ్స్ పి సత్యనారాయణరావు ఎస్ బి ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్ అప్పలనాయుడు, ఎస్సై వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన అగ్రశ్రేణి జావా 42 విడుదల చేసిన జావాయెజ్డీ

జగదాంబ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

నూతన అగ్రశ్రేణి జావా 42 విడుదలచేసిన జావాయెజ్డీ మోటార్ సైకిల్స్ సగర్వంగాతమ సరికొత్త జావా 42 బాబార్‌బ్లాక్ మిర్రన్‌ను విడదల చేసింది. ఈఆకర్షణీయమైన మాస్టర్‌పీస్ బాబర్‌శ్రేణిలో ఎగువనున్న 'ఫ్యాక్టరీకస్టమ్' లైనప్‌స్లాట్‌లకు సరికొత్త జోడింపు మరియు రైడర్‌లకు కాలాతీత డిజైన్, అధునాతన పనితీరు, అసమానమైన సౌకర్యాన్ని అందించడంలో బ్రాండ్‌యొక్క అంకిత భావాన్ని సూచిస్తుంది. జావా 42 బాబర్‌బ్లాక్ మిర్ర్ ఇప్పుడు ఎక్స్-షోరూమ్ (ఢిల్లీ) ధర రూ.2,25,187లో అందుబాటులో ఉంది. జావా 42 బాబర్ బ్లాక్ మిర్రర్ ఒక ఐకానిక్ ఉనికిని కలిగి ఉంది, దానిక్రోమ్ ట్యాంక్ ఒకప్పటి జావాను గుర్తుకుతెసుతుంది. ప్రీమియం డైమండ్‌కట్ అల్లాయ్‌వీల్స్ ఏ రహదారిపైనైనా స్థిరంగా నిలుస్తాయనే ధైర్యం అందిస్తుంది.కొత్త బాబర్‌బ్లాక్ మిర్రర్ ఈ భావోద్వేగానికి ప్రతిరూపంగా నిలుస్తుంది.

## అలరించిన సినీ సంగీత విభావరి

జగదాంబ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

పాటే మీ మా ప్రాణం సంగీత సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్‌హాల్లో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం ప్రేక్షకులను అలరించింది. ముందుగా సంస్థ అధ్యక్షుడు వాగులాపల్లివెంకటేశ్వరరావు,సన్‌మూర్తి,జగదీశ్వరరావు, పల్లావెంకటేష్,చింతా ప్రభాకరరావు తదితరులు జ్యోతిప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు ఆలపించిన పలు చిత్రాల్లోని మధురగీతాలు అందరిని అలరించాయి.

## 'సౌందర్య పరిశ్రమ, కళాకారుడి హక్కు' అనే అంశంపై సమావేశం

జగదాంబ,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త



'సౌందర్య పరిశ్రమ, కళాకారుడి హక్కు' అనే అంశంపై న్యూ మహారాష్ట్ర సదన్‌లో ఈక్రింది సమావేశం జరిగింది. యుపి, ఎంపి నుండి ఇతర రాష్ట్రాల నుండి కొంతమంది ఎంపిలు పాల్గొన్నారు. జ్యోతభాపూలే అఖిల భారత ఒబిసి అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్‌నాయుడు ప్రత్యేక అతిధిగా హాజరైన కళాకారుడు, అందాల పరిశ్రమ ప్రతినిధులందరికి న్యూ ఢిల్లీలో పోతలప్రసాద్ నాయుడు సన్మానించారు. సదస్సులో పోతల ప్రసాద్‌నాయుడు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, వారిని ప్రోత్సహించాలన్నారు.



## ఇండియన్ బ్యాంక్ మర్రిపాలెం శాఖ ప్రారంభం



విశాఖపట్నం సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ఇండియన్ బ్యాంక్ వారు తమ 50వ నూతన శాఖను మర్రిపాలెం వద్ద ప్రారంభించారు. ఈ ప్రోరంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అల్లూరి సత్యనారాయణరాజు, చైర్మన్ ఎంఐఎంఎస్ విజయనగరం , గణేశరామన్, ఫీల్డ్ జనరల్ మేనేజర్ కలిసి నూతన శాఖను ప్రారంభించారు ఈప్రారంభోత్సవానికి ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ వెంకటరమణరావు, సిహెచ్ స్థానిక బ్యాంక్ శాఖల మేనేజర్లు సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగుల విలువైన ఖాతాదారులు హాజరయ్యారు. ఈకార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు. అల్లూరి సత్యనారాయణరాజు మాట్లాడుతూ ఇండియన్ బ్యాంక్ తో తమకున్న అనుబంధం గురించి తెలిపారు. అలాగే ఇండియన్ బ్యాంక్ అందిసున్న బ్యాంకింగ్ సేవలు ఉత్పత్తులు పట్ల తమ సంతృప్తి కరమైన అనుభవాలను వ్యక్తిపరిచారు. ఈసందర్భంగా మాట్లాడిన ఫీల్డ్ జనరల్ మేనేజర్ గణేశరామన్ మాట్లాడుతూ ఇండియన్ బా ్యంక్ మొత్తం వా ్యపారం రూ.11.00లక్షల కోట్లు దాటినదని బ్యాంకింగ్ అన్ని పెరామీటరల్లలోను ఎఫ్‌జిఎంఓ హైదరాబాద్ నెంబర్ 1 స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. గృహరుణాలు వాహన రుణాలు ఎంఎస్ఎంఈ రుణాలు నిర్వహణలోమంచి సామర్ధ్యం త కనపరిచిన ఉత్తమ బ్రాంచి మేనేజర్లను ఇండియన్ బ్యాంక్ విశాఖజోన్ వారు సన్మానించారు ఇంకనూ సిఎఎస్ఏ డిపాజిట్లు గురించి మంచి ప్రచారం నిర్వహించిన నలుగురు అవార్డు సిబ్బందిని కూడా ఈకార య్రక్రమంలో సన్మానించారు. ఈసందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఉత్పత్తులు , సేవలు గురించి విశాఖ జోన్ నిర్వహించిన మొత్తం వ్యాపారం రూ.9600కోట్లు దాటినట్లు తెలిపారు. బ్యాంక్ ఉత్పత్తులు సేవలు గురించి క్లుప్తంగా వివరించారు. ఖాతాదారులు కొరకు మొబైల్ యాప్ నెట్ బ్యాంకింగ్ ద్వారా లభిస్తున్న వివిధ రుణాలు డిజిటలైజేషన్ దిశగా బ్యాంక్ చేపట్టిన వివిధ తాజా చర్యలు గురించి వివరించారు. అంతేకాక వివిధ ఆన్‌లైన్ మోసాలు గురించి ఖతాదారులను హెచ్చరించారు. ఆధార్‌యాప్ ఉపయోగించి బయోమెట్రిక్స్ లాక్ చేయటం ద్వారా ఆన్ లైన్ మోసాలు నివారించుకోవలసినదిగా సూచించారు. 2023-24ఆర్ధిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఇండియన్ బ్యాంక్ రూ. 50.00కోట్లు పైబడిన వృద్ధి వ్యవసాయ బంగారు రుణాలకు రూ. 82.00కోట్లు పైబడిన వృద్ధి మరియు ఎస్‌హెచ్‌జి కొరకు సుమారు రూ. 30.00కోట్లు వృద్ధిని సాధించినట్లు తెలిపారు.

## ఆచార్య కొలకలూరి ఇనాక్ ని ఘనంగా సన్మానించిన కృష్ణా కాలేజీ

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ ప్రిన్సిపల్ డా. ఐ విజయబాబు ఆధ్వర్యంలో ఆచార్య కొలకలూరి ఇనాక్ కి ఘన సనా ్మనం నిర్వహించారు ఈసందర్భంగా విజయబాబు మాట్లాడుతూ జీతగాడు గా పనిచేస్తూ తన విధ్యాభ్యాసం పూర్తి చేసుకున్న విషయాలను తెలియపరచారు. 19సంవత్సరాల 11నెలలు గుంటూరు ఏ.సి కళాశాలలో అధ్యాపకునిగా బాధ్యతలు చేపట్టారు. 1958లో నాలుగు రచనలు ముద్రించడం జరిగిందని తెలియజేశారు. తదుపరి విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా రెక్టార్ గా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ , అధ్యాపకులు, ఆచార్య కొలకలూరి ఇనాక్ ని సన్మానించారు. ఈకార్యక్రమంలో తెలుగు విభాగం డా. ఆర్ కుసుమకుమారి, డా.ఎన్ శారద, డా.గోపాల్ నాయుడు, నిర్వహించగా అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరికి ఆధార్‌కార్డు ఉండాలి

### -20 నుంచి 24 తేదీ వరకు సచివాలయాలలో ఆధార్ క్యాంపులు

### -జిల్లా కలెక్టర్ రవిపట్ట శెట్టి

అనకాపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు అందరూ ఆధార్ కార్డు కలిగి ఉండేలా తగు చర్యలు తీసికోవాలని జిల్లా కలెక ్టర్ రవిపట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో జరిగిన జిల్లా స్థాయి ఆధార్ మోనిటరింగ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధార్ వలన కలిగే లాభాలను గూర్చి అందరికీ అవగాహన కలిగించాలన్నారు. ఆధార్ దుర్వినియోగం జరుగుతున్నట్లు అమాయక ప్రజల బయోమెట్రిక్ సంగ్రహించి ఆర్ధిక నేరాలు జరుగుతున్నట్లు లీడ్ బ్యాంక్ మేనేజర్ తెలిపారు. ఈ విషయమై బ్యాంకు పోలీసు ఆధార్ అధికారులు కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించాలని ఆదేశించారు. ఆధార్ రీజనల్ మేనేజర్ షేక్ జావీద్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుంచి 24వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సచివాలయాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. 2015సంవత్సరానికి ముందు ఆధార్ కార్డు తీసుకున్న వారు అప్ టు డేట్ చేసుకోవాలన్నారు. వారి గుర్తింపు కార్డు చిరునామా ఇతర వివరాలకు సంబందించిన పత్రాలతో రెన్యువల్ చేసుకోవచ్చున్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ఆసుపత్రిలో నే ఆధార్ కార్డు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో డిఎస్‌డబ్ల్యు ఎస్ ప్రత్యేక అధికారి ఎస్ కె పండా పోలీసు ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతంలో దళిత సంఘాల ముఖ్యసమావేశం

గాజువాక,సెప్టెంబర్011,ప్రభాతవార్త



విశాఖ పశ్చిమ నియోజకవర్గం 62వ వార్డు ఏడుగుళ్ళ వద్ద, ఏడువార్డుల దళిత ఐక్యసంఘాల ఆద్వర్యంలతో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ సమావేశంలో దళిత రత్న మాటూరి చిన్నారావు పాల్గొని మాట్లాడుతూ ఏడువార్డులలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకేళ్ళేవిధంగా మనమందరం కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వంచెందిన నాయకులు భవనం కట్టిస్తామని హామీ ఇచ్చిన నెరవేర్చలేదని, భవన నిర్మాణం జరిగేవిధంగా మనమంతా పార్టీలకు అతీతంగా పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పునుగు రమణ, అనపర్తి సైదా సుదర్శనరావు, పెద్దాడ వెంకటరమణ, గవరరాజు, త్రినాధ్, వడ్డాది రమణ తదితరులు పాల్గొన్నారు.

## గాజువాకలో టిడిపి బంద్ ప్రశాంతం

### -వెల్లువెత్తిన తెలుగుతమ్ముళ్ళ నిరసనాగ్రహం

### -పల్లాతో సహా అందోళనకారులను స్టేషన్‌కు తరలింపు



-గాజువాక,సెప్టెంబర్011,ప్రభాతవార్త

స్కిల్ డవలప్మెంట్ కేసులో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,తెదేపా జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడును 14 రోజులు రిమాండ్ విధిస్తూ రాజమండ్రి జైలుకు తరలించిన నేపద్యంలో తెదేపా అధిస్ఠానం సోమవారం బంద్ కు పిలుపునిచ్చింది. దింతో గాజువాక తెదేపా శ్రేణులు గాజువాక ప్రధాన కూడలి వద్ద నిరసనలు,ఆందోళనలు, ధర్నాలు చేపట్టారు. సి.యం. డౌన్‌డౌన్ అంటూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. సైకో ముఖ్యమంత్రి జగన్ పోవాలి, సైకిల్ పాలన రావాలి అంటూ నినాదాలతో హోరిత్తారించారు. దీంతో గాజువాక పోలీసులు ముందుస్తు జాగ్రత్తలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంట్ తెదేపా అద్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతోపాలు ఆందోళన కారులు కార్పోరేటర్లు గంధంశ్రీనివాసరావు, పల్లాశ్రీనివాసరావు,బొండా జగన్, నాయకులు విల్లా రామోహన్‌రావు, విజయకుమార్, గోమాఒడవాసు, టమ్మిడి శివప్రసాద్,సింగూరు అనంత్ , కొవిరి హరికృష్ణ, పోతిన వెంకటరావు, పల్లా పెంటారావు, నమ్మిసింహాద్రి, కర్రిదశేంద్రలను స్టీల్‌ప్లాంట్ పోలీస్టేషన్‌కు తరలించగా, 75వ వార్డు కార్పోరేటర్ పులి లక్ష్మిబాయి,మాజీ కార్పోరేటర్ మహ్మద్‌రఫీలను గృహనిర్బంధంచేసారు. కొన్ని చోట్ల దుకాణయజమానులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసి బంద్ పాటించారు. .బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు కొంతఇబ్బందిని ఎదుర్కొన్నారు. చెదురుమొదురు సంఘటనలు తప్ప ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో ఇటు ప్రజలు,అటు పోలీసులు ప్రశాంతంగా ఊపిరి పీల్చికున్నారు. జనజీవనానికి ఎటువంటి అటంకం లేకుండా డిసిపి-2 ఆనంద్‌రెడ్డి ఆదేశాలమేరకు సౌత్ సబ్ డివిజన్ ఏసిపీ త్రినాధ్ పర్యవేక్షణలో గాజువాక, న్యూపోర్టు, స్టీల్‌ప్లాంట్, దువ్వాడ స్టేషన్ సి.ఐ.లు ఎల్ బాస్కరావు, శ్రీనివాసరావు ఎస్సైలు పోలీసు సిబ్బంది బారీ బందోబస్తు నిర్వహించడంతో బంద్ ప్రశాంతంగా ముగిసింది.

## ప్రతి కార్యకర్త ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి

### ఆత్మీయ సమావేశంలో ఎంవీవీ సత్యనారాయణ

ఆరిలోవ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



రానున్న ఎన్నికలలో ప్రతి కార్యకర్త సమిష్టగా, ప్రణాళిక బద్ధముగా పనిచేయాలని విశాఖ ఎం.పి, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం లాసన్స్‌బే కాలనీ క్యాంపు కార్యాలయంలో పదో వార్డు ఇంచార్జు, మాజీ కార్పొరేటర్ జగ్గుపిల్ల అప్పలరాజు అధ్వర్యంలో వైసిపి నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంవీవీ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికలకు విజయ తార్కానముగా పరిగణించవచ్చని వెల్లడించారు. ప్రతి ఒక్క కార్యకర్త వార్డు స్థాయి నుంచి నియోజకవర్గములో రానున్న ఎన్నికలలో విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. జగనో మ్హన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పధకాలు ప్రజలకు అందిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి కనకరాజు, విశాఖ పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బొండా శ్రీనివాసరావు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా మార్చేశారు

### -ఆహా ఆద్మీ పార్టీ రాష్ట్ర కోశాధికారి రమేష్‌కుమార్



విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా టీడీపీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు మార్చేశారని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కోశాధికారి శీర రమేష్‌కుమార్ ఆరోపించారు. సోమవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార విషయంలో ఈ రెండు పార్టీలు నిర్లక్ష్యంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని ప్రధాన సమస్యలైన నిరుద్యోగ సమస్యలను గాలికి వదిలేసి రెండు పార్టీలో అవినీతి లో పోటీపడుతున్నాయన్నారు. అవినీతి లేని సమాజం సాదనకు ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ పంజాబ్ రాష్ట్రాల్లో పాన సాగిస్తుందన్నారు. రాష్ట్రాల్లో పాలన సాగిస్తుందన్నారు. రాష్ట్రాలు అవినీతి విధానాలతో బడ్జెట్ తయారు చేసే పార్టీలు వచ్చే ఎన్నికల్లో అధికారంతోకి రావాలన్నారు ఆమ్‌ద్మీ ఒక్కటే అవినీతి రహిత పాలన అందిస్తుందని ఈ విషయంలో రాష్ట్ర ప్రజలంతా కలిసిరావాలని కోరారు. పార్టీ రాష్ట్ర మహిళ కన్వీనర్ శీతాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కక్ష పూరిత పాలన చూస్తున్నామని చిత్తశుద్ధితో పరిపాలన చేయడం లేదన్నారు. భవిష్యత్తు తరాలను కనీసం పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రవిభాస్కర్, నాయకులు దాలిరాజు, కె ఎం రాజు, ఎం ఎ నాయుడు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు నిరసిస్తూ మానవహారం చేపట్టిన లక్ష్మీ భార్గవి

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వ వార్డు సీతమ్మధారలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు దువ్వాడ లక్ష్మీభార్గవి ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట నిరసిస్తూ పార్టీ ఆదేశాల మేరకు , మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద మానవహారం చేపట్టారు. అనంతరం జగన్ దిష్టిబొమ ్మను దహనం చేసేందుకు ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలనడుస్తుందని కావాలని జగన్మోహన్‌రెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పై కక్ష గట్టి తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారన్నారు. తక్షణమే గవర్నర్ దీనిపై దృష్టి పెట్టాలని ఆమె కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నివసిస్తున్న ఏ వర్గాన్ని కూడా వదలిపెట్టలేదని అంటూ అధిక ధరలు కొనసాగిస్తోందని అన్నారు. మాట తప్పను మడమ తిప్పను అన్న పెద్దమనిషి మాట నిలబెట్టుకోలేదని ఎద్దేవా చేశారు. ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అయిపోయిందని అన్నారు. ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో టీడీపీ జెండా రెపరేప లాడుతుంది అన్నారు.

## జూపార్కులో ఘనంగా జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం

ఆరిలోవ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఇందిరా గాంధీ జంతు ప్రదర్శన శాలలో సోమవారం జూ క్యూరేటర్ డా॥నందని సలారియా ఆధ్వర్యంలో విధి నిర్వహాణలో ప్రాణత్యాగం చేసిన వీర అటవీ సిబ్బందికి నివాళ్ళు అర్పించారు. అనంతరం విశాఖ సర్కిల్ ఐఎఫ్ఎస్, సిసిఎఫ్ శ్రీకంఠనాథరెడ్డి మాట్లాడుతూ అటవీ సిబ్బంది అంకితభావం, త్యాగం విషయంపై తెలియజేశారు. మన పర్యావరణ వ్యవస్థలు, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడంలో వారి పాత్ర యొక్క ప్రాముఖ్యతనుకొనియాడారు. జిల్లా అటవీ శాఖాధికారి అనంత్ శంకర్ ఐఎఫ్ఎస్ మాట్లాడుతూప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11న జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం జరుపుకుంటామని, ఇది మన అటవీ ప్రాంతాలను పరిరక్షించడానికి అటవీ సిబ్బంది చేసిన త్యాగాలను గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ క్యూరేటర్ గోపి, గోపాలనాయుడు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు భారతి, రాజేశ్వరరావు, సిబ్బంది శ్రీరామ్‌నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్యూయల్ పోర్ట్రెయిట్ కెమెరా కలిగిన వివో

జగదాంబ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

2023-వి 29 ఇటీవల తన తాజా స్మార్ట్‌ఫోన్ వివోఇటీవల తన తాజా స్మార్ట్‌ఫోన్ వివో వి29 ఈ అల్ట్రా స్లిమ్ 7.5 ఎంఎం బాడీతో ఈ ధర విభాగంలో అత్యంత సన్నగా ఉంటుంది. 50 ఎంపిఐ ఎఫ్ సెల్ఫీ కెమెరా, 64ఎపి ఓఐఎస్‌నైట్ పోర్ట్రెయిట్ ప్రధాన కెమెరాతోపాటు 120 హెర్ట్జ్ 3డీ కర్వ్ డిస్‌ప్లేను ఆవిష్కరించింది. వివో వి29 దానిస్టయిలిస్ సౌందర్యం అనూహ్యంగా స్లిమ్ బిల్డ్తో ప్రత్యేకంగా ఉంటుంది.ఇది వివో వి సిరీస్‌క పర్యాయపదంగాఉంటుది. వివో వి 29 ఈ 120 హెర్ట్జ్ త్రీడీ కర్వ్ డిస్ప్లేతోపాటు 7.5 ఎంఎం స్లిమ్ బాడీని కలిగి ఉంది.వివో వి29ఈ పరిశ్రమ ప్రముఖ 50ఎంపిఐ ఎఫ్ సెల్ఫీ కెమెరాను పరిచయం చేసింది. 64 ఎంపి ఓఐఎస్‌ప్రధాన కెమెరా 8 ఎంపి వైడ్ యాంగిల్ సహా డ్యూయల్ పోర్ట్రెయట్ కెమెరాను కలిగి ఉంది. ఫైవ్ తౌజండ్ ఎంఎహెచ్ బ్యాటరీ 44డబ్ల్యు ఫ్లాష్ చార్ అమర్చబడి ఉంది.

## గాయనీ జోషితకు ఎల్‌ఎఫ్‌సి సన్మానం

జగదాంబ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



ఎల్‌ఎఫ్‌సి మ్యూజికల్ ఫ్యామిలీ బ్యానర్‌పై జరిగిన సినీ సంగీత విభావరి సంగీతాభిమానులు మన్ననలను పొందింది. కుమరి జోషిత సాంస్కృతిక రంగంలో అడుగిడి 5 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఉన్నత స్థానాన్ని పొందుపరచుకున్న సందర్భంగా ప్రముఖుల చేతుల మీదుగా ఆమెను ఎల్‌ఎఫ్‌సి సన్మానించుకుంది. హాజరైన అతిధులకు సంగీతాభిమానులకు కృతజ్ఞతలు తెలిపింది.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మురళీనగర్ బ్రాంచ్, విశాఖపట్నం. ✆ 0891-2546779

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినను, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది. 25-09-2023 సోమవారం సా. 4.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మురళీనగర్ బ్రాంచ్** ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరిత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 107416530001194 | సడిమింటి నారాయణమ్మ, డోర్ నెం. 39 9 95 6, ఫ్లాట్ నెం. 302, తెన్నేటి నగర్, మురళీనగర్, విశాఖపట్నం-530007. | 37.60 గ్రాములు |
| 107416530001195 | | 134.00 గ్రాములు |
| 107416530001196 | | 48.60 గ్రాములు |
| 107416530001197 | | 57.80 గ్రాములు |
| 107416530001198 | | 124.40 గ్రాములు |
| 107416530001199 | | 120.40 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 25-09-2023 తేదీన ఉదయం 11.00 గంటలలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "మురళీనగర్ బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది:12-09-2023 సం/- బ్రాంచ్ మేనేజర్

## డ్రోన్ ఇన్నోవేషన్ సెంటర్‌ని సందర్శించిన సీతం కళాశాల

### డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు



మాధవధార, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో డ్రోన్ టెక్నాలజీస్ అన్ని రంగాల్లోకి విస్తరించి మానవునికి చాలా ఉపయుక్తంగా మారబోతుందని, అనేక కొత్త ఉద్యోగాలు సృష్టించబోతుందని సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు తెలియజేశారు. ప్రత్యేక ఆహ్వానంపై ఆయన విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీలో ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీస్‌ని సందర్శించి, విజయనగరంలో ఈ డ్రోన్ టెక్నాలజీస్‌ని విద్యార్థులకు అందుబాటులో ఉండడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఆయన సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట్ సతీష్, వైస్ ప్రెసిడెంట్ మోహన్ రావుతో చర్చించారు. వెంకట సతీష్ తమ సంస్థలో జరుగుతున్న పరిశోధనా వివరాలను, సంస్థ విస్తరణ కార్యక్రమాలను డా.మజ్జి శశిభూషణరావుకి వివరించారు. ఈ సందర్భంగా ఇన్నోవేషన్ సెంటర్లో పనిచేస్తున్న ఇంజనీర్స్ అయినటువంటి కుమారి లలితను డ్రోన్ పైలెట్ లైసెన్స్ తెచ్చుకున్నందుకు, అతి పిన్న వయసులో డ్రోన్ పైలెట్ లైసెన్స్ తెచ్చుకున్నందుకు రఘువీర్ని డా.మజ్జి శశిభూషణరావు అభినందించారు. తమ సంస్థను సందర్శించినందుకు కృతజ్ఞతగా గ్రౌండ్ ఇన్నోవేషన్ సెంటర్ కార్యా ముఖ్య కార్య నిర్వహణ అధికారి వెంకట్ సతీష్, వైస్ ప్రెసిడెంట్ మోహన్‌రావు, ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీస్ సంస్థ ఇతర సిబ్బంది డా.మజ్జి శశిభూషణ రావుకి ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.

**పాస్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో 100 మందికి ఆర్టీసీ కాంప్లెక్స్, గాజువాక తదితర ప్రాంతాల్లో బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేసిన దృశ్యం (మాధవధార, ప్రభాతవార్త)**



## వారంతపుసంతలో 144 సెక్షన్



పెదబయలు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి టీడీపి ది నేత నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవ్‌లప్‌మెంట్‌పై అవినీతి ఆరోపణలు సీఐడీ అధకారులు ముందురోజు క్రితం అరెస్టు అవడంతో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలు మేరకు సోమవారం వారంతపుసంత రోజు మండల కేంద్రం 144 సెక్షన్ విధించారు. ఎస్ఐ మనోజ్ కుమార్ అధ్వర్యంలో పెట్రోల్ బంక్ నుండి స్టేట్ బంక్ వరకు జనాలు కలియ తిరిరగకుండ హెచ్చరికలు జారీ చేస్తూ శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. వరపుసంతా జరగకుండా ప్రజలను పంపించి వేసారు. చిరువ్యాపారస్తులు ఇబ్బంది పడ్డారు. తెలుగుదేశం నాయకులు ఇంటినుండి బయటకు రాకుండా చర్యలు తీసుకొన్నారు. బోరున వర్షం కురుస్తున్నప్పటికీ పోలీసు పహారా కాశారు. స్థానిక స్టేట్ బ్యాంక్ గ్రామీణ బ్యాంక్ సెంటెన్స్ పాటశాల మూతపడింది. అవాంఛనీయసంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## బంద్ ప్రశాంతం....



యలమంచిలి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసనగా పార్టీ పిలుపుమేరకు యలమంచిలి పట్టణంలో సోమవారం బంద్ ప్రశాంతంగా నిర్వహించారు మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో అనకాపల్లి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. పట్టణంలోని దుకాణ యజమానులు స్వచ్ఛందంగానే షాపులు మూసివేశారు. ఈ బందుకు మిత్రపక్షమైన జనసేన పూర్తి సహకారం అందించడంతో జనసేన పట్టణ అధ్యక్షుడు బోద్ధపు శీనుఆధ్వర్యంలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ బందులో పాల్గొన్నారు పట్టణంలో దుకాణాలుతోపాటు ప్రైవేట్ స్కూలు బ్యాంకులు మూతపడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆర్ఎస్ నాగేశ్వరరావు రూరల్ పార్టీ అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ సెక్రెటరీ ఆడారి రమణ బాబు రైతు అధ్యక్షులు కొటారు సాంబ కౌన్సిలర్ మధ్య రామకృష్ణ ట్రస్ట్ ఇన్చార్జ్ ఆడారి ఆదిమూర్తి నాయుడు బొద్ధపు శీను యూత్ అధ్యక్షులు రవి గుర్రాల రాము నాగేశ్వరరావు వెంకటస్వామి జనసేన నాయకులు లవుడు లావరాజుకే భాస్కరరావు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## యలమంచిలిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు



యలమంచిలి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బంద్ నేపథ్యంలో ఎలమంచిలి పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అనకాపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాలనుసారం యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. తెలవారుజాము నుండి పోలీసులు అధికారులు టౌన్ ఎస్ఐ పాపి నాయుడు రూరల్ ఎస్సై సన్యాసి నాయుడు సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## మాడుగుల తెలుగుదేశం బంద్ విజయవంతం



మాడుగుల సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టు, రిమాండ్‌ను నిరసిస్తూ పార్టీ పిలుపు మేరకు సోమవారం మాడుగుల నిర్వహించిన తెలుగుదేశం బంద్ విజయవంతమైంది. ఉదయం నుంచి తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు వీధిలో తిరుగుతూ చంద్రబాబుకు మద్దతుగా బంద్కు సహకరించాలని కోరడంతో వర్తక వ్యాపార సంస్థలు మూతపడ్డాయి అలాగే కళాశాలలో పాఠశాలలో బ్యాంకులు పనిచేయలేదు. బస్సులు కూడా అంతంత మాత్రమే. అయితే సోమవారం మాడుగుల సంత రోజు కావడంతో మధ్యాహ్నం నుంచి వ్యాపారులు తమ లావాదేవీలు కొనసాగించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఇన్చార్జ్ ఆదరాలతో వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, క్లస్టర్ ఇన్చార్జి పుప్పాల రమేష్, యూనిట్ ఇంచార్జిలు రంజిత్ వర్మ, లెక్కల, కాసుబాబు, బూత్ ఇన్చార్జిలు గండి మణికంఠ, కే.నానాజీ, పిఎస్ఎన్ రాజు, మరువాడ ఈశ్వరరావు, కోనా నాగేష్, జొన్నపల్లి రమేష్, పట్టెల రాము, బొడ్డేటి మోడీ నాయుడు ప్రసాద్, కొల్నాల త్రినాధరావు, పాలకుర్తి. సర్పావు మండల పార్టీ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టిడిపి బంద్‌కు మద్దతు తెలిపిన జనసేన



చోడవరం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ పివిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న బంద్‌కు సంఘీభావం ప్రకటిస్తూ చోడవరం మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజుకు జనసేన నాయకులు కలసి తమ మద్దతు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సిరపరపు రమేష్ చోడవరం జనసేన మండల ప్రెసిడెంట్ గూనూరు మూలునాయుడు, టౌన్ అధ్యక్షుడు కర్రి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి అల్లం అప్పారావు, ఏడువక శ్రీను, మంగ శ్రీను, బొబ్బిలి నాయుడు, సీతాగణేష్, ఉదయ్ వంశీ, మాలినాయుడు, క్రాంతి కుమార్, గంగాధర్, గణేష్, కరణం శేఖర్, పీల మహేష్, భోగాపురం మాలినాయుడు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఇన్చార్జ్ పివిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న బంద్‌కు సంఘీభావం ప్రకటిస్తూ చోడవరం మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజుకు జనసేన నాయకులు కలసి తమ మద్దతు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సిరపరపు రమేష్ చోడవరం జనసేన మండల ప్రెసిడెంట్ గూనూరు మూలునాయుడు, టౌన్ అధ్యక్షుడు కర్రి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి అల్లం అప్పారావు, ఏడువక శ్రీను, మంగ శ్రీను, బొబ్బిలి నాయుడు, సీతా గణేష్, ఉదయ్ వంశీ, మాలినాయుడు, క్రాంతి కుమార్, గంగాధర్, గణేష్, కరణం శేఖర్, పీల మహేష్, భోగాపురం మాలినాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీ దేవిపేటలో ఆకస్మికంగా పర్యటించిన ప్రభుత్వ విప్



చోడవరం, సెప్టెంబర్ 11,

స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ సోమవారం చోడవరం పరిధిలో గల లక్ష్మీ దేవిపేటలో ఆకస్మిక పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై గతంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామమునకు ఇచ్చిన హామీలను, జగనన్న గృహాలు, డ్రైనేజీ పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయి ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. అలాగే చోడవరం టౌన్ వైసీపీ శ్రేణులు లక్ష్మీ దేవిపేట వైసీపీ నాయకులకు అధికారులకు పెండింగ్ పనులు ఉంటే తక్షణమే పూర్తి చేయాలని ఇంకా ఏమైనా నిధులు కావలిస్తే తెలియజేయాలని నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అధికారులు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ కలసిన జనసేన బృందం



చోడవరం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను సోమవారం విశాఖలో జనసేన బృందం కలసి వైసిపి ప్రభుత్వ దౌర్జన్యాలను కట్టడి చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంగ దుర్గా ప్రశాంతి, చోడవరం ఇన్‌చార్జి పివిఎస్ఎన్ రాజు, విశాఖపట్నం జీవీఎంసీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్, విశాఖపట్నం నార్త్ ఇన్‌చార్జ్ పసుపులేటి ఉష కిరణ్, రాష్ట్ర కార్యదర్శి శివదత్ బోడపాటి పాల్గొన్నారు

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు



మాడుగుల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం కూని అయిపోయిందనీ మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి వివి జి.కుమార్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడునీ తప్పుడు కేసులో అక్రమంగా ఇచ్చిన రిమాండ్‌ను ఈ రాష్ట్ర ప్రజలంతా ఖండిస్తున్నారు అన్నారు. నీతికి నిజాయితీకి మారుపేరైన చంద్రబాబు నాయుడు కడిగిన ఆణిముత్యం లాగా తిరిగి వస్తారన్నారు. అంతేకాకుండా ఈ రాష్ట్రంలో పోలీస్ శాఖ అంతా వైఎస్ఆర్సిపి కార్యకర్తలారా పని చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేబినెట్ సమిష్టి నిర్ణయం మేరకు ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్‌తో 2 లక్షల మందికి శిక్షణ ఇచ్చి 80,000 ఉద్యోగ అవకాశాలు ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదే అన్నారు. ఏకంగా 14, 15 సెక్షన్లతో కేసులు పెట్టి రాజకీయ కుతంత్రాలతో చంద్రబాబు నాయుడు మీద కేసులు పెట్టి పైశాచిక ఆనందంతో రాజకీయ కక్ష తీర్చుకుంటున్నారని అన్నారు. ఈ సైకో జగన్ 16 నెలలు జైల్లో ఉన్నాను కాబట్టి, మచ్చలేని నాయకుడు నారా చంద్రబాబు నాయుడుని కనీసం 2,3 రోజులైనా జైల్లో ఉంచాలని దుర్మార్గపు ఆలోచనతో ఈ కేసులు ఓపెన్ చేయించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులందరినీ గృహ నిర్బంధం చేసి సంఘీభావం తెలపకుండా పివిట్ కేసులు పెట్టి, సెక్షన్ 144, 30 యాక్టు అమలులోకి తేవడం ఎంత దుర్మార్గపు చర్య అని ప్రశ్నించారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఆదేశాల మేరకు రాష్ట్ర బంద్‌లో భాగంగా మాడుగుల నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లో ఉన్న ప్రతి గ్రామంలో బంద్‌ను నిర్వహించామన్నారు. ఈ రాష్ట్ర ప్రజలందరికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గపు చర్యలు అన్ని తెలిసిపోయాయని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో దీనికి దీటుగా సమాధానం చెప్పబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి పేరపు కొండబాబు, మాజీ కోనాం జలాశయం డైరెక్టర్ గండి ముసలినాయుడు, ఎక్స్ వైస్ ఎంపీపీ కసిరెడ్డి గణపతి, యూనిట్ ఇన్‌ఛార్జి జెవిఎస్ ప్రసాద్, అప్పారావు, సర్పంచ్ గణేష్,ఎక్స్ సర్పంచ్‌లు పాతాళం ఏర్నినాయుడు, పంచడా దాలినాయుడు, మల్లు నాయుడు, రాము, నియోజకవర్గం టీఎన్ఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లోహిత, బూత్ ఇన్‌ఛార్జిలు పరవాడ శ్రీను, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేతో పాటు పలువురు గృహనిర్బంధం



చోడవరం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రిమాండ్ నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు చోడవరంలో 34 మంది తెలుగుదేశం పార్టీ ప్రతినిధులను సోమవారం చోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు గృహనిర్బంధం చేశారు. వారిలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, టిడిపిమండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, మాజీ జెడ్‌పిటిసి మచ్చిరాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, ఎంపీ కానిస్టెన్సీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకా మల్లిబాబు, కొట్టాపు చిన్న, పట్నాల సంతోష్, జోగా కుల్లన్న, ఈర్ల శ్రీనివాస్, పొట్నూరు అప్పలరాజు, బొడ్డపాటి లక్ష్మణరావు తదితరులు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజు ఇంటి వద్ద అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు చేరుకున్నారు. ముఖ్యమంత్రి తమ తప్పుడు విధానాలను మార్చుకోకపోతే ప్రజలు తిరగబడతారని వారు హెచ్చరించారు.

## గిరిజన యువతి ఆత్మహత్య



హుకుంపేట, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త

తీవ్ర మనస్థాపంతో గిరిజన యువతి సోమవారం చున్నీతో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బొడ్డపుట్టు గ్రామంలో చోటు చేస్తుంది. దీనికి సంబంధించి ఎస్సై బి.సతీష్ అందించిన వివరాలు ప్రకారం మండలంలో శోభకోట పంచాయతీ ఈడెల గొంది గ్రామ నికి చెందిన మర్రి చంద్రిక(18) అనే గిరిజన యువతి తడిగిరి పంచాయితీ బొడ్డ పుట్టు గ్రామానికి చెందిన పాంగి చిట్టిబాబు అనే యువకుడితో గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. చంద్రికకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో గ్రామంలో వస్తున్నటువంటి వైద్యులను చూపించుకోగా నీవు ఏడు నెలల గర్భవతి అని చెప్పారు. ఈ విషయంపై పెళ్లి చేసుకుందామని ఎన్నిసార్లు చెప్పినా చిట్టి బాబు పెళ్లికి తొందర ఏముంది లే అంటూ కాలయాపన చేస్తూ గత నెల మరొక అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. అయితే గర్భం దాల్చిన చంద్రిక ఈ విషయంపై తల్లితండ్రులతో కలిసి ఈడేల గొంది గ్రామంలో పెద్దల సమక్షంలో చిట్టి బాబుని అడగగా అమ్మాయికి ఎటువంటి అన్యాయం చేయానని నాతో తీసుకుపోతానని ఎటువంటి ప్రాణహాని చేయనని రాతపూర్వకముగా పెద్దల సమక్షంలో ఇచ్చి తమ గ్రామానికి వెళ్లిపోయాడు. చంద్రిక తన తల్లిదండ్రులు తో మేనమామ ఇంటికి బొడ్డపుట్టు గ్రామానికి తీసుకుని వెళ్లారు. చంద్రిక పెళ్లి విషయంపై గ్రామస్తుల కొంతమంది తల్లిదండ్రులతో చిట్టిబాబుకి పెళ్లిచేసిన రెండో భార్యఅవుతుంది తప్ప మొదటి భార్య కాదని మాట్లాడుకొనుచు ఉండగా వారి మాటలను విన్న తీవ్ర మనస్థాపానికి గురై ఆమె సోమవారం తెల్లవారుజామున వారి మేనమామ మామిడి చెట్టుకు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హుకుంపేట పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. జరిగిన సంఘటనపై ఎస్సై బి.సతీష్ కేసు నమోదు చేసి వివరాలను సేకరిస్తున్నారు.

## హుకుంపేటలో రాష్ట్ర బంద్ విజయవంతం



హుకుంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ తలపెట్టిన రాష్ట్ర బంద్ హుకుంపేటలో విజయవంతమైంది. హుకుంపేట మండల అధ్యక్షులు కొర్రా తులసిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బందుకు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు మండల కేంద్రంలో ఉదయం చేరుకున్నారు. బంద్ విజయవంతానికి మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన లుజరగకుండా ఎస్సై ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ముందస్తుగా ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో మూడు రోడ్ల కూడలిలో తెలుగుదేశం నాయకులు వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిసిసి చైర్మన్ శెట్టి లక్ష్మణుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ సాగారి, సుబ్బారావు, సర్పంచులు వెంకటరమణ రాజు పాండురంగ స్వామి సత్యనారాయణ ఎంపీటీసీ కొర్ర రమ మండల కార్యదర్శి సిగం సూర్యకాంతం యూనిట్ ఇన్చార్జులు సోమిలి లక్ష్మయ్య కమిటీ జ్ఞాన ప్రకాష్ కుర్ర వాసుదేవ్ పల్టాసింగ్ కామేశ్వరరావు, పాడి బాలన్న, సాగర సత్యావతి, కంబిడి, రాంబాబు, బొడ్డ శ్యాం తదితర నాయకులు పాల్గొన్నార. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటి కుటుంబ సభ్యులు వారి ఆరోగ్య స్థితి గతులు, తగిన ఆరోగ్య పరీక్షలు ఉచితంగా ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ఇందుకు ముందుగా గ్రామ వాలంటీర్ల ద్వారా కుటుంబ సర్వే చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు శ్యాం కుమార్ పాల్గొని ప్రతి కుటుంబంలో ఎంత మంది సభ్యులు ఉన్నారు ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్థితి వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. ఈనెల 30 నుండి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పూర్తిస్థాయి వైద్య పరీక్షలు కుటుంబంలో ఉన్న సభ్యులందరికీ ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. సర్వే సమగ్రంగా జరగాలని ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రతి ఇంటికి చేరాలనేదే ముఖ్య ఉద్దేశంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి రఘురాం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రికెటర్ రవణిని అన్ని విధాల ప్రోత్సహిస్తాం: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

అంధుల అంతర్జాతీయ క్రికెటర్ రవణిని అన్ని విధాల ప్రోత్సహిస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. హుకుం పేట మండలం మెరక చింత పంచాయితీ రంగసింగపాడు గ్రామానికి చెందిన రవణి అంధుల అంతర్జాతీయ క్రికెట్‌లో సత్తాచాటి భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను కలిసి తన క్రీడా ప్రయాణాన్ని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియ జేసారు. రవణి క్రికెట్‌లో రాణించడం మన్యానికి గర్వకారణం అన్నారు. డిగ్రీ వరకు చదువు కోవాలని సూచించారు. నేను కూడా క్రికెట్ ఆడతాను క్రికెట్‌పై ఆసక్తి ఎలా కలిగిందని ప్రశ్నించారు. పాఠశాలలో టీచర్, ఉపాధ్యాయులు ప్రోత్సాహంతో ముందుగా అథ్లెటిక్స్, ఆతరువాత క్రికెట్‌పై ఆసక్తి కలిగిందని చెప్పారు. ప్రతీ పాఠశాలలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం తరుపున సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఆమె కుటుంబానికి అండగా ఉంటామన్నారు. రవణికి క్రికెట్‌లో సహకారం అందించే విధంగా నోడల్ కలెక్టర్‌కు లేఖ రాస్తామన్నారు. వెంటనే కడప క్రికెట్ అసోసియేషన్ చైర్మన్‌కు ఫోన్ చేసి రవణి గురించి వివరించారు. క్రికెట్ క్రీడలో సహకారం అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, రవణి తలిదండ్రులు గోపాల క్రిష్ణ, చిట్టెమ్మ, గిరిజన సంఘం నాయకులు క్రిష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలకు విఘాతం కలక్కుండా.. మండలంలో టిడిపి బంద్ ప్రశాంతం

### కొనసాగిన నాయకుల గృహ నిర్బంధం



గొలుగొండ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు చేపట్టిన బంధు మండలంలో ప్రశాంతంగా సాగింది. పార్టీ నాయకుల గృహనిర్బంధం గత మూడు రోజులుగా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో పార్టీ ఇచ్చిన పిలుపుతో రోడ్డెక్కిన టిడిపి శ్రేణులు ఆందోళనలు, మానవహారాలతో తమ నిరసన కార్యక్రమం కొనసాగించారు. పోలీసులను అన్ని కోడళ్ళ వద్ద భారీగా మోహరించినప్పటికీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బందును కొనసాగించారు. అయితే మండల పార్టీ అధ్యక్షుడు అడిగేళ్ల అప్పలనాయుడు జోగంపేట కూడలిలో బందు పాటిస్తుండగా ఎస్ఐ ఉపేంద్ర వచ్చి పంపించేశారు. తెలుగు యువత ఆధ్వర్యంలో బ్యాంకులు, పాఠశాలలకు వెళ్లి బందుకు సహకరించాలని కోరారు. ఏ ఎల్ పురం, పాత కృష్ణా దేవిపేటలో బందు ప్రశాంతంగా సాగింది. దుకాణదారులు, వ్యాపారులు స్వచ్ఛందంగా బందుకు సహకరిస్తూ దుకాణాలను మూసివేశారు. జోగుంపేట కూడలి, చోద్యం, చీడిగుమ్మల ఏటి గైరంపేట సెంటర్ల వద్ద టీడీపీ శ్రేణులు బందు పాటించాయి. గొలుగొండ ఎస్ఐ నారాయణరావు ఉదయం నుండి సాయంత్రం వరకు గస్తీ నిర్వహించారు. తమ సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ బందు ప్రశాంతంగా సాగేలా చర్యలు చేపట్టారు. అయితే తమ అధినేత అరెస్టు రాజకీయ దురుద్దేశమేనని ప్రజా తీర్పులో ఎదురుకోలేక ఇలా దొడ్డు దారిన. అక్రమ అరెస్టులకు పాల్పడ్డారని నాయకులు అన్నారు ఏది ఏమైనా తమ అధినేత ప్రజా నాయకుడని కొనియాడారు. టిడిపితో కలిసి బందుకు జనసేన నాయకులు పాత కృష్ణ దేవి పేటలో బందులో పాల్గొన్నారు. ఏఎల్ పురం గ్రామ పార్టీ అధ్యక్షుడు బొడ్డు జమీలు, ఎంపీటీసీ రుత్తల రామకృష్ణ, యూత్ సభ్యులు లక్ష్మీనాయుడు, శ్రీను తో పాటు పలువురు ఉన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేపై సమీక్ష

గొలుగొండ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో ఇంటింటి సర్వే చేసి ఆరోగ్య స్థితిని గుర్తించి తద్వారా ఉచిత వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని ఎంపీడీవో ఎస్.డేవిడ్ రాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటి కుటుంబ సభ్యులు వారి ఆరోగ్య స్థితి గతులు, తగిన ఆరోగ్య పరీక్షలు ఉచితంగా ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ఇందుకు ముందుగా గ్రామ వాలంటీర్ల ద్వారా కుటుంబ సర్వే చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు శ్యాం కుమార్ పాల్గొని ప్రతి కుటుంబంలో ఎంత మంది సభ్యులు ఉన్నారు ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్థితి వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. ఈనెల 30 నుండి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పూర్తిస్థాయి వైద్య పరీక్షలు కుటుంబంలో ఉన్న సభ్యులందరికీ ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. సర్వే సమగ్రంగా జరగాలని ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రతి ఇంటికి చేరాలనేదే ముఖ్య ఉద్దేశంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి రఘురాం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



గొలుగొండ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారంటూ మండల తెలుగు యువత ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మచ్చలేని నాయకుడిగా నిత్యం ప్రజా సంక్షేమంలో రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడి 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేశారు అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ ఎత్తుగడలను ఎదుర్కోవాలి తప్ప తప్పుడు కేసులు పెట్టి ప్రతిపక్ష పార్టీని అణచివేయాలనే ఉద్దేశంతో పనిచేసిన దేశంలో మొట్టమొత్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రజాక్షేత్రంలో తమ వాటమి తప్పదనే ఉద్దేశంతోనే ఎన్నికల దగ్గర చేసి తప్పుడు కేసులతో తమ నాయకుడిని అరెస్టు చేశారని మీరు అన్నారు. ఎన్ని ఒడిదుడుకులైన ఎదుర్కొని తిరిగి ప్రజాక్షేత్రంలో తమ నాయకుడు నిలబడతారని ఇది తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జోగుంపేట మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, మండల యూత్ ఉపాధ్యక్షుడు గడ్డం ఆనంద్, యూత్ సభ్యులు లక్ష్మీనాయుడు, గండేపల్లి రాము, రమేష్ యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్టోబరు నెలాఖరు నాటికి వైద్యుల నివాసాలు పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



పాడేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

వైద్యుల నివాస సముదాయాల నిర్మాణాలను అక్టోబరు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. స్థానిక మలేరియా కార్యాలయం సమీపంలో నిర్మిస్తున్న వైద్యాధికారుల నివాస గృహాల నిర్మాణపు పనులను ఐటిడిఏ పిఓ వి.అభిషేక్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యుల నివాస గృహాల నిర్మాణాలకు మరో 15 లక్షల నిధులు విడుదల చేస్తామన్నారు. భవన నిర్మాణాలలో ఎక్కడా రాజీ లేకుండా పటిష్టమైన నాణ్యతలు పాటించాలని స్పష్టం చేశారు. వేగంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకుని రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి.ఆర్.ఎం.రాజు, డిఇ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.


## 15 తేదీ లోగా ఫారం 6,7,8 నమోదు ప్రక్రియ పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

పాడేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ఈనెల 15వ తేదీలోగా ఫారం 6,7,8 ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుండి రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో ఓటరు నమోదు, తొలగింపులు, వంద ఏళ్లు పైబడిన ఓటర్లు, ఒకే నివాసంలో ఉన్న 10 మంది ఓటర్లు పరిశీలన, పి.ఎం. కిసాన్, జనన ధృవీకరణ పత్రాలు జారీపై సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఇఆర్ ఓలు ఓటరు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియపై ప్రత్యేక చొరవ చూపించాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన సమయానికి అన్ని పనులు పూర్తి చేయాలని చెప్పారు. మండల వ్యవసాయాధికారులు, తాహశీల్దారులు సమన్వయంతో పని చేసి అర్హత కలిగిన రైతులకు రైతు భరోసా పి.ఎం.కిసాన్ పథకాలను అందించాలని అన్నారు. 389 గ్రామాల్లో అసైన్డ్ ల్యాండ్ వెరిఫికేషన్ చేయాల్సి ఉందని, వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకి జనన ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు జారీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, డిఆర్ఓ పి.అంబేద్కర్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్‌రావు, సర్వే సహాయ సంచాలకులు వై.మోహనరావు, 22 మండలాల రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## అత్యవసర సేవలకు అంబులెన్సు వినియోగం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ఆపదలో ఉన్న గిరిజనులకు అత్యవసర సేవలు అందించడానికి రెడ్ క్రాస్ అంబులెన్సు సేవలను వినియోగించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థకు రాష్ట్ర గవర్నర్ మంజూరు చేసిన నిధులు రూ.25లక్షలతో కొనుగోలు చేసిన కొత్త అంబులెన్సును జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ సంయుక్తంగా సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబులెన్సును కెజిహెచ్‌లో ఉన్న ట్రైబల్ సెల్‌కు కేటాయిస్తున్నామని చెప్పారు. అత్యవసర వైద్య సేవలు అందించడానికి, పార్థివ దేహాలు తరలించడానికి వినియోగించాలని నిర్వాహకులను ఆదేశించారు. గిరిజనులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ముందుగా అంబులెన్సులో ఉన్న సదుపాయాలను ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కో-ఆర్డినేటర్ లోహిథాస్, సభ్యులు పి.సూర్యారావు, సంజీవి తదితరులు పాల్గొన్నారు.

## లొంగిపోయిన మావోయిస్టుకు రూ.16.55 లక్షలు ఆర్థిక సహాయం



పాడేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

లొంగిపోయిన మాజీ మావోయిస్టు ఎం.జలంధర్ రెడ్డికి ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంటు గ్యారెంటీ ప్రోగ్రాంలో రూ.16.55 లక్షల ఆర్థిక సహాయం చెక్కును జిల్లా కలెక్ట్ సుమిత్ కుమార్ సోమవారం ఆయన కార్యాలయంలో అందజేశారు. రూ.4.13 లక్షల సబ్సిడీని ప్రభుత్వం ఇస్తోందన్నారు. ట్రాక్టరు కొనుగోలు చేసుకుంటే పనులు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు మేనేజర్ ఎల్.భాను చందర్, ఎల్‌డిఎం రవితేజ, ఫీల్డ్ ఆఫీసర్ పి.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రక్షాళన ఆమ్ ఆద్మీ పార్టీతోనే సాధ్యం : జిల్లా ఇన్‌చార్జి మొస్య సుజాత సాల్మన్



అరకులోయ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ప్రస్తుత రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా ఇప్పుడున్న రాజకీయ పార్టీలు దొందూ దొందే అనట్లుగా ఉన్నాయని, రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల అవినీతి నాయకులపై పార్టీలకు అతీతంగా కేసులు పెట్టి విచారణ జరిపి ప్రజా దన్నాని కాపాడాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి మొస్య సుజాత సాల్మన్ మాట్లాడుతూ రాజకీయ ప్రక్షాళన ఆమ్ ఆద్మీ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ప్రజా ధనాన్ని దోచుకుంటున్న అవినీతి రాజకీయ నాయకుల నుండి విముక్తి కోసం, ప్రస్తుత రాజకీయాలలో సామాన్యులకు అందుబాటులో ఉండి పారదర్శక జవాబుదారీ తనం తో అప్పు లేని అభివృద్ధిని చేస్తూ, అవినీతి రహిత సమాజమే ధ్యేయంగా ఆమ్ ఆద్మీ పార్టీ పనిచేస్తుందని చెప్పారు. నిస్వార్థంతో, నిజాయితీగా రాష్ట్ర అభివృద్ధి కొరకు కట్టబడి సమాజశ్రేయస్సు కోరే నాయకులతో ఆమ్ ఆద్మీ పార్టీ ముందుకు వస్తుందన్నారు. అవినీతి లేని రాజకీయం కోరుకొనే ప్రతి ఒక్కరూ ఆమ్ ఆద్మీ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంతో పాటు గిరిజన ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగులను, నిరుద్యోగ యువతి, యువకులను రైతులు, ప్రజలు దోహదపడాలని విజ్ఞప్తి చేశారు.

## నకిలీ కుల ధృవీకరణ పత్రాలపై సమగ్ర విచారణ జరపాలి

### నకిలీ కులధృవీకరణ పత్రాలు దగ్ధం చేసిన ఆదివాసి గిరిజన సంఘం



అరకులోయ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ 11 మండలాల పరిధి లో నకిలీ కుల ధృవీకరణ పత్రాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అరకులోయ మండలం శరభగుడ గ్రామంలో సోమవారం ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నకిలీ కుల ధృవీకరణ పత్రాలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం అరకులోయ టౌన్‌షిప్‌లో నివాసముంటున్న గిరిజనేతరుడు పిట్టల రాంబాబుకు, ఎస్టీ భగత కులధృవీకరణ పత్రం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మంజూరు చేసిన విషయంపై ఆదివాసీ గిరిజన సంఘం పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, సబ్ కలెక్టర్‌కు లిఖితపూర్వక ఆధారాలతో ఫిర్యాదు చేశామన్నారు. ఈ మేరకు 12 న అరకులోయ తహశీల్దార్ కార్యాలయంలో విచారణకు నోటీసు జారీ చేశారని ఆయన చెప్పారు. ఈ విచారణ నిష్పక్షపాతంగా, సమగ్రంగా జరిపి బాధ్యులపై తగు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం తరపున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. నకిలీ కుల ధృవీకరణ పత్రాలు అన్ని మండల కేంద్రాల్లో ఆనుకుని ఉన్న సచివాలయాల్లో ఉన్నాయని, సమగ్ర విచారణ జరిపితే మరి కొన్ని నకిలీ కులధృవీకరణ పత్రాలు వెలుగులోకి వస్తాయని, ఒడిస్సా రాష్ట్రం నుండి అనేక మంది గిరిజనేతరులు బ్రతుకుతెరువు కోసం పాడేరు ఐటిడిఏ పరిధిలో నివాసం ఏర్పాటు చేసుకుని ఎస్టీ కులధృవీకరణ పత్రాలు పొంది, ఆదివాసుల రిజర్వేషన్లు, రాయితీలు, సంక్షేమ పథకాలు పొందుతున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, ఐటిడిఏ అధికారులు నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కిల్లో జగన్నాథం, కొర్ర మగ్గన్న, పాంగి రాము గ్రామస్తులు కొర్రా సద్దు, మాదల మొస్య, కిల్లో దొంబు, గోపాల్, బురిడీ అర్జున్, కోటేశ్వరరావు, కీల్లో ప్రసాద్, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు నిరసిస్తూ శాంతియుతంగా బంద్



నక్కపల్లి, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నక్కపల్లి మండల కేంద్రంలో టిడిపి, జనసేన శ్రేణులు శాంతి యుతంగా బంద్ సోమవారం నిర్వహించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం నుంచి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో బంద్ పాటించేందుకు రహదారిపైకి వస్తున్న టిడిపి కార్యకర్తలను ఎస్ఐ శిరీష ర్యాలీలు చేయడానికి అనుమతి లేదని, ఒకచోటే నిరసన తెలియజేయాలి తప్ప 144 సెక్షన్ అమల్లో ఉందని చెప్పడంతో కార్యకర్తలు అసహనానికి గురయ్యారు. ఇంత దారుణమా శాంతియుతంగా కూడా ఆందోళనలో చేపట్టడానికి అవకాశం లేదు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జాతీయ రహదారిపై టిడిపి జనసేన కార్యకర్తలు జెండాలు పట్టుకుని ప్రదర్శనగా వెళ్లి షాపులు విద్యాసంస్థలు మూసివేయమని బంద్‌కు సహకరించాలని వ్యాపారస్తులను కోరారు. వారి మాట ప్రకారం షాపులు మూసినప్పటికీ మళ్లీ పోలీసులు కలుగజేసుకొని షాపులు తెరిపించారు. పట్టణంలో మాత్రం విద్యాసంస్థలు సోమవారం మధ్యాహ్నం వరకు కొనసాగాయి. ఇదిలా ఉండగా మండలంలోని అన్ని గ్రామాల్లో టిడిపి కార్యకర్తలు విద్యాసంస్థలు షాపులు మూసి వేయించి చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పల్లె గ్రామాల్లో మాత్రం బంద్‌ను ప్రశాంతంగా చేపట్టారు రాజయ్యపేట, డిఎల్ పురం, ఉపమాక, జానకయ్యపేట, చిన్న దొడ్డిగల్లు, ఉద్దండపురం, దేవవరం, గుడిచర్ల, వేంపాడు తదితర గ్రామాల్లో కార్యకర్తలు నిరసనలు తెలియజేస్తూ బంద్‌లో పాల్గొన్నారు. ఎస్సై శిరీష ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అక్రమ అరెస్టుని ఖండిస్తూ ఇది దుర్మార్గమైన చర్య అంటూ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం ఉదయం చేపట్టిన బంద్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కురందాసు నూకరాజు, దేవర సత్యనారాయణ, గింజాల లక్ష్మణరావు, మేగడ సత్యనారాయణమూర్తి, వైబోయిన రమణ, నానేపల్లి రాఘవ, గోశల శ్రీకాంత్, గోశల తాతారావు, కొప్పిశెట్టి కొండబాబు బుజ్జి దార్ల కృష్ణ, కర్రి ఆంజనేయులు, గట్టెం గణేష్, కొప్పిశెట్టి కొండబాబు, కెవి సత్యనారాయణ. నక్కపల్లి టౌన్ ప్రెసిడెంట్ అద్దురి లోవరాజు, ఆకేటి శాంతి, సత్యనారాయణ ,నున్న కాశీ విశ్వనాథ్, అద్దూరి భూషణం, వాసుపల్లి సత్యం, టైలర్ గింజల శ్రీనివాసరావు, అల్లాడ తాతారావు, దుర్గ సన్యాసిరావు, సీనియర్ కార్యకర్త అల్లాడ రాము కుంచె మధు, కొంద్రకాసులు, కొప్పిశెట్టి వీరబాబు, పెద్దిరెడ్డి రమేష్, కర్రి ఆంజనేయులు, అయినంపూడి అప్పలరాజు, మెరుగు నాగేశ్వరరావు దేవరపు కొండలరావు, పల్లా రాంబాబు, పిక్కి గంగరాజు, మడత రాంబాబు, మన బాల కొండబాబు, పొడగట్ల దివాణం, రమణ, ఘట్టం గణేష్, కొప్పిశెట్టి జగదీష్, గోసల అశోక్, శివాజీ, వెలగ శ్రీనివాసరావు, నాగిరెడ్డి వెంకటరమణ, జనసేన పార్టీ నాయకులు పోలిశెట్టి సతీష్, కోసూరు నాని బాబు, కర్రి దుర్గా, సత్య, పాము గణేష్, కురందాసు అప్పలరాజు, బంగారి రాజు, కోనే సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కొప్పిశెట్టి హౌస్ అరెస్ట్....



నక్కపల్లి, సెప్టెంబర్ 11, పభాతవార్త

టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ను ముందస్తు చర్యల్లో భాగంగా సోమవారం హౌస్ అరెస్ట్ చేశారు. చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో ఎటువంటి కార్యక్రమాల్లో పాల్గొనకుండా ముందుగానే సిఐ అప్పన్న ఇంటి వద్ద ఉదయాన్నే చేరుకొని బంద్‌లో పాల్గొనకుండా ఇంటి వద్ద ఉంచినట్లు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ మా పార్టీ జాతీయ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను ఖండిస్తున్నానని, తనకేమైనా జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని స్థానిక విలేకరులకు తెలిపారు. శాంతియుతంగా నిరసన తెలపడానికి కూడా ఈ విధంగా పోలీస్ వ్యవహరించడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

## టిడిపి రాష్ట్ర నాయకులు వినోద్‌రాజు హౌస్ అరెస్ట్..



ఎస్.రాయవరం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ వేజర్ల వినోద్‌రాజును ముందస్తు చర్యల్లో భాగంగా సోమవారం హౌస్ అరెస్ట్ చేశారు. చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో ఎటువంటి కార్యక్రమాల్లో పాల్గొనకుండా ముందుగానే సిఐ అప్పన్న ఇంటి వద్ద ఉదయాన్నే చేరుకొని బంద్‌లో పాల్గొనకుండా ఇంటి వద్ద ఉంచినట్లు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వినోద్ రాజు మాట్లాడుతూ మా పార్టీ జాతీయ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తున్నానని, తనకేమైనా జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని స్థానిక విలేకరులకు తెలిపారు. శాంతియుతంగా బంద్‌లో పాల్గొనడానికి కూడా అవకాశం లేకుండా ఈ విధంగా పోలీస్ వ్యవహరించడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో స్పందన నిర్వహించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



పాడేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీస్ నందు స్పందన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ స్పందనకు రెండు ఫిర్యాదులు వచ్చాయి. పెదబయలు, మంచంగిపుట్టు మండలాల్లో గల ఇంజిరీ, గిన్నెలకోట, జాముగూడ, బోసిపుట్టు, గ్రామపంచాయితీ పరిసర గ్రామాల ప్రజలు వారికి తెలిసి తెలియని అజ్ఞానంతో ప్రభుత్వానికి వ్యతిరేకమైనటువంటి పంటలు పండించుకుని అమ్ముకొని జీవనాధారం. గడుపుకునేవారు కానీ ప్రభుత్వం వారు అటువంటివి పండించవద్దు అని, ఆ పంటలు పండించిన వారిపై చర్యలు ఉంటాయని అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ తుహిన్ సిన్హా ఆదేశాలు మేరకు మా గ్రామానికి పోలీస్ వారు వచ్చి అవేర్నెస్ ప్రోగ్రాములు ఏర్పాటు చేసినందున, గంజాయి పంటకు బదులు ప్రత్నామ్నయ పంటలు (రాజ్మా, సిల్వర్ ఓక్, సీతాఫల్, స్వీట్ ఆరంజీ, ఆసిడ్ లైం, గోవా, కొబ్బరి, వెదురు, సపోటా) మా గ్రామాలకు, చుట్టుప్రక్కల గ్రామాలకు పంపిణీ చేశారన్నారు. మాకు కూడా రాజ్మా, సిల్వర్ ఓక్, సీతాఫల్, స్వీట్ ఆరంజ్, ఆసిడ్ లైం, గోవా, కొబ్బరి, వెదురు, సపోటా సీడ్స్ ఇవ్వమని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హాని అడుగగా ఎస్పీ వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ పంటలు విత్తనాలు అందజేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఫిర్యాది ఒలేసు సుభాషిణి, ఐటిడిఎ రేకుల కాలనీ, పాడేరును ప్రశాంత్ బాబు మోసం చేసి నమ్మించి ప్రలోబ పరిచి తనను బలవంతంగా లొంగ తీసుకొని అతని శారీరక లైంగిక వాంచలు తీర్చుకొని తన దగ్గర నుండి డబ్బులు కాజేసి, తనపై దౌర్జన్యం చేసి అసభ్యకరంగా తిట్టి తనను వేధించినాట్లు, అతనికి సహకరిస్తున్న అతని తల్లి, అతని బంధువుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోమని రిపోర్ట్ సదరు కంప్లైంట్‌పై అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా సంబంధిత అధికారులకు త్వరతగతిన సమస్యను పరిష్కారం చేయమని ఆదేశాలు జారీచేయడమైనది.

## పోలింగ్ స్టేషన్లో తనిఖీ



నక్కపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లి పట్టణంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ అంబేద్కర్ సోమవారం పరిశీలించారు. అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు వీఆర్వో కామరాజు ఉన్నారు.

## విశాఖలో అప్రమత్తంగా పోలీసింగ్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో ఆయన అరెస్టుకి నిరసనగా టీడీపీ ఏపీ వ్యాప్త బంద్‌కి పిలుపు ఇచ్చింది. ఈ నేపథ్యంలో విశాఖ పోలీసులు అప్రమత్తమయ్యారు. విశాఖలో 30 పోలీస్ యాక్ట్‌తో పాటు 144 సెక్షన్ అమల్లో ఉండడంతో ఎక్కడా నిరసన ప్రదర్శనలు, ధర్నాలు, బంద్లకు అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్‌తో పాటుగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎక్కడా నిరసనలకు, ధర్నాలకు, బంద్‌లకు అనుమతి లేదని నగర పోలీసు ఉన్నతాధికారులు స్పష్టంచేశారు. అలాగే నగరంలో బస్సుల రవాణాకు ఆటంకాలు చేయరాదనీ, నిరసనలకు, ధర్నాలకు అనుమతి లేదనీ స్పష్టం చేశారు. డీసీపీలు వి.విద్యాసాగర్ నాయుడు, కే.ఆనంద రెడ్డి, జి.నాగన్న ఆధ్వర్యంలో పటిష్టంగా ఆంక్షలను అమలు చేశారు. ఎటువంటి అపశ్రుతులు జరగ కుండా బందోబస్తు చర్యలను నిరంతరంగా పర్యవేక్షించారు. ముగ్గురు ఉన్నతాధికారులు విస్తృతంగా పర్యటిస్తూ బందో బస్తులో భాగంగా ముఖ్యకూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన పికెట్లలో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగుచర్యలు చేపట్టారు. పాఠశాలలు, కళాశాలలు, వ్యాపార సముదాయాలను బలవంతంగా మూయిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సాధారణ జన జీవనం రాకపోకలకు బలవంతంగా ఎలాంటి అసౌకర్యం కలిగించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి ఎటువంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర పోలీసు ఉన్నతాధికారులు హెచ్చరించారు.

### ఆందోళనకారుల అరెస్టులు.. పోలీస్ స్టేషన్లకు తరలింపు...

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రిమాండ్ నేపథ్యంలో టీడీపీ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు విశాఖలో పలు చోట్ల ఆందోళకారులు నిరసనలకు దిగారు. ఈ నేపథ్యంలో పోలీసులు, టీడీపీ నేతల మధ్య వాగ్వాదం జరిగింది. కొందరైతే ఫ్ల కార్డులు పట్టుకొని రోడ్లపైకి వచ్చి చంద్రబాబు రిమాండ్ ను వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు పలువురు టీడీపీ శ్రేణులను ఆందోళనకారులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. కొందరు టిడిపి నాయకులనైతేర్ వారి ఇంటి వద్దనే ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లకు తరలించారు. కొన్ని చోట్ల ఆందోళనకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్రజా రవాణాను అడ్డుకొనే ప్రయత్నాలు చేయడంతో వారిని పోలీస్ టేషన్లకు తరలించారు.

### హోరెత్తిన నిరసనలు.. పలువురు అరెస్ట్..

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు రిమాండ్‌కు వ్యతిరేకంగా మధురవాడలో టీడీపీ కార్యకర్తలు, నేతల నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కొమ్మాది జంక్షన్‌లో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ 5,6,7,8 వార్డుల టిడిపి నాయకులు, జనసేన నేతలతో ధర్నాకు దిగారు. వైసీపీ ప్రభుత్వం, చంద్రబాబుపై కక్షసాధింపుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. దీంతో పిఎంపాలెం పోలీసులు టీడీపీ శ్రేణులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. పాత గాజువాక జంక్షన్ నుంచి టీడీపీ నాయకులు ర్యాలీగా బయలుదేరడంతో పోలీసులు వారిని అడ్డగించారు. దీంతో పోలీసులకు, టీడీపీ శ్రేణుల మధ్యతోపులాట జరిగింది.

### విశాఖలో కనిపించని బంద్ ప్రభావం..

విశాఖలో బంద్ ప్రభావం పెద్దగా కనిపించలేదు. అనేక చోట్ల సాధారణంగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రయివేటు వాహనాలు సయితం మామూలుగానే తిరిగాయి. పోలీసులు ప్రధాన కూడళ్లలో భారీ బందోబస్తును ఏర్పాటు చేయడం, టీడీపీ నేతలను ముందస్తుగా అరెస్ట్ చేయడంతో బంద్ ప్రభావం అనేక ప్రాంతాల్లో అంతగా కనిపించలేదు.

## తప్పు చేసిన వాళ్ళను ఎవరినీ వదిలేది లేదు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

తప్పు చేసిన వాళ్ళను ఎవరినీ వదిలిపెట్టేది లేదని, చట్టం ముందు అందరూ సమానమేనని ఏపీ హోంశాఖ మంతరి తానేటి వనిత అన్నారు. సోమవారం విశాఖలో జరిగిన జాతీయ జైళ్ల శాఖ ఉన్నతాధికారుల సమావేశంలో తానేటి వనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ చంద్రబాబు కంటే ఎక్కువ వయసు ఉన్న చాలా మంది ఇతర రాష్ట్రాలలో ఆర్థిక నేరాల్లో అరెస్ట్ అయ్యారని గుర్తుచేశారు. చట్టం ముందు చంద్రబాబు వయసు మినహాయింపు కాదన్నారు. రాజమండ్రి జైలులో చంద్రబాబుకు ముప్పు లేదన్నారు. కేవలం సానుభూతిని పొందే ప్రచారం మాత్రమేనని మరో మూడు కేసులు లైన్లో ఉన్నాయన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో లోకేష్ ప్రమేయం కూడా ఉందన్నారు.. పూర్తి విచారణ తర్వాత బాధ్యులైన అందరిపైన చర్యలు తీసుకొంటామన్నారు. ప్రజలలో సానుభూతి కోసమే టీడీపీ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. జనసేన, టీడీపీ అరాచకాల నుంచి ప్రజలను కాపాడడానికే రాష్ట్రంలో 144 సెక్షన్ అమలు చేశామన్నారు. ఆధారాలు లభిస్తే ఎవరినీ వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపుగా టీడీపీ ప్రచారం చేసి సానుభూతి కోసం ప్రయత్నిస్తోందని, కక్ష కోసమే అయితే ఇంత కాలం ఎందుకు ఎదురు చూస్తామని అన్నారు. స్కిల్ స్కామ్‌లో లోకేష్ ప్రమేయంపై సమాచారం ఉందనీ, ఆధారాలు లభిస్తే ఎవరిపైనైనా చర్యలు తప్పవన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను విఘాతం కలిగించే ప్రయత్నం జనసేన, టీడీపీ చేస్తున్నాయని ఆరోపించారు. నంద్యాల నుంచి హెలికాప్టర్‌లో తీసుకుని వస్తామంటే చంద్రబాబు నిరాకరించారన్నారు. పవన్ కళ్యాణ్ రోడ్డుపై హంగామా చేశారనీ, అలాగే లోకేష్ పోలీసులను ఇష్టం వచ్చిన భాష మాట్లాడుతున్నారన్నారు. ఇవన్నీ సానుభూతిని పొందడం, రెచ్చగొట్టే చర్యలో భాగమే అని ఏపీ హోంశాఖ మంతరి తానేటి వనిత అన్నారు





మండలంలోని జాతీయ టిడిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలంలోని అన్ని గ్రామాల్లో చేపట్టిన బంద్ కార్యక్రమాల దృశ్యాలు (నక్కపల్లి- ప్రభాతవార్త)

## ఇంటి దగ్గరే తన మద్దతుదారులతో ..

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం రాష్ట్ర బంద్ కు పిలుపు నిచ్చిన సందర్భంగా అనకాపల్లి తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర ని పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచగా బంద్ కు మద్దతు తెలపడానికి పోలీసు అనుమతి ఇవ్వకపోవడంతో తన ఇంటి దగ్గరే తన మద్దతుదారులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మల్ల సురేంద్ర మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ రాజకీయ కక్షతో చంద్రబాబు నాయుడు పట్ల వ్యవహరించిన తీరు దుర్మార్గమని 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుపై అసత్యాలతో కట్టు కదులుతూ ఆయన ప్రతిష్ట దెబ్బతీసే విధంగా కుట్ర చేశారని తన 40సంవత్సరాల రాజకీయ జీవితంలో ఇది ఒక చీకటి రోజు అని ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా రాబోయే రోజుల్లో ప్రజా మద్దతుతో ఆంధ్రప్రదేశ్లో మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని అధిక శాతం ప్రజలందరూ కోరుకుంటున్నారని తెలియజేశారు. మల్ల సూరిబాబు సిహెచ్ నర్సింగరావు బుద్ద జోగినాయుడు, మద్ది దొర , దొడ్డి రాము, ఎండపల్లి శేఖర్ అనకాపల్లి రాము, మారిశెట్టి బాల,సరగడం సంతారం ఎల్లపు లక్ష్మణరావు, కొణతాల శ్రీనివాసరావు భాను చంద్ర మణికంత, నంద్యాల గణేష్, హరీష్ జొన్నాడ సురేష్ పాల్గొన్నారు.

## జైళ్లశాఖ జాతీయ సదస్సు ప్రారంభం



ఆరిలోవ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ఏపీ జైళ్ల శాఖ, బ్యూరో ఆఫ్ పోలీస్ రిసెర్చ్ అండ్ డేవెలిఫ్మెంట్ న్యూఢిల్లీ సంయుక్తంగా సోమవారం 8వ జైళ్లశాఖ జాతీయ సదస్సును విశాఖ సాయిప్రియా రిసార్ట్స్‌లో ఘనంగా ప్రారంభించారు. రెండు రోజు పాటు జరగనున్న ఈ సదస్సులో మొదటి రోజు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అజయ్‌కుమార్ మిశ్రా , రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత, డిజి బి పి ఆర్ అండ్ డి బాలాజీ శ్రీవత్సవ, డిజి (పి అండ్ సిఎస్)హరిష్ కుమార్ హాజర య్యారు. అనంతరం ఈ సదస్సులో దేశంలో మరింత మెరుగ్గా కేంద్ర కారాగారాల నిర్వహణ, వీటి విషయం లో తలెత్తే సమస్యలను అధిగమించడం, ఖైదీల ప్రవర్తనలో మార్పు, ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకోవ దంపై సదస్సులో చర్చించారు. వివిధ రాష్ట్రాల నుండి అన్ని కేంద్ర కారాగారాల ఐజీ, డీఐజీ స్థాయి అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంగళవారం జరిగే ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ హాజరవుతున్నట్లు జైళ్ల శాఖ ఐజీ డాక్టర్ ఇండ్ల శ్రీనివాస్ తెలిపారు.

## పేటలో బంద్‌నిర్వహించిన సస్పెండ్‌నేతలు

పాయకరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరశిస్తూ టిడిపి పార్టీనుండి సస్పెండైన ఉమ్మడిజిల్లాల టిడిపి మాజీఉపాధ్యక్షులు గొర్రెలరాజబాబు, టిడిపిపేట మాజీపట్టణఅధ్యక్షులుమజ్జూరినారాయణరావు ఆధ్వర్యంలో టిడిపి అభిమానులు చంద్రబాబుకు మద్దతుగా పాయకరావుపేటలో బైకుల్తో ర్యాలీ నిర్వహించారు. వైజంక్షన్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద అరెస్టుకు నిరసనగా నినాదాలు చేశారు. అలాగే బందుకు సహకరించాలని వ్యాపారసంస్థలను కోరారు. ఈకార్యక్రమంలో గొల్లపల్లినాగు, భజంత్రీలశివ, సుందరసూరిబాబు, వనులకోటి, నక్కలేనాగేశ్వరరావు, గంపలసుబ్బారావు, గంటాధామస్, ఎల్లపుభద్రరావు,విశ్వనాథులబాబ్జి,కొమ్మురాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు, ఉద్యోగులు సమయపాలన పాటించాలి

7వ పేజీ తరువాయి..

ఎలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇటీవల కాలంలో పాఠశాలలకు సమయపాలకు రాని వారిపై అలాగే పాఠశాలకు మందు త్రాగి వెళితే,అవినీతికి పాల్పడినా చర్యలు తీసుకుంటున్నామని దీనిపై వాళ్లు చాలెంజ్ చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేసారు.పంచాయితీరాజ్, వైద్య ఆరోగ్య శాఖ,ఇంజనీరింగ్ విభాగాలు, సచివాలయం సిబ్బంది,రెవెన్యూ అధికారులు,సమయపాలన పాటించి నిర్థిష్టమైన సమయానికి విధులకు హాజరుకావాలన్నారు.విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరి స్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు.ఏ అధికారి తప్పు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఏజెన్సీలో ఎవరూ ప్రత్యేకం కాదని సమయానికి వచ్చి ఫెషియల్ అటెండెన్స్ వేయాలని కలెక్టర్ స్పష్టం చేసారు.అలాగే విద్యార్థులంతా పాఠశాలలకు రావాలన్నారు.అలాగే ఎవరిపైనా అన్యా యంగా చర్యలు తీసుకోవడం ఉండదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు.ఉపాధ్యాయులు సహకారంతో గిరిజన యువత గ్రూప్ 1 కు ఇతర వాటికి ఎంపికవుతున్నారన్నారు.గిరిజన శిఖర గ్రామాల్లో అదనంగా పాఠశాలలు నిర్మించుకోవలసి ఉందన్నారు.ఏజెన్సీలో విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.అలాగే విద్యావాలంటీర్లను నియమించుకోవలసి ఉందన్నారు.ఏజెన్సీ పాఠశాలలు క్రమశిక్షణ లో ఉండాలని అలాగే పాఠశాలలకు మద్యం సేవించి వస్తే అవినీతికి పాల్పడితే ఉపాధ్యాయులు విధు లకు రాకపోతే సమయపాలన పాటించకపోతే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పునరుద్ఘాటించారు.సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయడం తగదని హితవు పలికారు.లీడర్లు తప్పుదారి పట్టించకూడదన్నారు. కార్యాలయాలకు సమయానికి రావాలని సమయానికి బయటకు వెళ్లాలని కలెక్టర్ స్పష్టం చేసారు.అలాగే అన్యాయంగా అధికారులపై ఆరోపణలు చేస్తే సహించమని కలెక్టర్ స్పష్టం చేసారు.కలెక్టర్,పిఒ,జెసి ఇలా అన్ని శాఖల అధికారులు సమయపాలన పాటిస్తూ కార్యాలయాల్లో ఉండాలన్నారు.ఎవరైనా తప్పుగా మాట్లాడినా పబ్లిక్ న్యూసెన్స్ చేసినా వారిపై సివియర్ యాక్షన్ తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ నిబంధలను పాటించకపోతే చర్యలు తప్పవని ప్రభుత్వం కోట్లాది రూపాయలు జీతాలు ఇస్తుందని అందరూ బాధ్యతగా సక్రమంగా పనిచేయాలన్నారు.అలాగే ప్రజలకు అందుబాటులో అధికారులు ఉండాల న్నారు. అంతేకాకుండా ప్రతీ ఒక్కరూ హెడ్ క్వార్టర్స్‌లో ఉండాలని ఇందులో ఎవరూ ప్రత్యేకం కాదని కలెక్టర్ స్పష్టం చేసారు.

## అంతిమ విజయం చంద్రబాబు నాయుడుదే....

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సోమవారం విశాఖ ఎంవిపి కాలనీలో గల ఆయన నివాసం నుంచి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసన తెలియజేశారు. వుయ్ స్టేండ్ విత్ సిబిఎన్ సర్ అనే నినాదంతో కుటుంబం తో కలిసి నిరసన లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాషనసభ్యులు గంటాశ్రీనివాసరావు మాట్లాడుతూ అవినీతిపరులు పాలన చేస్తే నీతిపరులు జైలు పాలు అవుతారనే మాట గుర్తుకొస్తుందని ఎన్నో ఏళ్ల కింద ఈ మాట ఇప్పుడు రుజువైందని అన్నారు జగన్మోహన్‌రెడ్డి అనేక కేసుల్లో నిందితుడిగా నిరూపణై 16నెలలు జైలు శిక్ష అనుభవించి బయటికి వచ్చిన తాన అందరూ కూడా తనలాగే శిక్ష అనుభవించాలనే కక్షతో 40ఏళ్ల పాటు సుదీర్ఘ రాజకీయ అనుభవం గల నిప్పులాంటిమనిషి రాజకీయవేత్త గొప్ప మేధావి, అయిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేయించారు. సోమవారం రిమాండ్‌కు పంపిణా రేపటి రోజున మాత్రం అంతిమ విజయం చంద్రబాబునాయుడుదేనని ఎప్పటికైనా ధర్మం గెలుస్తుందని చంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రి అయి తీరుతారని ఈసందర్భంగా తెలిపారు. యువ నాయకులు జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్ నాయకత్వంలో న్యాయపోరాటం జరుగుతుందని అంతిమ విజయం ధర్మానిదేనిని తెలియజేశారు.

## రాష్ట్ర గవర్నర్‌ని కలిసి వినతిపత్రం అందజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు

7వ పేజీ తరువాయి..

పాలనలో అవినీతి కనిపించలేదా ఇప్పుడే ఎందుకు తెలిసిందన్నారు. యువనేత లోకేష్ పాదయాత్రకు ప్రజలు విశేషంగా ఆదరించడం చూసి వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని వైసీపీకి అర్థమైందన్నారు ఐ ప్యాక్ టీమ్ జరిపిన సర్వే అధికార పరిస్థితి ప్రమాద కరంగా ఉందని వచ్చే ఎన్నికలల్లో టీడీపీ జనసేన కలిసి పోటీచేస్తే వైసీపీ చిరునామ గల్లంతేనని తేలిందని అచ్చెన్నాయుడు చెప్పారు. దీంతోయ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగిందని విమర్శించారు చంద్రబాబు మనో ధైర్యానిన ఎప్పటికీ తొలగించలేరు టీడీపీ కు సంక్షోభాలు కొత్తకాదు అన్నారు. సంక్షోభాలను అవకాశంగా మలుచుకుని ముందుకెళ్తామన్నారు. ఈకేసులో టీడీపీ నేతలకు సంబంధం ఏంటీ? అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడుని జైలులో ఏమైనా చేస్తారనే అనుమానం ఉందని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

## జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించండి

7వ పేజీ తరువాయి..

చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల స్థాయి జగనన్నకు చెబుదాం అధికారులు సక్రమంగా హాజరై అర్జీలు కు పరిష్కారం చూపాలని అన్నారు. ముఖ్యమంత్రి జగనన్న కు చెబుదాం కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని కావున అధికారులు ప్రజల సమస్యలను సత్వర పరిష్కారానికి చర్యలు తీసికోవాలని ఆదేశించారు కాబట్టి ప్రతి అధికారి జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ప్రతి పిటిషన పై దృష్టి సారించి ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 144విజ్ఞప్తులు అందాయి ఈకార్యక్రమంలో డిఆర్ఒ కె మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, పోలీస్ జివిఎంసీ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో టీడీపీ శ్రేణులు నిరసనలు దీక్షల హోరూ

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో ఏసీబీ కోర్టు 14రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించిన నేపథ్యంలో సోమవారం రాష్ట్ర బంద్‌కు టీడీపీ పిలుపు నిచ్చింది చంద్రబాబు అరెస్టయినప్పటి నుంచీ గత రెండు రోజులుగా టీడీపీ ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు నిరసనలు, దీక్షలతో హోరెత్తించారు. అక్కడక్కడ ఉద్రక్తతలు అరెస్టులు, ఘర్షణలు చోటు చేసుకున్నాయి. టీడీపీ పిలుపుమేరకు రాష్ట్ర బంద్ కు జనసేన సీపీఐ, లోక్‌సత్తా తదితర పార్టీలు సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ముఖ్యమంత్రి జగన్‌కు వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో ఆందోళన కారులు హోరెత్తించారు. టీడీపీ కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌ల కు తరలించారు. టీడీపీకి చెందిన పలువురు ముఖ్యనేతలు అరెస్టు పర్వం కొనసాగింది. పలు చోట్ల విద్యాసంస్థలు షాపులు స్వచ్ఛందంగా మూసివేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నారు. ఎక్కడికక్కడ పోలీసుల భారీగా మోహరించారు. విజయవాడ ఏసీబీ కోర్టు వద్ద ఉద్రిక్తత మరో వైపు విజయాడ కోర్టు కాంప్లెక్స్‌లోని ఏసీబీ కోర్టులో చంద్రబాబు రిమాండ్ రిపోర్టుపై విచారణ కొనసాగుతుంది ఈనేపథ్యంలో టీడీపీ శ్రేణులు భారీగా అక్కడికి చేరుకున్నారు. దీనికిముందుగానే పోలీసులు కోర్టు వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు.టీడీపీకి చెందిన నేతలు కార్యకర్తలు అటువైపు రాకుండా అడ్డుకున్నాడు దీంతో టీడీపీ నేతలు పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు అడ్డుకోవడంతో సైకో పోవాలి. సైకిల్ రావాలి అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు.

## శ్రీనగర్ కార్పొరేషన్ సందర్శించిన జీవీఎంసీ బృందం

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన కార్పొరేటర్ల బృందం శ్రీనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా శ్రీనగర్ మేయర్ జునైద్ అజీమ్ మత్తు జీవీఎంసీ మేయర్ బృందానికి వారి సంప్రదాయ పద్ధతిలో సాదర స్వాగతం పలికారు. ఈసందర్భంగా శ్రీనగర మేయర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శ్రీనగర్ కార్పొరేషన్ చేపడుతున్న అభివృద్ధి పారిశుద్ధ నిర్వహణ మొదలైనవి వివరించారు. తదుపరి జీవీఎంసీ మేయర్ జీవీఎంసీలో చేపపడుతున్న ఇకో వైజాగ్ కార్యక్రమం పారిశుద్ధ్య నిర్వహణ పర్యావరణం పరిరక్షణ కాలుష్యం నియంత్రణ, ప్లాస్టిక్ నిర్మూలన వీధి దీపాల నిర్వహణ పార్కుల అభివృద్ధి తాగునీరు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ మొదలైన ప్రజలకు అందించే మౌలిక వసతులు వివరించారు. ఈకార్యక్రమంలో శ్రీనగర్ మున్సిపలిటీ జాయింట్ కమిషనర్ స్మార్ట్ సిటీ మేనేజర్ అధికారులు జీవీఎంసీ డిప్యూట మేయర్ జియ్యాని శ్రీధర్, ఫ్లోర్ లీడర్లు, డిపిఓ చక్రవర్తి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పార్కుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

నగరంలో పార్కుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ద వహిస్తున్నాట్లు జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పేరొ ్కన్నారు.సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రెండవ జోన్ పరిధిలోని పీఎం పాలెం షిప్‌యార్డ్ కాలనీ పార్కు బక్కన్నపాలెం స్పోర్ట్స్ థీమ్ పార్కు సంపత్ నగర్ లో ని ఎంఎస్ఎం పార్కు శంభువానిపాలెం చెరువు మొదలైనవి పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు సేదతీరేందుకు పార్కులు అవసరమని భావించి పలు పార్కులలో మౌళిక వసతులైన ప్రహరీ తాగునీరు బెంచీలు వాకిర్ ట్రాక్ గ్రీనరీ, విద్యుత్ మరుగుదొడ్లు మొదలైన పనులు అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలని సంబందిత కాంట్రాక్టర్లను ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. అలాగే శంభువానిపాలెం చెరువు చుట్టూ ఫెన్సింగ్ పారిశుధ్యం పనులు చేపట్టాలని జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మీ అదేశించారు. సీఎం పాలెం బక ్కన్నపాలెం తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం సరిగా నిర్వహించడం లేదని పారిశుధ్యాన్ని మెరుగుపరుచుకోవాల్సిన అవసరమం ఉందని చెత్త పోగులు ఎప్పటికప్పుడు ఎత్తించాలని శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. ఈకార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీరు శ్యాంసన్ రాజు,ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, ఏ ఎం ఓ హెచ్ డాక్టర ఎన్ కిషోర్ కార్యనిర్వాహక ఇంజనీర్ మత్యరాజు, డిఈ ఏ ఈ తదితరులు పాల్గొన్నారు.

## నాగేంద్ర కాలనీలో గడపగడపకు...

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ఐతంశెట్టి గోపి ఆధ్వర్యంలో సచివాలయం పరిధిలో నాగేంద్రకాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. తదనంతరం 10గంటల నుంచి 12.30వరకు అందుబాటులో విశాఖ డైరీ లో ఉంటారు. ఈకార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు మాజీ కార్పొరేటర్లు అనుబంధ సంఘాల సభ్యులు రాష్ట్ర కార్పొరేషన్ సభ ్యులు సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు, మహిళలు యువత పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా పాడేరులో బంద్

### బంద్‌లో పాల్గొన్న జనసేన, టిడిపి, సిపిఐ నాయకులు



పాడేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు ప్రధాన కూడలిలో మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా బంద్‌కు టిడిపి పిలుపు నివ్వడం పాడేరులో టిడిపి ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి అధ్వర్యాంలో పాడేరులో బంద్ నిర్వహించారు. ఈ బంద్‌కు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మద్దతు ప్రకటించారు. దీంతో జనసేనపార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య బంద్‌కు మద్దతుగా బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా గంగులయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు తిలోదకలిస్తూ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అరాచకాలకు అడ్డు అదుపులేకుండా పోతుంది రాష్ట్రాన్ని మరో బీహార్‌గా తీర్చిద్దిద్దలనే దృఢ సంకల్పంతో ఉన్నరేమో ముఖ్యమంత్రి తాను జైలు జీవితం అనుభవించాను కాబట్టి ప్రశ్నించే ప్రతివారికీ జైలులో వేయాలని ఆలోచన చేసినట్టున్నారు. స్వచ్చంధ్రప్రదేశ్ కోసం, విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం పవన్ కళ్యాణ్ స్థిరభిప్రాయంతో వున్నారు. జనసేనాని ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ నిర్వహిస్తున్న బంద్‌కు అల్లూరి జిల్లా జనసేన పార్టీ నాయకులందరూ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాం ఒకవైపు సెక్షన్ 144 ద్వారా నాయకులను గృహానిర్బంధం చేస్తూ నిరసన వ్యక్తం చేయడానికి కూడా హక్కు లేదనే విదంగా పార్టీ శ్రేణులను, కార్యకర్తలను నిర్బంధించే విధానం సరికాదన్నారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడాల్సిన ప్రభుత్వం ప్రజా స్వేచ్చను అణచివేసే విధానాలను అవలంభిస్తుందని కాబట్టి విముక్త ఆంధ్రప్రదేశ్ కావాలని అందుకు నిర్విరామంగా కృషిచేస్తున్న జనసేనాని పవన్ కళ్యాణ్ జనసేనపార్టీ శ్రేణులందరికి తెదేపా పార్టీ శ్రేణులు నిరసనకు మద్దతు మనవంతు సహకారాం అందించాలన్నారు. అందుకే మేము మద్దతు తెలుపుతున్నామని పోలీస్ వ్యవస్థను తమ నియంతృత్వ విధానాలకు ఉపయోగించడం లా అండ్ ఆర్డర్ వ్యవస్థను నిర్వీర్యం చేసినట్టేనని అన్నారు. ఈ నిరసనలో పాల్గొన్న జనసేన అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ గంగులయ్య వంపూరు, దివ్యలత, కమల్ హాసన్, మండల అధ్యక్షులు నందోలి మురళి కృష్ణ, పాడేరు పట్టణ అధ్యక్షులు మజ్జి నగేష్, తల్లే కృష్ణ జనసైనికులు, టీడీపీ ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి, బొర్రా విజయరాని, వంజంగి కాంతమ్మ, కిల్లో బొంజుబాబు, సిపిఐ తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు కక్ష సాధింపు చర్య

### టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి



పాడేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు వైసిపి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యని టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి అన్నారు చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా జరిగిన బంద్ సందర్భంగా స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని భావించిన వైసీపీ ఏదో రకంగా తెలుగుదేశం పార్టీని ఇబ్బంది పెట్టాలని ఉద్దేశంతోనే కక్షపూరితంగా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టులు చేయించారని చంద్రబాబును బలహీనపరిచే సాహసం ఎవరు చేయలేరని చంద్రబాబును అరెస్టు చేయటం వల్ల ప్రతి ఒక్కరిలో వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందని అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని టిడిపి డివిజన్ నాయకులు సర్పంచ్ పాంగి రంగస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పాడేరు ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి బాకూరు సర్పంచ్ బకూరు వెంకటరమణ రాజు పార్టీ నాయకులు గబ్బడ సింహాచలం రబ్బి రాము వైస్ ఎంపీపీ గంగ పూజారి శివ సురేష్ మురళి అచ్చిబాబు నాయుడు కుమారి శివ సాగర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజనులకు ప్రభుత్వ సేవలందించడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



పాడేరు, సెప్టెంబర్11, ప్రభాతవార్త

గిరిజనులకు ప్రభుత్వ సేవలందించడమే సచివాలయం సిబ్బంది లక్ష్యమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లాలోని ఎంపిడి ఓలు, ఉపాధిహామీ అధికారులు, మండల విద్యాశాఖాధికారులతో సోమవారం సాయంత్రం ఆయన కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ జాబ్ కార్డులు జారీ, ఆర్ఓఎఫ్ ఆర్ భూములకు ఉపాధిహామీ పథకంతో అనుసంధానం, పంచాయితీ కార్యదర్శుల హాజరు నివేధికలు, జనన ధృవీకరణ పత్రాలు జారీ, ఆధార్ కేంద్రాలు నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ జాబ్ కార్డుదారులకు పెద్ద ఎత్తున పనులు కల్పించాలని చెప్పారు. ఏకారణాల చేతనైనా జాబ్ కార్డు తొలగిస్తే తిరిగి జాబ్ కార్డులు జారీ చేయాలని సూచించారు. జిల్లాలో 12500 మందికి జనన ధృవీకరణ పత్రాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష సమర్దవంతంగా అమలు చేయడానికి ఎఎన్ఎంలతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ఎఎన్ఎంలు గ్రామాల్లో పర్యటించి వ్యాదులను గుర్తించాలని అన్నారు. ఆధార్‌లేని వారందరకి ఆధార్ కార్డులు జారీ చేయాలన్నారు. ఆధార్ కేంద్రంలో ప్రతీ రోజు 25 మందికి సేవలందించాలని ఆదేశించారు. ఆమేరకు ఆధార్ సేవలు అందించకపోతే ఆధార్ కేంద్రాన్ని మరో చోటకు తరలిస్తామన్నారు. డిజిటల్ అసిస్టెంట్ల వద్ద ఉన్నప్రభుత్వ దబ్బును సకాలంలో ప్రభుత్వానికి జమ చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి సక్రమంగా జమ చేయకపోతే డిజిటల్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చింతూరు, దేవీపట్నం, జి.కె. వీధి, మారేడుమిల్లి, ఎటపాక, పెదబయలు, వై.రామ వరం మండలాల ఎంపిడిఓలు పంచాయితీ కార్యదర్శుల అటెండెన్స్ సమర్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డిఎల్‌డిఓ శంతకుల్కి, జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు, డివిజనల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్, ఉపాధిహామీ ఏపిడి జె.గిరిబాబు, గ్రామ వార్డు సచివాలయాల కో-ఆర్డినేటర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి బంద్ విజయవంతం : కళ్ళకు గంతలు కట్టుకొని నేతల నిరసన



వి.ఆర్.పురం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ, సోమవారం టిడిపి రాష్ట్ర కమిటీ ఇచ్చిన రాష్ట్ర బంద్, మండలంలో విజయవంతమైంది. టిడిపి నాయకులు తెల్లవారుతూనే రోడ్ల పైకి చేరుకుని, కళ్ళకు నల్లని రిబ్బన్లతో గంతలు కట్టుకొని, శాంతియుతంగా నిరసన తెలిపి, బంద్ నిర్వహించారు. టిడిపి నాయకులు సోమవారం బంద్ నిర్వహించాలని, ఆదివారమే పిలుపు నివ్వటంతో, అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. వ్యాపార కూడళ్ళు పూర్తిగా మూసివేశారు. రోడ్లన్నీ వాహనాల రాకపోకలు లేక నిర్మానుష్యంగా కనిపించాయి. ఈ సందర్భంగా జడ్.పి.టి.సి సభ్యులు వల్లే రంగారెడ్డి, మాజీ జడ్.పి.టి.సి ముత్యాల రామారావులు మాట్లాడుతూ. బంద్ కు సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. తమ పార్టీ అధినేతపై పెట్టిన కేసులు పూర్తిగా అక్రమమని, రాజకీయ కక్షతో బనాయించి పెట్టిన కేసులు కోర్టులో నిలబడలేవన్నారు. చంద్రబాబు త్వరలోనే కడిగిన ముత్యంలా ప్రజల ముందుకు వస్తారని, వచ్చే ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో వైసిపి కనుమరుగవుతుందని వారు శాపనార్ధాలు పెట్టారు. నిరసన కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు వల్లే వెంకటేశ్వర రెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బురకా కన్నారావు, ఆ పార్టీ నాయకులు బీరకా సూర్యప్రకాష్ రావు, బొర్రా నరేష్, ముత్యాల చంద్రశేఖర్ రావు, చిట్టిబాబు సుదర్శన్ రావు, సవలం రాజేంద్రప్రసాద్, బురకా సారయ్య, సబీ, తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## జనసేన పార్టీ క్రియాశీలక కిట్ల పంపిణీ : పార్టీ విస్తరణకు పాటుపడాలి సాయికృష్ణ



వి.ఆర్.పురం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని వడ్డిగూడెం గ్రామంలో సోమవారం జనసేన మండల ఉపాధ్యక్షులు బాగుల ప్రమీల అధ్యక్షతన ఆ పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేనా మండల అధ్యక్షులు మలకలా సాయికృష్ణ. పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. జనసైనికులు మండలంలో పార్టీ విస్తరణ, అభివృద్ధి కోసం సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. వడ్డిగూడెం గ్రామంలో డెంగ్యూ కేసు నమోదైనందున, అధికారులు డెంగ్యూ ప్రబల కుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో భాగంగా, ఇటీవల డెంగ్యూ జ్వరంతో తీవ్రంగా అస్వస్థతకు గురై, భద్రాచలంలోని ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్న, జనసేనా పార్టీ మండల నాయకులు గుటాల సమ్మారావు కుమార్తె వసుధరను పార్టీ నాయకులు పరామర్శించి, పండ్లు, రొట్టెలు అందించారు. పాప డెంగ్యూ బారినపడి చికిత్స పొందుతున్న సమయంలో జనసైనికులు తమ కుటుంబానికి అందించిన సహాయం మరవలేదని, పాప తండ్రి సమ్మారావు అన్నారు. జనసైనికులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జనసేన మండల కార్యదర్శులు కెచ్చల పోషి రెడ్డి, అంజనరావు, యూత్ నాయకులు దుర్గ ప్రసాద్, సాయిబాబు, శివ శంకర్, పవన్, దుర్గేష్ పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రి మృతి



నక్కపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మెట్ల పైనుంచి కాలుజారి మెట్లపై పడిన సంఘటనలో తాపీ మేస్త్రి మృతి చెందిన సంఘటన మండలంలోని గొడిచెర్ల గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. టేకు ఈశ్వరరావు(49), అనే తాపీ మేస్త్రి పని చేసుకుని మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చి భోజనం చేసి తిరిగి పనిలోకి వెళుతుండగా కాలుజారి పడటంతో ముక్కుకి తలకి బలమైన గాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై శిరీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నర్సీపట్నంలో టీడీపీ బంద్ పాక్షికం



నర్సీపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రిమాండుకు నిరసనగా రాష్ట్ర బంద్ కు తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చింది. దీంతో జిల్లాలో ఎక్కడికక్కడ టీడీపీ నేతలు ఉదయం నుంచే నిరసనకు దిగారు. రాజకీయ కక్ష సాధింపుతో చేసిన అరెస్టును, బంద్ ద్వారా ప్రతి ఒక్కరూ ఖండించాలని, నర్సీపట్నంలో విద్యాసంస్థలు, బ్యాంక్‌లు, థియేటర్ లు, షాపింగ్ మాల్స్, పాఠశాలలను టీడీపీ నాయకులు దగ్గరుండి మూసివేయించారు. ఆర్టీసి బస్సులు యధావిధిగా తిరిగాయి. టౌన్ సిఐ గణేష్ బందోబస్తు నిర్వహించారు. వ్యాపారస్తులందరూ స్వచ్ఛందంగా బందులో పాల్గొని, చంద్రబాబు అరెస్టుకు నిరసన తెలపవలసినదిగా తెలుగుదేశం పార్టీ నాయకులు చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలిపునిచ్చారు.

## పోలీసుల అదుపులో జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం (నాతవరం), సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు, రిమాండ్ విధించడంతో టీడీపీ పిలుపునిచ్చిన ఏపీ బంద్ నేపథ్యంలో ఈ బంద్ కు జనసేన పార్టీ కూడా. సంపూర్ణ మద్దతు ప్రకటించిన విషయం. తెలిసిందే. ఈ మేరకు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్రను నర్సీపట్నం రూరల్ పోలీసులు అదుపులో తీసుకొని స్టేషన్ కు తరలించారు. నర్సీపట్నం రూరల్ సిఐ రమణయ్య సూర్యచంద్ర స్వగ్రామమైన నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామానికి చేరుకొని ఇంటి వద్ద ఉన్న సూర్యచంద్రను అదుపులో తీసుకొని పోలీస్ జీపులో స్టేషన్‌కు తరలించారు.

## జీకేవీధిలో వాదోపవాదలతో సాగిన సర్వసభ్య సమావేశం

### ప్రజల సంక్షేమం దిశగా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించిన ఎంపీపీ బోయిన కుమారి



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మండలంలో ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అందేలా అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పనిచేయాలని జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం చేకూరే విధంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు మాట్లాడుతూ పలు శాఖలపై మండిపడ్డారు. మారుమూల ప్రాంతాలలో సక్రమంగా విధులు నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా అధికారులు పనిచేయాలన్నారు. ప్రతినెల సర్వసభ్య సమావేశంలో మండలంలో సమస్యలను పలుమార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ నిర్లక్ష్యం వహించడం అధికారులకు తగదని తమ వాదనను వినిపించారు. ఎటువంటి అవకతవకలు లేకుండా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని మారమూల గ్రామాలలో ముటేషన్ కార్యక్రమం చేపట్టినప్పటికీ నేటికీ పాత పట్టాదారు పేర్లను చూపించడం అధికారుల నిర్లక్ష్యమేనని దానిని సరి చేయాలని ఆయనన్నారు. పంచాయితీ నిధులను ప్రజల అవసరాల మేరకే వినియోగించాలని ఇప్పటివరకు పంచాయితీ నిధులను ఏఏ పనులపై వినియోగించారో లిఖితపూర్వకంగా తమకు తెలపాలన్నారు.అన్ని పంచాయితీలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ధృవీకరణ పత్రాల జారి చేయాలని సీలేరు గ్రామంలో కుల ధృవీకరణ పత్రాల జారీ విషయంలో అధికారుల జాప్యం కారణంగా సుమారు 16 కుటుంబాలు సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదని సంబంధిత అధికారుల జాప్యంపై వివరణ ఇవ్వాలని సభ్యులు కుందేరి రామకృష్ణ మండిపడ్డారు. పంచాయితీ నిధులను దుర్వినియోగం చేస్తే చూస్తూ ఊరుకోమని కో-ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్ అధికారులను ప్రశ్నించారు. మండలంలో అన్ని శాఖలు సక్రమంగా పనిచేయాలని లేకుంటే పై అధికారుల దృష్టికి గ్రామాలలో సమస్యను తీసుకెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. అన్ని శాఖల వాదనాల అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండలంలో గ్రామాల ప్రజలకు మేలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారునికి అందేలాగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సంబంధిత ఎంపీపీ జడ్పీటీసీలకు తెలియజేయాలని ఈ విషయంపై ఎంపీపీ బోయిన కుమారి ట్రైబల్ వెల్ఫేర్ జేఈ రఘురాంపై మండిపడ్డారు. ఇష్టానుసారంగా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను దుర్వినియోగం చేస్తే సాకపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సబ్సిడీపై అందిస్తున్న రాజమ విత్తనాల ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఏవో మధుసూదన్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, తహశీల్దార్ ప్రసాద్, సిడిపిఓ లక్ష్మీదేవి, పిఆర్ జెఈ జ్యోతి బాబు, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, లోత దేముడు, అన్ని శాఖల అధికారులు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## ఏయు స్నాతకోత్సవంలో డాక్టరేట్ అందుకున్న గిరిజన యువకుడు



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మండలంలో దామనాపల్లి పంచాయితీ లింగవరం గ్రామానికి చెందిన గిరిజన యువకుడు గరిసింగి బాలమురళి కృష్ణకు ఆంధ్ర యూనివర్సిటీలో నిర్వహించిన (87-90) స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, విద్యా శాఖ మంత్రి బొచ్చ సత్యనారాయణ, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ సమక్షంలో ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా బాలమురళీకృష్ణకు డాక్టరేట్ పట్టా అందజేశారు. బాలమురళి 1 నుండి స్థానిక ఆర్వి నగర్‌లోని శాంతి సాధన పాఠశాలలో చదువుకున్నారు. అనంతరం ఇంటర్మీడియట్ చింతపల్లి ఏపీఆర్ కాలేజీలో విద్యను అభ్యసించారు. ఇంజనీరింగ్ గాయత్రీ విద్యా పరిషత్ విశాఖపట్నంలో చేసి ఎంటెక్ ఆంధ్ర యూనివర్సిటీ, పిహెచ్‌డి ఆంధ్ర యూనివర్సిటీలో చేశారు. బాలమురళి కృష్ణకు డాక్టరేట్ రావడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కుటుంబ సభ్యులు, అభినందిస్తున్నారు.

## జీకేవీధి మండలంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి డాక్టరేట్

### ఆంధ్ర యూనివర్సిటీ స్నాతకోత్సవంలో వీసీ చేతుల మీదుగా పట్టా అందజేత



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మండలంలో సీలేరు గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన గసాడి శాంతి, ఆమె భర్త సత్య వరప్రసాద్, మరిది ఆనంద్‌కి ముగ్గురికి డాక్టరేట్ లభించింది. విద్యాభ్యాసం లక్ష్యంగా ఉన్నత చదువులు చదవాలనే సంకల్పంతో ముందుకు సాగిన ఆ కుటుంబానికి శ్రమకు తగ్గ ఫలితం లభించింది. శనివారం ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన 87-90 స్నానకోత్సవంలో ఆంధ్ర యూనివర్సిటీ వీసి చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి ఒకేసారి డాక్టరేట్ రావడంతో ఆ కుటుంబం ఎంతగానో సంతోషించింది. పలువురు ఆ కుటుంబానికి అభినందించారు. సచివాలయ ఉద్యోగి (మహిళా పోలీస్)గా విధులు నిర్వహిస్తున్న ఆమెకు మండలంలో అధికారులు అభినందనల వెల్లువ కురిపించారు.

## చంద్రబాబు అరెస్టును ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగా భావించడం టిడిపికి తగదు

### 371 కోట్ల ప్రజాధనాన్ని లూటీ నిరూపణ కావడంతోనే అరెస్టు కాబడ్డారు -చట్టానికి ఎవరు చుట్టాలు కాదు చట్టం ముందు ఎవరు తప్పించుకోలేరు : జీకేవీధి వైసిపి నాయకులు



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు వైసిపి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యేనని తెలుగుదేశం పార్టీ నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని తప్పు పట్టడం సమంజసం కాదని ఇది పూర్తి చట్టబద్ధ అరెస్టు మాత్రమేనని అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 371 కోట్ల ప్రజాధనాన్ని లూటీ నిరూపణ అనంతరమే రిమాండ్ కు తరలించడం జరిగిందని చటం ముందు ఎవరు తప్పించుకోలేరని అనవసరంగా ప్రభుత్వంపై నిందలేస్తే సహించేది లేదన్నారు. ప్రజాధనాన్ని కాపాడాల్సిన ప్రజాప్రతినిధిగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో ప్రజాధనాన్ని కాజేయడం పూర్తి చట్ట విరుద్ధమని చట్టం ముందు ఎవరు చుట్టాలు కాదని అన్నారు.పక్క ఆధారాలతో ఏసీబీ చాకచక్యంగా వ్యవహరించి అన్ని ఆధారాలను కోర్టుకు సమర్పించడంతోనే రిమాండ్ విధించడం జరిగిందని దీనిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రమేయం లేదని అన్నారు. దీనిని బట్టి చూస్తుంటే వేలకోట్ల ప్రజాధనం టిడిపి ప్రభుత్వ హయాంలో దోపిడి కాబడినట్లు అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని రాష్ట్ర సర్పంచ్‌ల కార్యవర్గ సభ్యులు జీకేవీధి సర్పంచుల పోరం అధ్యక్షులు కుందేరి రామకృష్ణ అనుమానం వ్యక్తం చేశారు. ఏసీబీ పూర్తిస్థాయి విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, అన్ని పంచాయితీల సర్పంచులు, అన్ని పంచాయితీల ఎంపీటీసీలు, కో-ఆప్షన్స్ సభ్యులు షేక్ దావూద్, వైసీపీ సీనియర్ నాయకులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి బంద్‌కు సిపిఎం సంఘీభావం

అరకులోయ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్, కార్యకర్తలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ఖండిస్తూ సోమవారం జరిగిన రాష్ట్ర బంద్‌కు సిపిఎం పార్టీ సంఘీభావం తెలియజేసింది. ఈ మేరకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు పోతురాజు, పొద్దు బాల్‌దేవ్‌లు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు, ఆంధ్ర రాష్ట్రం ప్రతి పక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన రాష్ట్ర బంద్‌కు సిపిఎం పార్టీ సంఘీభావం తెలియజేసిందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన చేసే హక్కు లేకుండా చేసిన గృహ నిర్బంధాలను సిపిఎం పార్టీ ఖండిస్తుందన్నారు. శాంతియుత నిరసనలపై నిర్బంధం ప్రయోగించడం అమానుషమని, రాజకీయ ప్రయోజనాల కోసం అరెస్టులు చేయడం సరైనది కాదని అన్నారు. సామాన్యుల సమస్యలపై ఎటువంటి దృష్టి పెట్టకుండా ప్రజల ఆలోచన ప్రక్కదోవ పట్టించడానికి ఇటువంటి రాజకీయ చదరంగం రాష్ట్రంలో సర్వసాధారణంగా మారిందని చెప్పారు. అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వైద్యులు, కార్యదర్శులతో సమీక్ష

### విజయవంతంగా నిర్వహించాలని సూచించిన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మండలంలో ఈనెల 30 తారీఖు నుండి నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై మండల వైద్యాధికారులతో అన్ని పంచాయితీల కార్యదర్శులతో ఎంపీడీవో ఉమామహేశ్వర రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో పలు ప్రాంతాలలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైద్యాధికారులు గ్రామపంచాయితీ కార్యదర్శులు సమర్ధవంతంగా సాగించేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలనుద్దేశించి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని మండలంలో ఎటువంటి అవంతరాలు ఎదురుకాకుండా సక్రమంగా కార్యక్రమం విజయవంతం కావడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇందుకు సంబంధించి ఏ గ్రామ పంచాయితీల పరిధిలో కార్యక్రమాలు నిర్వహించడానికి వీలవుతుందో వాటి వివరాలను సేకరించి నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో ప్రాథమిక కేంద్ర వైద్యధికారులు, గ్రామ పంచాయితీల, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ కూనవరంలో బంద్



కూనవరం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ సోమవారం తెలుగుదేశం పార్టీ, జనసేన ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ బంద్ సందర్భంగా బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. దుకాణాలు స్వచ్ఛందంగానే ఉదయం మూతపడ్డాయి. రోడ్డుపై నిరసన తెలిపిన నాయకులను పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. తెలుగుదేశం, జనసేన నాయకులను అదుపులోకి తీసుకున్నారు. చంద్రబాబు అరెస్టు కేవలం కక్షపూరితమేనని, ఫ్యాక్షన్ రాజకీయాలు రాష్ట్ర అభివృద్ధికి మంచిది కాదని సిపిఐ నాయకులు ఎండి ప్రసాద్, గుజ్జా మోహనరావులు ఖండించారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని, నిరసన తెలిపే వారిని అరెస్టు చేయడం, గృహనిర్బంధాలు చేయడం ప్రజాస్వామ్యం కాదని సిపిఎం పార్టీ ఖండించింది.

## నేడు కిరసాని శ్యాం సుందరం సేవ ఆర్గనైజింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



అరకులోయ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కిరసాని శ్యాం సుందరం సేవ ఆర్గనైజింగ్ సంస్థ నేడు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద విశాఖ సంకట్ ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం ను నిర్వహిస్తుంది. ఈ మేరకు సోమవారం సంస్థ వ్యవస్థాపకులు, వైసిపి సీనియర్ నాయకుడు, ఏఎంసి డైరెక్టర్ కిరసాని రాందాస్ విలేకరులతో మాట్లాడుతూ గిరిజనుల సౌకర్యార్థం విశాఖ సెంటర్ ఫౌండేషన్ సౌజన్యంతో అరకులోయ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో 12 మంది ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొని సేవలు అందిస్తారని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు, అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు నియోజకవర్గ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆయన చెప్పారు. ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు శిబిరం నిర్వహించబడుతుందని తెలియజేశారు.

## చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ తెదేపా బంద్

### బంద్‌ను పర్యవేక్షించిన సివేరి అబ్రహం



అరకులోయ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ సోమవారం టిడిపి పిలుపునిచ్చిన బంద్ అరకులోయలో ప్రశాంతంగా జరిగింది. దీనిలో భాగంగా బంద్ విజయవంతం కోరుతూ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మాజీ కమిషన్ సభ్యుడు, టిడిపి యువనేత సివేరి అబ్రహం తెలుగు తమ్ములతో కలిసి బంద్ ను పర్యవేక్షించారు. కాగా బంద్ కారణంగా అరకులోయలో దుకాణాలు మూతబడ్డాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి రెహమన్, దివంగత నేత అరకు మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ తనయుడు సివేరి సురేష్, మాజీ ఎంపిటిసి కుమార్, టీడీపీ నేతలు, శ్యామ్, కూన రమేష్, సొమెలి బాలు, సివేరి ఆనంద్, పాడి చందు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ చట్టాలపై కార్యదర్శులకు కొనసాగుతున్న శిక్షణ తరగతులు



అరకులోయ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

అరకులోయ ఏపీ టూరిజం హరిత (మయూరి అతిథి) వద్ద కార్యదర్శులకు గత నెల 29న ప్రారంభమైన శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా సోమవారం మూడవ బ్యాచ్ లో కార్యదర్శులకు స్థానిక ఎంపీడీవో వి.నగేష్ పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. కాగా బ్యాచులు వారీగా జరుగుతున్న ఈ శిక్షణా కార్యక్రమాలు ఈ నెల 24వ తారీకు వరకు జరగనున్నాయి. బృందాల వారీగా జరిగే ఈ శిక్షణ కార్యక్రమాలు, 4 బృందాలకు శిక్షణ ఇస్తున్నాయని, ఒక్కో బ్యాచ్‌కు ఆరు రోజులు పాటు శిక్షణ ఉంటుందని, ఫ్యాకల్టీ మెంబర్ వి. ప్రసాద్ సోమవారం విలేకరులకు తెలిపారు. పాడేరు రెవెన్యూ డివిజన్‌కి సంబంధించిన గ్రేడ్ వన్ నుంచి గ్రేడ్-5 పంచాయితీ సెక్రెటరీలు ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొంటున్నట్లు ఆయన చెప్పారు. పంచాయతీరాజ్ 1994, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పథకం, ఉడా లేఅవుట్, టౌన్ ప్లానింగ్, పీసా చట్టం, గ్రామ సచివాలయం సంక్షేమ పథకాలు తదితర చట్టాలపై పంచాయతీ సెక్రెటరీలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం శిక్షణ ఇస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఓటిలు రాజేష్, దాలి నాయుడు, శ్రీనివాస్, ప్రసాద్, సపోటార్స్ ఎస్ రాజారావు, ఎస్.కాసు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారు : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

### బంద్‌కు సంఘీభావం తెలిపిన జనసేన పార్టీ



అరకులోయ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు కు నిరసనగా సోమవారం టిడిపి పిలుపునిచ్చిన బంద్ ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా జరిగింది. కాగా టిడిపి బంద్ కు జనసేన పార్టీ తమ సంఘీభావాన్ని తెలియజేసింది. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా వస్తారని, ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైసీపీ పార్టీ, జగన్ ప్రభుత్వనికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అక్రమ అరెస్టుతో ప్రజాస్వామ్యాని కూని చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం దారుణమన్నారు. తెలుగు ప్రజల ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన చంద్రబాబుపై ఆధారాలు లేని కేసులు బనాయించి, అరెస్ట్ చెయ్యడం దుర్మార్గమైన చర్యని పేర్కొన్నారు. ఇది ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగు వారికి జరిగిన అవమానమని, తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి వార్వలేకనే, ఆసహనంతో వైసీపీ జగన్ ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరిస్తుందని చెప్పారు. ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా, అక్రమ అరెస్టును ఛేదించుకొని వస్తారన్నారు. చంద్రబాబు మీద నింద వెయ్యడం, సూర్యుని వెలుగుకి చెయ్యి అడ్డు పెట్టడమే అంటూ తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వం తెలుగు ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పి, చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. కాగా జోరు వర్షంలో కూడా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు బంద్‌ను పర్యవేక్షించారు. మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట మండల అధ్యక్షుడు బాబురావు, జనసేన పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ దురియా సాయి బాబా, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, పెదలబుడు సర్పంచ్ దాసుబాబు, రమేష్, స్టేట్ తెలుగు యువత ఆర్గనైజేషన్ కార్యదర్శి సాయిరాం, లీగల్ సెల్ అధ్యక్షుడు రత్న రాజు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రమేష్, వైస్ సర్పంచ్ విజయ నిర్మల పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు ద్రౌపతి, మహిళ అధ్యక్షురాలు కళావతి మాజీ ఫైనాన్స్ డైరెక్టర్ లక్ష్మి యూనిట్ ఇన్‌చార్జ్‌లు అప్పలరాజు, డేవిడ్, శెట్టి రాజు నీరజ, యువ నాయకులు సురేష్, శ్యామ్, గోకుల్, దాసు సునీల్, కామేష్, వార్డు సభ్యులు త్రినాధ్, కామరాజు, జనసేన పార్టీ నాయకులు నాయకులు రామకృష్ణ టీడీపీ మహిళలు సౌజన్య, విజయ కుమారి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు నిరసిస్తూ శాంతియుతంగా బంద్

ఎస్.రాయవరం, సెప్టెంబర్ ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నక్కపల్లి మండల కేంద్రంలో టిడిపి, శాంతియుతంగా బంద్ సోమవారం నిర్వహించారు. టిడిపి నాయకులు వినోద్‌రాజు, వెంకటరాజు, గుర్రం రామకృష్ణ, అమలకంటి అబద్ధం, అల్లు నరసింహమూర్తి, తన్నీరు ఎరకయ్య తదితరులను పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేయడంతో వారి పిలుపుమేరకు మండలంలోని అడ్డురోడ్డు, ఎస్.రాయవరం ప్రాంతాల్లో బంద్ నిర్వహించారు. పాటించేందుకు రహదారిపైకి వస్తున్న టిడిపి కార్యకర్తలను ఎస్ఐ ప్రసాదు ర్యాలీలు చేయడానికి అనుమతి లేదని, ఒకచోటే నిరసన తెలియజేయాలి తప్ప 144 సెక్షన్ అమల్లో ఉందని చెప్పడంతో కార్యకర్తలు అసహనానికి గురయ్యారు. ఇంత దారుణమా శాంతియుతంగా కూడా ఆందోళనలో చేపట్టడానికి అవకాశం లేదు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం టిడిపి కార్యకర్తలు జెండాలు పట్టుకుని ప్రదర్శనగా వెళ్లి షాపులు విద్యాసంస్థలు మూసివేయమని బంద్‌కు సహకరించాలని వ్యాపారస్తులను కోరారు. వారి మాట ప్రకారం షాపులు మూసినప్పటికీ మళ్లీ పోలీసులు కలుగజేసుకొని షాపులు తెరిపించారు. ఇదిలా ఉండగా మండలంలోని అన్ని గ్రామాల్లో టిడిపి కార్యకర్తలు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, షాపులు మూసి వేయించి చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పల్లె గ్రామాల్లో మాత్రం బంద్ ను ప్రశాంతంగా చేపట్టారు. ఎస్సై ప్రసాదు ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అక్రమ అరెస్టుని ఖండిస్తూ ఇది దుర్మార్గమైన చర్య అంటూ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం ఉదయం చేపట్టిన బంద్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పేటలో టిడిపి బంద్

పాయకరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



టిడిపి జాతీయపార్టీ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడు ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం పాయకరావుపేటలో ఆపార్టీనాయకులు బంద్‌నిర్వహించారు. బంద్ సంధర్భంగా చలనచిత్రథియేటర్లు, పెట్రోల్‌బంక్‌లు, విద్యాసంస్థలు, బ్యాంకులు వ్యాపారసంస్థలు మూసివేయబడ్డాయి. టిడిపి మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు ఆధ్వర్యంలో టిడిపినాయకులు పట్టణం అంతా తిరిగి బంద్‌కు వ్యాపారసంస్థలన్నీ సహకరించాలని కోరారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రభుత్వంతీరు నిరశిస్తూ నినాదాలు చేసారు. ఈసంధర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ 14ఏళ్ళుగా ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడుపై కక్షపూరితంగానే వైసిపిప్రభుత్వం ఓర్వలేక జైల్లో పెట్టించిందన్నారు. రాబోయే ఎన్నికలలో వైసిపి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధిచెప్పి చంద్రబాబునాయుడ్ని గద్దెఎక్కించడం ఖాయమన్నారు. బంద్‌నిర్వహిస్తున్న కొంతమంది ఉద్యమకారుల్ని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. ఈకార్యక్రమంలో టౌన్‌ప్రెసిడెంటు పెదిరెడ్డిశ్రీను, యాళ్ళవరహాలబాబు, పల్లావిలియంకేరి, కంకిపాటివెంకటేశ్వరరావు, బొందుకాశీవిశ్వనాథం, చింతకాయలరాంబాబు, రమాకుమారి గుల్లానాగరాజు, వేములపూడిఅప్పారావు, సూర్యభాస్కరచౌదరి, కట్టాశ్రీను, జూరెడ్డిప్రసాద్, పెన్నింటిసూరిబాబు, దువ్విశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి యోగా పోటీలకు శ్రీప్రకాష్ విద్యార్థులు ఎంపిక

పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి యోగాపోటీలలో రాణించిన శ్రీప్రకాష్ సంస్థ విద్యార్థులు జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిఫాల్ మూర్తి సోమవారం తెలియచేసారు. యోగాఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో యోగాస్పోర్ట్సుఅసోసియేషన్ వారిచే ఈనెల 9అలాగే 10వ తేదీలలో కర్నూల్ డిఎస్ఎ ఇండోర్ స్టేడియంనందు జరిగిన 48వ రాష్ట్రస్థాయి యోగాపోటీలనందు శ్రీప్రకాష్ విద్యార్థులు 7వతరగతి బిదేవాన్స్‌నాయుడు ప్రథమస్థానాన్ని, 6వతరగతి విద్యార్థి జిసోమసూర్యచరణ్ ద్వితీయస్థానాన్ని అలాగే అండర్ 8-10 విభాగంలో 4వతరగతి విద్యార్థి సిహెచ్‌జయదీప్ ద్వితీయస్థానాన్ని, అండర్ 12-14 విభాగంలో 8వతరగతి విద్యార్థిని జిహర్షవర్ధిని తృతీయస్థానాన్ని సాధించి నవంబర్ 23నుండి 26వతేదీల వరకూ అస్సాం రాష్ట్రం గౌహతిలో జరుగుతున్న జాతీయస్థాయి యోగాపోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిఫాల్ మూర్తి ఈసంధర్భంగా తెలియచేసారు. ప్రతిభకనపరచిన విద్యార్థులను విద్యాసంస్థ యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్తకార్యదర్శి సిహెచ్ విజయప్రకాష్, అకడమిక్ ఇంచార్జులు ఎంఅపర్ణ, కెలక్ష్మి, నీళాదేవి, సంధ్యారాణి అలాగే యోగాగురువులు తదితరులు అభినందించారు.

# మూగ జీవాలకు కేటాయించిన స్థలాల కబ్జాపై కలక్టరుకు ఫిర్యాదు

కశింకోట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త




మండలంలోని తేగాడ గ్రామంలో సర్వే నెంబరు 103లో పశువులు, గొర్రెలు, మేకల పెంపకం దారులకు ప్రభుత్వం కేటయించిన భూములను మూగజీవాల పెంపకానికి కేటాయించాలని తేగాడ గ్రామంలో గల గొర్రెలు, మేకల పెంపకం దారులు సోమవారం అనకాపల్లి జిల్లా కలక్టరుకు స్పందనలో ఫిర్యాదు చేసారు. అక్కడ అధికార పార్టీకి చెందిన సూపర్ సర్పంచ్ ఆధ్వర్యంలో కబ్జాకు గురవుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ భూములు కబ్జాలకు గురికాకూడదనే కోర్టుకు కూడా వెళ్ళినట్టు పేర్కొన్నారు. తేగాడ గ్రామస్తులు, మూగజీవాల పెంపకం దారులు జిల్లా కలక్టరు కార్యాలయం వద్ద ఆందోళన చేసి అనంతరం కలక్టరుకు వినతి ప త్రం అందజేసారు. తమకు న్యాయం చేయకేంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గొర్రెలు, మేకలు పెపంకందారుల అధ్యక్షుడు గంటా శ్రీరామ్, అనకాపల్లి జిల్లా యాదవ సంఘం ప్రధానకార్యదర్శి సబ్బి శ్రీనివాస్‌రావు, తేగాడ మాజీ సర్పంచ్ సర్వసిద్ది తాతారావు, జిల్లా బిఎంపిఎస్ అధ్యక్షుడు ఉరిగిటి సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి గోకివాడ దేముడునాయుడు, పల్లా వెంకయ్యనాయుడు, చందక పాగేశ్వరరావు, కుండల బాబూరావు, పక్కుర్తి వెంకటఅప్పారావు, కుండల శ్రీను పాల్గోనారు.

# అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే సాధ్యం

## వైకాపా పశ్చిమ సమన్వయకర్త ఆనంద్ కుమార్

గాజువాక, సెప్టెంబర్011, ప్రభాతవార్త



అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే సాధ్యమని వైకాపా పశ్చిమనియోజకవర్గ సమన్వయకర్త ఆదారి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 58వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సోమవారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ప్రధాన కాలువను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వార్డులను అభివృద్ధి పర్చేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. వార్డులోని ముఖ్యంగా ప్రాంతంలో జరుగుతున్న ఈ ప్రధాన కాలువ నిర్మాణానికి జీవీయంసీ నిధులు సుమారు రూ.49లక్షల వెచ్చించినట్లు తెలిపారు. త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు వైకాపా అధ్యక్షుడు జి.కృష్ణ, వైకాపా నాయకులు వేణుగోపాలరెడ్డి, శ్రీనివాసరాజు, అప్పన్న, నారాయణరెడ్డి, గాదేశ్రీను, పెద్దాడ అప్పలరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# చోడవరంలో బంద్ ప్రశాంతం

చోడవరం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును అక్రమ అరెస్టులకు నిరసనగా రాష్ట్ర టీడీపీ పిలుపు మేరకు చోడవరం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. రాష్ట్ర టీడీపీ పిలుపుమేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా బంద్ నిర్వహించారు. స్వచ్ఛందంగా షాపు యజమానులు ప్రజలంతా బంద్‌లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ప్రజలంతా ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు విసిగిపోయారని అలాగే ఉద్యోగాలు లేక ఉపాధి అవకాశాలు లేక ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వచ్చే ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. అక్రమ అరెస్టులకు నిరసనగా ప్రజలంతా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని రానున్న రోజుల్లో వైసీపీ తగిన మూల్యం చెల్లించక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, మాజీ ఎంపీటీసీ వెంకట సత్యనారాయణ, మైచర్ల శివ, జక్కుల మురళి, కొట్యాడ చిన్న, పట్నాల సంతోష్, లోకేష్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎలక మల్లిబాబు, టీడీపీ సీనియర్ నాయకులు గునూరు పెద అబ్బిబాబు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి వెంకట అప్పారావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ నాగ గంగాధర్ అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# చోడవరం లక్ష్మీదేవిపేటను సందర్శించిన ఎమ్మెల్యే

చోడవరం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త



చోడవరం పట్టణ లక్ష్మీదేవిపేటలో ఎమ్మెల్యే ధర్మశ్రీ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగినటువంటి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మీ గ్రామానికి ఇచ్చినటువంటి హామీలు జగనన్న గృహాలు డ్రైనేజీపై ఎంతవరకు పూర్తి అయ్యాయి, ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయమని అక్కడ ఉన్నటువంటి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అలాగే చోడవరం టౌన్ వైసీపీ శ్రేణులు మరియు లక్ష్మీదేవిపేట వైసీపీ నాయకులకు అధికారులకు పెండింగ్ పనులు వెంటనే తక్షణమే పూర్తి చేయాలని ఇంకా ఏమైనా నిధులు కావలిస్తే తెలియజేయవని నాయకులు వివరించారు. కార్యక్రమంలో పసుమర్తి మల్లిక్, జోత్యుల రమేష్, గునూరు రాజు, ఆడారి నగేష్, వైసీపీ నాయకులు మరియు గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

# ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

పాయకరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ప్రభుత్వ ఐటిఐ పాయకరావుపేటలో 2023-24 సంవత్సరానికి సంబంధించి అర్హులైన అభ్యర్థులనుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కెఉత్వానారాయణ సోమవారం తెలియచేసారు. మొదటి, రెండవ, మూడవ విడతలలు చెందిన అడ్మిషన్లను పూర్తయిన మిగిలిన సీట్లభర్తీకి నాలుగవ విడత అడ్మిషన్లు కొరకు అర్హులైన అభ్యర్ధులు దరఖాస్తులు చేసుకోవలసిందిగా తెలిపారు. అభ్యర్ధులు అన్నిద్రువపత్రాలతోను సంబంధిత వెబ్‌సైట్‌లో ఈనెల 19వతేదీ సాయంత్రం 5గంటలలోపు రిజిష్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రిజిష్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ఎస్ఎస్‌సి, కుల, పొన్‌కార్డ్, ఈమెయిల్ ఐడి, టిసి, పాస్‌పోర్ట్‌సైజు ఫోటోలు, ఫోన్‌నెంబర్, ఆధార్‌కార్డు అవసరంగా తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్ధులు సర్టిఫికెట్లవెరిఫికేషన్ సెప్టెంబర్ 20వతేదీలోగా దగ్గరలో ఉన్న అన్నిప్రభుత్వఐటిఐలలో అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. వెరిఫికేషన్ చేయించుకొని అభ్యర్ధుల సీటు మెరిట్‌జాబితాలో అనర్హులుగా ఉంటుందున్నారు. వీరికి కౌన్సిలింగ్‌కు అనుమతి ఉండవన్నారు. 22వతేదీన కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. అభ్యర్ధులు తమసందేహ నివృత్తికోసం ప్రభుత్వఐటిఐలో సంప్రదించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అలాగే ఐటిఐలోని ఆన్‌లైన్ రిజిష్ట్రేషన్ సౌకర్యం కల్పించినట్లు ప్రిన్స్‌పాల్ సత్యనారాయణ ఈసందర్భంగా తెలియచేసారు.

# ప్రజాసేవలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి

## ఆడారి ఆనంద్‌కుమార్

ములగాడ, సెప్టెంబర్011, ప్రభాతవార్త



ప్రజా సేవా కార్యక్రమాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని, తద్వారా సమాజంలో మంచి గుర్తింపుతోపాటు మనశ్శాంతి కల్గుతుందని విశాఖ పశ్చిమ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ తెలిపారు. సోమవారం జీవీయంసీ 59వార్డు ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలోని సచివాలయం ఆవరణలో అమ్మ నాన్న ట్రస్టు ఆద్వర్యంలో గర్భిణీస్త్రీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. ట్రస్టుల ద్వారా కొంతమందికైనా సేవలు చేసే భాగ్యం దొరుకుతుందన్నారు. తాము తమ తండ్రి స్వర్గీయ ఆడారి తులసీరావు ట్రస్టుద్వారా అనేక ప్రజాసేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. అమ్మ నాన్న ట్రస్టు ప్రతినిధులు రేవళ్ళసత్యన్నారాయణ ఆయన సతీమణి మాట్లాడుతూ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వార్డులోని పలు అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన సుమారు 18మందికి సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. సంపాదనలో కొంత ప్రజాసేవకు ఉపయోగించి మానవత్వం చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్‌వైజర్ ఎస్.వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు ఈశ్వరమ్మ, వరహాలు, పైడికొండ, రమాదేవి, సావిత్రి, ఆశవర్కర్ ఎర్రయ్యమ్మ, జయలక్ష్మి, వైసిపి నాయకులు పొట్టిమూర్తి, ఆడారి హరీష్‌కుమార్, అంగరాంప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్ సంపత్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదొక నిరంకుశత్వం..నియంతృత్వం..!

## చంద్రబాబు అరెస్టుపై జిసిసిమాజీచైర్మన్ ఎంవివి ఫైర్

కొయ్యూరు, సెప్టెంబర్11, ప్రభాతవార్త



టిడిపి అధినేత, మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని అరెస్టు చేసిన తీరు ప్రజాస్వామ్యానికి ఒక కళంకమని, ఇదొక నిరంకుశత్వమని, నియంతృత్వమని అభివర్ణించారు. చంద్రబాబు అరెస్టుకు నిరశనగా రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు మండలంలోనూ బంద్ స్వచ్ఛంధంగా సాగింది. ఈ సంధర్భంగా జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, టిడిపినేతలు అనిశెట్టి చిరంజీవి, మాజీజెడ్పీటిసి గాడిశ్రీరామ్మూర్తి, మేడిబోయినచిన్నా, బి.శివరామరాజు, వై.వరహాలబాబు, బాచి, బాలరాజు, అప్పలరాజు, గోవిందు తదితరులతో కలిసి రాజేంద్రపాలెంలోని అంబేద్కర్ విగ్రహంవద్ద నిరశన తెలిపారు. అంతకుముందు కొయ్యూరులో విలేకరులతో మాట్లాడుతూ-జగన్ అధికారంలోనికి వచ్చిన నాలుగేళ్లలో కక్షపూరిత చర్యలు, కూలగొట్టడాలు, బూతుపురాణాలు తప్పా అభివృద్ధిలేదన్నారు. తాను ఎలాగూ జైలుకెళ్లానుకాబట్టి, ఎటువంటి తప్పుచేయకపోయినప్పటికీ చంద్రబాబును కూడా జైలుకు పంపాలన్న దురుద్దేశ్యంతో సిఎంజగన్ చేసిన దుశ్చర్య ఈ అరెస్టు అంటూ అభివర్ణించారు. తప్పు జరిగిఉంటే విచారణ చేపడితే సరిపోతుందని, ఆరోపణలతో అరెస్టులు చేయడం కేవలం ప్రతీకారమేనన్నారు. ఇదంతా రాష్ట్రప్రజలు గమనిస్తున్నారని, చంద్రబాబు తప్పుచేసి ఉండరని వైసిపినేతలుతప్పా, యావత్‌ప్రపంచం అభిప్రాయపడుతుందన్నారు. భవిష్యత్‌లో ప్రజలే తగినగుణపాఠం చెబుతారని ప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపినేతలు, అభిమానులు పాల్గొన్నారు.

# చంద్రబాబు రిమాండ్ వ్యతిరేకిస్తూ అడవివరంలో తెలుగుదేశం పార్టీ నిరసన ర్యాలీ

సింహచలంసెప్టెంబరు 11, ప్రభాతవార్త -



తెలుగుదేశం పార్టీ అదినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ నేపధ్యంలో 98వ వార్డు కార్పొరేటర్ పిసిని. వరహానరసింహం ఆదేశ్యాల మేరకు వార్డు తెలుగుదేశం పార్టీ అద్యక్షులు పంచదార్ల. శ్రీనివాస్ ఆద్యర్యంలో వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా వార్డు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు తో కలిసి వార్డు అంతటా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సంధర్భంగా శ్రీనివాస్ మాట్లడుతూ రాజకీయ కక్ష్యలతో ప్రతిపక్ష పార్టిలను ఇబ్బంది పెట్టడమే సిఎం జగన్ పనిగా మారిందని ఆరోపించారు. ప్రతిపక్ష నేతలను జైలులో పెట్టి ఆనందపడుతున్నారని వాఖ్యనించారు. తెలుగు ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేసిన వ్యక్తి చంద్రబాబు అని పెర్కోన్నారు. రుపు రాబోయేది తెలుగుదేశం పార్టీ మాత్రమే అని, రాష్ట్ర ప్రజలు బుద్ధి చేప్పే రోజు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబునాయుడు అరెస్టు పై నిరసనగా పాల్గోన్న జనసేన 98వ వార్డు నాయకులు మజ్జి జసూరిబాబు, శ్రీనివాస్ ,ప్రసాద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రౌతు.రాంబాబు, విశాఖపార్లమెంటరి జిల్లా కార్యదర్శి లండ. శ్రీనివాస్, వార్డు ఉపాధ్యక్షులు పట్నాల ధర్మరాజు, వార్డు యువత అధ్యక్షులు గుసిడి అవినాస్ బాబు, వార్డు కోశాధికారి లండ.రాంబాబు ,తెలుగుదేశం పార్టీ సినియర్ నాయకులు మజ్జి.ప్రసాద్ రాంబాబు, పెడదా సింహచలం బాడితబోయిన. వెంకగటరావు, తదితరలు పాల్గోన్నారు.

# ప్రజాధనం దుర్వినియోగంలో ఆధారాలుతో చంద్రబాబు అరెస్టు

## రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి


రాజవొమ్మంగి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త



ప్రజాధనం దుర్వినియోగంలో పక్కా ఆధారాలుతో సిఐడి పోలీసులు మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్షనేత నారాచంద్రబాబునాయుడుని అరెస్టు చేరారని అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆరోపించారు. 10 తేదీన రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు ద్వారబందాల చంద్రయ్యదొర విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వచ్చారు. అనంతరం శరభవరంలో జరిగిన పాత్రికేయులు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజాసంక్షేమానికి పనిచేయలేదని ఒక సామాజిక వర్గాన్ని కాపాడుకుంటూ అక్రమంగా సంపాదించుకున్న ఆస్థులు కాపాడుకోవడానికి ముఖ్యమంత్రి పదవిని వాడుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్పిటిసి వడుగుల జ్యోతి, వైసిపి జిల్లాకార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, ఆగూరి శుభలక్ష్మి, చీడి శివ, దాసరి నాగేశ్వరరావు, వైస్‌యంపిపి సప్పా సత్యచంద్రరాణి, యంపిటిసి సుండ్రు లోవలక్ష్మి, చీడిపల్లి అప్పారావు, బొడ్డు వెంకటరమణ, అంకం రవికుమార్, నాగులపల్లి కుశరాజు, కనిగిరి వీరబాబు, సాధనాల సత్యం, పప్పుల పైడమ్మ, ముర్ల లక్ష్మి, బంటుపల్లి చంద్రరావు, కనిగిరి దుర్గాప్రసాద్, చింతలపూడి వెంకటరమణ, వెల్లెం రాంబాబు, వైసిపి పార్టీశ్రేణులు, యస్.బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు పాల్గొన్నారు. సిఐ షేక్ బాజీలాల్, యస్.హెచ్.ఓ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు విధులను నిర్వహించారు.

# ఐఎన్‌టియుసి నాయకులు మంత్రి రాజశేఖర్‌ను పరామర్శించిన వైకాపా నాయకులు

గాజువాక, సెప్టెంబర్011, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో గాయపడి నగరంలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్టీల్ ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్‌ను వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి మరడపూడి పరదేశి పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన యునియన్ నాయకులు మంత్రి రాజశేఖర్ గత కొద్ది రోజులుగా నగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ నెపద్యంలో ఆయనను ప్రముఖులు పరామర్శిస్తున్నారు. సోమవారం మంత్రి రాజశేఖర్‌ను వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి మరడపూడి పరదేశి కలిసి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదం జరగడం దురదృష్టకరమని, త్వరగా కోలుకొని కార్మిక వర్గానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో వైకాపా నాయకులు ఏన్నేటిరమణ, బోరా శశిభూషణ్ తదితరులు ఉన్నారు.

# మాకవరపాలెం బంద్ సంపూర్ణం

## స్వచ్ఛందంగా మూసిన దుకాణాలు

మాకవరపాలెం సెప్టెంబరు 11 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరస్టుకు నిరసనగా చేపట్టిన బందు మాకవరపాలెంలో సంపూర్ణంగా జరిరింది. ఈమేరకు సోమవారం మండల కేంద్రం మాకవరపాలె ంలో వాణిజ్య, వ్యాపార దుఖాణాలు స్వచ్ఛంధంగా మూసి బందుకు సంఘీభావం తెలిపారు. మండలంలో బందు సందర్బంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరకుండా స్థానిక ఎస్సై పి.రామకృష్ణారావు అధ్వర్యంలో ముందస్తు చర్యలు చేపట్టారు. మాకవరపాలెం మండలంలో సోమవారం ఉదయానికే మండల తెలుగుదేశంపార్టీ నాయకులను హౌస్‌అరస్టు చేసారు. మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు అల్లురామునాయుడు రుత్తల నందకిషోర్ తదితరులను పోలీసులు ముందస్తుగా హౌస్ అరస్టు చేసారు. దీంతో టిపిపి నాయకులు కార్యకర్తలు ఎవ్వరూ రోడ్డుమీదగా రాకపోయిన వ్యాపార సంస్థలు స్వఛ్చంగా దుణాలు మూసి సంఘీభావం తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న స్టేట్‌బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఇండియన్ ఓవర్సీయస్ బ్యాంక్ బందు సందర్భంగా టిడిపి నాయకులు అభ్యర్ధన మేరకు మూతపడ్డాయి. మాజీ మంత్రి బీమిలి ఎమ్మెల్యే ముత్యంశెట్టి శ్రీనివాసరావు చెందిన అవంతి ఇంజనీరింగ్ కళాశాల బందు సందర్భంగా సెలవు ప్రకటించారు. దీంతో మాకవరపాలెంలో సంపూర్ణ బందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి టిడిపి నాయకులు అభినందనలు తెలియజేసారు.

# పాడేరులో పాక్షికంగా టిడిపి రాష్ట్రబంద్

పాడేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి. తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా టిడిపి రాష్ట్ర కమిటీ ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపు లో భాగంగా పాడేరు పట్టణంలో టిడిపి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో బంద్ నిర్వహించగా ఈ బంద్‌కు జనసేన పార్టీ మద్దతు తెలపడమేకాకుండా బంద్‌లో పాల్గొన్నారు. పాడేరులో బంద్ పాక్షికంగా జరిగింది. పాడేరు డిపో బస్సులు



మయటకు వెళ్లకుండా టిడిపి ప్రయత్నించినా మధ్యాహ్నం 11 గంటల నుంచి పాడేరు ఆర్టీసి డిపో నుంచి బస్సు సర్వీసులు ప్రారంభించారు. బంద్ సందర్భంగా ఉదయం వరకూ వ్యాపారులు షాపులను మూసివేసి మధ్యాహ్నం నుంచి షాపులను తెరిచి వ్యాపారలావాదేవీలను నిర్వహించారు. బంద్ పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి టిడిపి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బంద్ విజయవంతానికి టిడిపి ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా విజయరాణి, జిల్లా మాజీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, బొడ్డేటి వరలక్ష్మి, కుమారి. గంగపూజారి శివకుమార్, గబ్బాడ సింహచలం, డప్పోడి బుజ్జి, దుంబేరి విశ్వనాథం, కొట్టగుల్లి రమేష్‌నాయుడు, కోడా సురేష్‌కుమార్, బుద్ధజ్యోతికిరణ్, పాంగి పాండురంగస్వామి, బాకూరు వెంకటరమణరాజు టిడిపి, జనసేన పార్టీ నాయకులు, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పాడేరులో టిడిపి తలపెట్టిన బంద్ పాక్షికంగా జరిగింది. బంద్‌లో ఎటువంటి సంఘటనలు జరగకుండా ఉండేలా పాడేరు సిఐ సుధాకర్ పర్యవేక్షణలో ఎస్ఐలు లక్ష్మణరావు, రంజిత్ బందో బస్తు నిర్వహించారు.

# అటవీ శాఖ అమరవీరులకు పాడేరులో ఘననివాళి

## అమరులైన చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన పాడేరు డిఎఫ్ఓ వినోద్‌కుమార్

పాడేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



జాతీయ అటవీ అమరవీరుల దినం పురష్కరించుకుని విధి నిర్వాహణలో అశువులు బాసిన అటవీశాఖ అధికారులకు, ఉద్యోగులకు అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ అటవీశాఖ కార్యాలయంలో అటవీ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. విధి నిర్వాహణలో అమరులఐన అటవీ శాఖ అధికారులు, ఉద్యోగుల చిత్రపటాలను డిఎఫ్ఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాడేరు డిఎఫ్ఓ కె.వినోద్‌కుమార్ అమరులైన అటవీశాఖ అధదికారులు, ఉద్యోగుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన వారి త్యాగాలను మరువరానివన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు రేంజ్ అధికారి కె.శ్రీనివాసరావు, అటవీశాఖ పాడేరు డివిజన్ రేంజ్ అధికారులు, ఫారెస్టు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు గృహనిర్బంధం

పాడేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు అరెస్టు కారణంగా ముందస్తు చర్యల్లో భాగంగా పాడేరు పోలీసులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజును కిండంగిలో ఉన్న తన నివాసం వద్ద పోలీసులు సోమవారం ఉదయం నుంచి గృహనిర్బంధంలో ఉంచారు. ఇల్లు దాటి ఎక్కడికీ వెళ్లకుండా పోలీసులను ఇంటి వద్ద కాపలా ఉంచారు. ఎక్కడికీ వెళ్లకుండా పై అధికారులు ఆదేశాలు మేరకు ఇంటి వద్ద బందో బస్తు నిర్వహిస్తున్నామని దానికి సహకరించాలని బొర్రా నాగరాజును కోరగా ఇంటి ముందే కూర్చొని బొర్రా నాగరాజు టిడిపి అదినేత చంద్రబాబు అరెస్టుకు నిరసన తెలిపారు. సాయంత్రం వరకూ గృహనిర్బంధంలో నాగరాజు గడిపారు.

# చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా బంద్ ప్రశాంతం

రాజవొమ్మంగి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలకేంద్రంలో సోమవారం మాజీముఖ్యమంత్రి, టిడిపి పార్టీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టు నిరసనగా మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆద్వర్యంలో టిడిపి పార్టీ తలపెట్టిన బంద్ విజయవంతం అయ్యింది. దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేసారు. జనసేన అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, పార్టీ శ్రేణులుతో కలిసి బంద్‌కు సంఘీభావం తెలిపి పాల్గొన్నారు. బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈకార్యక్రమంలో మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్ధిరాజు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, జెట్టి మధు, మండల జనసేన అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, టిడిపి, జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్, రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ యస్.హెచ్.ఓ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ ఆద్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు. జెడ్డంగిలో ఎస్ఐ టి.రఘునాధరావు ఆద్వర్యంలో మూడు రోడ్లకూడలి, ముఖ్య ప్రాంతాల్లో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు.

# జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయండి

## యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త



ఈనెల 30 తేదీ నుండి ప్రారంభమయ్యే జగన్నన ఆరోగ్య సురక్ష కార్యక్రమ విజయవంతానికి కృషి చేయాలని వైద్య, ఐసిడియస్ అధికారులకు రాజవొమ్మంగి యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు సూచించారు. సోమవారం రాజవొమ్మంగి మండలపరిషత్‌లో జరిగిన సమావేశంలో యంపిడిఓ మాట్లాడుతూ ఈనెల 15 తేదీనుండి వలంటీర్లు గృహసందర్శన చేసి ప్రతీ ఇంటా అనారోగ్య సమస్యలుతో ఉన్న వారిని గుర్తించి ఆనివేదికను సంబందిత ఎఎన్ఎమ్, యం.యల్.హెచ్.పి.లకు ఇస్తారన్నారు. సంబందిత సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈనెల 30 తేదీ నుండి యంపిడిఓ, తహశీల్ధారు రెండు టీమ్‌లు అధికారులుగా వారి పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రత్యేక వైద్యులుతో వైద్యశిబిరాలను నిర్వహిస్తారన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లుకు వైద్య, ఐసిడియస్ అధికారులు సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, వైద్యులు డా.లిఖిత, డా.రవీంద్ర, డా.సుజి, హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, ఐసిడియస్ సూపర్‌వైజర్ అరుణలత, హెచ్‌వి రమాబాయి పాల్గొన్నారు.

# జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవ ర్యాలీ

రాజవొమ్మంగి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి అటవీ రేంజ్ కార్యాలయంలో సోమవారం రాజవొమ్మంగి సెక్షన్ ఆఫీసరు రాము, రైటర్ మధు ఆద్వర్యంలో జాతీయ అమరవీరుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అడవుల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో అమరులైన అటవీశాఖ ఉద్యోగులకు నివాళులను అర్పించి ర్యాలీని చేసారు. ఈకార్యక్రమంలో రాము, రైటర్ మధు, సెక్షన్ ఆఫీసర్లు బాలాజీ, అర్జునుడు, బీట్ ఆఫీసర్లు ప్రసాద్, ఆనంద్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# చెరుకుంపాలెంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామంలో సోమవారం జెడ్డంగి పిహెచ్‌సి డా.యామిని ప్రియ ఆద్వర్యంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. బి.పి, సుగర్. గర్భవతులు, బాలింతలు అన్నీ కలిపి 42 మందికి డా.యామిని ప్రియ వైద్యపరీక్షలను మందులను ఇచ్చారు. గర్భవతులు. బాలింతలు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డా.యామిని ప్రియ, హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, యం.యల్.హెచ్.పి రమ్య, ఎఎన్ఎమ్ నూకరత్నం, 104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు భీముని వెంకటలక్ష్మి, చేపా లక్ష్మి, బోనెం బాలమ్మ, మిరియాల కృష్ణకుమారి, అంగన్‌వాడీ వర్కర్లు వై.వరలక్ష్మి, బి.సునీత, రత్నకుమారి పాల్గొన్నారు.

# కశింకోటలో బంద్ ప్రశాంతం

కశింకోట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినందుకు కశింకోట మండల తెలుగుదేశం పార్టీ నాయుకులు, కార్యకర్తలు బంద్ నిర్వహించారు. వ్యాపార సముదాయాలను, పాఠశాలలను, బ్యాంకులను మూయించారు, కొంద మంది మండల టీడీపీ నేతలను పోలీసులు గృహ నిర్భంధంలో ఉంచారు. కశింకోట మెయిన్ సెంటర్‌లో దుకాణాలు స్వచ్ఛందంగా మూసిసోమవారం జరిగిన బంద్‌కు సహకరించారు. మండలంలో ఎక్కడా అవాంచనీయ సంఘటనలు సరగకుండా కశింకోట ఎస్సై ఎ.ఆదినారాయణరెడ్డి పోలీసు బందోబస్తు నిర్వహించారు.



# ఉపాధ్యాయులు, ఉద్యోగులు సమయపాలన పాటించాలి

**గిరిజన ప్రాంతంలో విద్య వెనుకబడి ఉంది -విధి నిర్వాహణలో నిర్లక్ష్యంగాఉంటే ఎవరిపై నైనా చర్యలు తప్పవు -అన్యాయంగా ఎవరిపై చర్యలు ఉండవు -జిల్లా పాత్రికేయుల సమావేశంలో అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టీకరణ**

పాడేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతం విద్యారంగంలో వెనుకబడి ఉందని ఈ రంగాన్ని అభివృద్ధి చేయవలసి ఉందని దీనికి అందరూ సహకరించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడారు. 2011 జనగనమన ప్రకారం గిరిజన ప్రాంతంలో 53 శాతం అక్షరాస్యత ఉందని మహిళలు అక్షరాస్యత 39 శాతం మాత్రమే ఉందని కలెక్టర్ అన్నారు. ఈనెల 9వ తేదీన రాష్ట్ర ప్రిన్స్‌పల్ సెక్రటరీ నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. విద్య ప్రమాణాలపై ఎక్కువగా ప్రస్వాఇంచడం జరిగిందన్నారు. ఏజెన్సీలో విద్యా రంగం ఇంకా మెరుగుపడాలన్నారు. ఏజెన్సీలో 10 వేల మంది ఉపాధ్యాయులు ఉన్నారని వారందరూ సక్ర మంగా పాఠశాలలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులు పాఠశాలలకు వచ్చి ఉంటే ఉపాధ్యాయులు రాకపోతే విద్య మిగతా 11లో

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26
మంగళవారం, 12 సెప్టెంబర్, 2023



# అంతిమ విజయం చంద్రబాబు నాయుడుదే

**మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు**


11లో

# రాష్ట్ర గవర్నర్‌ని కలిసి వినతిపత్రం అందజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు

**అనుమానం వ్యక్తం చేసిన అచ్చెన్నాయుడు -వచ్చే ఎన్నికలలో వైసీపీ అడ్రస్ లేకుండా పోతుంది -రాజకీయ కక్షతో అక్రమ కేసు బనాయించారని ఆరోపణ**

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

సోమవారం పోర్ట్ గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర గవర్నర్‌అబ్దుల్ నజీర్ కి నగర తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు కింజారపు అచ్చెంన్నాయుడు, మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడు చిరంజీవి, దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జి తదితరులు గవర్నర్‌ని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర గవర్నర్‌ని కలిసిన అనంతరం మీడియాను ఉద్దేశించి కింజారపు అచ్చెంనాయుడు మాట్లాడుతూ ఆదివారమే గవర్నర్ ను కలిసేందుకు టీడీపీ నేతల ప్రయత్నించగా గవర్నర్ అపాయింట్‌మెంట్ రద్దు చేశారు. దీంతో టీడీపీ నేతలు సాయంత్రం మరోమారు గవర్నర్ అపాయింట్ మెంట్ కోరగా సోమవారం అపాయింట్ మెంట్ ఇచ్చారు. గవర్నర్ ను కలిసి బయటకు వచ్చిన తర్వాత అచ్చెనాయుడు మీడియాతో మాట్లాడారు చంద్రబాబు అరెస్టుపై ముందస్తు సమాచారం ఇవ్వలేదని గవర్నర్ చెప్పారన్నారు. రాష్ట్రంలో పరిణామాలను గమనిస్తున్నట్లు వివరించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో టీడీపీకి పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. ఓ శాడిస్ట్ సైకో కూడా ఇలాంటి దురా ్మర్గపు అరెస్టుకు అదేశించారని చెప్పారు. నాలుగేళ్లమిగతా 11లో



# జగనన్నకు చెబుదాం.. అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించండి

**అర్జీ పరిష్కారం తరువాత ఈ-కే వైసీ తప్పక చేయాలి : జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున**



విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ మల్లికార్జున అధికారులను ఆదేశించారు సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయం సమావేశం మందిరంలో జగనన్నకు చెంబుదాం దరఖాస్తు సరిస్కారంపై అధికారులతో జిల్లా కలెక్టర సమీక్షించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాంలో ఈ -కేవైసీ ప్రక్రియ చాలా ముఖ్యమైన అంశమని అర్జీదారుని సమస్య పరిస్కరించిన తర్వాత దీనికి సంబంధించిన ఈ-కేవేసి తప్పక చేయాలని అన్నారు. కొనిన శాఖలలో రీఓపెన్ కేసులు ఎక్కువగా ఉన్నాయని ఎప్పటికప్పుడు పరిష్కరించి రీ ఓపెన్ కాకుండా చూడాలని అన్నారు. అర్జీలు బియాండ ఎస్ఎల్ఏ లో పెండింగ్ లో ఉండకూడదని అయన చెప్పారు. పిటీషర్లుకు సమాధానం ఇచ్చే ముందు ఉన్నతాధికారులు క్షుణంగా పరిశీలించి మళ్లీ తిరిగి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. పిటీషనర్లకి సకాంలలో సంతృప్తికర సమాధానం ఇవ్వాలని అన్నారు. జగనన్నకు చెబుదాం అర్జీలపై సంబంధిత అధికారి 24గంటల్లోగా పరిశీలించి పరిష్కరించి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. జెకెసిలో పీటీషన్లు పెండింగ్ ఉండకుండా సంబంధిత అధికారి శ్రద్ధగా ఉంటూ తగు మిగతా 11లో

# నగరంలో పార్కుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

**జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ**


11లో



# నగరంలో టీడీపీ శ్రేణులు నిరసనలు దీక్షల హోరు



**మద్దతు పలికిన జనసేన, సీపీఐ, లోకసత్తా పార్టీలు**


11లో

# శ్రీనగర్ కార్పొరేషన్ సందర్శించిన జీవీఎంసీ బృందం


11లో



**ఇంటి దగ్గరే తన మద్దతుదారులతో**

# నిరసన కార్యక్రమం చేపట్టిన మళ్ల సురేంద్ర


11లో

**తప్పు చేసిన వాళ్లను**

# ఎవరినీ వదిలేది లేదు

**సానుభూతి కోసమే టీడీపీ ప్రయత్నం**


11లో

జైలులో చంద్రబాబుకు ముప్పులేదు -స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో లోకేష్ ప్రమేయం ఉంది -ఏపి హోంశాఖ మంత్రి తానేటి వనిత

**నాగేంద్ర కాలనీలో గడపగడపకు**

# మన ప్రభుత్వం కార్యక్రమం


11లో

# విశాఖలో అప్రమత్తంగా పోలీసింగ్

**టీడీపీ బంద్ నేపథ్యంలో భారీగా ఆంక్షలు -30 పోలీస్ యాక్ట్‌తో పాటు 144 సెక్షన్ అమలు -నిరసనలు, ధర్నాలకు అనుమతి లేదంటూ హెచ్చరికలు -ఆందోళనకారుల అరెస్టులు ... పోలీస్ స్టేషన్లకు తరలింపు**


11లో

# అందంగా మెరవాలంటే జాగ్రత్తలు



**'అకేషన్ ఏదైనా సరే.. అందంగా మెరిసిపోవాలి. నలుగురిలోనూ ప్రత్యేకంగా కనిపించాలి.. ఇలా కోరుకోవడం సహజమే. అయితే అందుకు తగిన జాగ్రత్తలు కూడా పాటించాలి. అప్పుడే మనం కోరుకునే అపురూప లావణ్యం సొంతమవుతుందంటున్నారు నిపుణులు.**

**ప్రశాంతమైన నిద్ర...**

అందంగా కనిపించేందుకు బయటి నుంచి మనం ఎన్ని పూతలు వేసుకున్నా.. అది తాత్కాలికమే అవుతుంది. లోలోపలి నుంచి మెరుపు సొంతమైనప్పుడే చర్మం ప్రకాశవంతంగా కనిపిస్తుంది. సుఖ నిద్ర ఇలాంటి శాశ్వతమైన అందాన్ని అందిస్తుందంటున్నారు నిపుణులు. రోజువారీ పనుల



కారణంగా అలసిన చర్మం, కళ్లు.. తిరిగి విశ్రాంతి పొంది, సాధారణ స్థితికి చేరుకునేది ప్రశాంతమైన నిద్రతోనే.. కాబట్టి రోజూ రాత్రిళ్లు ఎనిమిది గంటలపాటు ఎలాంటి అంతరాయం లేకుండా నిద్రపోయేలా చూసుకోవడం మంచిది.

**మీకంటూ కాస్త సమయం...**

చాలామంది మహిళలకు ఇటు ఇంటి పనులు, అటు ఆఫీసు బాధ్యతల రీత్యా రోజులో తమకంటూ కాస్త సమయం కేటాయించుకోవడానికే వీలు పడట్లేదని చెప్పాలి. కానీ ఎలాగైనా ఇందుకు వీలు కుదుర్చుకోమంటున్నారు నిపుణులు. ఈ సమయంలో సౌందర్య పరమైన జాగ్రత్తలు పాటించడం. మీరు ఎదుర్కొనే చర్మ సమస్యలపై దృష్టి పెట్టి నిపుణుల సలహాలతో వాటిని పరిష్కరించుకోవడం వంటివి చేయడం ద్వారా స్వీయ ప్రేమ పెరుగుతుంది. రోజువారీ ఎదురయ్యే ఒత్తిళ్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. తద్వారా అందమే కాదు. ఆరోగ్యమూ ఇనుమడిస్తుంది.



**వాటిని తరచూ మార్చండి..**

అందంగా మెరిసిపోయే క్రమంలో బెడ్‌షీట్స్, పిల్లో కవర్స్‌ని తరచూ మార్చడం కూడా ముఖ్యమేనంటున్నారు నిపుణులు. లేదంటే వాటిపై ఉండే బ్యాక్టీరియా, చెమట, మృతకణాలు.. తిరిగి చర్మం పైకి చేరి అందాన్ని దెబ్బతీస్తుంటాయి. అందుకే ప్రతి నాలుగు రోజులకోసారి లేదంటే వారానికోసారి బెడ్‌షీట్స్, పిల్లల్లో కవర్స్‌ని మార్చుకోవడం ఉత్తమమన్నది నిపుణుల సూచన.

**సహజ'మే ఉత్తమం !** ఏవైనా ప్రత్యేక సందర్భాలు, తప్పని పరిస్థితుల్లో మాత్రమే మేకప్ ఉపయోగిస్తూ.. సాధారణ సమయాల్లో సాధ్యమైనంత మేరకు మేకప్ లేకుండా ఉండడమే ఉత్తమం అంటున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల చర్మరంధ్రాలు తెరుచుకొని చర్మం ఆరోగ్యంగా మారుతుంది. అంతేకాదు. సౌందర్య సంరక్షణకు బయట దొరికే ఉత్పత్తులు కాకుండా, సాధ్యమైనంతవరకు ఇలాంటి చిట్కాల్నే ఉపయోగించడం అలవాటు చేసుకోవాలి.

**.. ఇవి కూడా...**

- ఎక్కువ మొత్తంలో నీళ్లు తాగడం,
- పోషకాహారం తీసుకోవడం.
- . హెయిర్ స్టైలింగ్‌లో భాగంగా బ్లోయర్ డ్రయర్.. వేడిని ఉత్పత్తి చేసే పరికరాలు వాడకపోవడం.
- మేకప్ ఉత్పత్తుల గడువు తేదీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ జాగ్రత్తపడడం.
- చర్మతత్వానికి అనుగుణంగా మేకప్ ఉత్పత్తులను ఎంపిక చేసుకోవడం.
- మేకప్ బ్రష్‌లను తరచూ శుభ్రం చేయడం.
- సన్‌స్క్రీన్ లోషన్ రోజై ఉపయోగించడం.
- ఫేస్‌వైప్స్‌ని తక్కువగా వినియోగించడం.
- చర్మంపై పేరుకొనే మృతకణాలను ఎక్స్‌ఫోలియేషన్ పద్ధతి ద్వారా ఎప్పటికప్పుడు తొలగించుకోవడం.
- క్లెన్సింగ్ టోనింగ్-మాయిశ్చరైజింగ్ ప్రక్రియ ద్వారా నిత్యం చర్మ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం.. వంటివన్నీ కూడా ముఖ్యమే. ❑

# ఆమె ప్రతిభ, నైపుణ్యాలు విశ్వవ్యాప్తమయ్యాయి..



**పట్టుమని పది కూడా పూర్తిచేయని ఓ మహిళకు.. ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలో ప్రసంగించే అవకాశం వస్తుందని ఊహించగలమా? మనమే కాదు.. తనకీ అవకాశం వస్తుందని కలలో కూడా అనుకోలేదంటోంది రాజస్థాన్‌కు చెందిన రుమాదేవి. పేదరికాన్ని, వివక్షను జయించి.. తనకున్న హ్యాండ్ ఎంబ్రాయిడరీ నైపుణ్యాలతో సొంతంగా అవకాశాల్ని సృష్టించుకున్న ఆమె. తన చుట్టూ ఉన్న వేలాది మహిళలకు సొంతంగా ఎదిగేందుకు చేయూత నిస్తోంది. ఇలా ఆమె ప్రతిభ, నైపుణ్యాలు రాష్ట్రం దేశమే కాదు. ఖండాలు దాటి విశ్వవ్యాప్తమయ్యాయి. నేటి ఫ్యాషన్ ప్రపంచంలో ఆప్లిక్ ఎంబ్రాయిడరీతో తనదైన గుర్తింపును సొంతం చేసుకున్న రుమా స్ఫూర్తి ప్రయాణం ఎంతోమంది మహిళలకు ఆదర్శం.**

రాజస్థాన్ బార్మర్ జిల్లాలోని రవాట్సర్ గ్రామంలో పుట్టి పెరిగింది రుమా. థార్ ఎడారికి అనుకొని ఉన్న ఆ ఊరు ఇసుక దిబ్బలపైన గుడారాలు వేసుకున్నట్లుగా కనిపిస్తుంది. నాలుగేళ్ల వయసులో తల్లిని పోగొట్టుకున్న ఆమెకు. తండ్రి రెండో పెళ్లి చేసుకోవడంతో ఆయన ప్రేమా కరువైంది. నాన్న ఉండి కూడా తన మామయ్య దగ్గర అనాథగా పెరగాల్సి వచ్చింది రుమా.

**డబ్బుల్లేక బడి మానేసి...** మేనత్త, మేనమామల దగ్గర పెరిగినా.. రుమాకు కష్టాలు తప్పలేదు. చదువుకోవాలని ఉన్నా ఆర్థిక పరిస్థితులు సహకరించక ఎనిమిదో తరగతిలోనే బడి మానేయాల్సి వచ్చిందామె. స్కూల్ మానేశాక అత్తయ్యకు ఇంటి పనుల్లో సహాయపడేదాన్ని మాది ఎడారి ప్రాంతం కావడంతో నీటి ఇక్కట్లు ఎక్కువగా ఉండేవి. దీంతో ఎద్దుల బండిపై పది కిలోమీటర్లు వెళ్లి.. నీళ్లు తీసుకొచ్చేదాన్ని మాఇంటికే కాదు. ఇరుగు పొరుగు ఇళ్లకూ నీళ్లు తీసుకొచ్చి. కొంత డబ్బు తీసుకునేదాన్ని. ఇలా వచ్చిన సొమ్ము ఇంటి అవసరాలకు ఉపయోగపడేది. ఇక పనులన్నీ పూర్తయ్యాక దొరికిన ఖాళీ సమయంలో నానమ్మ దగ్గర కుట్టు పని, ఎంబ్రాయిడరీ నేర్చుకునేదాన్ని. అలా చిన్న వయసు నుంచే నాకుఎంబ్రాయిడరీపై మక్కువ పెరిగింది. పదిహేడేళ్ల వయసులో వివాహ బంధంలోకి అడుగుపెట్టిన నాకు. అత్తింట్లోనైనా కష్టాలు తప్పుతాయనుకున్నా. కానీ మరిన్ని సవాళ్లు స్వాగతం పలికాయి అంటు చెప్పుకొచ్చి రుమా.

**బయటకి వెళ్లొద్దనేవారు...** పెళ్లైన అమ్మాయి ఇంటికే పరిమితమవ్వాలి. ఇదీ రుమా అత్తింట్లో పరిస్థితి! అయినా సర్దుకుపోయి కొన్నేళ్లు గడిపింది. అంతలోనే సంతానం కలగడంతో ఆమె ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. కానీ ఆ సంతోషం గంటల్లోనే ఆవిరవుతుందని ఊహించలేదంటోందామె. చిన్నప్పుడే అమ్మను పోగొట్టుకున్నా.. అమ్మనయ్యాక నేను కోల్పోయిన అనుభూతుల్ని నా బిడ్డకు అందించాలనుకున్నా. ఈ సారి నా బిడ్డనాకు దూరమైంది. పలు సమస్యలతో పుట్టిన 48 గంటల్లోనే బిడ్డ చనిపోయింది.

**.సభ్యురాలి నుంచి ప్రెసిండెంట్‌గా !**

తనకొచ్చిన హ్యాండ్ ఎంబ్రాయిడరీ నైపుణ్యాల్ని తన బృందంలోని తోటి మహిళలకు నేర్పించిన రుమా.. మొదట్లో ఈ కళతో హ్యాండ్‌బ్యాగ్‌లు, దుపట్టాలు రూపొందించేది. అనతికాలంలోనే వీరి ప్రతిభ రాష్ట్రవ్యాప్తమైంది. ఫలితంగానే అక్కడి గ్రామీణ వికాస్ ఏవమ్ చేత్నా సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ సభ్యురాలిగా చేరే అవకాశం ఆనువరించింది. ఎన్జీవో సహకారంతో మరింతమంది మహిళలకుహ్యాండ్ ఎంబ్రాయిడరీ నేర్పించగలిగాను మా ఉత్పత్తుల సంఖ్యనూంతకంతకూ పెంచుకుంటూ పోయాం. నా నైపుణ్యాలకు తోడు సమాజాభవృద్ధిలో నా చొరవను గుర్తించిన ఈ సంస్థ రెండేళ్లలోనే నాకు అధ్యక్షురాలిగా పదవిని అప్పగించింది. ఆపై వివిధ రాష్ట్రాల్లో నిర్వహించే ఎగ్జిబిషన్లలో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకున్నాం. ఈ క్రమంలోనే ఢిల్లీలోని రఫీ మార్గ్‌లో జరిగిన ఎగ్జిబిషన్‌లో మాకు తొలిసారి అవకాశం దక్కింది. అవకాశం దక్కినందుకు ఓ వైపు సంతోషంగా ఉన్నా.. ఇంట్లో వాళ్లు అంత దూరం పంపుతారా? లేదా అన్న భయం, ఒంటరిగా వెళ్లగలమా? అక్కడి వాళ్లతో మా ఉత్పత్తుల గురించి చక్కగా వివరించగలుగుతామా? అన్న సందిగ్ధం మరో వైపు! ఎలాగోలా ఇంట్లో వాళ్లను ఒప్పించి ఆ ఎగ్జిబిషన్‌లో మా ఉత్తప్తుల్ని ప్రదర్శించాం. ఇక ఆపై వెనుతిరిగి చూసే అవకాశం రాలేదు అంటోంది రుమా.

**వేలాది మంది వెన్నుతడుతూ...** ప్రతి ప్రదర్శనకూ తన ఆదాయాన్ని పెంచుకుంటూ, ప్రతిభను విస్తరించుకుంటూ పోయిన రుమా ఎన్నో అడ్డంకుల్ని ప్రతికూల పరిస్థితుల్ని దాటుకొని.. ఎంతోమంది మహిళల్ని ఈ కళలో ప్రోత్సహిస్తోంది. అలా పది మందితో మొదలైన ఈ ఎంబ్రాయిడరీ ప్రయాణంలో ఇప్పుడు 30 వేల మందికిపైగా మహిళలు భాగమయ్యారు. ఇక్కడి చాలా గ్రామాల్లో మహిళల్ని బయటికి పంపించరు.



అలాంటి వారికి ఇంట్లో కూర్చొనే హ్యాండ్ ఎంబ్రాయిడరీ చేసే వెసులుబాటు కల్పిస్తున్నాం. ప్రస్తుతం మా ఎన్జీవో ద్వారా దేశవ్యాప్తంగా 80కి పైగా గ్రామాల్లో.. 30వేల మందికి పైగా మహిళలకు ఈ హస్తకళా నైపుణ్యాల్ని నేర్పించి. వారికి స్వయం ఉపాధి చూపించగలిగాం. ప్రస్తుతం మా వద్ద ఆప్లిక్ ఎంబ్రాయిడరీ, ఎంబ్రాయిడరీ, ప్యాచ్‌వర్క్, మిర్రర్ వర్క్, అజ్రఖ్, కాంతా.. వంటి డిజైనింగ్ నైపుణ్యాలతో దుస్తులు, హ్యాండ్‌బాగ్స్, బెడ్‌షీట్స్/కుషన్ కవర్లు.. వంటివెన్నో రూపొందిస్తున్నాం. ఇక 2016లో రాజస్థాన్ హెరిటేజ్ వీక్‌లో పాల్గొనే అవకాశం వచ్చింది. నేను పాల్గొన్న తొలి ఫ్యాషన్ షో అది. ఇందులో మా ఉత్పత్తులకు వీక్షకులు, డిజైనర్ల నుంచి మంచి స్పందన వచ్చింది. అంతేకాదు. ఆపై వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన పలు ఫ్యాషన్ షోల నుంచీ పిలుపు అందుకున్నాం. మరోవైపు.. సింగపూర్, శ్రీలంక, థాయ్‌ల్యాండ్, అమెరికా, యుకెల్లోనూ పలు ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేశాం. అంటున్న రుమా.. భ్రూణ హత్యలు-ఆత్మహత్యల నివారణ, మహిళలపై ఉన్న వివక్ష.. వంటి అంశా ల్లోనూ మహిళల్ని చైతన్యవంతుల్ని చేయడానికి ప్రత్యేక సెమినార్లు నిర్వహిస్తోంది.

**ప్రతిభకు గుర్తింపు....** కష్టాలకు ఎదురొడ్డి తాను ఎదగడమే కాదు. తోటి మహిళల్నీ స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహిస్తోన్న రుమా ప్రతిభకు, సేవకు గుర్తింపుగా.. 2018లో 'నారీ శక్తి పురస్కారం' 2019లో డిజైనర్ ఆఫ్ ది ఇయర్.. వంటి అవార్డులు వరించాయి. మరోవైపు అదే ఏడాది కౌన్ బనేగా కరోడ్‌పతిలో భాగంగా కరమ్‌వీర్ అనే ప్రత్యేక ఎపిసోడ్‌లో పాల్గొనేందుకు ఆహ్వానం అందుకున్న రుమా.. ఆ వేదికగా అమితాబ్, సోనాక్షి సిన్హా చేతుల మీదుగా కరమ్‌వీర్ అవార్డునూ అందుకుంది. అంతేకాదు. ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సదస్సుకు హాజరై అక్కడి విద్యార్థుల సమక్షంలో స్ఫూర్తిదాయక ప్రసంగం చేసిందామె. నాకొచ్చిన ఈ గుర్తింపు అవార్డులు నా ఒక్కదాని కృషి ఫలితం కాదు. దీని వెనుక 30 వేల మంది అక్కచెల్లెళ్ల కృషి దాగుంది. ఎప్పటికైనా నేను నమ్మే సిద్ధాంతం ఒకటే. మహిళలే మహిళల్ని ముందుకు నడిపించగలరు అని అంటూ తన నిరాడంబరతను చాటుకుంటోంది రుమా. ❑

# బరువు తగ్గించే అపరాజిత టీ



**అపరాజిత పూలు.. వీటినే శంఖం పూవ్వులు అంటారు. పీ ఫ్లవర్ టీ అని కూడా అంటారు. దీనిని ఆయుర్వేదంలో విరివిగా వాడుతుంటారు. వీటితో టీ కాచుకుని తాగడం వల్ల అనేక ప్రయోజనాలున్నాయట. వాటిని మనం ఓసారి చూసేద్దామా..**

- ఇది జీవక్రియను మెరుగుపరచడంలో సాయపడుతుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.
- రక్తంలోని చక్కెర స్థాయులను నియంత్రించడంలో సాయపడుతుంది. మధుమేహం ఉన్నవారికి, వచ్చే అవకాశం ఉన్న వారికీ ప్రయోజనకరంగా ఉంటుంది.
- దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ని నిరోధిస్తాయి. ఒత్తిడిని కూడా తగ్గిస్తాయి.
- వీటిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అజీర్తి, గ్యాస్ట్రిక్ సమస్యలను తగ్గిస్తాయి. ఈ టీని తాగడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. ❑

# ఫ్రిజ్ శుభ్రతలో ఈ తప్పలొద్దు..

**ఫ్రిజ్‌ను శుభ్రంగా ఉంచుకోవటం చాలా ముఖ్యం. లేదంటే అందులోని పదార్థాలు పాడై బ్యాక్టీరియాకు ఆవాసంగా మారి, అనారోగ్యాలు కలుగుతాయి. అలా కాకూడదంటే ఈ పద్ధతులు పాటించండి.**

- ఫ్రిజ్‌ను శుభ్రం చేసేటప్పుడు అందులోని కూరగాయలు, పండ్లు, పదార్థాల పాత్రలన్నింటినీ బయటకు తీశాకే తుడ వండి. లేదంటే పాడైన పదార్థాల తాలూకు బ్యాక్టీరియాని పూర్తిగా తొలగించలేం. తక్కిన పదార్థాలూ పాడయ్యే ప్రమాదం ఉంది.
- రిఫ్రిజిరేటర్‌ని తుడిచాక కొన్ని గంటల పాటు దాన్ని తెరిచి ఉంచాలి. పూర్తిగా ఆరాకే అందులో వస్తువులు పెట్టాలి. గిన్నెలపై మూతలు పెట్టడం మర్చిపోవద్దు. ఇలా చేయడం వల్ల పదార్థాల వాసనలు ఒకదాని నుంచి మరొకదానికి వ్యాపించకుండా ఉంటాయి.
- రెండు చెంచాల చొప్పున బేకింగ్ సోడా, వెనిగర్ లను కప్పు నీళ్లల్లో కలిపి స్ప్రే బాటిల్ లో వేసి లోపల చల్లండి. ఆపై పొడిగా ఉండే మైక్రో ఫైబర్ క్లాత్‌తో తుడిస్తే.. అందులోని తేమను పీల్చుకుంటుంది. ఇలా చేస్తే ఆరడానికి ఎక్కువ సమయం పట్టదు. త్వరగా శుభ్రపడుతుంది.
- ఫ్రిజ్ మూలల్లో ఉన్న మురికిని తొలగించడానికి.. బేకింగ్ సోడాలో కాసిని గోరువెచ్చని నీళ్లు కలిపి పేస్ట్‌లా చేయాలి. ఇందులో పాత బ్రష్‌ని అద్ది రుద్ది తుడిస్తే చాలు. ఇలా చేస్తే దుర్వాసన సమస్య కూడా ఎదురుకాదు. ❑



# వర్షాకాలంలో ఆస్తమా సమస్యా?

వర్షకాలంలో చాలామందిని వేధించే సమస్య ఆస్తమా. వాతావరణంలో మార్పులతో శ్వాసకోశ వ్యాధులు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉబ్బసం అటాక్ అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మారుతున్న సీజన్‌లో ఆస్తమా రోగులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు చెబుతారు. లక్షణాలను సకాలంలో గుర్తిస్తే ఆస్తమాను నివారించుకోవచ్చు.



**ఇలా చేస్తే దగ్గు, జలుబు ఈజీగా తగ్గుతుంది...** చిటికెడు పసుపును నీళ్లలో వేసి మరిగించి ఆ ఆవిరిని రోజుకి పదిసార్లు పట్టాలి. పాలు, మిరియాలు పొడి పసుపు కలిపి మరిగించి రాత్రి పడుకునే ముందు తాగి, ముక్కు ముఖానికి విక్స్ వేపరబ్ పట్టించి దుప్పటి తలమీద వరకు కప్పుకుని పడుకుంటే ఉదయం లేవగానే ఎంతో రిలీఫ్‌గా ఉంటుంది. ఆకుల రసం తేనెతో కలిపి తీసుకుంటే జలుబూ గొంతు నొప్పి దగ్గు త్వరగా తగ్గుతాయి.

**జలుబు లేకపోయినా పొడి దగ్గు.. ఎందుకు? ....** శరీరంలో నీరు సరిపోక ఒంట్లో వేడి చేసినప్పుడు ఇలా దగ్గు వస్తుంది. ఇలా వచ్చే దగ్గు వెంటనే తగ్గదు. కానీ ఉప్పు నీళ్లు గొంతుదాకా పుక్కిలించడం, మిరియాల కషాయం, లేదా వెచ్చటి తెనె, నిమ్మరసం కలిపిన నీరు లాంటివి కొంత ఉపశమనాన్ని కలిగించవచ్చు. ఇక దాహం వేసినప్పుడల్లా అశ్రద్ధ చేయకుండా శరీరానికి సరిపడా నీళ్లు తీసుకోవడం అలవాటు చేసుకోవాలి.

**ఉబ్బసం వ్యాధిని అదుపులో పెట్టుకోవడం ఎలా... ?** కొన్ని రకాల పండ్లు, కూరగాయలు ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఉబ్బసం వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చు. విటమిన్ సి, ఈ, బెటాకెరోటిన్, ఫ్లేవనాయిడ్స్, మెగ్నీషియం, సెలీనియం, ఒమేగా 2 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా లభించే ఆహారాలను తీసుకోవడం ద్వారా ఉబ్బసం వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చు. కోడిగుడ్లు, పాలు క్రమం తప్పకుండా తీసుకోవాలి. వీటితో పాటు పాలకూర వంటి ఆకుకూరలను రోజువారి ఆహారంలో చేర్చుకోవాలి. ❑

**చెలి చిట్కా**

గోధుమ పిండి, ఉప్పు ఒకే మోతాదులో తీసుకొని తగినంత వెనిగర్ చేర్చి మిశ్రమంలా తయారు చేయాలి. దీంతో రాగి పాత్రలు తోమితే కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# చదివే అలవాటు చేయాలంటే..

**స్కూల్ నుంచి రాగానే ఆడుకోవడానికి వెళ్లే పిల్లలు హోంవర్క్ చేయడానికి మాత్రం ఆసక్తి చూపించరు. ఇలాంటి చిన్నారులు.. రోజూ తమంతట తాముగా చదువుకొనేలా చేయాలంటే ఈ చిట్కాలు పాటించమంటున్నారు నిపుణులు.**

కొందరు చిన్నారులు ఎవరి సాయం లేకుండా హోంవర్క్ పూర్తి చేస్తారు. మరికొందరు మాత్రం పుస్తకాలు తెరవడానికే ఇష్టపడరు. ఇంకొందరు తల్లిదండ్రుల బలవంతంతో మొక్కుబడిగా ఆ పని చేస్తారు. అయితే, పిల్లలు హోంవర్క్, చేస్తూ వల్లించే విధానం, పాఠ్యాంశాలు చదవడమనేది పరీక్షల్లో మంచి మార్కులు సాధించేలా చేస్తుంది. వారి మేధో అభివృద్ధికి కావలసిన నైపుణ్యాలను అందిస్తుంది. రోజూ చదవడమనే అలవాటు పిల్లల్లో ఏకాగ్రతను పెంచుతుంది. మెదడు చురుగ్గా ఆలోచించేలా. కొత్త విషయాలు తెలుసుకోవాలనే జిజ్ఞాసనూ, భాషా సామర్థ్యాలను పెంచుతుంది.

**ఆ వాతావరణం...** పిల్లలు చదువుకోవడనికి తగిన వాతావరణాన్ని ఇంట్లో కల్పించాలి. హోంవర్క్ చేసుకునేందుకు వీలుగా గదిలో ఓ మూల వారికోసం ఓ టేబుల్, బుక్ ర్యాక్ ఏర్పాటు చేయండి. ఇందులో వారికిష్టమైన బొమ్మలు, స్టోరీ బుక్స్‌తో పాటు పాఠ్య పుస్తకాలనూ ఉంచండి. అలాగే ఆట, చదువు అంటూ ప్రతిదానికీ కొంత సమయాన్ని కేటాయించుకోవడం నేర్పాలి. ఇష్టమైన కథ చదివాక హోంవర్క్ పూర్తి చేయించండి. లేదా పాఠ్యాంశాలు చదివిన తర్వాత స్నేహితులతో కలిసి కథలు చెప్పుకొందామని ఒప్పించండి. ఇవన్నీ వారిలో చదువుపై ఆసక్తిని పెంచేవే.



**నిర్ణీత సమయంలో.** అలాగే పిల్లలకు రోజూ నిర్ణీత సమయంలో చదువుకొనే అలవాటు చేయాలి. వారితో కలిసి పెద్దవాళ్లు ఉంటూ, పాఠాలను విడమర్చి పెద్దగా పైకి చదువుతూ చెబుతుంటే పిల్లలకు ఆసక్తి పెరుగుతుంది. సైన్స్, లెక్కలను దైనందిన జీవితంలో ఎదురుయ్యేవాటికి ఉదాహరణలు జత చేసి చెబితే వారికి ఆ సబ్జెక్ట్స్‌పై మరింత శ్రద్ధ పెరుగుతుంది. చదివిన ప్రతి విషయం వారి మెదడుకు హత్తుకుపోతుంది. అలా జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఆసక్తి కనబరచని సబ్జెక్టులేంటో తెలుసుకొని వాటిని సరళంగా మార్చి చదువుకోవడమెలాగో నేర్పితే చాలు. రోజూ చదవడమనే అలవాటు వారికి క్రమశిక్షణగా మారుతుంది. ❑

# కృష్ణుడు మోక్ష ప్రదాత

పరబ్రహ్మ, పరమేశ్వర, శ్రీమహావిష్ణువుల పూర్ణావతారం శ్రీకృష్ణుడు. ఆయన పరమయోగీశ్వరుడు. అంతర్యామి. అందుకే గోపికలు పనులన్నీ వదిలి కృష్ణుని ఆశ్రయించడం, కృష్ణుడి రూపమాధుర్యంతో పాటు వేణు గానామృతాన్ని భగవద్గీతలో చూస్తాం. 'శోకగ్రస్తులైన కలియుగ ప్రజలు పరబ్రహ్మ దగ్గరకు వెళ్లే శక్తి లేదు. కరుణామయుడైన భగవంతుడే దివి నుంచి భువికి దిగివచ్చి యమునాతీర బృందావనంలో మురళీగానంతో పిలుస్తున్నాడు. ఆ వేణుగోపాలుడే పరబ్రహ్మ స్వరూపం అని భాగవతం పేర్కొంది. శాంతి, దాస్య, సఖ్య, వాత్సల్యం, మాధుర్య రసాల మేలు కలయిక అయిన భాగవత కథలు విన్నవారికి మేలు కలుగుతుంది. విశుద్ధ ప్రేమను కృష్ణుడికి సమర్పిస్తే దుఃఖాలు తొలగి ఆనందప్రాప్తి, సంతృప్తి కలుగుతాయి. కృష్ణుడు మోక్షప్రదాత. పసికందుగా ఉన్న తనకు విషపూరిత చనుబాలనిచ్చి తనను చంపబోయిన పూతనకు కూడా మోక్షం ప్రసాదించాడు. కృష్ణుడి చేతిలో హతులైన శిశుపాల, బకాసుర, ధేనుకాసుర తృణావర్త, శకటాసుర తదితరులందరూ మోక్షం పొందారు. భీష్మాచార్యుడు తాను చనిపోవాలనుకున్న రోజున విష్ణు సహస్ర నామావళి పారాయణ చేసి మోక్షం పొందాడు. కృష్ణుడి స్నేహారాధన కారణంగా రుక్మిణి, అర్జునుడు, విదురుడు, అక్రూరుడు కుచేలుడు, ఉద్దవుడు తదితరులతో పాటు గోపగోపికలు, నందుడు, యశోదలు మోక్షం పొంది జీవన్ముక్తులయ్యారు. ఆయన సర్వాంతర్యామి. అన్నింటా వ్యాపించి ఉన్నాడు. అన్నీ ఆయనలో ఇమిడి ఉన్నాయి. రాధావల్లభుడు శాంతికాముకుడు. ధర్మంవైపే మొగ్గు చూపాడు. కానీ ధర్మ రక్షణార్థం యుద్ధానికి మెనుకాడలేదు. కృష్ణుడి మాటలు చేతలు సార్వకాలికాలు, సార్వదేశికాలు. వాటిలో ప్రపంచ కల్యాణమార్గం నిర్దేశితమైంది. శ్రీకృష్ణుణ్ణి అనుసరించేవారు సుఖశాంతుల తో జీవిస్తారనడంలో అతిశయం లేదు. తనను ఆశ్రయించిన వారికి ఆనందాన్ని ప్రసాదిస్తాడు కృష్ణపరమాత్ముడు. ❑



ఆధ్యాత్మికం

ఆట

# కోహ్లీ, రాహుల్ సెంచరీలు

## పాక్‌కు భారీ టార్గెట్‌పెట్టిన టాపార్డర్



**కొలంబో:** ఆసియాకప్ 2023లో సూపర్‌ఫోర్‌మ్యాచ్ రెండోరోజు ఆసక్తికరంగా సాగింది. పాకిస్థాన్ బౌల ర్లకు భారత్ బ్యాటర్లుచుక్కలుచూపించారు. విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్‌సెంచరీలతో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్‌కు 357 పరుగుల భారీ లక్ష్యంనిర్దేశించారు. దాయాది బౌలర్లు తేలిపోగా భారత టాపార్డర్ చెలరేగిపోయింది. టాప్‌ఫోర్ భారత బ్యాటర్లు 50కిపైగా పరుగులుచేయడం విశేషం. కమ్‌బ్యాక్‌లో కెఎల్‌రాహుల్ చెలరేగిపోయాడు. పాక్‌బౌలర్లను చీల్చి చెండాడాడు. మరో ఎండ్‌లో విరాట్‌కోహ్లీకూడా ఏమాత్రతం తగ్గలేదు. ఇద్దరూసెంచరీలుచేసి భారత అభిమానులకు అంతులేని మజా అందించారు. ఓపెనర్లు రోహిత్ గిల్ కూడా అర్ధసెంచరీలతో రాణించారు. సూపర్‌ఫోర్ స్టేజ్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా భారీ స్కోరుసాధించింద.ఇ నిర్ణీత 50 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 356 పరుగులుచేసింది. పాకిస్థాన్ బౌలర్లందరూ ధారాళంగా పరుగులు ఇచ్చుకున్నారు. షాదాబ్, షాహీన్‌అఫ్రిదీ చెరోవికెట్‌తీసారు. మరోవైపు భారత్‌లో టాప్ ఫోర్ బ్యాటర్లు 50కిపైగా పరుగులుచేసారు. కోహ్లీ 122 పరుగులుచేసాడు. తొమ్మిదిఫోర్లు, మూడు సిక్స్‌లు కూడా రాబట్టాడు. కెఎల్‌రాహుల్ 11 పరుగులుచేసాడు. 12 ఫోర్లు, రెండు సిక్స్‌లు ఆతని ఖాతాలోపడ్డాయి. శుభ్‌మన్‌గిల్ 58, రోహిత్‌శర్మ 56 పరుగులుచేసారు. రెండోరెఓజు 24.1 ఓవర్లలో 147/2 ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ మ్యాచ్‌లో రాహుల్, కోహ్లీలు దూకుడు పెంచారు. కోహ్లీ వన్డేక్రికెట్‌లో వేగంగా 13 వేల పరుగులుచేసిన ఆటగాడిగా నిలిచాడు. వెంటనే వన్డేల్లో తన 47వ సెంచరీకూడాచేసాడు. రిజర్వుడేరోజున కూడా వర్షం రావడంతో మ్యాచ్‌పై అనుమానాలు వచ్చాయి. గ్రౌండ్ సిబ్బంది సిద్ధంచేసిన తర్వాత సాయంత్రం 4.40 గంటలకు ఎలాంటి ఓవర్ల కోతలేకుండానే ప్రారంభించారు.

# రన్‌మెషీన్ కోహ్లీ రికార్డుల మోత!

## అంతర్జాతీయంగా 77 సెంచరీలు, వన్డేల్లో 47సెంచరీలు..

**కొలంబో:** అంతర్జాతీయ క్రికెట్‌లో విరాట్‌కోహ్లీప్రస్తానం అందరు క్రికెటర్లలాగే ఒడిదొడుకులమధ్య సాగింది. కెరీర్ ఆరంభంలో సాధారణ ఆటగాడిగా కనిపించిన కోహ్లీ తన ఫిట్‌నెస్ స్థాయిని పెంచుకుని అద్భుతాలుచేస్తున్నాడు. మూడేళ్లపాటు సెంచరీ ఊసే లేకుండా అనర్హులతో కూడా మాటలు పడ్డాడు. కెప్టెన్సీ కోల్పోవడం, అనవసర వివాదాలు తలెత్తాయి. కోహ్లీ ధైర్యంగా ముందుకుసాగాడు. మూడేళ్లపాటు వెంటాడిన బ్యాడ్‌టైమ్‌కు బ్యాట్‌తోనే సమాధానం చెప్పాడు. 2022 ఆసియాకప్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై సెంచరీతోకోహ్లీ తిరిగి తన ఫామ్ చూపించాడు. అంతర్జాతీయ టి20ల్లో మొదటి శతకం ఇక్కడినుంచి వెనుదిరిగి చూడలేదు. వరుస సెంచరీలతో మోతమోగించాడుఏ. ఆఫ్ఘనిస్థాన్‌తోసెంచరీ తర్వాత అదే ఏడాది బంగ్లాదేశ్‌పై వన్డేలోసెంచరీ, స్వదేశంలో శ్రీలంకపై వన్డేల్లో రెండు సెంచరీలు, తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆసీస్‌పై టెస్ట్ శతకం, విండీస్‌పర్యటనలో మరో టెస్ట్ శతకం ఇపుడు తాజాగా పాక్‌పై ఆసియాకప్‌లో రికార్డుశతకం సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 77వ శతకం సాధించాడు. అత్యంత వేగంగా 13వేల పరుగులు పూర్తిచేసాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 47 సెంచరీలుచేసిన క్రికెటర్‌గాను, కొలంబోలో వరుసగా నాలురగోసెంచరీచేసిన క్రికెటర్‌గా రికార్డులు మోతమోగించాడు.



# ఫిఫా చీఫ్‌కు ముద్దు తెచ్చిన గండం

## చీఫ్ పదవికి రాజీనామా

**మాడ్రిడ్:** స్పెయిన్ ఫుట్‌బాల్‌ఫెడరేషన్ చీఫ్ చూపించిన అత్యుత్సాహం ఆయన పదవికి ఎసరుపెట్టింది. తనదేశం ఫిఫా మహిళల ప్రపంచకప్ టైటిల్ తొలిసారి గెలిచిందన్న ఉత్సాహంలో మహిళాక్రీడాకారిణిని ముద్దాడి చివరకు రాజీనామాచేయాల్సి వచ్చింది. ఆగస్టునెలలో సిడ్నీలో జరిగిన ఫైనల్‌లో 1-0తో ఇంగ్లండ్‌ను ఓడించి స్పెఇయన్ ఫిఫా మహిళల ప్రపంచకప్ టైటిల్‌ను తొలిసారి అందుకుంది. జట్టుసభ్యులకు మెడల్స్ అందిస్తూ స్పెయిన్ ఫుట్‌బాల్ సమాఖ్య చీఫ్ లూయిస్ రుబియాలెస్ క్రీడాకారిణులతో అనుచితంగా ప్రవర్తించారు. స్టార్ ప్లేయర్ అయిన జెన్నిఫర్ హెర్మోసోను ముద్దాడాడు. ఇతర క్రీడాకారిణుల చెంపలు కూడా ముద్దుపెట్టుకున్నాడు. ఈ చిత్రాలు వైరల్ కావడంతో ప్రపంచ వ్యాప్తంగా తీవ్రనిరసన ఎదురయింది. ఈ ముద్దు వివాదంతో చీఫ్‌పై ఫిఫా సస్పెన్షన్ వేటువేసింది. దీనితో రుబియాలెస్ తన రాజీనామానుప్రకటించారు. ఫిఫా విధించిన సస్పెన్షన్‌కేసు, నాపై నమోదయిన కేసులు కారణంగా ఈ పదవిలోకి తాను తిరిగి రాలేనని స్పష్టం అవుతోంది అంటూ తన రాజీనామాలేఖలో వెల్లడించారు. ఆయన 2018లో సమాఖ్య చీఫ్‌గా బాధ్యతలుచేపట్టారు. ఈ పదవితోపాటు యూనియన్ ఆఫ్ యూరోపియన్‌ఫుట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్ష బాధ్యతలనుంచి కూడా రుబియాలెస్ తప్పుకున్నాడు.

# చెత్తషాట్ వల్లనే రోహిత్ ఔట్



## మాజీ లెజెండ్ గౌతమ్ గంభీర్

**కొలంబో:** పాకిస్థాన్‌తోజరుగుతున్న ఆసియాకప్ మ్యాచ్‌లో రోహిత్‌శర్మ అద్భుతంగా ఆడేందుకు ప్రయత్నించినా పాక్‌వైస్ కెప్టెన్ షాదాబ్ ఖాన్ బౌలింగ్‌లో ర్యాలీ తీసినా తర్వాత ఆతడి బౌలింగ్‌లోనేషాట్‌ను మిస్‌జడ్జిచేసి పెవిలియన్‌చేరాడు. టీమిండియా మాజీ లెజెండ్ గౌతం గంభీర్ ఆటతీరుపై అసంతృప్తి వ్యక్తంచేసాడు. ఇలా సరిగా జడ్జిచేయని షాట్ ఆడి ఎలా ఔట్ అవుతావ్ అంటూ చురకలువేసాడు. రోహిత్ ఈమ్యాచ్‌లో 49 బంతుల్లో 56 పరుగులుచేసి ఆకట్టుకున్నాడు. ఆతనితోపాటు గిల్‌కూడా అర్ధసెంచరీచేయడంతో వర్షం వల్ల ఆట ఆగేసమయానికి భారత జట్టు 24.1 ఓవర్లలో 147/2 స్కోరుచేసింది. గంభీర్ మాట్లాడుతూ రోహిత్ ఇలా ఔట్ అయినందుకు చాలా చికాకు పడుతూ ఉంటాడు. ఆతడు ఔట్ అయింది ఇక పరమచెత్తషాట్ ఆడి. ఆటౌమ్‌లో పాక్ చాలా వెనుకబడి ఉంది. అలాంటిసమయంలో అలా చెత్తషాఇట్ ఆడటం తన తప్పు అని రోహిత్‌కు కూడా తెలుసు. ఇలా ఔట్ అవడం వల్ల పాకిస్తాన్ మళ్లీ గేమ్‌లోకి దూసుకొచ్చిందని గంభీర్ వ్యాఖ్యానించాడు. భారత్ సులువుగా 370-375 పరుగులుచేసేలా కనిపించింది. ఆ సమయంలో రోహిత్ చెత్తషాట్ ఆడి ఔట్ అయ్యాడు.

# తండ్రి అయిన బుమ్రాకు అఫ్రిదీ గిఫ్ట్!

**కొలంబో:** టీమిండియా స్టర్ జస్‌ప్రీత్‌బుమ్రా ఇటీవల తండ్రి అయిన సంగతి తెలిసిందే. ఈ సమాచారం అందుకున్న పాకిస్థాన్‌స్టార్‌పేసర్ షాహీన్ అఫ్రిది ఆతడికి కంగ్రాట్స్ చెపుతూ ఒక గిఫ్ట్‌ఇచ్చాడు. బుమ్రాతో ఆప్యాయంగా మాట్లాడుతూ మీకు చాలా శుభాకాంక్షలు, దేవుడు మిమ్మల్ని ఎప్పుడూ సంతోషంగా క్షేమంగా చూడాల.ఇ నయా బుమ్రానున తయారుచెయ్ గుడ్‌లక్ అంటూ విషెస్ చెప్పాడు. బదులుగా బుమ్రా అఫ్రిదీకి థ్యాంక్స్ చెప్పాడు. ఇందుకు సంబంధించిన విడియోను పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు సోషల్‌మీడియాలో పోస్టుచేసింది. ఈవీడియో ఇపుడు వైరల్ అవుతోంది. బుమ్రా భార్య సంజన గణేశన్ ఈనెల 4న మగబిడ్డకు జన్మనిచ్చింది. తమ పిల్లాడికి అంగద్ జస్‌ప్రీత్‌బుమ్రా అని బుమ్రా పేరుపెట్టాడు. సోషల్‌మీడియాలోసైతం ఈ వివరాలు వెల్లడించాడు. 2021 మార్చి 15న వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ప్రసవం సమయంలో తనభార్య దగ్గర ఉండేందుకు బుమ్రా పాక్‌తో లీగ్‌దశ మ్యాచ్ అనంతరం ఇండియాకు తిరిగివచ్చేసాడు. ఆతర్వాత సూపర్‌ఫోర్ మ్యాచ్‌లకు జట్టులో చేరాడు.

# యుఎస్ ఓపెన్ విజేత జకోవిచ్!

**న్యూయార్క్:** సెర్బియా టెన్నిస్‌స్టార్ నోవాక్ జకోవిచ్ రికార్డు సాధించాడు. పురుషులసింగిల్స్‌లో అత్యధిక టైటిల్స్ గెలిచిన స్టార్ మరోరికార్డుబ్రేక్‌చేసాడు. అత్యధికగ్రాండ్‌స్లామ్స్ నెగ్గిన క్రీడాకారిణిగా ఉన్న మార్గరెట్‌కోర్టు(24)రికార్డును సమంచేసి కొత్త రికార్డు సాధించాడు. యుఎస్ ఓపెన్ 2023లో టైటిల్ విజేతగా నిలిచాడు. న్యూయార్క్‌లోని ఆర్థర్ ఆషే స్టేడియంలోజరిగిన యుఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో రష్యా ఆటగాడు మెద్వెదేవ్‌ను చిత్తుచేసాడు. 2021లో ఇదే టోర్నమెంట్‌లో జకోను ఓడించి చరిత్ర సృష్టించాడు మెద్వెదేవ్. ఈసారి కూడా వీరిద్దరే ఫైనల్ చేరడంతో పోరు హోరాహోరీ ఉంటుందని భావించారు. కానీ ఈసారి మాత్రం జకోవిచ్ ధాటికి మెద్వెదేవ్ తేలిపోయాడు. వరుస సెట్లలో 6-3, 7-6, 6-3 తేడాతో మూడోసీడ్ డానియెల్ మెద్వదేవ్‌ను ఓడించాడు. ఈపోరులో రెండో సెట్‌లో మెద్వెదేవ్‌నుంచి జకోవిచ్‌కు ప్రతిఘటన వచ్చింది. తొలిసెట్‌ను 3-6తో ఓడిన మెద్వెదేవ్ రెండోసెట్‌లోఅనూహ్యంగా రాణించాడు. దీనితోస్కోరు ఓ దశలో 6-6తో సమం అయింది. ఈసమయంలో తన అనుభవం వినియోగించిన జకోవిచ్ పుంజుకుని 7-6తో సెట్‌ను గెలిచాడు. మూడో సెట్‌లోనూ తొలిసెట్‌వలే ఆధిక్యం చూపించాడు. దీనితో 24వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను సొంతంచేసుకున్నాడు. జకోకి ఇది నాలుగో యుఎస్ ఓపెన్‌టైటిల్‌కావడం గమనార్హం. యుఎస్ ఓపెన్ 2023 టైటిల్ గెలవడం ద్వారా జకోవిచ్‌కు రూ.25కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది. మొత్తంగా 3.17 గంటలపాటు మ్యాచ్‌సాగింది. ఈ ఏడాది జకోవిచ్‌కు ఇది మూడోగ్రాండ్ స్లామ్. ఆస్ట్రేలియా, ఫ్రెంచ్‌ఓపెన్,యుఎస్ ఓపెన్ నెగ్గిన జకో వింబుల్డన్‌లో మాత్రం అల్కరాజ్ చేతిలో ఓటమి పాలయ్యాడు. ఈ టోర్నీకి ముందు టెన్నిస్‌లో అత్యధికగ్రాండ్ స్లామ్స్ గెలిచిన ప్లేయర్ల జాబితాలో నొవాక్ జకోవిచ్ 23 టైటిళ్లతో అమెరికా



దిగ్గజం సెరెనా విలియమ్స్‌తో సమానంగా ఉన్నాడు. యుఎస్ టైటిల్ నెగ్గడంతో ఇపుడు సెరెనాను అధిగమించాడు. ప్రస్తుతం మార్గరెట్‌కోర్టుపేరిట ఉన్న 24 టైటిళ్ల రికార్డును సమంచేసాడు. మరో టైటిల్ నెగ్గితే జకో టెన్నిస్‌లో 25 టైటిళ్లతో ఈ రికార్డుసాధించిన తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టిస్తాడు. ఇప్పటివరకూ జకోవిచ్ ఆస్ట్రేలియా ఓపెన్ పది, ఫ్రెంచ్‌ఓపెన్ మూడు, వింబుల్డన్ ఏడు,యుఎస్ ఓపెన్ నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ సాధించాడు.

# నిఫ్టీ @ 20,000

**ముంబై, సెప్టెంబరు 11:** జి20 సూపర్ సక్సెస్ కావడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను నమోదు చేశాయి. ప్రధాని మోడీ సమక్షంలో జరిగిన కొన్ని కీలక నిర్ణయాలు, ప్రకటనలతో అనేకరంగాలకు చెందిన షేర్లు రాకెట్ వేగంతో దూసుకెళ్లాయి. ఈ క్రమంలో బెంచ్ మార్క్ సూచి నిఫ్టీ కొత్త జీవితకాల గరిష్టాలకు చేరుకుంది. అందరూ ఊహించి



నట్లుగానే 20వేల పాయింట్ల మార్కును నిఫ్టీ సునాయాసంగా అధిగమించింది. ఇంట్రాడేలో అత్యధికంగా 20,008.10 పాయింట్ల మార్కుకు చేరి యేడాది గరిష్టాన్ని నమోదు చేసింది. క్రూడాయిల్ ధరల పెరుగుదల, డాలర్ ఇండెక్స్ పెరుగుదల, యుఎస్ పది సంవత్సరాల బాండ్లపై రాబడుల పెరుగుదల, ఎఫ్ఐఐల నిరంతర విక్రయాలు ఉన్నప్పటికీ, నిఫ్టీ రికార్డుస్థాయిలకు చేరుకుంది. మార్కెట్లు ముగిసే సమయానికి బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 528 పాయింట్ల లాభంతో 67,127 పాయింట్లకి చేరుకోగా, మరో కీలక సూచి నిఫ్టీ 180 పాయింట్ల మేర లాభంతో ట్రేడింగ్ ముగించింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 477 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 469 పాయింట్ల లాభంతో 19,996 పాయింట్ల వద్ద సోమవారం ముగించింది. అదానీ గ్రూప్ కంపెనీలు భారీగా లాభపడడంతో పాటు రైల్వే స్టాక్స్, బయో ఫ్యూయల్ కంపెనీల షేర్లు ర్యాలీకి దోహదపడ్డాయి. ఎన్ఎస్ఇలో అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, యాక్సిస్‌బ్యాంకు, అపోలో హాస్పిటల్స్, పవర్ గ్రిడ్ కార్పోరేషన్, మారుతి సుజుకి, యుపిఎల్, హిండాల్కో, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, హీరోమోటోకార్ప్, ఎస్‌బిఐ, హెచ్‌సిఎల్ టెక్, టాటా స్టీల్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా కన్స్యూమర్, ఎన్‌టిపిసి, టిసిఎస్ కంపెనీలు లాభాలతో ముగించాయి. కోల్‌ఇండియా, బజాజ్ ఫైనాన్స్ ఓఎన్‌జిసి, ఎల్‌అండ్‌టి వంటి కంపెనీలు నష్టాల్లో ముగిసాయి.

# ఉద్యోగులకు కృత్రిమమేధ గండం!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో ఉపాధి రంగంపై పెద్ద ప్రభావమే పడనుంది. ఏఐ టూల్స్ ఎంత ముఖ్యమో క్రమంగా తెలిసి వస్తోంది. రోజువారీ జీవితంలో ఏఐ వినియోగం భవిష్యత్తులో మరింతగా పెరగనుంది. చాట్‌జిపిటి టూల్ ఎంత సంచలనాలు సృష్టిస్తుందో చూస్తూనే ఉన్నాం. మరి ఏఐ మానవుల ఉద్యోగాలను పూర్తిస్థాయిలో భరీ చేస్తుందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉద్యోగ మార్కెట్‌పై ఏఐ ప్రభావం చూపిస్తుందంటూ ఇప్పటికే ఎంతో మంది తమ అభిప్రాయాలను వెల్లడించారు. కానీ ఉద్యోగులు తమ బాధ్యతలను మెరుగ్గా నిర్వహించడంలో ఏఐ సహాయకారిగా ఉంటుందని కొందరు నిపుణులు పేర్కొన్నారు. మానవుల ఉద్యోగాలను ఏఐ పూర్తి స్థాయిలో భర్తీ చేయలేదన్న అభిప్రాయం వ్యక్తమైంది. దీనిపై క్రెడ్ సిఇఒ కునాల్ షా తన అభిప్రాయాన్ని మీడియాతో పంచుకున్నారు. ఏఐ వల్ల 90శాతం ఉద్యోగాలకు ముప్పు ఉన్నట్లు షా పేర్కొన్నారు. 'ఏఐ వల్ల రిస్క్ ఉన్నప్పటికైతే మనం అర్థం చేసుకోలేకపోతున్నాం. ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న వారిలో 90శాతం మందికి పదేళ్ల తర్వాత ఆ ఉద్యోగాలు ఉండకపోవచ్చు' అని కునాల్ షా వివరించారు. ఏఐ నైపుణ్యాలను నేర్చుకుని, ఏఐని ఎలా వినియోగించుకోవాలో తెలుసుకున్న వారికి ఉద్యోగాలు ఎక్కడికీ పోవన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది. నైపుణ్యాలు పెంచుకోవడమే అసలైన సవాలు అని, ప్రత్యేకమైన ఆసక్తి ఉంటే తప్ప ప్రతి ఒక్కరి ఉద్యోగానికి ముప్పు ఉన్నట్లేనని షా పేర్కొన్నారు. చాట్‌జిపిటి మాతృసంస్థ ఓపెన్ ఏఐ సిఇఒ శామ్ ఆల్ట్ మ్యాన్ కూడా లోగడ ఏఐ గురించి మాట్లాడుతూ, మానవాళికి ఇది మంచి చేస్తుందని, వారికి ఇది అనుబంధంగా ఉంటుందన్నారు. అంతేకానీ వారి ఉద్యోగాలను ఇది భర్తీ చేయలేదన్నారు.




# ఇకపై కారులోంచే ఫ్యూయల్ చెల్లింపులు

**ముంబై, సెప్టెంబరు 11:** డిజిటల్ చెల్లింపుల పుణ్యమా అని నిత్య జీవితంలో మనం జరిపే కొనుగోళ్ల విషయంలో చాలా మార్పులొచ్చాయి. ఒకప్పుడే చేతిలో డబ్బులు లేకపోతే ఏ పనీ జరగని పరిస్థితి. ఇప్పుడు జస్ట్ కార్డుంటే చాలా స్వైప్/ట్యాప్ చేసి పేమెంట్ చేసేయొచ్చు. ఒకవేళ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే ఆ కార్డు అవసరమూ లేదు. ఈ రెండూ లేకపోయినా మీ కారు నుంచే పెట్రోల్ బంకుల్లో ఇకపై చెల్లింపులు చేయొచ్చు. ఫాస్టాగ్ రీఛార్జి కూడా చేసుకోవచ్చు. అమెజాన్, మాస్టర్ కార్డు మద్దతు ఉన్న టోన్‌ట్యాగ్ అనే సంస్థ తాజాగా 'పే బై కార్' అనే కొత్త డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను ఆవిష్కరించింది. యుపిఐ సపోర్ట్‌తో ఇది పనిచేస్తుంది. అంటే స్మార్ట్‌ఫోన్ గానీ, కార్డుగానీ అవసరం లేకుండా కేవలం కారు ఇన్ఫోటైన్‌మెంట్ నుంచే చెల్లింపులు చేయొచ్చు. ఇటీవల ఎంజీ హెక్టార్, భారత్ పెట్రోలియంతో కలిసి ఈ చెల్లింపుల వ్యవస్థను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. పెట్రోల్ బంక్‌కు వెళ్లినప్పుడు మీ కారులోని ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఫ్యూయల్ డిస్‌పెన్సర్ నంబర్‌ను డిస్‌ప్లే చేస్తుంది. పెట్రోల్ బంక్‌కు రాగానే మీకు అనౌన్స్‌మెంట్ వినిపిస్తుంది. అటు పెట్రోల్ బంక్ సిబ్బందినీ అలర్ట్ చేస్తుంది. ఆ తర్వాత ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ద్వారా మీకు ఎంత ఫ్యూయల్ కావాలో ఎంటర్ చేస్తే సరిపోతుంది. ఈ సదుపాయంతో 'ఫాస్టాగ్' రీఛార్జి కూడా చేసుకోవచ్చు. చెల్లింపుల అనంతరం మీ అకౌంట్‌లో బ్యాలెన్స్ ఎంతుందో ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్‌పై కనిపిస్తుంది. ఇటీవల గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఎన్‌పిసిఐతో కలిసి యుపిఐలో కన్వర్జేషనల్ పేమెంట్‌ల సిస్టమ్‌ను టోన్ ట్యాగ్ ఆవిష్కరించింది.



# 5% పెరిగిన ఉక్కు ఉత్పత్తి!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ఈ యేడాది జనవరి-జూన్ మధ్యకాలంలో దేశీయంగా ఉక్కు ఉత్పత్తి మెరుగ్గా నమోదైంది. వినియోగ సామర్థ్యం పెరగడం, కీలకమైన దేశీయ స్టీల్ కంపెనీలు సామర్థ్యాన్ని పెంచడం వంటి పరిణామాలతో దేశీయంగా ఉత్పత్తి ఊపందుకుంది. స్టీల్‌మింట్ ప్రకారం, సమీక్షించిన కాలంతో 6.61 కోట్ల టన్నుల ఉక్కు ఉత్పత్తి జరిగింది. ఇది గతేడాది కంటే 5శాతం ఎక్కువ. 2022 ప్రథమార్థంలో 6.3 కోట్ల టన్నుల ఉక్కు ఉత్పత్తి నమోదైంది. ప్రస్తుత సానుకూల పరిణామాల మధ్య ఈ యేడాది ద్వితీయార్థంలోనూ ఈ ధోరణి కొనసాగే అవకాశం ఉంది. దేశీయంగా వినియోగం కూడా గతేడాది కంటే 11 శాతం పెరిగింది. 2022లో దేశీయ అవసరాలకు 5.3 కోట్ల టన్నుల ఉక్కు వినియోగం జరగ్గా, 2023 మొదటి అర్థ భాగంలో 5.8 కోట్ల టన్నుల ఉక్కు వినియోగం జరిగింది. సమీక్షించిన కాలంలో ఉక్కు ఎగుమతులు మాత్రం 30శాతం తిన్నాయి. చైనా ఎగుమతులు భారీగా పెంచడమే దీనికి కారణం. 2022 ప్రథమార్థంలో 67 లక్షల టన్నుల ఉక్కును ఎగుమతి చేయగా, ఈ యేడాది అదే సమయంలో 47.4 లక్షల టన్నుల ఉక్కు ఎగుమతులు నమోదయ్యాయి. చైనా నుంచి చౌకగా ఉక్కు లభించడం, సాంప్రదాయ దిగుమతి మార్కెట్లో డిమాండ్ నెమ్మదించడం వల్లనే మన దేశం నుంచి ఉక్కు ఎగుమతులు తగ్గాయని స్టీల్ మింట్ పేర్కొంది.



# రత్నవీర్, రిషభ్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లకు లాభాలు!

**ముంబై, సెప్టెంబరు 11:** రత్నవీర్ ప్రెసిషన్ ఇంజినీరింగ్ లిమిటెడ్ షేర్లు సోమవారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.98తో పోలిస్తే 31శాతం లాభంతో షేర్లు ట్రేడింగ్‌ను ఆరంభించాయి. బిఎస్ఇలో 30.61 శాతం ప్రీమియంతో రూ.128 వద్ద, ఎన్ఎస్ఇలో 25.71 శాతం లాభంతో రూ.1213.20 వద్ద నమోదయ్యాయి. గత వారం ముగిసిన ఈ ఐపిఒలో 93.96 రెట్ల షేర్లకు ఆర్డర్ లభించింది. 1.38 కోట్ల తాజా షేర్లను, 30.40 లక్షల షేర్లను 'ఆఫర్ ఫర్ సేల్' కింద విక్రయానికి అందుబాటులో ఉంచారు. ఎనర్జీ ఎఫిషియెన్సీ సొల్యూ



షన్స్ కంపెనీ రిషబ్ ఇన్‌స్ట్రుమెంట్స్ షేర్లు కూడా సోమవారమే స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదయ్యాయి. రూ.441 ఇష్యూ ధరతో పోలిస్తే 4శాతం లాభంతో ట్రేడింగ్ ప్రారంభించాయి. బిఎస్ఇలో 4.30 శాతం లాభంతో రూ.460 వద్ద, ఎన్ఎస్ఇలో 6.49 శాతం ప్రీమియంతో 469.65 రూపాయల వద్ద ట్రేడింగ్ ప్రారంభించాయి. ఐపిఒలో 31.65 రెట్ల షేర్లు సబ్‌స్క్రిప్షన్ లభించింది. రూ.95 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో పాటు 94.3 లక్షల కొత్త షేర్లను ఐపిఒలో ఉంచారు.

# వాణిజ్యం

## నత్తనడకన ట్రాక్టర్ సేల్స్!

**ముంబై, సెప్టెంబరు 11:** దేశీయంగా ట్రాక్టర్ అమ్మకాలు ఈ యేడాదిలోనే అత్యల్పంగా నమోదయ్యాయి. నెలవారీగా కూడా క్షీణించాయి. అయితే గతేడాదితో పోలిస్తే విక్రయాలు స్వల్పంగా పెరిగాయి. ఎగుమతులు మెరుగుపడగా, మొత్తం ట్రాక్టర్ల తయారీ 11 నెలల గరిష్టానికి చేరుకుంది. తాజా ట్రాక్టర్ అండ్ మెకనైజేషన్ అసోసియేషన్ గణాంకాల ప్రకారం, గత నెలలో మొత్తం 53,259 యూనిట్ల అమ్మకాలు జరగ్గా, 2022 ఆగస్టులో 52,691 ట్రాక్టర్ల అమ్మకాలు



నమోదయ్యాయి. ముఖ్యంగా దేశంలో రుతుపవనాల ప్రభావంతోనే ట్రాక్టర్ అమ్మకాల డిమాండ్‌పై ప్రభావం ఉందని అసోయేషన్ తెలిపింది. నెలవారీగా చూస్తే 2023 జులైలో 58,582 యూనిట్ల ట్రాక్టర్ల అమ్మకాలతో పోలిస్తే 9శాతం తగ్గాయి. దిగ్గజ మహీంద్రా అండ్ మహీంద్రా అమ్మకాల్లో 3శాతం వృద్ధిని, ఎస్కార్ట్స్ కుబోటా అమ్మకాలు 2శాతం పడిపోయాయి.

## బార్క్లేస్‌లో ఉద్యోగాల కోత..

**వాషింగ్టన్, సెప్టెంబరు 11:** కొంతమేర భారత్‌లో పరిస్థితిఅదుపులో ఉన్నప్పటికీ, ప్రపంచ వ్యాప్తంగా బ్యాంకింగ్ రంగం తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటోంది. ఇటీవల అమెరికాకు చెందిన పలు బ్యాంకులు సంక్షోభంలోకి కూరుకుపోయాయి. తాజాగా బ్రిటీష్ బ్యాంకింగ్ దిగ్గజం ఖర్చులు తగ్గించుకునే పనిలో పడింది. అంతర్జాతీయంగా అలుముకున్న ఆర్థిక అనిశ్చితి కారణంగా పలు దిగ్గజ సంస్థలు ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు సిబ్బందిని తొలగించేందుకు వెనకాడడం లేదు. ప్రముఖ బ్రిటీష్ బ్యాంకింగ్, ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ బార్క్లేస్ ప్రస్తుతం ఉద్యోగాల కోతకు దిగింది. ఒక నివేదిక ప్రకారం 100 మంది ఉద్యోగులను తొలగించేందుకు బార్క్లేస్ రెడీఅయింది. ట్రేడింగ్ విభాగంలో క్లయింట్ ఫేసింగ్ సిబ్బందితో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొందరు డీల్ మేకర్లను తగ్గించుకోవాలనిభావిస్తోంది. బ్యాంకు తన వర్క్ ఫోర్స్‌లో దాదాపు 5శాతం అంటే 400 మందికి ఉద్వాసనపలకాలని యోచిస్తోంది. 'క్లయింట్స్ అవసరాల నిర్వహణ సామర్థ్యాన్ని నిర్ధారించుకోవడానికి మా కార్యకలాపాలను క్రమంగా సమీక్షిస్తాము. వదంతులను నమ్మొద్దు' అని బార్క్లేస్ ప్రతినిధి ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ తన రెండవ రౌండ్ లేఆఫ్స్‌లో భాగంగా దాదాపు 3వేల మంది ఉద్యోగులను తొలగించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.